ఈనాడు

విజయవాడ 4-6-2019 మంగళవారం సిటీ సంపుటి 45 . సంచిక 295

THE LARGEST CIRCULATED TELUGU DAILY

రూ. 6-50 పేజీలు 20+20

www.eenadu.net

Vijayawada, Visakhapatnam, Hyderabad, Tirupati, Ananthapuramu, Karimnagar, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru, Mumbai, Delhi

oneplus.in

OnePlus 7

Go Beyond Speed

The Power to Win
Snapdragon 855, up to 8 GB + 256 GB

Dual Camera, Clearer Photos
48 MP + OIS, UltraShot

Powerful Immersive Sound
Dual stereo speakers powered by Dolby Atmos

Starting ₹32,999

Sale starts 12 noon

Exciting Launch Offers

UPTO ₹2,000 INSTANT DISCOUNT* SBI Debit Card | SBI card

NO COST EMI UPTO 3 MONTHS#

SERVIFY UPTO 70% GUARANTEED EXCHANGE PRICE^

Jio DIGITAL LIFE BENEFITS WORTH ₹9300

*Min. Trxn: ₹25,000. Offer also valid on EMI trxn. with SBI Credit Card.
Validity: 16 May – 30 Jun '19. T&C Apply.

amazon specials

పైన పేర్కొన్న సమాచారం మరియు వాదనలు OnePlus ద్వారా అందించబడ్డాయి మరియు Amazon ద్వారా ప్రదర్శించబడ్డాయి. Amazon ఖచ్చితత్వానికి ప్రాతినిధ్యాలు ఇవ్వలేదు, అటువంటి వాదనలు మరియు సమాచారం యొక్క ఖచ్చితత్వం, విశ్వసనీయత లేదా ఇతర ఏ రకమైన గ్యారంటీలు లేదా వైఖరులను అందించడం లేదు. #నిబంధనలు మరియు షరతులు వర్తిస్తాయి . వివరాల కోసం www.amazon.in/oneplus7. సీరీస్‌ను సందర్శించండి. ^నిబంధనలు మరియు షరతులు వర్తిస్తాయి. వివరాల కోసం jio.com ని సందర్శించండి. #నిబంధనలు మరియు షరతులు వర్తిస్తాయి. వివరాల కోసం www.amazon.in/oneplus7. సీరీస్‌ను సందర్శించండి. ^నిబంధనలు మరియు షరతులు వర్తిస్తాయి. వివరాల కోసం www.amazon.in/oneplus7. సీరీస్‌ను సందర్శించండి. CashBack instead of Instant Discount applicable on oneplus.in and OnePlus Exclusive Stores.

oneplus.in

OnePlus 7 Pro

Best selling ultra premium smartphone+

Exciting Launch Offers

UPTO ₹2,000 INSTANT DISCOUNT* SBI Debit Card | SBI card

*Min. Trxn: ₹25,000. Offer also valid on EMI trxn. with SBI Credit Card.
Validity: 16 May – 30 Jun '19. T&C Apply.

NO COST EMI UPTO 6 MONTHS#

SERVIFY UPTO 70% GUARANTEED EXCHANGE PRICE^

Jio DIGITAL LIFE BENEFITS WORTH ₹9300

amazon specials

పైన పేర్కొన్న సమాచారం మరియు వాదనలు OnePlus ద్వారా అందించబడ్డాయి మరియు Amazon ద్వారా ప్రదర్శించబడ్డాయి. Amazon ఖచ్చితత్వానికి, ప్రాతినిధ్యాలు ఇచ్చినట్లు, అటువంటి వాదనలు మరియు సమాచారం యొక్క, ఖచ్చితత్వం, బాధ్యతపరిమితి లేదా ఇతర ఏ రకమైన స్వరూపాలకు లేదా హామీలను అందించడం లేదు. *OnePlus 7 Pro was the highest selling smartphone above ₹45,000 in the first 7 days of sale starting 16 May 2019. #నిబంధనలు మరియు షరతులు వర్తిస్తాయి . వివరాల కొరకు www.amazon.in/oneplus7series సీరీస్‌ను సందర్శించండి. ^నిబంధనలు మరియు షరతులు వర్తిస్తాయి. వివరాల కొరకు jio.com ను సందర్శించండి. ^నిబంధనలు మరియు షరతులు వర్తిస్తాయి. వివరాల కొరకు www.amazon.in/oneplus7series సీరీస్‌ను సందర్శించండి. *నిబంధనలు మరియు షరతులు వర్తిస్తాయి. వివరాల కొరకు www.amazon.in/oneplus7series సీరీస్‌ను సందర్శించండి. CashBack instead of Instant Discount applicable on oneplus.in and OnePlus Exclusive Stores.

ఈనాడు

THE LARGEST CIRCULATED TELUGU DAILY

విజయవాడ 4-6-2019 మంగళవారం సిటీ సంపుటి 45 . సంచిక 295

రూ. 6-50 పేజీలు 20+20

www.eenadu.net

Vijayawada, Visakhapatnam, Hyderabad, Tirupati, Ananthapuramu, Karimnagar, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru, Mumbai, Delhi

పోలవరమే ప్రథమం

ఈ ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యమివ్వండి

- అంచనాలు పెంచిన ప్రాజెక్టులకు రివర్స్ టెండర్లు పిలుస్తాం
- ఎంత ఆడా చెయ్యవచ్చో ఇంజినీర్లే చెప్పాలి
- గోదావరి జలాల సద్వినియోగానికి కార్యాచరణ ప్రణాళిక
- తెలంగాణ సీఎం కేసీఆర్ సహకరిస్తామని హామీ ఇచ్చారు
- జలవనరులశాఖ సమీక్షలో సీఎం జగన్

ఈనాడు - అమరావతి

తమ ప్రభుత్వం అవిసీతిని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోదని, సాగునీటి ప్రాజెక్టుల్లో అంచనాలు పెంచేసిన ప్రాజెక్టుల విషయంలో రివర్స్ టెండర్లు పిలుస్తామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టును తమ ప్రభుత్వం అగ్రప్రాధాన్యమిస్తుందని స్పష్టం చేశారు. తాడేపల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో సోమవారం సాయంత్రం సాగునీటి ప్రాజెక్టులపై సీఎం సమీక్షించారు. అనేక ముఖ్యాంశాలపై మార్గనిర్దేశం చేశారు. జలవనరులశాఖ కార్యదర్శి శశిభూషణ్‌కుమార్ నివేదిక సమర్పించారు. ఇంజినీర్ ఇన్ చీఫ్ వెంకటేశ్వర రావు ఆయా అంశాలపై మాట్లాడారు. గోదావరి జలాల సద్వినియోగానికి సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలని, నాలుగైదు నెలల్లోనే కార్యాచరణకు సిద్ధం కావాల్సి ఉంటుందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టును త్వరలో తాను సందర్శిస్తానని చెప్పారు. కేంద్రంతో ఏమైనా సమస్యలుంటే వారితో మాట్లాడి పరిష్కరించుకుందామని చెప్పారు. కాఫర్ డ్యాంలో ఇప్పటికే పూర్తయిన మేరకు దాని రక్షణ చర్యలు తక్షణమే చేపట్టాలన్నారు. ఇంకా ఎందుకు ఆలస్యం చేస్తున్నారంటూ ప్రశ్నించారు. మళ్లీ ఈ నెల 6వ తేదీన జలవనరులశాఖ ప్రాజెక్టులపై మరోసారి సమీక్షిద్దామని ముఖ్యమంత్రి చెప్పారు. (మిగతా 2లో)

రాష్ట్రప్రభుత్వ ఆధ్వర్యంలో సోమవారం గుంటూరులోని పోలీసు కవాతు మైదానంలో జరిగిన ఇఫ్తార్ విందులో ముస్లిం మతపెద్దలతో ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి. చిత్రంలో ఎమ్మెల్యే కాసు మహేశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రెహమాన్, ఎమ్మెల్యే అంజాద్‌బాషా తదితరులు

పదివేల ఆశలు

- ఆశా కార్యకర్తలకు నెలకు రూ.10,000 వేతనం
- వైద్య ఆరోగ్య శాఖ ప్రక్షాళనకు కమిటీ 3లో
- పీవీ రమేష్‌కు సమన్వయ బాధ్యతలు
- టెండరింగ్ విధానాల పునఃసమీక్ష
- ముఖ్యమంత్రి జగన్ వెల్లడి

ఇక డా. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ

- ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు పేరు మార్పు 3లో

అందరికీ మంచి జరగాలి

- ఇఫ్తార్ విందులో జగన్ 2లో
- ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు

అనంతపురం జిల్లా రాయదుర్గం మండలం ఉంతకల్లు చెరువుకు చేరిన నీరు

చినుకు పలకరింపు

- రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వర్షాలు

మండే ఎండల నుంచి కాస్త ఉపశమనం! ఉపరితల ఆవర్తన ప్రభావంతో రెండు రోజులుగా పలు జిల్లాల్లో కురుస్తున్న వర్షాలతో రైతులు పులకిస్తున్నారు. ఖరీఫ్ సాగుకు ఈ వానలు అనుకూలిస్తాయని హర్షం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం అనంతపురం జిల్లా కంబదూరులో గరిష్ఠంగా 89 మిమీ, గుంటూరు జిల్లా తెనాలిలో 65 మిమీ వర్షం కురిసింది. పలు చోట్ల ఈదురుగాలులు వణికించాయి. కర్నూలు జిల్లాలో భారీ వృక్షాలు నేలకూలాయి. గుంటూరు జిల్లా ఈపూరు మండలంలో కరెంటు స్తంభాలు ఒరిగిపోయాయి. రుతుపవనాల రాకకు ముందే రాష్ట్రంలో వాతావరణం కాస్త చల్లబడింది. 11లో

70-80 మంది ఐఏఎస్, ఐపీఎస్‌ల బదిలీ!

- నాలుగైదు రోజుల్లో ఉత్తర్వులు
- సీఎంవోలోకి శ్రీలక్ష్మి?
- అధికార యంత్రాంగంలో సమూల మార్పులు 2లో

13 మందితో విమానం గల్లంతు

- అసోం నుంచి బయలుదేరిన కొద్దిసేపటికే అచూకీ లేని వాయుసేన లోహ విహంగం
- విస్తృతంగా సాగుతున్న గాలింపు

ఈటానగర్: భారత వైమానిక దళానికి చెందిన ఏఎన్-32 విమానం ఒకటి సోమవారం గల్లంతైంది. అందులో 8 మంది సిబ్బంది, ఐదుగురు ఇతర ప్రయాణికులు ఉన్నారు. మధ్యాహ్నం 12.25 గంటలకు అసోంలోని జోర్హాట్ వైమానిక స్థావరం నుంచి బయలుదేరిన కొద్దిసేపటికే అది అచూకీ లేదు. అరుణాచల్ ప్రదేశ్‌లో మారుమూలన ఉన్న మెచుకా అడ్వాన్స్ ల్యాండింగ్ గ్రౌండ్‌కు అది చేరుకోవాల్సి ఉంది. (మిగతా 2లో)

సీబీఐకి పచ్చజెండా

- సాధారణ సమ్మతి పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం
- సవరణ నోటిఫికేషన్ విడుదల చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశాలు

ఈనాడు - అమరావతి

ఆంధ్రప్రదేశ్ భూభాగంలో తనిఖీలు, దర్యాప్తు చేసే అధికారాన్ని కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ)కు కల్పించే 'సాధారణ సమ్మతి'ని (జనరల్ కన్సెంట్) పునరుద్ధరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సాధారణ సమ్మతిని ఉపసంహరించుకుంటూ గతేడాది నవంబరులో తెదేపా ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌ను రద్దు చేసి.. సీబీఐ ప్రవేశానికి వీలుగా సవరణ నోటిఫికేషన్ విడుదల చేయనుంది. ఈ మేరకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ఉత్తర్వులు జారీ చేయాలని ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం హోంశాఖ అధికారులను ఆదేశించారు. ఈ నోటిఫికేషన్ జారీ అయితే రాష్ట్ర భూభాగం పరిధిలో.. ఎలాంటి ముందస్తు అనుమతి లేకుండానే సీబీఐ తనిఖీలు, దర్యాప్తు చేసేందుకు వీలవుతుంది. అవినీతి నిరోధక చట్టం-1988, ఐపీసీలోని పలు సెక్షన్లతో పాటు, 63కు పైగా (మిగతా 2లో)

అవిగవిగో బడి గంటలు!

వచ్చేసింది.. అదిగో వాకిట్లో ఆటో.. వీధి చివ్వరే బస్సు...
నాలుగు చెంచాల ఉప్మా చకచకా నోట్లో కుక్కేసి...
బ్రెడ్డు ముక్కల మీద బరబరా కాస్త జామ్ పూసేసి,
రెండు ముక్కలు టకటకా నోట్లో, మిగిలినవి డబ్బాలో పెట్టేసి...
చెయ్యిపట్టుకుని లాక్కుంటూ.. పరుగు పరుగు..
పదపదా... ఎక్కెక్కు.. టైమైపోతోంది....

పిల్లల్ని ఇంతకన్నా ప్రశాంతంగా స్కూలుకు పంపలేమా?

అవునూ... మళ్లీ బడులు తెరిచే రోజు దగ్గరపడుతోంది. వారం పది రోజుల్లో బడి గంటల గణగణ మొదలవబోతోంది. పిల్లలు బడికి వెళుతున్నారంటే ఆ ఇంట్లో సూర్యోదయం కంటే ముందే మొదలవుతుంది పెద్ద రణగొణ రభస. కానీ కష్టం లేకుండా పిల్లలే ఇష్టంగా ఎగురుకుంటూ స్కూలుకు వెళ్లేలా చెయ్యలేమా? అంటే కచ్చితంగా చెయ్యగలం అంటున్నారు నిపుణులు. అందుకు మనమేం చెయ్యాలి? 7లో

ఎంసెట్ ఫలితాలు నేడే

ఈనాడు, అమరావతి: ఎంసెట్-2019 ఫలితాలు మంగళవారం విడుదల కానున్నాయి. ఉదయం 11.30 గంటలకు రాష్ట్ర ఉన్నతవిద్యామండలి కార్యాలయంలో ఉన్నత విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి దమయంతి, ఉన్నత విద్యామండలి వైర్మన్ విజయరాజు వీటిని విడుదల చేస్తారు. ఏపీఎంసెట్‌కు తెలుగు రాష్ట్రాలకు చెందిన 2,82,901 మంది విద్యార్థులు దరఖాస్తు చేయగా.. వీరిలో ఇంజినీరింగ్‌కు 1,85,711 మంది, వ్యవసాయ, వైద్యవిభాగ పరీక్షలకు 81,916 మంది హాజరయ్యారు. (మిగతా 2లో)

హిందీపై కేంద్రం వెనకడుగు

- త్రిభాషా విధానానికి సవరణ
- జాతీయ విద్యా విధాన ముసాయిదాలో ఆ మేరకు మార్పు 2లో

ఇదీ సంగతి!

పోలవరమే ప్రథమం

గుంటూరు జిల్లా తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో సోమవారం జలవనరుల శాఖపై నిర్వహించిన సమీక్షలో అధికారులతో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎల్ వి సుబ్రహ్మణ్యం, ప్రభుత్వ సలహాదారు అజేయకల్లం, పి.వి. రమేష్, ఆదిత్యనాథ్‌దాస్, ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు ఆరోఖ్యరాజ్, ధనుంజయరెడ్డి ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి రావత్, కార్యదర్శి రవిచంద్ర, తదితరులు పాల్గొన్నారు. సమావేశం వివరాలు ఇలా ఉన్నాయి.

అంచనాలు ఎక్కువయిన ప్రాజెక్టుల వివరాలు చెప్పండి

"గత ప్రభుత్వ హయాంలో అనేక ప్రాజెక్టుల్లో అంచనాలు పెంచేసి టెండర్లు పిలిచి పనులు అప్పగించారు. తమకు కావాల్సిన వారికి పనులు అప్పగించేలా టెండరు నిబంధనల్లో కూడా మార్పులు చేర్పులు చేసేశారు. ఇలా ఖజానాకు గండికొట్టిన ప్రాజెక్టులను గుర్తించి రివర్స్ టెండర్లకు వెళ్లాం. ప్రభుత్వ సొమ్ములను ఆదా చేద్దాం "అని జగన్ అధికారులకు సూచించారు. ఏయే ప్రాజెక్టుల్లో అంచనాలు ఎక్కువగా ఉన్నాయో, ఏయే ప్రాజెక్టుల విషయంలో ఇంకా తక్కువ మొత్తాలకే ఆయా ప్రాజెక్టులు పూర్తి చేయవచ్చో ఇంజినీర్లే తెలియజేయాలని సూచించారు. ఇలా ఆదా చేయగలిగే సమాచారం ఇచ్చే ఇంజినీర్లను సన్మానిస్తానని ఆయన ప్రకటించారు. "పై నుంచి ఒత్తిళ్ల వల్ల మీరు అలా చేసి ఉండొచ్చు. అంచనాలు తగ్గిస్తే దాదాపు 20 శాతం వరకు ఆదా చేసే అవకాశం ఉంటుంది. ఇలాంటి ప్రతిపాదనలతో ఇంజినీర్లు ముందుకు రావాలి. ప్రస్తుతం వనరుల కొరత వల్ల ఏ ప్రాజెక్టు ముందు చేపట్టాలో... ఆ తర్వాత ఏవి చేపట్టవచ్చో ప్రాధాన్య క్రమం నిర్ణయించాలి" అని నిర్దేశించారు.

నాలుగయిదు నెలల్లో 'గోదావరి' కార్యాచరణ

గోదావరి జలాలను సద్వినియోగం చేసుకునేందుకు సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలని జగన్ సూచించారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ విషయంలో ఎంతో సానుకూలంగా ఉన్నారని, అవసరమయితే వారి బ్యారేజిల నుంచి గోదావరి జలాలు ఎత్తిపోసుకునేందుకు సయితం ఆయన సమ్మతించారని ఆయన చెప్పారు. ఇందువల్ల ఎలాంటి అలస్యం లేకుండా నాలుగయిదు నెలల్లోనే కార్యాచరణకు దిగేలా సమగ్ర ప్రణాళిక ఉండాలని చెప్పారు. బఠింగ్‌హం కాలువను గోదావరి జలాల మళ్లింపునకు ఎందుకు ఉపయోగించుకోకూడదని ప్రశ్నించారు. దీనిపై ఇంజినీర్ ఇన్ చీఫ్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రత్యామ్నాయ ప్రణాళికలపై అధ్యయనం చేశామని చెప్పారు. దీనిపై ప్రత్యేకంగా మాట్లాడదామని జగన్ పేర్కొన్నారు.

పోలవరం పనులు ఆపొద్దు

పోలవరం ప్రాజెక్టుకు ప్రభుత్వం అగ్రప్రాధాన్యం ఇస్తుందని పనులు వేగంగా సాగాల్సిందేనని ముఖ్యమంత్రి జగన్ చెప్పారు. ప్రాజెక్టు తాజా పరిస్థితిని ఇంజినీర్ ఇన్ చీఫ్ వెంకటేశ్వరరావుతో పాటు, చీఫ్ ఇంజినీరు శ్రీధర్‌లు వివరించారు. దీనిపై ముఖ్యమంత్రికి, అధికారులకు మధ్య చక్కని సంభాషణ జరిగింది.

వైఎస్ జగన్: పోలవరం ప్రాజెక్టు ఎన్నేళ్లలో పూర్తి చేయగలరు?

అధికారులు: రెండేళ్లలో పూర్తి చేయగలం.

సీఎం: కచ్చితంగా రెండేళ్లలో పూర్తి చేయగలరా?

అధికారులు: రెండేళ్లలో పూర్తి చేసేయ్యగలం.

సీఎం: పునరావాస నిధులను పక్కన పెడితే ఈ ప్రాజెక్టు నిర్మాణానికి ఇంకా ఎన్ని నిధులు కావాలి?

ఇంజినీర్ ఇన్ చీఫ్: రూ.12వేల కోట్లు అవసరం

సీఎం: వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాం నాటికి ఇప్పటికీ అంచనాలు ఎలా పెరిగిపోయాయి?

ఇంజినీర్ ఇన్ చీఫ్: అప్పట్లో 36 లక్షల క్యూసెక్కుల వరదను తట్టుకునేలా తొలుత ప్రాజెక్టుకు రూపకల్పన చేశాం. అనక అది 50 లక్షల క్యూసెక్కులకు పెంచవలసి వచ్చింది. ఈ మేరకు మార్పులు చేయడం వల్ల అంచనాలు కూడా పెరిగాయి. ప్రాజెక్టు పరామితులు మారిపోయాయి. కేంద్రం నుంచి ఇంకా రూ.4,800 కోట్లు వరకు నిధులు రావాల్సి ఉంది. ప్రతి ఏడాది కేంద్ర పర్యావరణశాఖ నుంచి పని నిలుపుదల ఉత్తర్వులపై స్టేను పొడిగించుకుంటూ రావాల్సి వస్తోంది. ఈ జులై నాటికి మళ్లీ గడువు తీరిపోతుంది.

సీఎం: దిల్లీ వెళ్లినప్పుడు ఈ విషయాలు మాట్లాడదాం. కేంద్రం నుంచి నిధులు తీసుకువచ్చేందుకు కృషి చేయాలి. ఈ పనులు ఆగకూడదు. అవసరమైన మేర రాష్ట్ర బడ్జెట్ నుంచి ఖర్చు పెడదాం.

ఇంజినీర్ ఇన్ చీఫ్: ప్రస్తుతం కాఫర్ డ్యాం పనులు కొంత పూర్తి చేసుకుని, కొంత నిలిపివేయాలని పోలవరం అథారిటీ పేర్కొంది. మధ్యలో నిర్మించుకుంటూ అటూ ఇటూ వరద మళ్లించేలా చూస్తున్నాం. కాఫర్ డ్యాం రక్షణకు చర్యలు తీసుకోవాలని అథారిటీ చెప్పింది. ఆ పనులు చెయ్యాలి.

సీఎం: ఇంకా ఎందుకు ఆలస్యం చేస్తున్నారు. కాఫర్ డ్యాం రక్షణకు ఇప్పటికే చర్యలు తీసుకోవాలి కదా. తక్షణమే ఆ పనులు మొదలుపెట్టండి. రేపు ఏమైనా జరిగితే చెడ్డపేరు కదా? అలాగే అన్ని ప్రాజెక్టులకు సంబంధించి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో ఎంత అంచనాలతో ప్రారంభించారు. ఆ తర్వాత కాంగ్రెస్ హయాంలో 2014 వరకు ఎంత అంచనాలు పెరిగాయి, 2014 తర్వాత ఎంత అంచనాలు పెరిగాయో మూడు కోణాల్లో స్పష్టమైన నివేదికలు సిద్ధం చేయాలి. మళ్లీ జూన్ 6న సమావేశం అవుదాం.

70-80 మంది ఐపీఎస్, ఐపీఎస్‌ల బదిలీ!

ఈనాడు, అమరావతి: రాష్ట్ర అధికార యంత్రాంగంలో సమూల మార్పులు జరగనున్నాయి. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు భారీ ఎత్తున స్థాన చలనం కలగనుంది. జూనియర్ అధికారులు మొదలు సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్‌ల వరకు సుమారు 70-80 మందిని రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేయనుంది. నాలుగైదు రోజుల్లోనే బదిలీ ఉత్తర్వులు వెలువడనున్నాయి. ఆయా అధికారుల నేపథ్యం, పనితీరు, గత ప్రభుత్వంలో వారి వ్యవహారశైలి వంటి అంశాలపై సమగ్ర సమాచారాన్ని ముఖ్యమంత్రి జగన్ క్షుణ్ణంగా పరిశీలించారు. బదిలీలపై కసరత్తును కూడా పూర్తి చేసినట్టు సమాచారం. మొదట జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో బదిలీలు ప్రారంభించనున్నారు. ప్రస్తుతం ఉన్న కలెక్టర్లు, ఎస్పీలంతా గత ప్రభుత్వ హయాంలో నియమించినవారే. వారిలో చాలా మందికి ఇప్పుడు స్థానచలనం కలగనుంది. ఇంతవరకు అప్రాధాన్య పోస్టుల్లో ఉన్న కొందర్ని కలెక్టర్లు, ఎస్పీలుగా నియమించనున్నారు. కొందర్ని చేరే జిల్లాలకు మార్చనున్నారు. అలానే వివిధ శాఖల కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, విభాగాధిపతుల్లో చాలా మందికి స్థాన చలనం కలిగే అవకాశముంది.

వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శిగా ముఖేశ్!

వైద్యం, జలవనరులు వంటి కీలక శాఖలకు ముఖ్య కార్యదర్శుల ఎంపికపై ముఖ్యమంత్రి జగన్ ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శిగా ముఖేశ్ కుమార్ మీనాను నియమించనున్నారు. ఈమేరకు ఆయనకు సంకేతాలిచ్చారు. ప్రస్తుతం ఆయన ఎక్సైజ్ కమిషనర్, పర్యాటకశాఖ ఇన్‌చార్జి కార్యదర్శిగా ఉన్నారు.

జలవనరులశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఆదిత్యనాథ్‌దాస్!

జలవనరులశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఆదిత్యనాథ్ దాస్‌ను నియమించనున్నారు. ఆయన గతంలో సుదీర్ఘకాలం నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. ఆ నేపథ్యంలో ఆయనకే మరోసారి జలవనరులశాఖ బాధ్యతను అప్పగించనున్నారు. సాగునీటి ప్రాజెక్టులపై సోమవారం ముఖ్యమంత్రి నిర్వహించిన సమీక్ష సమావేశంలోనూ ఆదిత్యనాథ్‌దాస్ పాల్గొన్నారు. ప్రస్తుతం ఆయన పాఠశాల విద్య ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు.

గిరిజాశంకర్‌కు పర్యాటక శాఖ!

చంద్రబాబు హయాంలో సీఎం కార్యాలయ అధికారులుగా పనిచేసిన సతీష్‌చంద్ర, సాయిప్రసాద్, రాజమౌళి, గిరిజాశంకర్‌లను ఇప్పటికే బదిలీ చేశారు. గిరిజాశంకర్‌ను పర్యాటక శాఖ కార్యదర్శిగా నియమిస్తారన్న ప్రచారం జరుగుతోంది. ముఖ్యమంత్రి కార్యాలయంలో ఇప్పటికే ఇద్దరు అధికారులు బాధ్యతలు చేపట్టారు. మరో ఇద్దరిని నియమించనున్నారు. ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పీవీ రమేష్ సీఎం కార్యాలయంలోకి రానున్నారు. వైద్య ఆరోగ్యశాఖ అంశాలను ఇకపై పీవీ రమేష్ సీఎం కార్యాలయం నుంచి పర్యవేక్షిస్తారని సోమవారం జరిగిన సమీక్షలో జగన్ పేర్కొన్నారు. దీన్నిబట్టి పీవీ రమేష్ సీఎం కార్యాలయంలో చేరబోతున్నారని తెలుస్తోంది. తెలంగాణ నుంచి డిప్యుటేషన్‌పై వస్తున్న సీనియర్ ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మిని కూడా ముఖ్యమంత్రి కార్యాలయంలో నియమించే అవకాశముంది. లేనిపక్షంలో అమెకు కీలకమైన బాధ్యతలు అప్పగించనున్నారు.

సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి రూ.95,519 కోట్లు అవసరం

- **పనులు ప్రారంభించని ప్రాజెక్టుల అంచనా విలువ: రూ10,704 కోట్లు**
- **25శాతం లోపే ఖర్చు చేసిన ప్రాజెక్టుల విలువ: రూ.22,880.44 కోట్లు**

ఈనాడు, అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో నిర్మాణంలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలంటే ఇంకా రూ.95,519 కోట్లు అవసరమని జలవనరులశాఖ అధికారులు తేల్చారు. 2004లో ఆ తర్వాత చేపట్టిన ఈ ప్రాజెక్టులన్నీ పూర్తి చేసేందుకు మొత్తం మీద రూ.1,57,770 కోట్ల మేర అంచనాలు సవరించినట్లుగా తేల్చారు. ఇందులో ఇంతవరకు రూ.62,251 కోట్లు ఖర్చు చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డికి సోమవారం జలవనరులశాఖ అధికారులు సమర్పించిన నివేదికల్లో ఈ విషయాలు పేర్కొన్నారు. సాగునీటి ప్రాజెక్టులు మంజూరై ఇప్పటికే పనులు ప్రారంభం కాని వాటిని రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. మరో వైపు 25శాతం లోపు మాత్రమే బిల్లులు చెల్లించిన పనుల విషయంలోను సమీక్ష జరిపి నిర్ణయం తీసుకుందామని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రకారం రూ.22,280 కోట్ల అంచనా విలువతో ఉన్న ప్రాజెక్టుల్లో ఇంతవరకు కేవలం 25శాతం లోపు మాత్రమే బిల్లులు చెల్లించినట్లుగా అధికారులు లెక్కలు తేల్చారు. ఇప్పటికీ పనులు ప్రారంభించని ప్రాజెక్టుల అంచనా విలువను రూ.10,704 కోట్లుగా లెక్కించారు.

పోలవరం ఇలా

పోలవరం ప్రాజెక్టుకు ఇంతవరకు చేసిన ఖర్చులో ఇంకా కేంద్రం నుంచి రూ.4,810.04 కోట్లు రావాలి. పనులు పూర్తి చేసుకునేందుకు కేంద్ర అనుమతి జులై 2 వరకు ఉంది, ఇది కొనసాగింపు విషయంపై దృష్టి సారించాలి. పోలవరంలో ప్రస్తుత నిర్మాణాల వల్ల వరద సమయంలో నీటిమట్టాలు పెరుగుతాయి. ఆ మేరకు పునరావాసంపై దృష్టి సారించాలి. డయాఫ్రం వాల్, జెట్ గ్రౌటింగులతో పాటు ఎగువ-దిగువ కాఫర్ డ్యాంల ప్రస్తుత కట్టడాలను రక్షించుకునే పనులు చేపట్టాలి. 2017-18 ధరల ప్రకారం పోలవరం ప్రాజెక్టుకు రూ.55,548.87 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా, అదే 2013-14 ధరల ప్రకారం రూ.54,358.10 కోట్లుగా లెక్కించారు.

పెండింగులో రూ.4,819 కోట్ల బిల్లులు

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సాగునీటిశాఖ బడ్జెట్ అంచనాలు : రూ.16,891 కోట్లు

ఓట్ ఆన్ అకౌంట్‌గా ఆమోదం పొందింది: రూ. 5,630 కోట్లు

ఇంతవరకు ఈ ఆర్థిక సంవత్సరంలో ఖర్చు చేసినది: రూ.1,441 కోట్లు

మే 22 నాటికి పెండింగులో ఉన్న బిల్లుల విలువ: రూ.4,819 కోట్లు

ఇంజినీర్ల పోస్టుల ఖాళీలు: 778

సచివాలయంలో జలవనరులశాఖలో ఖాళీలు: 39

హిందీపై కేంద్రం వెనకడుగు

ఈనాడు, దిల్లీ: దేశంలోని విద్యార్థులందరూ హిందీ తప్పనిసరిగా నేర్చుకోవాలంటూ జాతీయ నూతన విద్యా విధాన ముసాయిదా(డ్రాఫ్ట్)లో పొందుపరిచిన నిబంధనను కేంద్రం సవరించింది. కేంద్ర మానవ వనరుల అభివృద్ధిశాఖ సోమవారం ఈమేరకు ముసాయిదాలో మార్పులు చేసింది. హిందీయేతర రాష్ట్రాల్లోనూ తృతీయ భాషగా హిందీని విద్యార్థులు అభ్యసించాలన్న ప్రతిపాదనపై దక్షిణాది రాష్ట్రాల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో కేంద్రం వెనక్కు తగ్గింది. ఆరు లేదా ఏడో తరగతి(గ్రేడ్)లో విద్యార్థులు తృతీయ భాషను ఎంచుకోవటం/మార్చుకోవటం చేయవచ్చని తాజాగా మార్చేశారు. తొలి ముసాయిదాలో దేశంలో విద్యార్థులు ఏ రాష్ట్రంలో చదువుతున్నా త్రిభాషా విధానంలో హిందీ, ఇంగ్లిష్ తప్పనిసరిగా కొనసాగాలని కస్తూరి రంగన్ నేతృత్వంలోని కమిటీ సూచించింది. ఈ నిబంధన పట్ల దక్షిణాది రాష్ట్రాల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ముఖ్యంగా తమిళనాడు, కర్ణాటక నేతలు దీన్ని రాజకీయ అయుధంగా మార్చుకోవటంతో కేంద్రం తొలిరోజే అప్రమత్తమైంది. నూతన విద్యా విధానం కేవలం ముసాయిదా మాత్రమేనని, ప్రజాభిప్రాయ సేకరణ జరిపిన తర్వాతే కేంద్రం దాన్ని ఆమోదిస్తుందని మంత్రులు ముక్తకంఠంతో చెప్పారు. అయినప్పటికీ దక్షిణాది రాష్ట్రాల్లో ఆందోళన వ్యక్తమవుతూనే ఉండటంతో కేంద్ర ప్రభుత్వం ముసాయిదాలోనే అవసరమైన మార్పులు చేసింది. ఇప్పుడు హిందీని తొలగించి ఏవైనా మూడు భారతీయ భాషల్లో ప్రావీణ్యం సంపాదించాలన్న నిబంధనను ప్రతిపాదించింది. కేంద్ర ప్రభుత్వ తాజా నిర్ణయాన్ని ఆస్కార్ అవార్డు గ్రహీత, ప్రముఖ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ స్వాగతించారు. "ముసాయిదా విధానాన్ని సవరించి మంచిగా పరిష్కారం చేశారు" అని ప్రశంసించారు.

అందరికీ మంచి జరగాలి

- **ముస్లింలందరికీ రంజాన్ శుభాకాంక్షలు**
- **మహమ్మద్ ఇక్బాల్‌కు ఎమ్మెల్సీ పదవి**
- **గుంటూరు ఇఫ్తార్ విందులో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి**

ఈనాడు, గుంటూరు: రంజాన్ మాసంలో అందరికీ మంచి జరగాలని కోరుతున్నానని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. గుంటూరులోని పోలీసు కవాతు మైదానంలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం నిర్వహించిన ఇఫ్తార్ విందుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. "దేవుడు ఆశీర్వదించాలి. మీ అందరి చల్లని దీవెనలు ఎల్లకాలం ఉండాలి. రాష్ట్ర ప్రభుత్వం బాగా పనిచేసి అందరికీ దగ్గరయ్యేలా దువా చేయాలి. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ముస్లిం సోదరునికి, అక్కాచెల్లెమ్మలకు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు. అల్లా అన్నా ... ఈద్‌ముబారక్" అంటూ శుభాకాంక్షలు చెప్పారు. దేవుడు ఆశీర్వాదంతో ముఖ్యమంత్రి హోదాలో తొలి కార్యక్రమం మా సోదరులు వద్ద ఇఫ్తార్ విందులో పాల్గొనడం తనకు సంతోషం కలిగిస్తోందని చెప్పారు. ముస్లిం మతపెద్దలకు ఖర్జూరాలు తినిపించారు. అనంతరం దువా(ప్రార్థన)లో పాల్గొన్నారు. "దేవుడు ఏంచేసినా ఆశ్చర్యం అనిపించేలా చేస్తారు. చంద్రబాబు పాలనలో అక్షరాలా 67మంది వైసీపీ ఎమ్మెల్యేలు ఉంటే 23 మంది ఎమ్మెల్యేలను ప్రలోభాలకు గురిచేసి కొనుగోలు చేశారు. అందులో నలుగురిని మంత్రులను చేశారు. ఎమ్మెల్యేలను కొనుగోలు చేస్తే అనర్హత వేయాలి. లేదా రాజీనామా చేయించి ఎన్నికలకు వెళ్లి తమ పార్టీ గుర్తుతో గెలిపించుకోవాలి. ఇవేవీ చేయకుండా అధర్మానికి, అన్యాయానికి పాల్పడ్డారు. వైకాపాకు 9మంది ఎంపీలు ఉంటే అందులో ముగ్గురిని కొనుగోలు చేశారు. దేవుడు రాత రాస్తే ఎలా రాస్తారంటే... . అక్షరాలా 23వ తేదీన ఫలితాలు వచ్చాయి. తెదేపాకు వచ్చిన ఎమ్మెల్యేల సంఖ్య అక్షరాల 23, ఎంపీలు ముగ్గురు. రంజాన్ మాసంలో ఇంత గొప్ప రాత దేవుడు మాత్రమే రాయగలరు. మీఅందరి చల్లని దీవెనలతో దేవుడి ఆశీస్సులతో. . జగన్ అనే నేను ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించాను. గతంలో రాష్ట్రంలో నాన్న పరిపాలన చూశారు. నాన్న కంటే గొప్ప పరిపాలన చేయడానికి ప్రయత్నిస్తానని మాట ఇస్తున్నాను. సార్వత్రిక ఎన్నికల్లో వైకాపా తరపున ఐదుగురు ముస్లింలకు సీట్లు కేటాయిస్తే అందులో నలుగురు ఎమ్మెల్యేలు అయ్యారు. ఓటమిపాలయిన మహమ్మద్ ఇక్బాలకు ఎమ్మెల్సీ ఇస్తాం" అని ప్రకటించారు. ముస్లిం మతపెద్దలు, ప్రజాప్రతినిధులతో కలసి ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ ఎస్ఎం.జియావుద్దీన్, శాసనమండలిలో వైకాపా పక్ష నాయకుడు ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తాఫా, కడప ఎమ్మెల్యే అంజాద్‌బాషా, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, బాపట్ల ఎంపీ నందిగం సురేష్, జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, గుంటూరు జిల్లా కలెక్టర్ కోనశశిధర్ తదితరులు పాల్గొన్నారు.

రాతలు కాదు, చేతలు!

మనుషుల్లో గుణాత్మకమైన మార్పు తెచ్చేందుకు మనం పెద్దపెద్ద ఉపన్యాసాలూ, పుంఖానుపుంఖాలుగా రచనలూ చెయ్యాల్సిన పని లేదు. కేవలం మన చేతలూ, మన ప్రవర్తనే ఆ పని చెయ్యగలవు. అందుకు మన జీవితాలను అందరూ చదివేందుకు వీలుగా తెరచిన పుస్తకంలా ఉంచుదాం!

– మహాత్మా గాంధీ

గ్రహం అనుగ్రహం

4-6-2019 మంగళవారం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం; ఉత్తరాయణం
గ్రీష్మ రుతువు; జ్యేష్ఠ మాసం; శుక్ల పక్షం
పాడ్యమి: మ. 2.41 తదుపరి విదియ
మృగశిర నక్షత్రం: రా. 12.23 తదుపరి ఆర్ద్ర
అమృత ఘడియలు: మ. 3.42 నుంచి 5.17 వరకు
వర్జ్యం: ఉ. 6.16 నుంచి 7.50 వరకు
దుర్ముహూర్తం: ఉ. 8.03 నుంచి 8.55 తిరిగి రా. 10.50 నుంచి 11.34 వరకు
రాహుకాలం: మ. 3.00 నుంచి 4.30 వరకు
సూర్యోదయం: ఉ.5-28, సూర్యాస్తమయం: సా.6.25
చంద్రదర్శనం

ఎండా కాలం

ప్రాంతం	గరిష్ఠ	కనిష్ఠ
అదిలాబాద్	45.3	32.8
తిరుపతి	42.4	28.9
గుంటూరు	41.5	30.4
ఒంగోలు	41.2	30.4
కడప	41.0	30.0
నెల్లూరు	41.0	30.0
రాజమహేంద్రవరం	41.0	29.0
హైదరాబాద్	40.2	27.0
అనంతపురం	39.5	27.2
విజయవాడ	38.4	29.4
కర్నూలు	37.2	25.6
తాడేపల్లిగూడెం	37.0	26.0
విశాఖపట్నం	35.2	28.8
నరసాపురం	35.0	28.3
శ్రీకాకుళం	35.0	28.0

ఐదుగురు పర్వతారోహకుల మృతదేహాలు లభ్యం

పిథోరాగఢ్: నందాదేవి శిఖరాన్ని అధిరోహించడానికి వెళ్లి, అదృశ్యమైన వారిలో ఐదుగురి మృతదేహాలను భారత వైమానిక దళం (ఐఏఎఫ్) హెలికాప్టర్లు సోమవారం కనుగొన్నాయి. శిఖరానికి అనుకుని ఉన్న మరో పర్వతం వద్ద ఈ మృతదేహాలను ఐఏఎఫ్ సిబ్బంది కనుగొన్నారని, హిమపాతం కారణంగా వీరంతా చనిపోయారని పిథోరాగఢ్ జిల్లా మేజిస్ట్రేట్ వి.కె.జోగ్దాండే తెలిపారు. ఆదివారం నిర్వహించిన గాలింపుచర్యల్లో కాపాడిన బ్రిటన్‌కు చెందిన నలుగురు పర్వతారోహకులు ఇచ్చిన సమాచారం మేరకు సోమవారం ఈ మృతదేహాలను కనుగొనగలిగారు.

13 మందితో విమానం గల్లంతు

(మొదటి పేజీ తరువాయి)

మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో ఆ విమానం నుంచి చివరిసారిగా కమ్యూనికేషన్ వచ్చింది. ఆ తర్వాత సంబంధాలు తెగిపోయాయి. సాధారణంగా మెచుకాకు చేరుకోవడానికి 50 నిమిషాలు మాత్రమే పడుతుంది. ఈ విమానం కోసం వైమానిక దళం భారీ గాలింపు ఆపరేషన్ చేపట్టింది. సైన్యం, ఇండో టిబెటన్ సరిహద్దు పోలీసు దళం (ఐటీబీపీ) సిబ్బంది కూడా హెలికాప్టర్లలో గాలింపు జరుపుతున్నారు. ఈ విమానం ఒక చోట కూలిపోయిందని వార్తలు రావడంతో గాలింపు బృందాలను అక్కడికి మళ్లించారు. అయితే అక్కడ శకలాలేమీ కనిపించలేదని వైమానిక దళం ఒక ప్రకటనలో పేర్కొంది. గాలింపు రాత్రి పూట కూడా కొనసాగుతుందని తెలిపింది. పెద్దగా జనావాసాలు లేని మెచుకా లోయలో

వైమానిక దళం అనేక ల్యాండింగ్ కేంద్రాలను నిర్వహిస్తోంది. చైనా సరిహద్దుకు అది 35 కిలోమీటర్ల దూరంలో ఉంది. పర్వతాలు, దట్టమైన అడవులు, సంక్లిష్టమైన వాతావరణంతో కూడిన ఆ ప్రాంతంలో విమానాల ల్యాండింగ్, టేకాఫ్ చాలా కష్టం. తాజాగా ఆహాకీలేని విమానం తక్కువ ఎత్తులో ఉన్న మేఘాల్లో చిక్కుకుపోయి ఉండొచ్చని భావిస్తున్నారు. ఈ అంశంపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వైమానిక దళ ఉప అధిపతి ఎయిర్ మార్షల్ రాకేశ్ సింగ్ బధౌరియాతో మాట్లాడారు. విమానం ఆచూకీ కోసం చేపడుతున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. రష్యా రూపొందించిన ఈ శ్రేణి విమానాలను నాలుగు దశాబ్దాలుగా రవాణా అవసరాల కోసం వైమానిక దళం ఉపయోగిస్తోంది. వాటిలో రెండు టర్బోప్రాప్ ఇంజిన్లు ఉన్నాయి. పలుమార్లు ఈ విమానాలను అధునికీకరించారు. 2016లో చెన్నై నుంచి అండమాన్ నికోబార్ దీవులకు పయనమైన ఒక ఏఎన్-32 విమానం బంగాళాఖాతంపై ఉండగా అదృశ్యమైంది. దాని కోసం సుదీర్ఘ కాలం గాలింపు జరిగింది. అయినా ఆచూకీ లభించలేదు. దీంతో అందులోని 29 మంది మృతి చెందినట్లు నిర్ధారణకు వచ్చారు. 2009 జూన్‌లో మెచుకాకు 30 కిలోమీటర్ల దూరంలో కూలిపోయింది. అందులోని 13 మంది రక్షణశాఖ సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు.

ప్రధాని మోదీతో గవర్నర్ నరసింహన్ భేటీ

ఈనాడు, దిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీని తెలుగు రాష్ట్రాల గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్ మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం దిల్లీ చేరుకున్న నరసింహన్ ప్రధాని మోదీతో కొద్దిసేపు భేటీ అయ్యారు. తెలుగు రాష్ట్రాల్లోని తాజా పరిణామాలను ఆయన ప్రధానికి వివరించినట్లు సమాచారం. హైదరాబాద్‌లో ఆంధ్రప్రదేశ్ నిర్వహణలో ఉన్న భవనాలు తెలంగాణ ప్రభుత్వానికి అప్పగించిన అంశం, తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో జరిగిన భేటీ అంశాలు ఈ సందర్భంగా చర్చించినట్లు తెలిసింది. అనంతరం కేంద్ర ఆర్థిక, విదేశాంగ శాఖ మంత్రులు నిర్మలా సీతారామన్, సుబ్రహ్మణ్యం జయశంకర్, హోం శాఖ సహాయమంత్రి కిషన్‌రెడ్డిలను గవర్నర్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. కేంద్ర హోం మంత్రి అమిత్‌షాతో కూడా నరసింహన్ సమావేశమైనట్లు సమాచారం. సోమవారం రాత్రి తెలంగాణ భవన్‌లోని శబరి బ్లాకులో ఆయన బస చేశారు.

ఎంసెట్ ఫలితాలు నేడే

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ ఇంటర్ ఫలితాల్లో ఏర్పడిన గందరగోళ పరిస్థితుల కారణంగా ఏపీఎంసెట్ ఫలితాల్లో తీవ్ర జాప్యం జరిగింది. తెలంగాణకు చెందిన 36,698 విద్యార్థులు ఏపీ ఎంసెట్‌కు హాజరయ్యారు. గత నాలుగేళ్లలో జూన్‌లో ఫలితాలు విడుదల చేయడం ఇదే మొదటిసారి. ఫలితాలను www.eenadu.net, www.eenadupratibha.net వెబ్‌సైట్ల ద్వారా కూడా తెలుసుకోవచ్చు.

సీబీఐకి పచ్చజెండా

14న సాధారణ సమ్మతిని ఉపసంహరించుకుంది. దీంతో రాష్ట్రంలో ఏ కేసు దర్యాప్తు చేపట్టాలన్నా, అవినీతి పరులైన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులపై దాడులు చేయాలన్నా? ఇతరత్రా ఏ కేసు విషయంలో రాష్ట్రంలోకి ప్రవేశించాలన్నా... ప్రతి కేసుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం అనుమతి కోరుతూ దరఖాస్తు చేయాల్సి వస్తోంది. సాధారణ సమ్మతి నిరాకరించిన తర్వాత ఇప్పటివరకూ ఒక్క కేసు విషయంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం సీబీఐకు అనుమతి ఇవ్వలేదు. ఏవైనా పిర్యాదులొస్తే ఏసీబీయే తనిఖీలు చేసింది. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు కావటంతో సాధారణ సమ్మతిని పునరుద్ధరించాలని నిర్ణయించింది.

సీబీఐకి అనుమతిస్తూ జగన్ ఆదేశాలిచ్చారు: విజయసాయిరెడ్డి

సీబీఐని రాష్ట్రంలోకి అనుమతిస్తూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారని వైకాపా ఎంపీ విజయసాయిర

ఆశా కార్యకర్తలకు నెలకు రూ.10వేలు

- వైద్య ఆరోగ్య శాఖ ప్రక్షాళనకు కమిటీ
- పీవీ రమేష్‌కు సమన్వయ బాధ్యతలు
- టెండరింగ్ విధానాల పునఃసమీక్ష
- ముఖ్యమంత్రి జగన్ వెల్లడి

ఈనాడు - అమరావతి

గుంటూరు జిల్లా తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో సోమవారం వైద్య, ఆరోగ్య శాఖపై ఉన్నతాధికారులతో సమీక్షిస్తున్న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి

రాష్ట్ర ప్రభుత్వం ఆశా కార్యకర్తల వేతనాన్ని పదివేల రూపాయలకు పెంచింది. గతంలో వీరికి రూ. మూడు వేల వేతనం లభించేది. సోమవారం సీఎం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన వైద్యఆరోగ్యశాఖ సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ ఆశాకార్యకర్తలకు వేతనాలు పెంచుతున్నట్టు ప్రకటించారు. ఈ నిర్ణయం వల్ల సుమారు 43వేల మంది ఆశా కార్యకర్తలు ప్రయోజనం పొందనున్నారు. వైద్య ఆరోగ్య శాఖను పూర్తిగా ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని, ఇందుకోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. అంతకు ముందు వైద్యఆరోగ్యశాఖ తరఫున తీసుకుంటున్న చర్యలను ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పూనం మాలకొండయ్య, ఇతర అధికారులు సీఎంకు వివరించారు.

స్వయంగా నేనే పర్యవేక్షిస్తా!

"నాకు వైద్య ఆరోగ్య శాఖ అత్యంత ప్రాధాన్యమైంది. ప్రత్యక్షంగా నేనే ఈ శాఖ పనితీరును పర్యవేక్షిస్తా. వైద్య ఆరోగ్య రంగంలో ముఖ్యమంత్రి, దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి తెచ్చిన విధానాలను ఆదర్శంగా తీసుకోవాలి. క్షేత్రస్థాయి నుంచి ఉన్నతస్థాయి వరకు వైద్య ఆరోగ్యరంగాన్ని ప్రక్షాళన చేసేందుకు ఆరోగ్య రంగం నిపుణులతో కమిటీని ఏర్పాటు చేస్తున్నా. ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి పీవీ రమేష్ సీఎం కార్యాలయం తరఫున సమన్వయ బాధ్యతలు నిర్వర్తిస్తారు. ఈ కమిటీ అధికారులతో చర్చించి 45 రోజుల్లో తగిన సూచనలతో నివేదికను సమర్పిస్తుంది. దేశం మొత్తం మనవైపు చూసేలా వైద్యఆరోగ్య శాఖకు గత వైభవాన్ని తీసుకురావాలి. గతంలో ఆరోగ్యశ్రీ, 108 వంటి పథకాలు పలు రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకున్నాయి. 108, 104 సర్వీసులను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేయాలి. అంబులెన్సుల స్థితిగతులు, పనితీరుపై నివేదిక ఇవ్వండి.

ప్రభుత్వాసుపత్రులు మెరుగుపరచాలి

అన్ని రకాల ప్రభుత్వాసుపత్రులను ప్రైవేటు ఆసుపత్రులకంటే మెరుగ్గా తీర్చిదిద్దాలి. వాస్తవాలకు దగ్గరగా అందరూ పనిచేయాలి.

గత నాలుగేళ్లలో లెఖ్కలు కేవలం డ్యాష్ బోర్డులకు పరిమితం అయ్యాయి. ఆపరేషన్ థియేటర్లలో విద్యుత్తు, సరఫరా జరగక సెల్‌ఫోన్ వెలుతురులో శస్త్రచికిత్స చేయటం, రోగులను ఎలుకలు కొరకటం వంటి దురదృష్టకర సంఘటనలు చోటుచేసుకున్నాయి. అవినీతిని ఎంత మాత్రం సహించేది లేదు. అధికారులు తాము పనిచేసే విభాగం తమ సొంతమని భావిస్తే ఫలితాలు బాగుంటాయి. వైద్య పరికరాలు, మందులు, మౌలిక సౌకర్యాల కల్పన టెండరింగ్ విధానాలు పునఃసమీక్షించాలి. నకిలీ మందులు, నాణ్యతలేని ఔషధాల విషయంలో కఠినంగా వ్యవహరించాలి. పోస్టుల భర్తీ, ఆర్థిక అవసరాలు, మౌలిక అభివృద్ధిపైతక్షణమే నివేదిక రూపొందించాలి. ప్రతి ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో ఉన్న అవసరాలు ఏంటి? ప్రభుత్వం నుంచి ఏం కావాలి? మౌలికంగా, ఆర్థికంగా ఎటువంటి అవసరాలు తీర్చాలో వెంటనే తెలియచేయాలి. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో సీట్లు పెంచేందుకు ఎందుకు అడ్డంకులు ఎదురవుతున్నాయో సమీక్షించి విద్యార్థులకు మేలు చేయాలి" అని ముఖ్యమంత్రి సూచించారు. సమీక్షా సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎల్వీ సుబ్రహ్మణ్యం, సలహాదారు అజయ్‌కల్లం, వైద్య విధాన పరిషత్ సంచాలకులు అరుణ, వైద్య విధాన పరిషత్ కమిషనర్ దుర్గాప్రసాద్, ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు సీఈఓ సుబ్బారావు, వైద్య విద్య సంచాలకులు బాబ్జీ, శశాంక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

'మెడిటెక్ జోన్'పై ముఖ్యమంత్రి ఆరా!

ఈనాడు, అమరావతి: విశాఖ మెడిటెక్ జోన్ వ్యవహారంపై ప్రత్యేకంగా మరోసారి చర్చిద్దామని ముఖ్యమంత్రి జగన్ వ్యాఖ్యానించారు. వైద్య ఆరోగ్య శాఖపై సమీక్ష జరిపిన సందర్భంగా మెడిటెక్ జోన్ గురించి చర్చకు వచ్చినప్పుడు ఇందులోనే కదా! లగడపాటికి చెందిన ల్యాంకో ప్రమేయం ఉంది అని ప్రస్తావించినట్టు తెలిసింది. వైద్యసేవల్లో ప్రైవేట్ భాగస్వామ్యాన్ని తగ్గించాలని సీఎం వ్యాఖ్యానించినట్టు తెలిసింది. వైద్య సేవల్లో పీపీపీ విధానం కింద అమలు చేస్తున్న పథకాల గురించి అధికారులు వివరిస్తున్నప్పుడు తొలుత ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని సీఎం సూచించారు.

LIC HFL
LIC HOUSING FINANCE LTD
Building homes. Nurturing relationships.
ఆన్‌లైన్ హోమ్ లోన్ బొనాంజా
₹7000/-* విలువ గల గిఫ్ట్ ఓచర్ పొందండి (రుణవితరణపై)
హోమ్ లోన్ సంవత్సరానికి @ 8.80% నుంచి
ఆన్‌లైన్‌లో www.lichousing.comలో దరఖాస్తు చేసుకోండి
*పరిమిత కాల ఆఫర్. ఆన్‌లైన్ దరఖాస్తుకు మాత్రమే చెల్లుతుంది. లోన్ ఎలిజిబిలిటీ హెచ్‌ఎఫ్‌ఎల్ విధివిధానాలపై మేరకు ఉంటుంది.

డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ

- ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు పేరు మార్పు

ఈనాడు, అమరావతి: ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు పేరును డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీగా ప్రభుత్వం మార్చింది. సీఎం క్యాంప్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన వైద్య ఆరోగ్య శాఖ సమీక్షా సమావేశంలో సీఎం జగన్ ఈ నిర్ణయాన్ని ప్రకటించారు. వైఎస్ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని ఇప్పటివరకు ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టుగా వ్యవహరిస్తున్నారు.

ప్రత్యేక కమిటీ సిఫార్సులకు అనుగుణంగా...: నవరత్నాల కింద వైద్యం ఖర్చు రూ.1000 దాటితే ఆరోగ్యశ్రీ పథకాన్ని వర్తింప చేస్తామని వైకాపా ప్రకటించింది. ఎక్కడ చికిత్స చేయించుకున్నా (హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, ఇతర) ఆరోగ్యశ్రీ వర్తింప చేస్తామని కూడా హామీ ఇచ్చింది. ఆరోగ్యశ్రీ కింద తీసుకురావాల్సిన మార్పులపై ముఖ్యమంత్రి ప్రకటించిన కమిటీ ప్రభుత్వానికి సిఫార్సు చేస్తుంది.

తెల్లరేషన్‌కార్డుదారులకు 1059 రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయి. ఉద్యోగుల ఆరోగ్య పథకం కింద 1885, ఆయుష్మాన్ భారత్ కింద 1390 రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయి. వీటిల్లో కొన్ని 1059 వైద్య సేవల్లో ఉండగా మరికొన్ని లేవు. వీటిని నిశితంగా పరిశీలించిన అనంతరం అదనంగా మరో 1000 రకాల వైద్య సేవలను చేరిస్తే బాగుంటుందని అధికారులు అభిప్రాయపడుతున్నారు.

శ్రీవారిని దర్శించుకున్న జస్టిస్ ఇందిరా బెనర్జీ

తిరుమల, న్యూటుడే: సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఇందిరా బెనర్జీ సోమవారం ఉదయం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. న్యాయమూర్తికి తితిదే అధికారులు స్వాగతం పలికి శ్రీవారి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

శ్రీవారిని దర్శించుకుని వస్తున్న సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఇందిరా బెనర్జీ

తానా మహాసభల్లో మెగా ఆటల పోటీలు

జులై 4 నుంచి 6 వరకు వాషింగ్టన్‌లో నిర్వహణ

ఈనాడు, అమరావతి: అమెరికాలోని వాషింగ్టన్ డీసీలో జులై 4వ తేదీ నుంచి 6 వరకు జరిగే 22వ తానా మహాసభల్లో మెగా ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు కాన్ఫరెన్స్ బృందం ఒక ప్రకటనలో తెలిపింది. తెలుగు రాష్ట్రాల నుంచి రాజకీయ నేతలు, పారిశ్రామికవేత్తలు, సినిమా కళాకారులు, రంగస్థల నటులు, గాయనీగాయకులు, సాహితీవేత్తల హాజరవుతున్నట్లు సభ్యులు వివరించారు. స్థానిక తెలుగు ప్రజలను ఇందులో భాగస్వాములు చేయడంతో పాటు వారిలోని ప్రతిభను వెలికి తీసేందుకు వివిధ కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తానా క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు 3,200 డాలర్ల బహుమతి అందిస్తున్నట్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

హైదరాబాద్‌లో మరో అంతర్జాతీయ సదస్సు

ఈనెల 9 నుంచి 21 వరకు నిర్వహణ

ఈనాడు డిజిటల్, హైదరాబాద్: మరో అంతర్జాతీయ సదస్సుకు హైదరాబాద్ వేదిక కానుంది. ఈనెల 9 నుంచి 21 వరకు నొవాటెల్‌లో జాతీయ మత్స్య అభివృద్ధి సంస్థ (ఎన్ఎఫ్‌డీబీ) ఆధ్వర్యంలో 'ఇండియన్ ఓషన్ ట్యూనా కమిషన్' ఓ సదస్సు నిర్వహించనుంది. ట్యూనా జాతి చేపల సంతతి పెంపొందించడం, వాటి సంరక్షణ, ట్యూన్ మాంసం ఉత్పత్తిని విస్తృతం చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. 33 దేశాల ప్రతినిధులు పాల్గొనే సదస్సు తొలిసారిగా భారత్‌లో జరుగుతుందని మత్స్యశాఖ కమిషనర్ సువర్ణ తెలిపారు. ట్యూనా మాంసం వినియోగానికి ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవాలని భావిస్తున్న కమిషన్, 23వ సదస్సుకు హైదరాబాద్‌ను ఎంచుకుందని ఆమె పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం లిమిటెడ్
(రిజిస్టరు నెం.AMC/KNA/DCO/2016/122)
డోరు నెం. 54-16-3/3, ఫ్లాట్ నెం. 48, రోడ్ నెం. 3, లయోలా గార్డెన్స్, విజయవాడ-520008. ఫోన్: 0866-2452129.
ఇ-మెయిల్: housing.emp@gmail.com, www.aphousingsociety.com
Ref : 9/EC/2019 Dt: 03-06-2019
ప్లాటు కొనుగోలు కొరకు దరఖాస్తు ఆహ్వానము
సొసైటీ ప్రయోజనార్థంగా అభివృద్ధి చేస్తున్న మా సభ్యుల కొరకు ఆదరావపేట దగ్గర కేతనకొండ ఉద్యోగ కాలనీలో సభ్యత్వం మరియు ప్లాట్లు కొనుగోలు కొరకు అర్హులైన వారి నుండి దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నది.

కాలనీ అభివృద్ధి చేస్తున్న ప్రదేశం:	సమీపంలోని గ్రామం, కేతనకొండ గ్రామ పంచాయితీ, ఇబ్రహీంపట్నం మండలం, కృష్ణాజిల్లా, (విజయవాడ- హైదరాబాద్ జాతీయ రహదారికి 1 KM దూరంలో)	
ప్రతిపాదిత లే అవుట్ మొత్తం విస్తీర్ణం:	ఎకరాలు 70.19 సెంట్లు	
ఇప్పటికే సొసైటీ పేరున రిజిస్టర్ అయిన భూమి విస్తీర్ణం	ఎకరాలు 50.54 సెంట్లు	
మొత్తం ప్లాట్లు అంచనా:	800 ప్లాట్లు	
ప్రస్తుత సభ్యులకు కేటాయించగా మిగిలిన ప్లాట్ల సంఖ్య:	150 ప్లాట్లు	
ప్లాటు సైజులు (చదరపుటలలో):	165, 244, 300, 400 చదరపుటలు (400 చదరపుటలు గెజిటెడ్ అధికారులకు మాత్రమే)	
ధర:	చదరపు ఒక్కింటికి రూ. 7,750/- అన్ని డెవలప్‌మెంట్లతో కలిపి (రిజిస్ట్రేషన్ చార్జీలు అదనం)	
బ్యాంక్ లోన్ సదుపాయం:	SBI లేదా ఆంధ్రాబ్యాంక్ వారి నుండి లభించును	
దరఖాస్తులేయుటకు ఎవరు అర్హులు:	ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 13 జిల్లాలలో పనిచేస్తున్న రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు దరఖాస్తు చేసి కొనుటకు అర్హులు, గెజిటెడ్ నాన్ గెజిటెడ్ క్లాస్-IV మొదలగు హోదాల ఉద్యోగులు, APSRTC & ఇతర కార్పొరేషన్లు, BSNL, బ్యాంక్, రైల్వే, పోస్టల్ మొదలగు అన్ని రకాల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు అవకాశం కలదు.	

ప్లాటు పొందు విధానం: ఎ) రూ. 1500/-లు చెల్లించి సొసైటీలో సభ్యత్వం తీసుకొనవలెను, బి) ప్లాటు దరఖాస్తుతో పాటు మొత్తం విలువలో 40% అనగా చదరపుటకు రూ 3,100/- అడ్వాన్సుగా చెల్లించి సేల్ అగ్రిమెంటు పొందవలెను. సి) మిగిలిన మొత్తం రిజిస్ట్రేషన్ సమయంలో చెల్లించవలెను. డి) AP CRDA నుండి లే అవుట్ అనుమతి రాగానే సభ్యులందరి సమక్షంలో లాటరీ పద్ధతిలో ప్లాట్లు కేటాయించబడును

చెల్లింపులు: అన్ని చెల్లింపులు ఖచ్చితంగా బ్యాంక్ ట్రాన్స్‌ఫర్ / చెక్కు / డి.డి. ద్వారా మాత్రమే చెల్లించవలెను. నగదు ఎట్టి పరిస్థితులలోనూ తీసుకొనబడదు

మిగిలిన వివరములకు సొసైటీ ఆఫీసును స్వయంగానీ లేదా 9100666208/ 9100666219, 0866-2452129లను సంప్రదించగలరు.
తేదీ: 03-06-2019 సం/- సెక్రటరీ

*CT100 KS అలాయ్ CBS కోసం ఎక్స్-షోరూమ్ ఆంధ్రప్రదేశ్ ధర. నియమ నిబంధనలు వర్తిస్తాయి. ఉచిత 5 ఏళ్ళ ఓన్ డ్యామేజ్ ఇన్సూరెన్స్ CT100ES, CT100KS అలాయ్, CBS మరియు non-CBS మోడల్స్ రెండింటికీ పైన ఎంపిక చేయబడిన రాష్ట్రములలో మాత్రమే లభిస్తుంది. బజాజ్ లైసులు అన్నింటికీ పైన ఉచిత 5 ఏళ్ళ వారంటీ అన్ని రాష్ట్రములలో లభిస్తుంది. వివరాల కోసం దయచేసి సందర్శించండి www.bajajauto.com/doubleblachat. ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా ఆఫ్ర్ ఆధారులలోనూ మార్పులూ చేర్పులూ చేయబడుతుంటే లేదా పెరిగా ఆధారులు లేదా అన్ని ఆధారులను నిలుపుకోగలుగుతే బజాజ్ ఆఫీసు నార్మ పాట్నులు గలుగు. ఉచిత ఇన్సూరెన్స్ ఆధారంలో థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ మరియు కంపల్సరీ పర్సనల్ యాక్సిడెంట్ కవర్ భాగం కాదు. సూచించబడిన ఇన్సూరెన్స్ పాలసీ మొత్తం ఆయా సేల్స్ డీలర్లను బట్టి లేదా ఇన్సూరెన్స్ కంపెనీ బట్టి మారుతుంటుంది. **బజాజ్ ఆటోకు, ఇన్సూరెన్స్ పాలసీల విక్రయం విషయంలో ఏకక్షణంలోనూ లేదా పరోక్షంగానూ ప్రమేయం లేదు.** సీటీఎమ్ మరియు ఆయా డీలర్ల నియమ నిబంధనలను బట్టి సీటీఎమ్ ఆఫర్ ఉంటుంది. ఎంపిక చేసిన ప్రాంతాలలో మరియు ఎంపిక చేసిన డీలర్లకు మాత్రమే సీటీఎమ్ ఆఫర్ వర్తిస్తుంది. సీటీఎమ్ ఆఫర్ నియమంలో స్థిరమైనదిగా పూర్తిగా డీలరుపై చెందు ఉంటాయి. ***ఫైనాన్సర్ యొక్క తుది నిర్ణయం పైన ఫైనాన్స్ ఆధారపడి ఉంటుంది. ప్రసిద్ధిగా ఫీజు అదనం.

Authorised Dealers For Bajaj Auto Ltd.: Vijayawada VARUN BAJAJ 0866-6610501,9966383555 • Gudiwada VARUN BAJAJ 0866- 247285, 9885180311 • Guntur SRI SIDDHI VINAYAKA BAJAJ 9100961204, 9100551152 • Tenali VARAHI BAJAJ 226778, 225668, 9959234569 • Bhimavaram VARUN BAJAJ 8297040888, 7799681666 • Eluru MOHANA SAI BAJAJ 227518, 7799771997 • Ongole TIRUMALA BAJAJ 6309601833, 08592-283656 • Chirala TIRUMALA BAJAJ 9292002004, 08594-230888 • Nellore MGB BAJAJ 9247000009, 9299999987. **Authorised Service Centre:** : I TOWN 9885180278, GANDHI NAGAR 9885180307, NUNN 9885706839, KANURU 8297265444, BHAVANIPURAM 9885002391, MACHAVARAM 8297215333, AUTO NAGAR 9885002241, NANDIGAMA 9885180284, KANCHIKACHERLA 9885001463, IBRAHIMPATNAM 9885180274, MYLAVARAM 9052421177, TIRUVURU 9885180306, 9885810692, GAMPALAGUDEM 8297225444, NUZIVIDU 9885180296, VISSANNAPET 9703637459, 9951657262, JAGGAYYAPET 9885180279, AGIRIPALLI 8297913888, MACHILIPATNAM 9885110333, KAIKALURU 9885180281, KALIDINDI 8297066111, CHALLAPALLI 9885114445, AVANIGADDA 9703219996, VUYYURU 08676-236263, 9885107476, KANKIPADU 9885163222, GANNAVARAM 9885180263, HANUMAN JUNCTION 8297181666, KOTHAPETA 9100551152, KORITIPADU 9100961209, SATTENAPALLI 8978972567, NARASARAOPET 9100992644, VINUKONDA 9440138786, MACHERLA 9866455436, PIDUGURALLA 9100961207, CHILAKALURIPET 9246758222, AMARAVATHI 9010705020, MANGALAGIRI 9100961208, REPALLE 8712418610, CHERUKUPALLI 9866638571, PONNUR 8121423961, BAPATLA 9666012603, PALAKOLLU 9885300571, NARASAPURAM 8297126444, AKIVEEDU 9703500077, TANUKU 8142511888, TP GUDEM 9160572111, PENTAPADU 9000545563, MOGULTOUR 9985159666, GANAPAVARAM 9581457111, DEVARAPALLI 9396604455, NEDADHAVOLU 9052511888, DEVRAPALLI 9396604455, PENUGONDA 9885677561, KOUVR 9989205372, CHINTALAPUDI 9492364666, JANGAREDDIGUDEM 7799771993, BHIMADOLE 9963778007, NALLAJERLA 7999771978, JEELUGUMILLI 707567900, KOYYALAGUDEM 9392235585, NARAYANAPURAM 9010108662, KAMAVARAPUKOTA 9133479797, RAMNAGAR 9502679279, KANDUKUR 9866244688, SINGARAYAKONDA 9550084101, CHIMAKURTHY 9059377746, PAMURU 9160609062, DARSI 9346225079, MARKAPURAM 9246468272, KANIGIRI 9440873458, MADDIPADU 9849345709, GIDDALURU 9949334308, EAST GANGAVARAM 8897098369, MARTUR 9246465401, INKOLLU 9246465460, ADDANKI 9246462426, GUDUR 9848877391, KOTA 9848680172, NAIDUPET 9246777142, SULLURPET 8885012647,VENKATAGIRI 9885499280, KAVALI 8008654909, ATMAKUR 8019738534, BUCHI 8919020446, DUTTALURU 9440921543.

CHANDIGARH UNIVERSITY
www.cuchd.in
1800 200 0025
Discover. Learn. Empower.

Limca Book of Records for Highest Number of Companies for Placements on-campus in One Academic Year
100+ MNCs common with IITs & NITs
CU shares leading corporate for Campus Placements
35+ Companies Offering more than 10 Lacs (PA)
Fortune 500 Companies recruit from CU
World's leading product based companies
recruit from CU (Microsoft, Amazon, Google, HPE, IBM, SAP, Xerox, Dell, Adobe, Flipkart to name a few)
UNIVERSITY WITH BEST PLACEMENTS! - Adjudged by WCRC
627 MNCs to choose from | 6314 Placements offered | 31.77 LPA Our highest package offered
PLACEMENT HIGHLIGHTS: BATCH 2018-19
24,190 Placement Offers since 2013 from 2700 companies which visited CU for Campus Placements
ADMISSIONS 2019-20
• Engineering • Business Management • Commerce • Computing • Tourism & Hospitality • Architecture • Pharmacy • Physiotherapy • Optometry
• Nutrition & Dietetics • Clinical Psychology • Medical Lab Technology • Forensic Science • Biotechnology • Industrial Microbiology • Basic Sciences • Animation, Gaming & VFX • Film Studies
• Economics • Agricultural Sciences • Law • Media Studies • Fashion & Design • Fine Arts • Interior Design • Humanities • Yoga
CUSAT Scholarships worth ₹ 10 Crores http://cusat.cuchd.in
CHANDIGARH UNIVERSITY FASTTRACK APPLICATION 2019-20
Hyderabad Office: 89782 95401 6-3-887, 2nd Floor, MCP Arcade, Raj Bhavan Road, Somajiguda
Vijaywada Office - 90325 25353 Dr. No- 39-14-5 , 1st Fl., Datti Simhadri Street, Lobbipeta, Opp. Gateway Hotel, Bundar Road
CAMPUS: NH-95, Chandigarh-Ludhiana Highway, Greater Mohali, Punjab

ఈనాడు

వివాదాస్పద 'సూత్రం'

భిన్న భాషా సంస్కృతులున్న భారత్ మెరుగైన విద్యాగంధం అందుకోవడంతోపాటు, ఓ జాతిగా మరింత సమగ్రతను సంతరించుకొంటుందని పేర్కొంటూ- త్రిభాషా సూత్రాన్ని జాతీయ విద్యా విధానం ముసాయిదా సూటిగా ప్రతిపాదించడం పెను వివాదగ్రస్తమైంది. మూడేళ్ల ముందస్తు బడితో మొదలుపెట్టి బాలల్లో మాతృభాషలోనే విజ్ఞాన బీజాలు నాటాలన్న కస్తూరి రంగన్ కమిటీ- గ్రహణ శక్తి అపారంగా ఉండే ఆ దశలోనే మరో రెండు భాషల్నీ బోధించాలంటూ విస్పష్ట సూచన చేసింది. హిందీ మాట్లాడే రాష్ట్రాల్లో ఇంగ్లిషుతోపాటు ఆధునిక భారతీయ భాషల్లో ఒకదాన్ని ఎంచుకోవాలని; అదే హిందీయేతర రాష్ట్రాల్లో స్థానిక భాషతోపాటు హిందీ అంగ్లం బోధన సాగాలని వివరించింది. త్రిభాషా సూత్రం పేరిట హిందీని బలవంతంగా రుద్దే ధోరణుల్ని ఏమాత్రం సహించేది లేదంటూ తమిళనాడు తీవ్రంగా విరుచుకుపడగా- పశ్చిమ్‌బంగ, మహారాష్ట్ర, కర్ణాటక, కేరళల్లోనూ నిరసన స్వరాలు వినిపించాయి. కస్తూరి రంగన్ కమిటీ కేంద్రానికి సమర్పించింది కేవలం ముసాయిదాయేనంటూ, జనాభిప్రాయంతోపాటు రాష్ట్ర ప్రభుత్వాల సూచనల్నీ పరిగణనలోకి తీసుకొన్నాకే నయా విద్యావిధానం తుది రూపు ఖరారవుతుందని కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, జయశంకర్ చెప్పినా ఆందోళనలు సద్దుమణగనే లేదు. విద్యా విధానానికి సంబంధించిన కొన్ని పాత ప్రతుల్ని క్రోడీకరించేటప్పుడు ఒక తప్పుడు పేరా ముసాయిదాలోకి చేరిందన్న కమిటీ సభ్యుడి వివరణ ప్రభావశూన్యం కావడంతో- యుద్ధ ప్రాతిపదికన కేంద్రమే నష్ట నివారణ చర్యకు ఉపక్రమించిందిప్పుడు! తప్పనిసరి హిందీ బోధన అని ఉన్న పదబంధాల్ని తొలగించి కొత్తగా వాక్యనిర్మాణ కూర్పుతో ముసాయిదాను సరిదిద్దినా- త్రిభాషా సూత్రం తాలూకు స్ఫూర్తి దేశవ్యాప్తంగా రవళించాలన్న ఆకాంక్ష యథాతథంగానే ఉంది. మాతృభాషతోపాటు జీవన నైపుణ్యాల మెరుగుదలకు ఆంగ్లం నేర్చితే సరిపోయేదానికి త్రిభాషా సూత్రం పేరిట పసిమెదళ్లపై ఒత్తిళ్లు పెంచేలా నేలబిడిచి సాములెందుకో కేంద్రమే బదులివ్వాలి!

భిన్నత్వంలో ఏకత్వ భావనను కట్టుదిట్టంగా పేని జాతి సమైకృత, భాషాపర సఖ్యత నెలకొల్పడమే లక్ష్యంగా త్రిభాషా సూత్రం ప్రతిపాదన 1961నాటి ముఖ్యమంత్రుల భేటీలో వెలుగుచూసింది. 1968లో రూపుదిద్దుకొన్న తొలి జాతీయ విద్యావిధానం- ప్రాథమికోన్నత స్థాయిలో త్రిభాషా సూత్రాన్ని అమలు చెయ్యాలని ప్రతిపాదించింది. తమిళనాడు, పుదుచ్చేరి, త్రిపుర తప్ప తక్కిన రాష్ట్రాలు విద్యావ్యవస్థలో ఈ త్రిభాషా సూత్రాన్ని ఆమోదించాయి. హిందీ రాష్ట్రాలు ఆంగ్లంతోపాటు మరో ఆధునిక భారతీయ భాష నేర్వాల్సి ఉన్నా వాటిని పక్కనపెట్టి అవి సంస్కృత బోధనకే మళ్లడంతో త్రిభాషా సూత్రం స్ఫూర్తి ఆచరణలో కొడిగట్టిపోయింది. హిందీ ఆధిపత్యాన్ని ఏమాత్రం సహించేదిలేదంటూ, దాన్ని బలవంతంగా రుద్దే ధోరణుల్ని తీవ్రంగా ప్రతిఘటిస్తున్న తమిళనాడు- దశాబ్దాలుగా ద్విభాషా సూత్రాన్నే అమలు చేస్తోంది. రాజ్యాంగ సభ నిర్ణయానుసారం 1965 గణతంత్ర దినోత్సవనాటినుంచి రాష్ట్ర భాషగా హిందీ చలామణీ కావాల్సి ఉన్నా- దక్షిణాది రాష్ట్రాల మనోభావాల్ని మన్నిస్తూ నెహ్రూ 1963లో అధికార భాషల చట్టాన్ని ప్రతిపాదించారు. 1965 జనవరిలో హిందీ వ్యతిరేక ఆందోళనలతో తమిళనాడు అట్టుడికిన నేపథ్యంలో- నెహ్రూ హామీ అనుసారం ప్రజలు కోరినంతకాలం ఆంగ్రభాషా వినియోగాన్నే కొనసాగిస్తామని ప్రధానిగా లాల్ బహదూర్ శాస్త్రి భరోసా ఇచ్చారు. హిందీయేతర రాష్ట్రాల సమ్మతి లేకుండా ఆ ఏర్పాటులో ఎలాంటి మార్పూ ఉండబోదనీ ఆనాడు ఇచ్చిన అయిదు హామీల్లో కరాఖండీగా చాటారు. త్రిభాషా సూత్రం మాటున బడుల్లో హిందీని మళ్లీ దొడ్డిదారిన రుద్దబోతున్నారన్న రాజకీయ భయాందోళనలే నేడు ప్రతిధ్వనిస్తున్నాయి. వాటిని పటాపంచలు చెయ్యడంతోపాటు చిన్నారుల మేధా వికాసమే లక్ష్యంగా ద్విభాషా విధానాన్ని అమలు చెయ్యడమే శ్రేయస్సాధకమవుతుంది!

జాతీయ అనుసంధాన భాషగా హిందీకి సత్వరం పట్టాభిషేకం చెయ్యాలన్న పాలకుల పెడధోరణులు ఆయా సందర్భాల్లో ఎలా వికటించిందీ కొన్ని దశాబ్దాల చరిత్రే చాటుతోంది. కేంద్ర సర్కారు కార్యాలయాలన్నింటిలోనూ 'హిందీవారం' పాటించాలని, రాత కోతలన్నీ హిందీలోనే సాగాలని వివాదాస్పద ఫర్మానా జారీ చేసిన రాజీవ్ జమానాలోనే మరో కీలక సూచనా వెలుగు చూసింది. దేశవ్యాప్తంగా అన్ని స్కూళ్లలోనూ సెకండరీ స్థాయిలో హిందీని నిర్బంధంగా బోధించాలని భారతీయ విద్యాపరిశోధన, శిక్షణ మండలి చేసిన ప్రతిపాదన, మోడల్ స్కూళ్లలో హిందీని బోధన భాష చెయ్యాలన్న ఆలోచన వివాదాల తేనెతుట్టెను కదిపాయి. విద్యా సంస్థల్లో బోధన భాషగా ఆంగ్లాన్ని రద్దు చేసేసిన ములాయంసింగ్, ప్రభుత్వ వ్యవహారాల్లో ఉత్తర ప్రత్యుత్తరాల్లో హిందీనే వినియోగించాలంటూ 1990లో ముఖ్యమంత్రిగా ఆదేశించారు. 'మీరు హిందీలో ఉత్తరం రాస్తే, మేము తమిళంలో బదులిస్తా'మన్న కరుణానిధి హెచ్చరికతో ములాయం మాట మార్చారు! దండలో దారంలా భారతీయతే భిన్న భాషా సంస్కృతుల్ని కట్టి ఉంచుతున్నప్పుడు, ఆ సౌహార్దాన్ని కదలబార్చేలా దుందుడుకు నిర్ణయాలెందుకు? రెండేళ్లక్రితం తమిళనాట మైలురాళ్లపై ఆంగ్లంలో ఉన్న రాతల్ని చెరిపేసి హిందీలో రాయడం ఆగ్రహావేశాలు రగుల్కొల్పింది. పాఠశాలల్లో మాతృభాషతోపాటు ఆంగ్లాన్ని బోధిస్తే విద్యార్థిగా భిన్న వేదికలమీద విషయ సేకరణకు, వ్యక్తిత్వ వికాసానికి అక్కరకొస్తుంది. ముమ్మందు వేరే భాష నేర్చుకోవాల్సి వస్తే వ్యక్తిగత అవసరం, ఇష్టాయిష్టాల మేరకు ముందడుగు వెయ్యగల అవకాశం ప్రతి పౌరుడికీ ఉంది. విద్య వికాసాన్ని ప్రోది చెయ్యాలేగాని, వివాదాల్ని రాజేయకూడదని గుర్తించాల్సిన సమయమిది!

సొంతింటి కల... సాకారమయ్యేదెలా?

ప్రజల ప్రాథమిక అవసరాల్లో ముఖ్యమైనది సొంతిల్లు. సమాజంలో గృహం అనేది వ్యక్తి ఆర్థిక స్తోమతను సూచిస్తుంది. అదే సమయంలో అతడికి తగిన గుర్తింపునూ ఇస్తుంది. ఏడు దశాబ్దాల స్వతంత్ర భారతావనిలో సొంతిల్లు నేటికీ కోట్ల ప్రజానీకానికి కలగానే మిగిలింది. కొంత మంది జీవితకాలంలో ఈ సౌకర్యాన్ని సమకూర్చుకోలేకపోతున్నారు. బ్యాంకులు విస్తృతంగా రుణ సౌకర్యం కల్పిస్తున్నా ఇప్పటికీ సొంతిల్లు లేని వారి సంఖ్య కోట్లలో ఉంది. ఇందుకు కారణాలు అనేకం. అనేక కుటుంబాలు నేటికీ దారిద్ర్యరేఖకు దిగువనే ఉన్నాయి. ప్రభుత్వాలు ఆశించిన మేరకు పేదరికం తగ్గుముఖం పట్టడంలేదు. పట్టణాలు, నగరాల్లో ప్రజలు చాలీచాలని వేతనాలతో బతుకు సమరం సాగిస్తున్నారు. పూట గడవటమే కష్టమైన వీరు సొంతింటి ఆలోచన చేయలేకపోతున్నారు. ఇరుకైన గదుల్లో మూడు నాలుగు కుటుంబాలు జీవిస్తున్న పరిస్థితి నెలకొంది. దీంతో పండగలు, పబ్బాలకు ఇంటికి వచ్చే బంధు, మిత్రులను ఒకపూట ఉండమనే సాహసం చేయలేకపోతున్నారు. రోజురోజుకీ పెరిగిపోతున్న ఆర్థిక అంతరాలు తీవ్ర ప్రభావం చూపుతున్నాయి.

జనాభా గణాంకాల (2011) ప్రకారం 68 శాతం కుటుంబాలు గ్రామీణ ప్రాంతాల్లో ఉండగా, 32 శాతం మాత్రమే పట్టణ ప్రాంతాల్లో ఉంటున్నాయి. 53 శాతం గృహాలు సౌకర్యవంతంగా ఉండగా 47 శాతం సౌకర్యాల లేమితో కూనారిల్లుతున్నాయి. వీటిలో నివసించలేని పరిస్థితి నెలకొంది. సౌకర్యవంతమైన ఇళ్లలో ఒకే ఒక గది ఉన్న ఇళ్లు 41 శాతం మేర ఉన్నాయి. గరిష్ఠంగా ప్రతి కుటుంబంలో అయిదుగురు సభ్యులు లెక్కతేలుతున్నారు. వీరు నివసిస్తున్న ఇల్లు కేవలం 422-431 చదరపు అడుగులే ఉండటం వల్ల ఇబ్బందికరంగా మారింది. ఇరుకు ఇంట్లో ఇబ్బందులను ఎదుర్కొంటూ ప్రజలు బతుకు వెళ్ళదీస్తున్నారు. కొన్ని కుటుంబాలు పల్లెల్లో ఉపాధి అవకాశాలు లేక పొట్టచేతపట్టుకుని పట్టణ ప్రాంతాలకు తరలివెళ్తున్నాయి. అక్కడ చిన్నాచితక పనులు, రోజువారీ కూలీ పనులు చేసుకుంటూ పొట్టపోసుకుంటున్నారు. వారి ఆర్థిక స్తోమత మేరకు అద్దె ఇళ్లు దొరకడం కష్టంగా మారింది. వీరి సంపాదనలో సింహభాగం అద్దె చెల్లింపులకే సరిపోతోంది.



క్షేత్రస్థాయిలో సమస్యలతో సతమతం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గృహ నిర్మాణ పథకాలు చేపడుతున్నప్పటికీ అవి పూర్తిస్థాయిలో ప్రజల అవసరాలు తీర్చడం లేదు. రకరకాల చిక్కుముడులతో కూడిన నిబంధనలు, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యల కారణంగా ఆయా పథకాలు ప్రజలకు చేరువ కాలేకపోతున్నాయన్నది చేదు నిజం. తొలుత 1957లో గ్రామీణ గృహ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం తెరపైకి తీసుకువచ్చింది. ఈ పథకం ద్వారా ప్రతి కుటుంబానికి అయిదువేల రూపాయలు ఆర్థిక సహాయం అందచేసింది. ఫలితంగా 1974-79 నాటికి 67 వేల గృహల నిర్మాణాలు పూర్తయ్యాయి. తరవాత కాలంలో 1980లో, 1983లో ప్రవేశపెట్టిన వివిధ కార్యక్రమాల ద్వారా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ఇళ్లు నిర్మించాలని ప్రభుత్వం సంకల్పించింది.

గృహ నిర్మాణ పథకాల నత్తనడక

గ్రామీణ ప్రాంతాల్లోని పేదల సొంతింటి కల సాకారమే లక్ష్యంగా 1985లో ఇందిరా ఆవాస్ యోజన పథకానికి శ్రీకారం చుట్టారు. 1989లో ప్రారంభమైన జవహర్ రోజ్‌గార్ యోజన పథకం నుంచి ఆరు శాతం నిధులను ఎస్సీ, ఎస్టీ వర్గాల గృహనిర్మాణ కార్యక్రమానికి వెచ్చించారు. 1996లో ఇందిరా ఆవాస్ యోజన పథకం ప్రారంభించారు. ఈ పథకం సైతం పేదల సొంతింటి కలను పూర్తిస్థాయిలో నెరవేర్చలేకపోయింది. ఇందులో అనేక అక్రమాలు జరిగాయని 2014 నాటి కాగ్ (కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్) నివేదిక ఎండగట్టింది. లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత లోపించిందని, వారికి గృహ రుణాలు బ్యాంకుల నుంచి సకాలంలో అందలేదని, ఇళ్ల నిర్మాణాల్లో నాణ్యత లోపించిందని నివేదిక స్పష్టంగా పేర్కొంది.

ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ పథకం ద్వారా అత్యధికంగా లబ్ధిపొందిన వారి రాష్ట్రాలు (2019 జూన్ 2 నాటికి)

రాష్ట్రం	గృహాలు
మధ్యప్రదేశ్	13,58,838
పశ్చిమ్‌బంగ	13,43,856
ఉత్తర్‌ప్రదేశ్	12,45,769
బిహార్	9,54,003
ఛత్తీస్‌గఢ్	8,45,273
అతి స్వల్పంగా లబ్ధి పొందిన రాష్ట్రాలు	
నాగాలాండ్	14
గోవా	22
అరుణాచల్‌ప్రదేశ్	82
మిజోరమ్	1422
హిమాచల్‌ప్రదేశ్	2555

ఆధారం: ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్-గణంకాలు

ఉత్తరాది ప్రాంతానికే లబ్ధి

గృహ నిర్మాణ పథకాల వల్ల లబ్ధి పొందుతున్న రాష్ట్రాల్లో ఉత్తరాది ప్రాంతానివే ముందంజలో ఉన్నాయి. ఈశాన్య రాష్ట్రాలతోపాటు కేంద్రపాలిత ప్రాంత ప్రజలకూ అన్యాయం జరుగుతోంది. కొన్నిరాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నాయి. తమ సొంత పథకాలకే ప్రాధాన్యం ఇస్తున్నాయి. తెలంగాణ ప్రభుత్వం రెండు పడక గదుల పథకానికి శ్రీకారం చుట్టింది. ప్రతి గృహనిర్మాణానికి అయిదు లక్షల రూపాయలు వెచ్చిస్తోంది. దీన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని ముందుకు సాగుతోంది. ప్రభుత్వ అత్యంత ప్రాధాన్య కార్యక్రమాల్లో ఇదొకటి.

పేదలకు గృహ సదుపాయం కల్పించాలనే లక్ష్యం గొప్పదే! కానీ లబ్ధిదారుల ఎంపికలో ప్రాంతాల వారీగా వ్యత్యాసాలు కనబడుతున్నాయి. అన్ని రాష్ట్రాలకు తగిన ప్రాధాన్యం ఇస్తూ పేదలకు న్యాయం చేయాల్సిన బాధ్యత ఆయా ప్రభుత్వాలపై ఉంది. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా గృహ నిర్మాణానికి ఇవ్వడం చేస్తున్న సహాయాన్ని పెంచాల్సిన అవసరం ఉంది. ఈ విషయంలో అధికార యంత్రాంగం మరింత చొరవ చూపాలి. బ్యాంకుల సైతం నిబంధనల పేరుతో అడ్డుపడకుండా ఉదారంగా వ్యవహరించాలి. బ్యాంకు రుణ సదుపాయాన్ని రెండు లక్షల రూపాయలకు పెంచితే లబ్ధిదారులకు ఎంతో వెసులుబాటు కలుగుతుంది. గృహ నిర్మాణ కార్యకలాపాలపై ప్రభుత్వం మూడేళ్లుగా చొరవ చూపిన మాట వాస్తవం. దీన్ని మరింత పట్టుదలతో ముందుకు తీసుకెళితే సత్ఫలితాలు సమకూరుతాయి!

– డాక్టర్ నిలువేరు హరినాథ్
(రచయిత- 'సెస్'లో రీసెర్చ్ అసిస్టెంట్)

అందరికీ ఇళ్లు అందమైన నినాదమే!

प्रधानमंत्री आवास योजना

పేదలకు గృహనిర్మాణమే లక్ష్యంగా ఆయా పథకాల్లో మార్పులు తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం సంకల్పించింది. ఇందులో భాగంగానే 2016 ఏప్రిల్‌లో ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ పథకానికి శ్రీకారం చుట్టింది. దీని ద్వారా 'అందరికీ ఇళ్లు' అనే నినాదంతో 2021-22 కాలం నాటికి 2.91 కోట్ల గృహాలు నిర్మించాలని లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. తొలిదశలో భాగంగా 2016-19 మధ్యకాలంలో కోటి గృహాల నిర్మాణం ప్రారంభించింది. ఇందుకోసం సుమారు రూ.1.30 లక్షల కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేసింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 60:40 నిష్పత్తిలో నిధులు భరిస్తున్నాయి. ఇప్పటివరకు రూ.1.27 కోట్లు ఖర్చు చేశాయి. గతంలో ప్రతి గృహానికి ప్రభుత్వం రూ.70 వేల రుణసాయం చేసేది. ఇప్పుడు ఆ మొత్తాన్ని రూ.1.20 లక్షలకు పెంచింది. ఈశాన్య రాష్ట్రాలు, జమ్ముకశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల లబ్ధిదారులకు ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.1.30 లక్షలు అందచేస్తోంది. మరుగుదొడ్ల నిర్మాణం కోసం స్వచ్ఛభారత్ కార్యక్రమం ద్వారా అదనంగా పన్నెండు వేల రూపాయలు సమకూరుస్తోంది. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా లబ్ధిదారులు ఇంటి నిర్మాణం కోసం 90-95 రోజుల పాటు ఉచితంగా కూలీలను సమకూర్చుతోంది. అదనంగా మరో 70వేల రూపాయలు బ్యాంకుల నుంచి రుణం పొందేందుకు సహకారం అందిస్తోంది. అంతేకాక గృహాలకు తాగునీరు, విద్యుత్ సౌకర్యాన్ని వివిధ ప్రభుత్వ శాఖల నుంచి కల్పిస్తున్నారు. ఇప్పటివరకు 2016-19 మధ్యకాలంలో 89.04 లక్షల గృహాల నిర్మాణం పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు అంచనా. ఇది ఒకింత సానుకూల పరిణామంగానే భావించాల్సి ఉంది. లబ్ధిదారుల్లో సామాజిక వర్గాల వారీగా చూసినప్పుడు ఎస్సీలు 24.6 శాతం, ఎస్టీలు 24, మైనారిటీలు 10.2, దివ్యాంగులు 0.2, ఇతర వర్గాలవారు 41 శాతం ఉన్నారు.

కమలానికి కిరీటం

ఎ.సూర్యప్రకాశ్

సార్వత్రిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ కళ్లు చెదిరే విజయాలకు ప్రధాని నరేంద్ర మోదీపై వెల్లువెత్తిన సానుకూల ఓటే ప్రధాన కారణం. మరోవంక ప్రధానమంత్రి కేంద్రంగా కాంగ్రెస్ నాయకులు సాగించిన విద్వేషపూరిత ప్రచారానికి ప్రతికూలంగా ఓటు నమోదైంది. రాజకీయాల్లోకి ప్రవేశించకముందునాటి నరేంద్ర మోదీ ఆర్థిక పరిస్థితిని ఎగతాళి చేస్తూ విపక్షాలు చేసిన విమర్శలు బెడిసికొట్టాయి. కనీస ప్రమాణాలు పాటించకుండా రాజకీయ విమర్శల విషయంలో పార్టీలు దిగజారి వ్యవహరించిన తీరుకు ప్రజలు ఓటుతోనే సమాధానమిచ్చారు. విమర్శలు, ప్రతి విమర్శలకు సంబంధించి పార్టీలు ఎలా వ్యవహరించకూడదన్నదానికి ఈ ఎన్నికలు దర్పణం పట్టాయి.

కాంగ్రెస్ పార్టీ 2004లో 145 సీట్లు గెలుచుకొని మొత్తంగా 26.53 శాతం ఓట్లతో అధికారంలోకి వచ్చింది. 2009లో 206 సీట్లు గెలుచుకున్న కాంగ్రెస్ 28.55శాతం ఓట్లు దక్కించుకొంది. 2004, 2009 ఎన్నికల్లో అటుఇటుగా సగటున 28 శాతం ఓట్లు సాధించిన ఆ పార్టీ పదేళ్లపాటు ఈ దేశాన్ని పాలించింది. అయితే 2014లో బాజపా 282 సీట్లు సాధించి 31.34శాతం ఓట్లతో అధికారం చేపట్టడాన్ని మాత్రం కొందరు కాంగ్రెస్ నాయకులు ఎద్దేవా చేయడం గమనార్హం. తాజా సార్వత్రిక ఎన్నికల్లోనూ 300కుపైగా సీట్లు సాధించి 37.40శాతం ఓటు బ్యాంకుతో కమళదళం కేంద్రంలో అధికారం దక్కించుకోవడంపైనా కాంగ్రెస్ నాయకులు విమర్శలు ఎక్కుపెడుతున్నారు. 2014లో 31శాతం, 2019లో 37శాతం ఓట్లు సాధించి అధికారం చేజిక్కించుకున్న బాజపా పట్ల- దేశంలో 60శాతానికిపైగా ప్రజలు వ్యతిరేకంగా ఉన్నారన్న కోణంలో కొందరు విపక్షనేతలు విమర్శలు కొనసాగిస్తున్నారు. ఈ ఆరోపణ అర్థం లేనిది. బాజపా ఎన్డీయేలో భాగస్వామిగా ఉంది. కూటమిలోని భాగస్వామ్య పక్షాలతో కలిపి మొత్తంగా ఎన్డీయే 45శాతం ఓట్లు సాధించింది. నిజానికి విపక్షాలు చేస్తోంది కొరగాని వాదన. ఎందుకంటే 1951-52లో జరిగిన మొట్టమొదటి సార్వత్రిక ఎన్నికల్లో జవహర్‌లాల్ నెహ్రూ సారథ్యంలోని కాంగ్రెస్ పార్టీ సైతం కేవలం 45శాతం ఓట్లను మాత్రమే సాధించగలిగింది. అప్పటి ఎన్నికల్లో కాంగ్రెస్ 489 స్థానాలకుగాను 364సీట్లు చేజిక్కించుకొంది. అప్పటికి కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా దేశంలో విపక్షాలన్నవే చెప్పుకోదగ్గ స్థాయిలో వేళ్లూనుకోలేదు. ఏవో చిన్న చితక పార్టీలు మాత్రమే కాంగ్రెస్‌కు ప్రత్యర్థి స్థానంలో ఉన్నాయి. ఇప్పటి భాజపాకు పూర్వరూపమైన భారతీయ జనసంఘ్ నాటి ఎన్నికల్లో కేవలం మూడు సీట్లు మాత్రమే గెలుచుకొంది. అంటే సగటున కాంగ్రెస్ వంద సీట్లు గెలుచుకొంటే జన్‌సంఘ్ ఒక్క సీటు గెలవగలిగిందన్నమాట. 1957లో కాంగ్రెస్ పార్టీ 371 సీట్లు సాధించి మొత్తంగా 48శాతం ఓట్లను చేజిక్కించుకోగలిగింది. అదేవిధంగా 1962లో 361సీట్లు, 45 శాతం ఓటర్లు మూటగట్టుకోగలిగింది. ఇప్పుడు ఓడలు బండ్లు అయ్యాయి. భాజపా సారథ్యంలోని జాతీయ ప్రజాస్వామ్య కూటమి(ఎన్‌డీయే) కొత్త లోక్‌సభలో 353 సీట్లు దక్కించుకోగా- బాజపా ఒక్కటే 303 స్థానాలు సాధించింది. కాంగ్రెస్ పార్టీ పట్ల మాత్రం ప్రజలు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఆ పార్టీ కేవలం 52 సీట్లతోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది. 2014నాటి ఎన్నికల్లో కాంగ్రెస్ సాధించిన 44 సీట్లతో పోలిస్తే ప్రస్తుతం ఆ పార్టీ కేవలం ఎనిమిది సీట్లను మాత్రమే అధికంగా గెలుచుకోగలిగింది.

స్వాతంత్ర్యానంతరం జరిగిన తొలి మూడు సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా జయకేతనం ఎగురవేసింది. దాదాపుగా దేశంలోని ప్రతి రాష్ట్రంలోనూ తన అస్తిత్వాన్ని ఘనంగా చాటుకొంది. ప్రస్తుత బాజపా విజయమూ అదే పరిస్థితిని తలపిస్తోంది. ముఖ్యంగా ఒడిశా, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లలో ఓటర్ల తీర్పు అత్యంత విలక్షణంగా ఉంది. అయిదు నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఉత్తరభారతంలోని మూడు రాష్ట్రాల్లో బాజపా పరాజయాన్ని మూటగట్టుకొంది. అయితే లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి మాత్రం ఆ రాష్ట్రాల్లోని ప్రజలు భిన్నంగా స్పందించి- బాజపాకు మునివిజయం కట్టబెట్టారు. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల తీర్పులో స్పష్టమైన విభజన కనిపించింది. ఒడిశాలో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలు ఏకకాలంలో నిర్వహించారు. ఆ రాష్ట్రంలో అసెంబ్లీకి సంబంధించినంత వరకు బీజు జనతాదళ్ (బీజేడీ) జేజేలు పలికిన ప్రజలు- లోక్‌సభ ఎన్నికల్లో మాత్రం మొత్తం 21 సీట్లలో బీజేడీకి 12సీట్లు, బాజపాకు 8సీట్లు కట్టబెట్టడం విశేషం. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేడీ 146 స్థానాలకు 112- అంటే 75శాతానికి పైగా స్థానాలను చేజిక్కించుకొంది. లోక్‌సభ విషయానికి వచ్చేసరికి బాజపాకూ బీజేడీతో సమానంగా పట్టం కట్టారు. ఓటర్ల పరిణతికి నిదర్శనమిది. రాష్ట్రం నవీన్ పట్నాయక్ చేతుల్లో సురక్షితంగా ఉంటుందని నమ్మిన ఒరియా ప్రజలు- దేశ పాలనపరంగా నరేంద్ర మోదీయే సమర్థుడని తేల్చారు. ఓటర్ల పరిణతి ప్రజాస్వామ్యానికి మేలు చేస్తుంది. రాష్ట్ర, స్థానిక స్థాయి ఎన్నికల్లో కులం, ప్రాంతం వంటివి ముఖ్యపాత్ర పోషిస్తుంటాయి. కానీ లోక్‌సభ ఎన్నికల్లో దేశాన్ని సమర్థంగా నడపగల నాయకుడు ఎవరు అన్న అంశమే కేంద్రంగా ఓటర్లు స్పందిస్తారు. ప్రస్తుత పరిస్థితుల్లో బాజపానే మెరుగైన ప్రత్యామ్నాయంగా ప్రజలు భావిస్తున్నారు. రాజకీయ సిద్ధాంతాలు, దృక్పథానికి సంబంధించి కాంగ్రెస్ పార్టీ ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన తరుణమిది.

హస్తం పార్టీకి ఆత్మ పరిశీలన అవసరం

(రచయిత- ప్రసార భారతి ఛైర్మన్)

ఈనాడు లేఖలు

పోలవరాన్ని పరుగెత్తించాలి

సవ్యాంధ్రకు జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు పనులను మరింత వేగంగా కొనసాగించాలి. దీనిని ఎంత త్వరగా పూర్తి చేస్తే రైతులకు అంతగా మేలు జరుగుతుంది. ఈ ప్రాజెక్టు వల్ల కేవలం గోదావరి డెల్టాకే కాకుండా పరోక్షంగా యావత్ రాష్ట్రానికి లబ్ధి కలుగుతుంది. ఇది విశాఖపట్నం నగర తాగునీరు అవసరాలు తీరుస్తుంది. రాష్ట్రంలో విశాఖ పెద్దనగరంగా రూపుదిద్దుకొంటోంది. ప్రాజెక్టు పూర్తయితే ఇప్పటివరకు వృథా అవుతున్న గోదావరి నీరు సద్వినియోగం అవుతుంది.

- కె.వెంకటేశ్వరరావు, రాజమండ్రి, తూర్పు గోదావరి జిల్లా

నకిలీ విత్తనాలను నియంత్రించాలి

ఖరీఫ్ సీజన్ త్వరలో ప్రారంభం కానుంది. రుతుపవనాల ప్రభావం వల్ల వర్షాలు పడుతుండటంతో రైతులు వ్యవసాయ పనులు ప్రారంభిస్తున్నారు. ఇదే అదనుగా కొందరు వ్యాపారులు నకిలీ విత్తనాలను విక్రయిస్తున్నారు. ఏటా నకిలీ విత్తనాల కారణంగా రైతులు నష్టపోతున్నారు. ఏవి నకిలీవో, ఏవి నాణ్యమైనవో తెలియక అమాయక రైతులు బోల్తా పడుతున్నారు. ఈ విత్తనాలు సరిగా మొలవవు. దీంతో మళ్లీ విత్తనాలు కొని సాగు చేయాలంటే రైతులపై అదనపు భారం పడుతుంది. సమయం కూడా మించిపోతుంది. ఫలితంగా రెండు రకాలుగా రైతులు నష్టపోతారు. నకిలీ విత్తనాలను నియంత్రించి వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అధికారులు నామమాత్ర దాడులతో సరిపెడుతున్నారు. తూతూ మంత్రంగా కేసులు నమోదు చేస్తున్నారు. తరవాత వాటిని పట్టించుకోవడం లేదు. ఇకనైనా గట్టి చర్యలు తీసుకోవాలి.

- అర్.నాగరాజారావు, బోదుప్పల్, హైదరాబాద్

జిజ్ఞాస

తెలుసుకోవాలనే కోరికే 'జిజ్ఞాస'. మనిషికి జిజ్ఞాస లేకపోతే విజ్ఞాని కాలేడు. జంతువులకు సైతం ఈ గుణం కొంత ఉంటుంది. శునకాల్లో దీన్ని మనం గమనించవచ్చు. చెట్ల మధ్య కదిలే ప్రాణియో వస్తువునో అనుమానంతో చూసిన పిల్లి, అదేమిటో తెలుసుకునేదాకా అక్కడి నుంచి కదలదు. అనాది కాలం నుంచీ- ఈ సృష్టి ఎవనిచే జనిస్తున్నది, ఎవనిలో లీనమైపోతున్నది, పరమేశ్వరుడంటే ఎవరు, వీటన్నిటికీ మూలకారణం ఏమిటి అనే జిజ్ఞాసే ఆధ్యాత్మిక సిద్ధాంతాల ఆవిర్భావానికి మూలకారణం. సృష్టి రహస్యాలు తెలుసుకోవాలనే ప్రయత్న ఫలితమే ఆధునిక విజ్ఞానశాస్త్రం.

పది సంవత్సరాల కుర్రాడు డిగ్రీ విద్యార్థులను అడిగి, వాళ్ల పాఠ్యగ్రంథాలను తీసుకుని పఠించడం మొదలు పెట్టాడు. అతడికి పరీక్షల్లో ఉత్తీర్ణత అంటే- అది నల్లేరుమీద బండి నడక. పన్నెండు సంవత్సరాల వయసుకే మెట్రిక్యులేషన్ పరీక్షలో సర్వప్రథముడిగా వచ్చాడు. తరవాత మదరాసు ప్రెసిడెన్సీ కళాశాలలో భౌతికశాస్త్రం ప్రత్యేక విషయంగా అధ్యయనం చేసి, విశ్వవిద్యాలయంలో సర్వప్రథముడిగా ఉత్తీర్ణత సాధించాడు. జిజ్ఞాస వల్ల ఆసక్తి కలుగుతుంది. ఆసక్తితో చదివిన విషయం ఒంటబడుతుంది. మదరాసులో పరమపట్టభద్ర విద్యనభ్యసించే దశలో ఉన్న ఆ యువకుడు లండన్ నుంచి వెలువడే 'ది నేచర్' అనే ప్రామాణిక వైజ్ఞానిక పత్రికలో వ్యాసాలు రాసి ప్రపంచ ప్రఖ్యాతిని ఆర్జించాడు. అప్పటికి ఆయన వయసు పద్దెనిమిది సంవత్సరాలు. పేరు చంద్రశేఖర వెంకటరామన్ (సి.వి.రామన్). 'తెలుసుకోవాలి... ఇంకా తెలుసుకోవాలి' అనే కాంక్షే ఆయనను ఆ రంగంలో అగ్రస్థానంలో నిలబెట్టింది. 'విజ్ఞాన శాస్త్రమే నా మతం. దాన్నే అనునిత్యం ఆరాధిస్తాను!' అన్నాడాయన. ఆ జిజ్ఞాసే ఆయ

కుప్పంలో పార్టీని ప్రక్షాళిస్తా

- నెలాఖరులో వచ్చి సమీక్షిస్తా
- నియోజకవర్గ నాయకులతో చంద్రబాబు

ఈనాడు - అమరావతి

అసెంబ్లీ సమావేశాల అనంతరం ఈ నెలాఖరులో కుప్పం నియోజకవర్గంలో పర్యటిస్తానని, అక్కడ పార్టీని పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేస్తానని తెదేపా అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. కుప్పం శాసనసభ్యుడిగా మరోసారి ఎన్నికైన చంద్రబాబును అభినందించేందుకు నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో తెదేపా నాయకులు సోమవారం ఉండవల్లిలోని చంద్రబాబు నివాసానికి వచ్చారు. కుప్పంలో అధికృత తగ్గడం బాధగా ఉందని, తమను క్షమించాలని వారు చంద్రబాబును కోరారు. అందులో మీ తప్పేమీ లేదని, మీ కష్టం మీరు పడ్డారని ఆయన ఆనునయించారు. "మీరే గతంలో 70 వేల అధికృత తెచ్చారు. ఇప్పుడు 30 వేలకు తగ్గిందంటే కారణాలు సమగ్రంగా విశ్లేషించాలి. హంద్రీ-నీవా కాలువ ద్వారా కుప్పం శివారు వరకు నీళ్లు తెచ్చాం. మరో ఐదేళ్లు అధికారంలో ఉంటే సైబరాబాద్ వంటి నగరాన్ని నిర్మించేవాళ్లం" అని చంద్రబాబు పేర్కొన్నారు. తానే వచ్చి కుప్పంలో కూర్చుంటానని, పార్టీ ప్రక్షాళనకు ఏం చేయాలో అన్నీ చేద్దామని ఆయన తెలిపారు. "గత ప్రభుత్వాల పాలనలో అంతా లోపాలమయమే. తెదేపా పాలనలో ఒకటి రెండు లోపాలుంటే వాటిని భూతద్దంలో చూపించి ప్రజా వ్యతిరేకతగా చెబుతున్నారు. ఇప్పుడు మనం చేయాల్సింది తప్పులు పట్టడం కాదు. అపోహలు పెంచుకోవడం సరికాదు. జరిగింది వదిలేసి భవిష్యత్తు వైపు నడవాలి. పోరాటాలు మనకేమీ కొత్త కాదు. పలాయనం మనకు తెలియదు. ప్రజాసమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగిద్దాం. అన్ని వర్గాల ప్రజల ఆదరణ, అభిమానం పొందుదాం. ముందు వాళ్లు (వైకాపా) చేస్తామన్నవన్నీ చేయనివ్వండి. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చేలా ఒత్తిడి తెండి. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం చిత్తశుద్ధితో పని చేయండి" అని చంద్రబాబు సూచించారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలబెట్టినా.. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్ని అమలు చేసినా తెదేపా పరాజయం పాలవడాన్ని నమ్మలేకపోతున్నామని కుప్పం నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. "పోలవరం పడకేయిస్తే, అమరావతిని అటకెక్కిస్తే రాష్ట్రం ఎలా పురోగమిస్తుంది? కుప్పానికి నీళ్లు ఎలా చేరతాయి? రాయలసీమలో నీటి కొరత అధిగమించడం ఎలా? వీటన్నిటిపై చర్చ జరగాలి" అని చంద్రబాబు పేర్కొన్నారు.

తరలివచ్చిన కార్యకర్తలు

చంద్రబాబు నివాసానికి సోమవారం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి తెదేపా కార్యకర్తలు తరలివచ్చారు. తామంతా పార్టీకి జీవితాంతం అండగా ఉంటామని, మీరు పోరాటం కొనసాగించాలని వారంతా చంద్రబాబుకు సంఘీభావం ప్రకటించారు. తిరుపతి, విశాఖపట్నం, పశ్చిమ గోదావరి జిల్లాలోని గోపాలపురం, కృష్ణా జిల్లా ఉయ్యూరు, గన్నవరం, కైకలూరు తదితర నియోజకవర్గాల నుంచి కార్యకర్తలు తరలివచ్చారు. చంద్రబాబును కలిసిన వారిలో మాజీ ఎంపీ మాగంటి బాబు, మాజీ మంత్రులు దేవినేని ఉమామహేశ్వరరావు, జవహర్, ఆలపాటి రాజా, పార్టీ నాయకులు వర్మ, సుగుణమ్మ, వైఎంబీ రాజేంద్రప్రసాద్, స్టాలిన్‌బాబు, బీద రవిచంద్రయాదవ్, గడ్డె అనురాధ, తూడి వైర్మన్ తుగ్లి నరసింహులు తదితరులున్నారు.

మాజీ ఎంపీ మురళీమోహన్‌ను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో పరామర్శిస్తున్న తెదేపా అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు. చిత్రంలో ఎమ్మెల్సీ నారా లోకేశ్, మురళీమోహన్ కుటుంబ సభ్యులు మాగంటి రూప తదితరులు

మురళీమోహన్‌ను పరామర్శించిన చంద్రబాబు

ఈనాడు, అమరావతి, హైదరాబాద్: వెన్నెముకకు సంబంధించిన శస్త్రచికిత్స చేయించుకున్న రాజమహేంద్రవరం మాజీ ఎంపీ, సినీ నటుడు మురళీమోహన్‌ను తెదేపా అధ్యక్షుడు చంద్రబాబు, పార్టీ ప్రధాన కార్యదర్శి లోకేశ్ పరామర్శించారు. వారిద్దరూ సోమవారం ఉదయం హైదరాబాద్ నానక్‌రాంగూడలోని మురళీమోహన్ ఇంటికి వెళ్లి ఆయన యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. రెండు వారాలపాటు విశ్రాంతి అవసరమని వైద్యులు సూచించినట్లు మురళీమోహన్ తెలిపారు. వైద్యుల సూచనలు పాటించాలని, పూర్తిగా నయమయ్యేంత వరకు విశ్రాంతి తీసుకోవాలని ఆయనకు చంద్రబాబు సూచించారు.

విజయవాడలో ఇఫ్తార్ విందు సందర్భంగా ముస్లిం సోదరులతో కలసి ప్రార్థన చేస్తున్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు

ముస్లిం సోదరులపై అల్లా కృప

ఇఫ్తార్ విందులో చంద్రబాబు

ఈనాడు డిజిటల్, విజయవాడ: నెల రోజులు ఉపవాసం ఉండి, భక్తి శ్రద్ధలతో దేవుడ్ని ఆరాధించే ముస్లిం సోదరులకు అల్లా ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని తెదేపా అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం విజయవాడలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముస్లిం సోదరులతో కలసి ప్రార్థనలు చేశారు. చంద్రబాబుకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ముస్లిం మత పెద్దలు ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన చంద్రబాబు మాట్లాడుతూ ఈ పవిత్ర మాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొనడం తన అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌బాబు, మాజీ మంత్రులు కొల్లు రవీంద్ర, దేవినేని ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు తెదేపా ఎమ్మెల్యేలతో చంద్రబాబు భేటీ

శాసనసభాపక్ష పదవుల భర్తీ, ఇతర అంశాలపై చర్చ

ఈనాడు, అమరావతి: తెదేపా అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు ఉండవల్లిలోని తన నివాసంలో పార్టీ ముఖ్యులు, ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహిస్తున్నారు. సుమారు 15 మంది శాసనసభ్యులు, ముఖ్య నాయకులు ఈ సమావేశానికి హాజరవుతున్నారు. త్వరలో చంద్రబాబు కుటుంబ సభ్యులతో కలసి విదేశీ పర్యటనకు వెళుతున్న నేపథ్యంలో... పార్టీకి సంబంధించిన వివిధ అంశాలపై చర్చించేందుకు ఈ భేటీ నిర్వహిస్తున్నారు. పార్టీ శాసనసభాపక్ష పదవులనూ మంగళవారం ప్రకటిస్తారని భావిస్తున్నారు. ఇప్పటికే తెదేపా శాసనసభాపక్ష నేతగా చంద్రబాబును ఎన్నుకున్నారు. శాసనసభా పక్ష ఉపనేతలను, పార్టీ విప్‌ను ఎంపిక చేసే బాధ్యతను ఆయనకే అప్పగిస్తూ ఇటీవల శాసనసభాపక్ష సమావేశంలో నిర్ణయించారు. శాసనసభలో ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీసేందుకు, ప్రజల వాణిని సభలో బలంగా వినిపించేందుకు సీనియర్ ఎమ్మెల్యేలను శాసనసభాపక్ష ఉపనేతలుగా నియమించనున్నారు. ఇద్దరు లేదా ముగ్గురికి చంద్రబాబు ఈ బాధ్యతలు అప్పగించనున్నారు.

నేడు హైకోర్టు ఏసీజేతో ముఖ్యమంత్రి జగన్ భేటీ

ఈనాడు, అమరావతి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం సాయంత్ర 5.30 గంటలకు హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి (ఏసీజే) జస్టిస్ సి.ప్రవీణ్‌కుమార్‌తో భేటీ కానున్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక ఆయన ఏసీజేను కలవడం ఇదే మొదటిసారి. 'కాంట్రాక్టుల కేటాయింపులో పారదర్శకతను పాటిస్తాం. ఒకటి, రెండు రోజుల్లో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి వద్ద సమయం తీసుకుని కలుస్తా. పారదర్శకత కోసం హైకోర్టు జడ్జి నేతృత్వంలో జ్యుడీషియల్ కమిషన్ వేయాలనుకుంటున్నాం. దీనికి హైకోర్టు న్యాయమూర్తి ఒకరిని కేటాయించాలని కోరతా' అని ప్రమాణస్వీకారం రోజు ముఖ్యమంత్రి పేర్కొన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఏసీజే భేటీకి ప్రాధాన్యాన్ని సంతరించుకుంది.

హౌరా-చెన్నై ఎక్స్‌ప్రెస్‌లో విరిగిన స్ప్రింగ్

రెండు గంటలపాటు మరమ్మతు

రాజమహేంద్రవరం నగరం, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం రైల్వేస్టేషన్‌కు వస్తున్న హౌరా- చెన్నైసెంట్రల్ మెయిల్ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ (నంబరు:12839) బి-1 శీతల బోగీ కింద స్ప్రింగ్ విరిగింది. దీన్ని సీఎన్‌డబ్ల్యూ విభాగం టెక్నీషియన్-1 సూరపరాజు గుర్తించి అధికారులకు సమాచారమిచ్చారు. దీంతో అధికారులు రైలును స్టేషనులోని షెడ్‌పాంపై నిలిపేశారు. విరిగిన స్ప్రింగ్‌ను తొలగించి మరొకటి బిగించారు. సోమవారం సాయంత్రం 6.27 గంటలకు స్టేషనులోకి వచ్చిన రైలు 2 గంటల అనంతరం విజయవాడ వైపు బయలుదేరింది.

చిన్నారి చెంతకే టీకా!

- ఐఐటీహెచ్‌లో 'వ్యాక్సిన్ ఆన్ వీల్స్'కు రూపకల్పన
- మెచ్చుకున్న గేట్స్, మిలిండా ఫౌండేషన్
- లక్ష డాలర్ల గ్రాంటు విడుదలకు అంగీకారం
- సీఎఫ్‌హెచ్‌ఈ ఆవిష్కర్త జిగ్నేష్ పటేల్ ఘనత
- త్వరలో పుణెలో పైలెట్ ప్రాజెక్టు

ఈనాడు, సంగారెడ్డి: చిన్నారులకు టీకా వేయించాలంటే ఎంతో సమయం వెచ్చించాల్సి వస్తుంది. చాలా సార్లు టీకా వేయించకుండా మరిచిపోయే ప్రమాదమూ ఉంటుంది. అది వారి ఆరోగ్యంపైనా ప్రభావం పడుతుంది. పట్టణ ప్రాంతాల్లో ఈ సమస్య తీవ్రత ఎక్కువగా ఉంది. దీన్ని నివారించి వందశాతం కచ్చితత్వంతో ప్రతి చిన్నారికీ టీకా అందేలా చూసేందుకు ఐఐటీ హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ హెల్త్ కేర్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్(సీఎఫ్‌హెచ్‌ఈ)కి చెందిన ఆవిష్కర్త జిగ్నేష్ పటేల్ 'వ్యాక్సిన్ ఆన్ వీల్స్'ను రూపొందించారు. ఈ ఆలోచనను మెచ్చిన గేట్స్ మిలిండా ఫౌండేషన్ ఈ ప్రాజెక్టును అమలు చేసేందుకు వీలుగా లక్ష డాలర్ల గ్రాంటును అందించనున్నట్లు తాజాగా ప్రకటించింది. ఆ మేరకు ఐఐటీ వర్గాలు సోమవారం ఒక ప్రకటనను విడుదల చేశాయి.

ఈ నిధులతో మహారాష్ట్రలోని పుణెలో పైలట్ ప్రాజెక్టును త్వరలోనే ప్రారంభించనున్నట్లు జిగ్నేష్ పటేల్ వెల్లడించారు. అక్టోబరు, 2020 కల్లా అదే రాష్ట్రంలోని మరో రెండు పట్టణాలకు దీనిని విస్తరిస్తామన్నారు. "దేశవ్యాప్తంగా ప్రతి వంద మందిలో 11 మంది చిన్నారులు టీకాలు క్రమం తప్పకుండా తీసుకోవడం లేదు. అందుకే ఈ ప్రాజెక్టుకు రూపకల్పన చేశాం. స్మార్ట్‌ఫోన్ ఆధారిత యాప్‌తో పనిచేసే వాహనంలో అనుభవజ్ఞులైన వైద్య సిబ్బంది అందుబాటులో ఉంచుతాం. ఒకసారి చిన్నారి పేరు, ఇతర వివరాలను నమోదు చేసుకుంటే ఏ సమయానికి ఏ రకం టీకా ఇవ్వాలో ఆ సమయానికి వాహనం అక్కడికి వెళ్తుంది. ఇందుకోసం సంబంధిత వివరాల(డాటా)ను ముందుగానే సేకరించడంతోపాటు చిన్నారులు, వారి తల్లిదండ్రులకు అనువుగా ఉండే సమయం, స్థలం వివరాలూ నమోదు చేస్తాం. అక్కడికే వెళ్లి టీకా వేస్తాం. దీని వల్ల తల్లిదండ్రులకు సమయం ఆదా కావడంతోపాటు టీకా వేయకుండా మరిచిపోయే ప్రమాదమూ ఉండదు" అని జిగ్నేష్ పటేల్, సీఎఫ్‌హెచ్‌ఈ కో-హెడ్ డాక్టర్ రేణూజాన్ స్పష్టం చేశారు.

ప్రాజెక్టు వివరాలను వెల్లడిస్తున్న జిగ్నేష్ పటేల్

నెలాఖరులోగా భవనాల అప్పగింత

- గవర్నర్ ఉత్తర్వులకు అనుగుణంగా రెండు ప్రభుత్వాల కార్యాచరణ
- త్వరలో అధికారుల సమావేశం
- భవనాల బకాయిల జాబితా సిద్ధం
- రద్దుకు సీఎం కేసీఆర్ సుముఖత

ఈనాడు - హైదరాబాద్

హైదరాబాద్ నగరంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కార్యాలయాలు నిర్వహించుకోవడం కోసం కేటాయించిన భవనాలను తిరిగి తెలంగాణకు అప్పగించే ప్రక్రియ ఈ నెలాఖరుకు పూర్తయ్యే అవకాశం ఉంది. దీనికి అనుగుణంగా రెండు రాష్ట్ర ప్రభుత్వాలు కార్యాచరణ అమలు చేయనున్నాయి. భవనాల అప్పగింత కోసం గవర్నర్ నరసింహన్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ ఉత్తర్వులను అనుసరించి త్వరలో తెలంగాణ, ఏపీ ప్రభుత్వాల అధికారులు సమావేశం కానున్నారు. ఆ వెంటనే అప్పగింత ప్రక్రియ ఆరంభమవుతుంది.

తనిఖీల అనంతరం తాళాల అప్పగింత

ఏపీ ప్రభుత్వం అమరావతి నుంచే పరిపాలన ఆరంభించిన తర్వాత హైదరాబాద్‌లోని ఏపీ కార్యాలయాల్లోని దస్త్రాలు, ఫర్నిచర్, కంప్యూటర్లు, ఇతర సామగ్రిని అక్కడికి తరలించారు. సచివాలయంలోని నాలుగు బ్లాక్‌లలో దాదాపు అన్నీ ఖాళీగానే ఉన్నాయి. సీఎం కార్యాలయంలో మాత్రం కొంత మేరకు సామగ్రి ఉంది. మంత్రుల నివాస ప్రాంగణాలూ నిరుపయోగంగానే ఉన్నాయి. శాసనసభ్యుల నివాస సముదాయాలను మాత్రం ఇప్పటికీ కొంత మంది ఏపీ ప్రజాప్రతినిధులు వినియోగించుకుంటున్నారు. ఏపీకి బదిలీ అయిన అధికారుల్లో చాలా మంది హైదరాబాద్‌లోనూ అధికారుల గృహ సముదాయాల్లో ఉంటున్నారు. నారాయణగూడలోని ఆప్కో భవనంలో ఏపీకి చెందిన వైర్మన్ కార్యాలయం కొనసాగుతోంది. బూర్గుల రామకృష్ణారావు భవనంలో కార్యాలయాలు, ఆబీడ్స్‌లోని ప్రభుత్వ కార్యాలయాల భవన సముదాయాల్లోనూ ఏపీకి కేటాయించిన నవి ఖాళీగానే ఉన్నాయి. లేక్‌వ్యూ అతిథి గృహంలో వర్నిచర్, కొంత సామగ్రి ఉంది. శాసనసభలో ఏపీకి కేటాయించిన భవనంలో, మంత్రుల కార్యాలయాల్లో తరలించాల్సిన వస్తువులేమీ లేవు. మొత్తంగా ఈ భవనాలను ఇరు రాష్ట్రాల అధికారులు తనిఖీ చేసిన అనంతరం వాటికి సంబంధించిన తాళాలను తెలంగాణ అధికారులకు ఇవ్వనున్నారు.



మరమ్మతులకు కసరత్తు

ఏపీ తిరిగి అప్పగించిన భవనాలను వినియోగంలోకి తెచ్చుకునేందుకు వీలుగా తెలంగాణ ప్రభుత్వం కసరత్తు ఆరంభించింది. వాటికి మరమ్మతులు, రంగులు వేయించడం, ఫర్నిచర్ కొనుగోలు వంటి పనులకు ఎంత మేరకు నిధులు అవసరమవుతాయో అంచనా వేసే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. మంత్రుల గృహ సముదాయం, ఎమ్మెల్యేల, ఎమ్మెల్సీల కార్యాలయాల నివాస సముదాయం, బంజారాహిల్స్‌లోని అధికారుల భవన సముదాయానికి భారీ గిరాకీ ఉంది.

శాసనసభ ప్రాంగణంలోనే మండలి

శాసనసభ భవనం అప్పగింత ప్రక్రియ పూర్తయిన తర్వాత ఆ భవనంలోనే మండలిని నిర్వహించాలని తెరాస ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలిసింది. జూబ్లీహాలు ప్రాంగణాన్ని సభలు, సమావేశాలకు ఉపయోగిస్తారు.

బకాయిల రద్దు

ఏపీకి కేటాయించిన భవనాలకు సంబంధించి గత మూడేళ్లుగా ఆస్తిపన్ను, నీటి, విద్యుత్ ఛార్జీలు, పారిశుద్ధ్య సిబ్బందికి వేతనాలకు సంబంధించిన జాబితాను ఆయా శాఖల అధికారులు సిద్ధం చేస్తున్నారు. భవనాల అప్పగింత దృష్ట్యా పన్ను బకాయిలను రద్దు చేయాలని గవర్నర్ రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. దీనికి ముఖ్యమంత్రి కేసీఆర్ సుముఖంగా ఉన్నట్లు తెలిసింది. త్వరలోనే దీనిపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

హైదరాబాద్‌లోని సచివాలయం ఖాళీకి ఆదేశాలు

ఈనాడు, అమరావతి: హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలో వివిధ బ్లాకుల్లో ఉన్న విలువైన సామగ్రిని వెంటనే అమరావతిలోని సచివాలయానికి రప్పించే ఏర్పాట్లు చేయాలని సాధారణ పరిపాలన శాఖ అన్ని ప్రభుత్వ శాఖలను ఆదేశించింది. విభజన తరువాత కొంత సామగ్రి అక్కడే ఉండిపోయిన విషయాన్ని ఉత్తర్వుల్లో ప్రస్తావించింది. మంత్రులు, కార్యదర్శుల బ్లాకుల్లోగల అవసరమైన పత్రాలు, దస్త్రాలతోపాటు వర్నిచర్, కంప్యూటర్లు, ఎలక్ట్రికల్ వస్తువులు వెంటనే తెప్పించి పూర్తి వివరాలు పంపాలని సూచించింది. ఈ మేరకు వివిధ ప్రభుత్వశాఖల కార్యదర్శులు హైదరాబాద్‌లోని విలువైన సామగ్రి తీసుకొచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులను సోమవారం ఆదేశించారు.

పేదల పక్షపాతి జస్టిస్ సుభాషణ్‌రెడ్డి

- తెలంగాణ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆర్.ఎస్.చౌహాన్
- హైకోర్టు ఘన నివాళి

ఈనాడు, హైదరాబాద్: న్యాయం అందించడంలో పేదల పక్షాన నిలిచిన వ్యక్తిగా జస్టిస్ సుభాషణ్‌రెడ్డి బ్యాతి గడించారని తెలంగాణ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆర్.ఎస్.చౌహాన్ తెలిపారు. న్యాయమూర్తిగా ఆయన వెలువరించిన తీర్పులు ఇప్పటికీ ప్రామాణికంగా ఉన్నాయని తెలిపారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన జస్టిస్ బి.సుభాషణ్‌రెడ్డికి సోమవారం హైకోర్టు మన నివాళి సమర్పించింది. తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలో న్యాయమూర్తులు, న్యాయవాదులందరూ సమావేశమై రెండు నిముషాలపాటు మౌనం పాటించి సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జస్టిస్ ఆర్.ఎస్.చౌహాన్ మాట్లాడుతూ.. హక్కుల కమిషన్ ఛైర్మన్‌గా పనిచేసిన ఐదేళ్ల కాలంలో బి.సుభాషణ్‌రెడ్డి 50 వేల కేసులను పరిష్కరించారని, ఇది సామాన్య విషయం కాదన్నారు. హక్కుల పరిరక్షణలో ఆయన సామాన్యులకు అండగా నిలబడ్డారని, లోకాయుక్తగా ఉన్న సమయంలో దాఖలైన 25 వేల కేసుల్లో 75 శాతం పరిష్కరించారని కొనియాడారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. అంతకుముందు అడ్వొకేట్ జనరల్ బి.ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ.. చట్టానికి భాష్యం చెబుతూ.. పేదలకు అండగా నిలబడిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో బార్ కౌన్సిల్ ఛైర్మన్ ఎ.నరసింహారెడ్డి, అదనపు అడ్వొకేట్ జనరల్ జె.రామచంద్రరావు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రతాప్‌రెడ్డితోపాటు జస్టిస్ సుభాషణ్‌రెడ్డి కుటుంబ సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

'పేదలకు సాగు భూమి, ఇళ్ల స్థలాలు ఇవ్వాలి'

విజయవాడ, న్యూస్‌టుడే: వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి ఏర్పాటు చేసిన కోనేరు రంగారావు జూ కమిటీ సిఫార్సులను అమలు చేయాలని ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం విజ్ఞప్తి చేసింది. కమిటీ సిఫార్సుల మేరకు పేదలకు సాగు భూమి, ఇళ్ల స్థలాలు ఇచ్చి న్యాయం చేయాలని కోరింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జల్లి విల్సన్, ఆవుల శేఖర్ సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. పేదలకు సాగు భూములు, ఇళ్ల స్థలాల పంపిణీకి వీలుగా ప్రభుత్వ, మిగులు భూములపై నివేదికలు సిద్ధం చేయాలని జగన్ ఆదేశించటంపై హర్షం వ్యక్తం చేశారు.

ఈ-మెయిల్ తస్కరించి.. రూ.1.09కోట్ల మోసం

హాంకాంగ్ కంపెనీపై సైబర్ నేరస్థుల పంజా

ఈనాడు, హైదరాబాద్: తెలంగాణ రాజధాని హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు కొనసాగిస్తున్న రాడిక్స్ మైక్రో సిస్టమ్ కంపెనీని సైబర్ నేరస్థులు మోసగించారు. హాంకాంగ్ నుంచి రాడిక్స్ మైక్రో సిస్టమ్ కంపెనీకి ముడిసరుకు సరఫరా చేస్తున్న సన్‌హానర్స్ హోల్డింగ్స్ సంస్థ ఈ-మెయిల్‌ను సైబర్ నేరస్థులు తస్కరించి రూ.1.09కోట్లు కొల్లగొట్టారు. అమెరికాలోని కోపెన్‌హాగెన్‌లోని ఓ బ్యాంకుకు ఈ నగదును బదిలీ చేసుకున్నారు. సన్‌హానర్స్ సంస్థ ప్రతినిధులు రాడిక్స్ మైక్రో సిస్టమ్స్‌ను మెయిల్ ద్వారా సంప్రదించడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. సంస్థ ప్రతినిధి రాజ్‌కుమార్ ఈనెల 2న హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బంజారాహిల్స్‌లోని రాడిక్స్ మైక్రో సిస్టమ్ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులు తయారు చేస్తోంది. ఇందుకు అవసరమైన ముడిసరుకును హాంకాంగ్ నుంచి తెప్పించుకుంటోంది. ముడిసరుకైన మొత్తం 1.56లక్షల డాలర్లు(రూ.1.09 కోట్లు) గత నెల 20న పంపుతానంటూ రాడిక్స్ మైక్రో సిస్టమ్ ప్రతినిధి రాజ్‌కుమార్ సన్‌హానర్స్ హోల్డింగ్స్ సంస్థ ప్రతినిధులకు ఈ-మెయిల్ ద్వారా తెలిపాడు. అదే రోజు ఆ సంస్థ నుంచి ప్రతిగా మెయిల్ వచ్చింది. 'తమ బ్యాంకు ఖాతా మారిందని, పలానా బ్యాంకు ఖాతాలో జమ చేయాలంటూ' అందులో ఉంది. ఇది నిజమేననుకున్న రాజ్‌కుమార్ రూ.1.09కోట్ల నగదును కొత్త బ్యాంకు ఖాతాలో జమ చేశాడు. గత నెల 21న సన్‌హానర్స్ సంస్థ ప్రతినిధులు నగదు పంపండి అంటూ రాడిక్స్ మైక్రో సిస్టమ్ సంస్థ ప్రతినిధులకు ఈ-మెయిల్ చేశారు. నగదు జమ చేశానని వీరు చెప్పగా.. బదిలీ పత్రం పంపాలంటూ వారు కోరారు. దాన్ని పంపించగా ఇది తమ బ్యాంకు ఖాతా కాదంటూ సన్‌హానర్స్ ధ్రువీకరించింది. సైబర్ నేరస్థులు తమ కంపెనీ మెయిల్‌ను హ్యాక్ చేశారని, తాము ఇక్కడ ఫిర్యాదు చేస్తామని... మీరు అక్కడ(హైదరాబాద్‌లో) సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయాలంటూ సూచించారు.

పోషకాహార భద్రతే లక్ష్యం

- దేశవ్యాప్తంగా చిరుధాన్యాల వినియోగంపై అవగాహన
- కేంద్ర వ్యవసాయశాఖ సంయుక్త కార్యదర్శి వివేక్ అగర్వాల్

రాజేంద్రనగర్, న్యూస్‌టుడే: పోషకాహార భద్రతే లక్ష్యంగా దేశవ్యాప్తంగా చిరుధాన్యాల వినియోగం పెంచేలా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు కేంద్ర వ్యవసాయశాఖ సంయుక్త కార్యదర్శి వివేక్ అగర్వాల్ తెలిపారు. రాజేంద్రనగర్‌లోని భారతీయ చిరుధాన్యాల పరిశోధనా సంస్థ(ఐఐఎంఆర్)లో సోమవారం నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. చిరుధాన్యాల ఉత్పత్తులను ప్రజలకి తీసుకెళ్లడానికి మరింత కృషిచేయాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో ఆహారభద్రతతోపాటు పోషకాహార భద్రత కూడా ముఖ్యమని ఆయన అభిప్రాయపడ్డారు. చిరుధాన్యాల వినియోగంతో పోషకాహార భద్రత సాధ్యమవుతుందన్నారు. గతంలో దేశంలో 40 శాతం వరకు చిరుధాన్యాలు పండించేవారని, హరిత విప్లవం తర్వాత వాటి సాగు తగ్గిందని అభిప్రాయపడ్డారు. అయితే వాటికి పూర్వవైభవం తెచ్చే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషిచేస్తున్నాయని అన్నారు. ఐఐఎంఆర్ డైరెక్టర్ డాక్టర్ విలాస్ ఎ.తొనపి మాట్లాడుతూ... చిరుధాన్యాల ఉత్పత్తుల తయారీకి సాంకేతికతను అభివృద్ధి చేసి వ్యాపార వేత్తలకు అందిస్తున్నట్లు చెప్పారు. 2023వ సంవత్సరాన్ని అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించారని.. అప్పటి వరకు దేశంలో వాటి ఉత్పత్తి, వినియోగాన్ని భారీగా పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన స్టాళ్లను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఐఐఎంఆర్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ దయాకర్ రావు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాల స్టాల్‌ను పరిశీలిస్తున్న వివేక్ అగర్వాల్ తదితరులు

వివాహమొక్కటే జీవిత లక్ష్యం కాదు

- ఏపీ మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ రాజ్యలక్ష్మి

ఈనాడు, దిల్లీ: వివాహమొక్కటే జీవిత లక్ష్యమని ఆడపిల్లలు అనుకోరాదని ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ రాజ్యలక్ష్మి హితవు చెప్పారు. తమ కాళ్ల మీద తాము నిలబడిన తర్వాత వివాహం గురించి ఆలోచించాలని, ఇది ఆనేక సమస్యలకు పరిష్కారం చూపుతుందన్నారు. తల్లిదండ్రులు ఎలాగూ వివాహం చేస్తారులే అన్న భావనతో చాలా మంది ఆడపిల్లలు చదువుకు మధ్యలోనే స్వస్తి చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం జాతీయ మహిళా కమిషన్ వైర్‌పర్సన్ రేఖాశర్మ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రాల మహిళా కమిషన్ సభ్యుల సమావేశంలో ఆమె ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్‌లో వరకట్న నిరోధక చట్టం అమలు, నిబంధనలు, పరిష్కార మార్గాలపై కమిషన్ సభ్యురాలు డాక్టర్ రాజ్యలక్ష్మి, డైరెక్టర్ రావూరి సూయజ్‌లు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం డాక్టర్ రాజ్యలక్ష్మి మీడియాతో మాట్లాడుతూ.. వరకట్న నిరోధక చట్టానికి సంబంధించి కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు. ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారులతో చర్చించి ఇళ్లల్లో పనిచేసే వారికి శిక్షణ ఇప్పిస్తామని తెలిపారు. 2016-19 మధ్య కాలంలో కమిషన్ ముందుకు 197 కేసులు

హిందీ ఎందుకు వద్దు?

- ఎప్పట్నుంచో వ్యతిరేకిస్తున్న దక్షిణాది.. ముఖ్యంగా తమిళనాడు
- తాజా నిరసనలకు తలొగ్గిన కేంద్రం

హిందీయేతర రాష్ట్రాల్లో సైతం హిందీని కచ్చితంగా బోధించాలని సిఫార్సుచేస్తూ కస్తూరి రంగన్ నేతృత్వంలోని కమిటీ కేంద్రానికి సమర్పించిన విద్యా విధాన ముసాయిదా నివేదిక దక్షిణాదిలో ముఖ్యంగా తమిళనాడులో పెను దుమారాన్నే సృష్టించింది. త్రిభాషా సూత్రాన్ని అమలుచేయాలంటూ కమిటీ చేసిన విస్పష్ట సూచనపై పెద్దఎత్తున నిరసన చెలరేగింది. ఇది హిందీయేతర రాష్ట్రాలపై బలవంతంగా హిందీని రుద్దడమేనంటూ తమిళనాడులోని రాజకీయ పార్టీలు ఉద్యమాన్ని లేవదీశాయి. ఈ నిరసన పశ్చిమబెంగాల్, కర్ణాటక, కేరళ, మహారాష్ట్ర తదితర రాష్ట్రాలకూ విస్తరిస్తుండడంతో కేంద్రం చివరికి తలొగ్గింది. ఇది ముసాయిదా నివేదిక మాత్రమేనని, ఏ రాష్ట్రంపైనా బలవంతంగా హిందీని రుద్దబోమని ప్రకటించింది. దక్షిణాది రాష్ట్రాల పిల్లలు కచ్చితంగా హిందీని నేర్చుకోవాల్సిన పనిలేదని, మూడో భాషగా తమకు ఇష్టం వచ్చిన దాన్ని నేర్చుకోవచ్చునని స్పష్టంచేసింది.

వ్యతిరేకత ఈనాటిది కాదు

అనేక భాషల సమాహారమైన భారత్‌లో హిందీని హిందీయేతర ప్రాంతాలపై రుద్దడానికి జరుగుతున్న ప్రయత్నాల్ని స్వాతంత్ర్యానికి పూర్వం నుంచే వివిధ ప్రాంతాల్లో ముఖ్యంగా తమిళనాడులో గట్టిగా వ్యతిరేకిస్తూ వస్తున్నారు. మద్రాసు ప్రావిన్సులో హిందీని ప్రవేశపెట్టడానికి సి. రాజగోపాలాచారి నేతృత్వంలో 1937లో ప్రయత్నం జరిగింది. హిందీని తప్పనిసరి సబ్జెక్టుగా 1938 ఏప్రిల్ 21వ తేదీన ప్రవేశపెట్టారు. దీనిపై పెద్దఎత్తున నిరసనలు చెలరేగాయి. అప్పట్లో అరెస్టయిన నటరాజన్, థలముత్తులు జైల్లోనే మరణించడంతో ఆందోళనలు పతాక స్థాయికి చేరాయి. దీంతో హిందీని తప్పనిసరి చేస్తూ ఇచ్చిన ఉత్తర్వును మద్రాసు ప్రెసిడెన్సీ ప్రభుత్వం 1940 ఫిబ్రవరి 21న ఉపసంహరించుకుంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత హిందీని దేశంలోన్ని అన్ని పాఠశాలల్లో తప్పనిసరి చేయడానికి మళ్లీ ప్రయత్నాలు జరిగాయి. దీంతో తమిళనాడులో 1948లో ద్రవిడ కళగం(డీకే) నేతృత్వంలో మరోమారు ఆందోళనలు చెలరేగాయి. 6 నుంచి 11వ తరగతి వరకు హిందీని తప్పనిసరి చేస్తూ 1950 మే 2న ఇచ్చిన ఉత్తర్వులపై డీఎంకే నేతృత్వంలో వ్యతిరేకత వ్యక్తమైంది. దీంతో కేంద్రం వెనక్కితగ్గింది. హిందీని భారత అధికారిక భాషగా చేయడానికి ప్రయత్నాలు జరగాలంటూ 1959లో భారత రాష్ట్రపతి ఇచ్చిన ఉత్తర్వులపైనా మళ్లీ అల్లర్లు చెలరేగాయి. దీంతో తమిళనాడుపై హిందీని రుద్దబోమంటూ అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ప్రకటించారు. హిందీని ఏకైక అధికారిక భాషగా చేయడానికి 1965లో జరిగిన ప్రయత్నానికి వ్యతిరేకంగా తమిళనాడులో జరిగిన హింసాత్మక ఆందోళనల్లో దాదాపు 63 మంది చనిపోయారు. వందలమంది జైళ్లకు వెళ్లారు.

రాజ్యాంగం ఏం చెబుతోంది?

దేశంలో మాట్లాడే ఏ భాషకూ జాతీయ హోదాను రాజ్యాంగం కట్టబెట్టలేదు. దేవనాగరి లిపిలో ఉన్న హిందీతో పాటు ఆంగ్లాన్ని అధికారిక కార్యకలాపాల(పార్లమెంటరీ కార్యకలాపాలు, న్యాయం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య కమ్యూనికేషన్లు) కోసం అధికారిక భాషగా వాడొచ్చని రాజ్యాంగం చెప్పింది. రాజ్యాంగంలోని 343(1) ప్రకారం దేవనాగరి లిపిలో ఉన్న హిందీనే అధికారిక భాషగా ప్రభుత్వం స్వీకరించింది. ఆ తర్వాత దీనిని సవరించి ఆంగ్లాన్ని వాడుతున్నారు. చట్టం ద్వారా తమ సొంత అధికారిక భాషను నిర్ణయించుకునే స్వేచ్ఛ, అధికారం రాష్ట్రాలకు ఉంటుంది. భిన్న సంస్కృతీ సంప్రదాయాలు కలిగిన దేశంలో భాషాబంధాన్ని కొనసాగించడం కోసం హిందీని వ్యాప్తిచేసే బాధ్యతను కేంద్రం తీసుకోవాలని రాజ్యాంగం చెప్పింది. రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూలులో 22 భాషల్ని చేర్చారు. ఈ భాషల్ని అభివృద్ధి చేసే బాధ్యత కేంద్రంపై ఉంది.

హిందీకి వ్యతిరేకంగా 1965లో తమిళనాడులో జరిగిన ఆందోళన

హిందీని తమిళనాడు ఎందుకు వ్యతిరేకిస్తోంది?

ఉత్తరాది ఆధిపత్యాన్ని దక్షిణాదిపై చెలాయించడానికే హిందీని రుద్దుతున్నారనేది తమిళ నేతల ఆందోళన. ద్రవిడ భాషలు ఎంతో ఉన్నతమైనవని.. ప్రాచీన సంస్కృతం నుంచి ఉత్తరాది భాషలు ఉద్భవించాయని, దక్షిణాది భాషలు మాత్రం స్వతంత్రంగా అభివృద్ధి అయ్యాయన్న భాషా శాస్త్రవేత్తల నిరూపణలతో వారు సంఘర్షణం ఏకీభవిస్తారు. మూలవాసులు ద్రవిడులని, మధ్య ఆసియా నుంచి ఉత్తరాదిలోకి ప్రవేశించిన ఆర్యులు దక్షిణాదికి వలస వచ్చారన్న సిద్ధాంతాన్ని గట్టిగా నమ్ముతారు. ఉత్తర, దక్షిణాదిల విభజన అప్పట్నుంచే ఉంది. అలాగని తమిళులు హిందీ నేర్చుకోవడానికి వ్యతిరేకులు మాత్రం కాదు. 99 ఏళ్ల చరిత్ర కలిగిన దక్షిణ భారత హిందీ ప్రచార సభ ప్రధాన కార్యాలయం చెన్నైలోనే ఉంది. ఇందులోని దాదాపు 60 శాతం మంది తమిళనాడుకు చెందినవారే. అయితే హిందీ ప్రభావం వల్ల ద్రవిడ భాషల ఉనికి ప్రమాదంలో పడుతుందనేది వారి ఆందోళన. హిందీని తీవ్రంగా వ్యతిరేకిస్తున్న తమిళనాడు దశాబ్దాలుగా ద్విభాషా సూత్రాన్నే అమలు చేస్తోంది.

హిందీ అధికారిక భాషగా కలిగిన రాష్ట్రాలు

రాష్ట్రం	అధికార భాష	అదనపు అధికార భాష
బిహార్	హిందీ	ఉర్దూ
ఛత్తీస్‌గఢ్	హిందీ	-
గుజరాత్	గుజరాతీ	హిందీ
హరియాణా	హిందీ	పంజాబీ
హిమాచల్‌ప్రదేశ్	హిందీ	ఇంగ్లిషు
ఝార్ఖండ్	హిందీ	ఉర్దూ
మధ్యప్రదేశ్	హిందీ	-
మిజోరం	మిజో, ఇంగ్లిషు, హిందీ	--
రాజస్థాన్	హిందీ	ఇంగ్లిషు
ఉత్తర్‌ప్రదేశ్	హిందీ	ఉర్దూ
ఉత్తరాఖండ్	హిందీ	సంస్కృతం
పశ్చిమబెంగాల్	బెంగాలీ	నేపాలీ, హిందీ, కమ్టాపురి తదితరాలు



వివిధ ప్రాంతాల్లో మాట్లాడే భాషల్ని రంగుల్లో సూచిస్తున్న చిత్రపటం

ఉమ్మడి భాష అవసరమా?

భిన్న సంస్కృతులు కలిగిన దేశంలో భిన్నత్వంలో ఏకత్వాన్ని కాపాడాలంటే నిర్దిష్ట యంత్రాంగాలు, వాహకాలు ఉండాలనేది కాదనలేని వాస్తవం. భాష, సాహిత్యాలు ఈ దిశగా గొప్ప ఉపకరణాలు అవుతాయన్న కారణంతో హిందీని జాతీయ అనుసంధాన భాషగా వ్యాప్తిచేసే ప్రయత్నాల్లో భాగంగానే ప్రస్తుతం కస్తూరిరంగన్ కమిటీ సిఫార్సులు చేసిందన్న వాదన ఉంది. పాలనాపరమైన అవసరాలు, ఆలోచనల్ని సులభంగా పంచుకోవడానికి, సమగ్ర, సోదరభావాల్ని పెంపొందించడానికి ఉమ్మడి భాష అవసరమనే అభిప్రాయం ఉంది. దేశంలో ఎక్కువమంది హిందీ మాట్లాడతారు కాబట్టి.. కమ్యూనికేషన్, ఇతరత్రా అధికారిక కార్యకలాపాలకు ఈ భాష అవసరమని పలువురు వాదిస్తున్నారు. బ్రిటీషు సామ్రాజ్యవాదుల నుంచి దిగుమతి చేసుకున్న ఆంగ్లానికి బదులు దేశీయ భాషను ప్రోత్సహించడం మంచిదనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి.

భారత్ భిన్న భాషల సమాహారం

భారత్‌లోని ఒక్కో ప్రాంతంలో ఒక్కో భాష మాట్లాడతారు. రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూలులో పొందుపరచిన భాషలే 22. ఇవి కాకుండా వివిధ తెగలు, గ్రూపులు మాట్లాడే భాషలు కొన్ని వందలే ఉంటాయి. అందరినీ ఒకగొడుగు కట్టిఉంచే జాతీయ భాషంటూ నిర్దిష్టంగా లేదు. ఇండో ఆర్యన్ భాషల్ని 78.05% మంది, ద్రవిడ భాషల్ని 19.64% మంది మాట్లాడుతుంటారు. మిగతా 2.31% మంది కొన్ని రకాల మైనర్ భాషల్ని మాట్లాడతారు. పపువా న్యూగినియా(839) తర్వాత అత్యధిక భాషలు మాట్లాడేది భారత్(దాదాపు 780 భాషలు)లోనే.

దేశ జనాభాలోని 41 శాతం మంది మాట్లాడే హిందీ జాతీయ భాష కాదు

-ఈనాడు ప్రత్యేక విభాగం

హైకోర్టుకే వెళ్లండి

టీవీ 9 రవిప్రకాశ్‌కు సుప్రీంకోర్టు సూచన

ఈనాడు, దిల్లీ: టీవీ 9 మాజీ సీఈవో రవిప్రకాశ్ దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్లలో ఎలాంటి ఉపశమనం ఇవ్వలేమని సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. హైకోర్టే తేల్చాల్సి ఉందని.. అక్కడకు వెళ్లాలని సూచించింది. ముందస్తు బెయిల్ కోరుతూ రవిప్రకాశ్ దాఖలు చేసిన మూడు పిటిషన్లపై జస్టిస్ ఇందు మల్హోత్రా, జస్టిస్ ఎం ఆర్ షాలతో కూడిన ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది. రవిప్రకాశ్ తరఫు సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి వాదనలు వినిపిస్తూ.. 10 శాతం షేర్లు ఉన్నప్పటికీ సంస్థ నుంచి వెళ్లగొట్టేందుకు తప్పుడు కేసులు బనాయించారని ఆరోపించారు. తప్పుడు ప్రకటనలు ఇస్తూ కోర్టును తప్పుదోవ పట్టిస్తున్నారని తెలంగాణ ప్రభుత్వం తరఫున మాజీ సొలిసిటర్ జనరల్ రంజిత్‌కుమార్ తెలిపారు. విచారణకు రవిప్రకాశ్ సహకరించనందునే అరెస్టు చేయాలనుకుంటున్నామని చెప్పారు. ఇరుపక్షాల వాదనలు అనంతరం.. ఈ పిటిషన్‌లో ఎలాంటి ఉపశమనం ఇవ్వలేమని దీనిని హైకోర్టే తేల్చాలని ధర్మాసనం పేర్కొంది. ముందస్తు బెయిల్ పిటిషన్‌లో మెరిట్ ఆధారంగా ఈనెల 10న విచారణ చేపట్టి తగిన ఆదేశాలు ఇవ్వాలని హైకోర్టుకు సూచించింది. ముందస్తు బెయిల్ ఇవ్వాలా లేక తిరస్కరించాలా అనేది హైకోర్టు నిర్ణయిస్తుందని ధర్మాసనం స్పష్టం చేసింది. రవిప్రకాశ్ విచారణకు హాజరుకావడం లేదన్న తెలంగాణ ప్రభుత్వ వాదనతో ఏకీభవించిన ధర్మాసనం 41(ఎ) నోటీసు కింద తప్పకుండా విచారణకు హాజరు కావాలని పేర్కొంది. అలాగే విచారణకు వచ్చిన వెంటనే అరెస్టు చేయకూడదని, ఒకవేళ అరెస్టు చేయాలనుకుంటే 48 గంటల ముందు రవిప్రకాశ్‌కు నోటీసులు ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించింది.

మహిళను కాలితో తన్ని.. తీవ్రంగా కొట్టి..!

- గుజరాత్‌లో భాజపా ఎమ్మెల్యే దౌర్జన్యం
- అనంతరం క్షమాపణలు చెప్పి.. రాఖీ కట్టించుకున్న నేత

అహ్మదాబాద్: సమస్యను నివేదించడానికి వచ్చిన ఎన్‌సీపీ మహిళా నేతను భాజపా ఎమ్మెల్యే ఒకరు తీవ్రంగా కొట్టి, కాలితో తన్ని దౌర్జన్యానికి పాల్పడిన ఘటన గుజరాత్‌లో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన వీడియో చక్కర్లు కొట్టడంతో ఆయన ఆమె ఇంటికి వెళ్లి క్షమాపణలు అడిగారు. ఆమెచే రాఖీ కట్టించుకున్నారు. నరోడా ఎమ్మెల్యే బలరామ్ థావానీ తనపై దౌర్జన్యానికి పాల్పడిన వైనాన్ని ఎన్‌సీపీ నేత సీతా తేజ్‌వాణీ విలేకరులకు వివరించారు. తమ ప్రాంతానికి నీటి సరఫరా విషయంలో తలెత్తిన సమస్యను పరిష్కరించాలని కోరుతూ స్థానికులతో కలిసి మేఘనినగర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయానికి వెళ్లగా ఆయన అనుచరులు దూషించారని చెప్పారు. అంతలో వాహనంలో అక్కడికి వచ్చిన ఎమ్మెల్యే బలరామ్ తన మొబైల్ లాక్కుని గట్టిగా కొట్టారని సీతా తెలిపారు. తాను కింద పడిపోగా కాలితో తన్నారని, ముఖంపై బూట్లు చూపించి.. కర్రతో కొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. అడ్డుకోబోయిన తన భర్తను కూడా ఎమ్మెల్యే అనుచరులు కొట్టినట్లు విలేకరులకు వివరించారు. దీనిపై ఎమ్మెల్యే బలరామ్ వివరణ ఇస్తూ ఇది అనుకోకుండా జరిగిన ఘటన అని, తాను తేజ్‌వాణీ ఇంటికి వెళ్లి క్షమాపణలు కోరినట్లు చెప్పారు. కాగా ఎమ్మెల్యే బలరామ్‌పై చట్టపరమైన చర్యలు చేపట్టాలని కాంగ్రెస్‌తో పాటు గుజరాత్, ముంబయిలోని ఎన్‌సీపీ నేతలు డిమాండ్ చేశారు. ఈ ఘటన సిగ్గుచేటని, దీన్ని తమ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధి భరత్ పాండ్యా పేర్కొన్నారు.

ఛైర్మన్ పదవికి ప్రకాష్‌నాయుడు రాజీనామా

పటమట (విజయవాడ), న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ మీట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పరిమి ప్రకాష్‌నాయుడు తన పదవికి రాజీనామా చేశారు. పశుసంవర్ధక శాఖ ముఖ్య కార్యదర్శికి సోమవారం రాజీనామా లేఖను పంపించి వెంటనే ఆమోదించాలని కోరారు.

క్యాన్సర్, సాంక్రమిక వ్యాధుల చికిత్సలో తోడ్పడే కొత్త ప్రొటీన్

మాస్కో: క్యాన్సర్, సాంక్రమిక వ్యాధులు, అవయవాల అభివృద్ధి చికిత్స పరిశోధనలో తోడ్పడే కొత్త రకం మెరిసే ప్రొటీన్‌ను శాస్త్రవేత్తలు రూపొందించారు. అతిసిలలోహిత, నీలి కాంతితో ఉద్దీపన కలిగించినప్పుడు ఇది మెరవడంతోపాటు అధిక ఉష్ణోగ్రతల వద్ద చిన్నగా, స్థిరంగా కొనసాగుతుందని మాస్కో ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫిజిక్స్ టెక్నాలజీ తెలిపింది. ఫ్లోరోసెన్స్ మైక్రోస్కోపీ అనేది సజీవ కణజాలాన్ని మెరిసేలా చేసి పరిశీలించే ప్రక్రియ. నిర్దిష్ట తరంగదైర్ఘ్యం వద్ద లేజర్ రేడియేషన్‌కు గురిచేసినప్పుడు కొన్ని ప్రొటీన్లు విభిన్న తరంగ దైర్ఘ్యాల్లో కాంతిని వెదజల్లుతాయి. ప్రత్యేక మైక్రోస్కోప్ ద్వారా ఆ మెరుపును విశ్లేషించవచ్చు. సదరు ప్రొటీన్ క్యాన్సర్, సాంక్రమిక వ్యాధులు, అవయవాల అభివృద్ధి తదితర ప్రక్రియల్లో ఉపయోగించే ఫ్లోరోసెన్స్ మైక్రోస్కోపీ పరిజ్ఞానానికి పూర్తిస్థాయిలో అనుకూలంగా ఉంటుందని పరిశోధకులు పేర్కొన్నారు. గతంలోవాటితో పోలిస్తే తమ ప్రొటీన్ ఉష్ణసుస్థిరమని పరిశోధకులు వెర నజరెంకో పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య శాఖ
ఈ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు
నెం. 27 యింది 38/వి.ఓ./2019-20 తేది: 29-5-2019
టర్కీలో ప్రారంభమవుతున్న సమీపంగా కాంట్రాక్టర్ నుంచి 6-6-2019 నుంచి ఇ-ప్రొడిపారు ద్వారా ఆన్‌లైన్ బిడ్లను కోరుతున్నది. అంచనా వ్యయం: రూ. 307.40 లక్షలు 12 మండలాలు. పని పరిధి వివరాలు నియమనిబంధనలను, తదుపరి వివరాలకు www.apeprocurement.gov.in నందు చూడగలరు.
సం/- కార్యనిర్వాహక ఇంజినీరు,
DIPR No. 75/CL/Advt/1/1/2019-20 జి.పి.సి. మరియు పారిశుద్ధ్య విభాగము, గుంటూరు

ACHARYA NAGARJUNA UNIVERSITY
NAGARJUNA NAGAR-522510., Guntur District, A.P.
NIT No.ANU/Engg/ICT enabled services of CDE 2019|1 Date: 03-06-2019
TENDER NOTICE (Second call)
The Registrar, Acharya Nagarjuna University is inviting the sealed tenders from various registered firms/companies from 04-06-2019 at 10.30 A.M to 17-06-2019 at 10.30 A.M for providing ICT enabled services to Center for Distance Education of Acharya Nagarjuna University through e-procurement.
The details of the tender document along with specification will be available at ap-eprocurment market place www.ap-eprocurment.gov.in. For further details if any please contact the telephone No.0863-2346214,0863-2346102,0863-2346133.
Place: Nagarjuna Nagar REGISTRAR

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
నీటి వనరుల శాఖ
షార్ట్ టెండరు నోటీసు
నెం.01/2019-20 తేది: 28.5.2019
పని పేరు: ప్రకాశం జిల్లా కుందుర్లు ఓబులరెడ్డి గుండ్రపల్లి ప్యాకేజ్ యొక్క CADWM పనులకు సర్వే స్టేకింగ్ మరియు డిపెన్సీ కాంటు డిటైల్డ్ లేఔట్ప్లాన్ ప్రోగ్రామ్ తయారు చేయుట గురించి. పని విలువ: రూ. 1,62,37,046/-. షెడ్యూలు అమ్మకం తేది: 5.6.2019 ఉ. 11 గం. నుండి. షెడ్యూల్ అమ్మకం చివర తేది: 12.6.2019 సా. 5 గం. వరకు. టెండర్ల స్వీకరించుటకు చివర తేది: 13.6.2019 సా. 5 గం. వరకు. టెక్నికల్ బిడ్ తెరవు తేది: 14.6.2019 ఉ. 11 గం. ప్రైస్ బిడ్ తెరవు తేది: 17.6.2019 ఉ. 11 గం. మిగతా వివరాలకు ఇ-మార్కెట్ ప్లేస్ www.eprocurement.gov.in లో చూడగలరు. పోర్ట్: 08592-234253.
సం/- పర్యవేక్షక ఇంజినీరు, కన్‌స్ట్రక్షన్ సర్కిల్, ఒంగోలు
DIPR No. 72/CL/Advt/1/1/2019-20

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి
ఎస్.వి. గో సంరక్షణ శాల, తిరుపతి
ఈ-టెండరు ప్రకటన
NIT No: C1/30021(10)/SVGS/TTD/TPT/2019, తేది: 01-06-2019.
ఎస్.వి. ఫౌండేషన్ వారి ఇండిజినస్ కేటిల్, మేపునేత పద్ధ "పెంపుడ సేద్యం (Contract Farming) ప్రాతిపదికన పర్యావరణ సదుపాయ, ఆర్థికపర్ పాక్టు మేనేజ్‌మెంట్ మరియు గ్రాసం ఉత్పత్తి" కొరకు ఎస్.వి. గో సంరక్షణ శాల, తిరుపతి వారు ఈ-టెండర్ల ఆహ్వానించడమైనది. టెండరు డాక్యుమెంటు వివరాలకు https://tender.apeprocurement.gov.in వెబ్‌సైట్‌లో లాగిన్ మరియు కంటెంట్ టెండర్లను ఎంపిక చేసుకొని ఆప్షన్ పైన్ క్లిక్‌చేసి తదుపరి "తిరుమల తిరుపతి దేవస్థానములు - డిపార్ట్‌మెంట్ కేటిల్ పద్ధ మరియు సర్టిఫికేట్/డిపాజిట్ పీర్లలో "ఎస్.వి. గో సంరక్షణ శాల టెండర్ పారం"ను ఎంచుకోవలసిన ఆప్షన్ సెల్ ఐటంపై క్లిక్‌చేసి పాపులేట్ చేసుకోవచ్చును.
NIT No: 1. TTD/30021(10)/SVGS/TTD/TPT/2019
టెండరు డాక్యుమెంట్ పాపులేట్
ప్రారంభం తేది : 04-06-2019, ఉ॥ 11-00 గంటల నుంచి
మూగింపు తేది : 18-06-2019, సా॥ 5-00 గంటల వరకు
టెండరు తెరవు తేది
టెక్నికల్ బిడ్ : 19-06-2019, ఉ॥ 11-00 గంటలకు
ఫైనాన్షియల్ బిడ్ : 19-06-2019, మ॥ 3-00 గంటలకు
తదుపరి వివరాలుగాను సంప్రదించవలసిన ఫోన్ నెం. (0877-2264570)
Roc.No.PR4/13907/Adv.No.94/PRO/2019, Dated: 03.06.2019. కార్యనిర్వహణాధికారి

భూమి తల్లికి బోర్ల తూట్లు!

- నగరాల్లో విచ్చలవిడిగా నీటిబోర్ల వినియోగం
- 800 నుంచి 1,500 అడుగుల్లో తవ్వకాలు
- సమీప ప్రాంతాలపై ప్రభావంతో నీటి కష్టాలు
- వాల్టా చట్టానికి అడుగడుగునా తూట్లు

రాష్ట్రంలోని అనేక నగరాలు, పట్టణాల్లోని ఆవాస ప్రాంతాల్లో 800, 1,200, 1,500 అడుగుల్లో వేస్తున్న భారీ బోర్లు చుట్టుపక్కల ఉండే సామాన్యులకు నీటి ఇక్కట్లు సృష్టిస్తున్నాయి. 800 నుంచి 1,200 అడుగుల్లో తీసిన బోర్లు రాష్ట్రంలో 90 వేలు, 1,200 నుంచి 1,500 అడుగుల్లో వేసినవి మరో 22 వేలు ఉన్నాయి. వీటిలో 85 శాతానికిపైగా పట్టణ ప్రాంతాల్లో ఉన్నట్లు తాజాగా అధికారులు గుర్తించారు.

భూగర్భంలో నుంచి భారీగా రోజూ నీటిని పంపు చేయడంతో విజయవాడ, గుంటూరు, విశాఖపట్నం, రాజమహేంద్రవరం, తిరుపతి, నెల్లూరు, కర్నూలు, అనంతపురం, కడపలోని 280 వార్డులు/డివిజన్లలో తీవ్రమైన నీటి కొరత ఏర్పడింది. నీటి లభ్యత తగ్గడంతో అనేక పట్టణాల్లో రెండు నుంచి మూడు రోజులకోసారి తాగునీటిని అధికారులు అందిస్తున్నారు. 100 నుంచి 150 అడుగుల్లో ఉన్న బోర్లలో నుంచి వచ్చే నీటితో ప్రజల ఇంటి అవసరాలు తీరేవి. అలాంటి బోర్లన్నీ ఇప్పుడు పని చేయకపోవడంతో ప్రజల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమై పురపాలక, నగరపాలక సంస్థల అధికారులపైనా ఒత్తిడి పెరుగుతోంది. ప్రజలు నీటికి గగ్గోలు పెట్టడంతో విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు, తిరుపతి నగరాల్లో అధికారులు పెద్ద బోర్లను కనుగొని వాటిని జప్తు చేస్తున్నారు. వీటిని నియంత్రించడంతో చుట్టు పక్కల ఉన్న ఇళ్లల్లోని బోర్లలోకి నీరు చేరుతుందని భావిస్తున్నారు.

వాల్టా చట్టం ఏంచెబుతోంది?

ఈ చట్ట ప్రకారం బోరు వేయాలంటే మొదట తహసీల్దారు కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలి. బోరు వేసే ప్రాంతాన్ని భూగర్భ జలవనరులశాఖ జియాలజిస్టు పరిశీలించి నివేదిక ఇచ్చాకే తహసీల్దారు కార్యాలయం అనుమతులు ఇవ్వాలా లేదా అనేది నిర్ణయిస్తుంది. నీరు పడే అవకాశం ఉందా లేదా బోరు వేస్తే అప్పటికే చుట్టుపక్కల ఉన్న వాటిపై ప్రభావం పడుతుందా వంటి అంశాలను జియాలజిస్టు పరిగణనలోకి తీసుకుంటారు. అనుమతుల్లేకుండా బోర్లు తీస్తే బాధ్యులపై అధికారులు చర్యలు తీసుకునే అధికారాన్ని చట్టంలో కల్పించారు.

పట్టించుకునే వారేరి?

భారీ బోర్ల తవ్వకాలను ప్రాథమిక దశలో నియంత్రించాల్సిన అధికారులు దృష్టి సారించకపోవడంతో వీటి సంఖ్య రాష్ట్రంలో క్రమంగా పెరుగుతోంది. రెవెన్యూ, భూగర్భజల, పురపాలక, నగరపాలక సంస్థల అధికారులు ఎవరికి వారే అన్నట్లుగా వ్యవహరించడంతో ఇప్పటికే నగరాల్లో బోర్ల తవ్వకాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. రాజకీయ జోక్యంతో కొందరు అధికారులకు తెలిసినా పట్టించుకోవడం లేదన్నది అభియోగం. నీటి వినియోగం పెరగడంతో గత నాలుగు నెలల వ్యవధిలోనే 10 వేలకుపైగా బోర్లు తీశారని అంచనా.

- విజయవాడలోని భవానీపురం, పటమట, ఆటోనగర్, బీసెంట్‌రోడ్డు, గుణదల తదితర ప్రాంతాల్లో మూడేళ్ల క్రితం వరకు బోరు కోసం 150 నుంచి 200 అడుగుల్లో తవ్వితే పుష్కలంగా నీరొచ్చేది. ఇప్పుడు ఆ ప్రాంతాల్లో 300 నుంచి 350 అడుగులకు వెళుతున్నా నీటి జాడలు కనిపించడం లేదు.
- విశాఖపట్నంలోని సీతమ్మధార, అక్కయ్యపాలెం, రవీంద్రనగర్, డాబాగార్డెన్స్‌లో గతంలో 300 అడుగుల్లో నీళ్లు పడేవి. ఇప్పుడు బోరు ఏర్పాటుకు 400 నుంచి 450 అడుగులకు వెళుతున్న పరిస్థితి. ఆరిలోవ, పెదవాల్తేరు వంటి ప్రాంతాల్లో 500 అడుగులోకి వెళుతున్నా హామీ లేకపోతోంది.
- నాలుగైదేళ్ల క్రితం పట్టణ ప్రాంతాల్లో 18.50 లక్షలు ఉండే బోర్లు ప్రస్తుతం రూ.24.35 లక్షలకు చేరాయి. వీటిలో 55 శాతం నుంచి 60 శాతం బోర్లకు ప్రభుత్వశాఖల నుంచి అనుమతుల్లేవు.

- ఈనాడు, అమరావతి

ప్రధాన నగరాల్లో ఉన్న బోర్ల పరిస్థితి నీటి సమస్య తలెత్తిన ప్రాంతాల వివరాలు

నగరం	ఇప్పుడున్న బోర్లు	వీటిలో పెద్దవి	నీటి కొరత ఎదుర్కొంటున్న వార్డులు/డివిజన్లు
విజయవాడ	1,02,500	18,025	18
విశాఖపట్నం	2,50,562	65,983	32
రాజమహేంద్రవరం	32,739	14,382	12
గుంటూరు	67,350	11,732	14
తిరుపతి	45,372	12,352	12
కర్నూలు	32,629	11,524	15
మొత్తం	5,31,152	1,33,998	103

నిబంధనలకు విరుద్ధంగా విశాఖలో వేసిన భారీ బోరును గుర్తిస్తున్న నగరపాలక సంస్థ సిబ్బంది

ప్రాణాలు కాపాడిన సమయస్ఫూర్తి

పణజీ: రైలు డ్రైవరు సమయస్ఫూర్తితో వ్యవహరించి బ్రేకులు వేయడంతో నాలుగేళ్ల బాలుడు ప్రాణాలతో సురక్షితంగా బయటపడ్డాడు. గోవాలోని మడ్‌గావ్, బల్లీ రైల్వేస్టేషన్ల మధ్య రైలుపట్టాల మీద ఆ బాలుడు పరుగు పెడుతుండగా.. అప్పుడే కర్ణాటకలోని కర్వార్, గోవాలోని పెర్నెమ్ పట్టణాల మధ్య తిరిగే రైలు అటుగా వచ్చింది. డ్రైవరు ఆ బాలుడిని గమనించి వెంటనే బ్రేకులు వేసి రైలు ఆపారు. తర్వాత కిందకి దిగి, ఆ బాలుడిని తన చేతుల్లోకి తీసుకుని.. కస్కోలిమ్ పోలీసు ఇన్‌స్పెక్టర్ మహేశ్ నాయక్‌కు అప్పగించారు. వాళ్లు బాలుడి తల్లిదండ్రులను గుర్తించి.. అతడిని వారికి అందజేయడంతో కథ సుఖాంతమైంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున ఏపీ భవన్‌లో సోమవారం ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్ ప్రవీణ్‌ప్రకాశ్ తదితరులు

సర్వమానవ సౌభ్రాతృత్వానికే ఇఫ్తార్

ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్ ప్రవీణ్‌ప్రకాశ్

ఈనాడు, దిల్లీ: సర్వమానవ సౌభ్రాతృత్వానికి నిదర్శనమే ఇఫ్తార్ విందు అని ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్ ప్రవీణ్‌ప్రకాశ్ అన్నారు. శాంతి సామరస్యాలకు రంజాన్ పండుగ ప్రతీక అని పేర్కొన్నారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున ఏపీ భవన్‌లో సోమవారం సాయంత్రం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఏపీ ముఖ్యమంత్రి జగన్ ఆదేశాల మేరకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. హజరత్ నిజాముద్దీన్ ఔలియా జఫ్రాదా నసీన్ దర్గా ఇమామ్ సయ్యద్ జోహేబ్ నిజామీ ఆధ్వర్యంలో నిర్వహించిన మగ్రిబ్-నమాజ్‌లో దేశ రాజధానిలోని విదేశీ రాయబార కార్యాలయాల ప్రముఖులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు. ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ రాయబార కార్యాలయ ప్రతినిధి ఆస్గర్ ఒమిది, మార

కొత్త సంవత్సరం మొదలవుతోంది!!

అవును. అందరికీ ఉగాదితోనో.. జనవరి ఒకటితోనో కొత్త సంవత్సరం మొదలైతే... బడికెళ్లే పిల్లలున్న ఇళ్లలో మాత్రం కొత్త సంవత్సరం ఇప్పుడే మొదలవుతుంది. కొత్త డ్రస్సులు, కొత్త పుస్తకాలు, కొత్త బ్యాగులు, బూట్లు, లంచ్ బాక్సులు... కొత్త క్లాసులకు కావాల్సినవన్నీ సమకూర్చుకోవటం.. పిల్లల్ని తయారు చేయటం.. ఇదో పెద్ద పండగ సందోహం!!

పిల్లల మనసుల నిండా ఒకటే కొత్త ఉత్సాహం. ఆ ఉత్సాహాన్ని అలాగే పట్టి ఉంచి.. మనం ఒక పద్ధతి ప్రకారం ఇప్పటి నుంచే వాళ్లను సిద్ధం చేస్తే.. పిల్లలకు స్కూలు మీద ఇష్టం కొన్ని వందల రెట్లు పెరుగుతుంది. దీంతో చదువుల్లో పిల్లలు నగం ముందుకు వెళ్లినట్లే! దీనికోసం ఇప్పటి నుంచే పిల్లలను 'మళ్లీ బడికి' సమాయత్తం చెయ్యటం ఆరంభించాలి అంటున్నారు నిపుణులు. స్కూళ్లు తెరవటానికి వారంపది రోజుల ముందు నుంచే వాళ్లను మానసికంగా, శారీరకంగా ఒక పద్ధతి ప్రకారం సిద్ధం చెయ్యటం మంచిదన్నది వీరి సూచన.

మళ్లీ బడికి!

చెంగుచెంగున..

● **వేకువతోనే మెలకువ:** వేసవి సెలవుల్లో పిల్లలు ఇష్టం వచ్చిన టైముకు పడుకుని, ఉదయాన్నే లేటుగా లేవటానికి అలవాటు పడి ఉండొచ్చు. స్కూలు తెరిచిన తర్వాత సకాలంలో లేవకపోతే తయారవటం పెద్ద నరకంగా తయారవుతుంది, దీనివల్ల పిల్లలకు స్కూలంటే ఇష్టమే అయినా.. 'అప్పుడే బడి ఎందుకు తెరుస్తున్నారు బాబో', 'మరికొంతకాలం సెలవులు ఉండే బాగుణ్ణనిపించే' అవకాశమూ ఉంటుంది. దీన్ని నివారించాలంటే స్కూలు తెరవటానికి ఓ వారం ముందు నుంచే పిల్లలను సకాలంలో నిద్రపోవటం, ఉదయాన్నే లేవటమనే కొత్త రొటీన్‌కు అలవాటు పడేలా చెయ్యాలి. అలాగే సెలవుల్లో కాలంతో పరుగులు లేకుండా నచ్చిన సమయానికి, నచ్చినట్లు తినటానికి అలవాటు పడి ఉంటారు. అందుకని ఓ వారం ముందు నుంచే స్కూలు సమయాలకు తగ్గట్లుగా పొద్దున్నే అల్పాహారం, మధ్యాహ్నం అన్నం వంటివి టైముకు తినేలా అలవాటు చెయ్యాలి.

● **అంతా కొత్తకొత్తగా..:** పిల్లలు పైక్లాసుకు వెళుతున్నప్పుడు ఎంతో కొత్త ఉత్సాహంతో ఉంటారు. కాబట్టి కొత్త స్కూలు బ్యాగులు, లంచ్ బాక్సుల వంటివి కొనేటప్పుడు వాళ్లను కూడా తీసుకువెళ్లి, వాటి మీద మనం ఎంత ఖర్చుపెట్టాలనుకుంటున్నామో చెప్పి, ఆ బడ్జెట్‌లో తమకు నచ్చినది ఎంచుకునే అవకాశం వారికే ఇవ్వటం మంచిది. దీనివల్ల వాళ్లు ఉత్సాహంగా తమకు నచ్చింది కొనుక్కునే వీలుంటుంది, బాధ్యతగా తమకు కావాల్సినవి ఎంచుకోవటమూ తెలిసి వస్తుంది.

● **కొనేవన్నీ ఒక్కసారే:** ఏడాది మొత్తానికి అవసరమైన పెన్సిళ్లు, పెన్నులు, నోట్‌బుక్స్ వంటివన్నీ ఒక్కసారే తెచ్చిపెట్టుకోవటం వల్ల సంవత్సరం మధ్యలో ఇబ్బంది ఉండదు, మన దగ్గరున్న పుస్తకాలన్నీ ఒక సైజులో, ఒకే తీరులో ఉంటాయి. అలా కాకుండా అవసరమైనప్పుడు కొందామనుకుంటే ఒకే తరహా పుస్తకాలు దొరక్కపోవచ్చు. రకరకాల సైజుల్లో, రంగుల్లో ఉండే పుస్తకాలను పిల్లలు ఇష్టపడకపోవచ్చు.

● **ధ్యాస మళ్లాలి:** చాలామంది పిల్లలకు వేసవి సెలవులంటే పొరుగూళ్లకు వెళ్లిరావటం, ఇరుగుపొరుగుతో ఆటలు, లేదంటే రోజులో ఎక్కువ భాగం టీవీ చూడటం, వీడియో గేములు వంటి వాటితోనే గడిపేస్తుంటారు. దీంతో స్కూలు మొదలవ్వగానే ఇవన్నీ బందవ్వాలంటే ఒక్కసారిగా అసహనానికి లోనవుతుంటారు. ఆ సీరియల్లో ఏమయ్యిందో, ఆ గేమ్‌లో కొత్తగా ఏమొచ్చాయో.. ఇలా రకరకాలుగా ఆలోచనలు మొదలవుతుంటాయి. కాబట్టి స్కూలు మొదలవటానికి వారం ముందు నుంచే టీవీలు, గేములు బందు చేసి, మెల్లగా పుస్తకాలు చదవటం, రాసుకోవటం వంటి పనులవైపు మళ్లించటం మంచిది.

● **అప్పుడప్పుడు ఊరింపు:** మళ్లీ స్కూలు మొదలవుతుంది, కొత్త క్లాసు, కొత్త టీచర్లు, కొత్త పుస్తకాలు, కొత్త పాఠాలు... ఇలా అప్పుడప్పుడు ఊరిస్తూ పిల్లల్ని మానసికంగా మళ్లీ స్కూలుకు సిద్ధం చెయ్యటం మంచిది. దీనివల్ల అయ్యో సెలవలు అయిపోతున్నాయే, అమ్మో మళ్లీ స్కూలు తెరుస్తున్నారే.. అన్న నిరుత్సాహ ధోరణి వాళ్లలో మచ్చుకు కూడా ఉండదు.

● **సిద్ధమయ్యే సమయం:** పిల్లలకు చిన్నచిన్న ఆరోగ్య సమస్యలు ఉంటే వాటిని గురించి పట్టించుకోవటానికి ఇదే సరైన సమయం. వయసు వారీగా వేయించాల్సిన టీకాలుంటే వాటిని ఇప్పుడే ఇప్పించాలి. కొన్ని టీకాలు వేసిన తర్వాత కొద్దిపాటి జ్వరం వంటివి రావటం సహజం. కాబట్టి సెలవుల్లోనే ఇలాంటివి పూర్తి చేస్తే ఇబ్బంది ఉండదు. ఇటీవలి కాలంలో పిల్లలకు దూరం వస్తువులు సరిగా కనబడని సమస్య విపరీతంగా పెరుగుతోంది. దీనివల్ల క్లాసులో బ్లాక్‌బోర్డు చూడలేకపోవటం వంటి ఇబ్బందులూ తలెత్తుతూ అడ్డాలు అనివార్యమవుతున్నాయి. కాబట్టి బడులు తెరవక ముందే ఒక్కసారి పిల్లల కళ్లు పరీక్ష చేయించి, అవసరమైతే కళ్లజోడు ఇప్పించటం, ఇప్పటికే జోడు ఉంటే దాని పవర్ ఏదైనా మారిందేమో చూపించటం అవసరం. అలాగే పిల్లల్లో దంతాల సమస్యలు కూడా ఎక్కువే, కాబట్టి ఒక్కసారి దంతపరీక్ష కూడా చేయించటం మంచిది.

● **ఆఖర్లో ఒత్తిడి:** చాలా స్కూళ్లు వేసవి సెలవుల కోసమంటూ ప్రత్యేకంగా హోంవర్కు ఇస్తాయి. పిల్లలు ఆటల ధ్యాసలో పడి సెలవులు చివరికి వచ్చే వరకూ కూడా దాన్ని పట్టించుకోరు. దీంతో బడులు తెరుస్తున్నారంటేనే కంగారు, గందరగోళం మొదలవుతాయి. ఆఖరి ఐదారోజులైతే పూర్తిగా హోంవర్కుకే అంకితమై.. సెలవులు చేదుగా ముగుస్తాయి. ఈ పరిస్థితి తలెత్తకుండా ఉండాలంటే ముందు నుంచే కొద్దికొద్దిగా చేసేసుకుంటూ ఉండటం లేదంటే కనీసం ఇప్పటి నుంచైనా దానిపై దృష్టిపెట్టటం మంచిది.

● **కొత్తవాటికి చోటు:** పాత పుస్తకాలు తీసేసి, వాటి స్థానంలో కొత్త పుస్తకాలను అందంగా సర్దిపెట్టటం, స్కూలు బ్యాగు, నీళ్ల సీసాల వంటి వస్తువులన్నీ పిల్లలు ఎక్కడ పెట్టుకోవాలో నిర్దేశించి, వాళ్లకు అలవాటు చెయ్యాలి. పొట్టి అయిపోయిన డ్రెస్సులు తీసేసి, ఈ ఏడాది వేసుకోవాల్సిన బట్టలన్నింటినీ సర్ది ఒక పద్ధతిగా, అందుబాటులో పెట్టటం మంచిది. డ్రెస్సులు, ఇంట్లో వేసుకునే బట్టల వంటివాటన్నింటికీ ఒక చోటు నిర్దేశించి, వాటిని ఒక పద్ధతిగా పెట్టుకోవటం నేర్పించాలి.

● **నిన్నటి లోపాలకు వీడ్కోలు:** పిల్లలతో కలిసి కూర్చుని... గత ఏడాది వాళ్లు స్కూలులో ఎదుర్కొన్న సమస్యలేమైనా ఉన్నాయేమో వివరంగా చర్చించాలి. ఒకవేళ అలాంటివి ఏవైనా బయటకొస్తే వాటి మీద ప్రత్యేకంగా దృష్టి పెట్టి.. వాటిని ఈ ఏడాది నివారించుకోవటం ఎలాగో పరిష్కారాలు అన్వేషించాలి. దీన్ని పిల్లలతో పెద్దపెద్ద శిఖరాగ్ర చర్చలా చెయ్యకూడదు. మాటల్లో పెట్టి విషయం తెలుసుకోవాలి. మన ప్రయత్నం వాళ్లకు భరోసానిచ్చేలా ఉండాలి.

వారం ముందు నుంచే..

రేపటికి పునాది

3-4 తరగతుల నుంచీ పిల్లలు ప్రతిరోజూ స్థిరంగా కూర్చుని తమంతట తాముగా క్లాసు పుస్తకాలను కనీసం ఒక గంట పాటు చదివేలా (ఇతర పుస్తకాలు ఈ గంట లెక్కలోకి రావు) అలవాటు చెయ్యాలి. దీనివల్ల వాళ్లకు స్థిరంగా కూర్చుని చదువుకోవటమనే కీలకమైన అలవాటు అబ్బుతుంది. ఈ సమయంలో అవసరమైతే తల్లిదండ్రులు సలహాలిచ్చేందుకు అందుబాటులో ఉండాలిగానీ పక్కనే కూర్చోబెట్టుకుని వాళ్లతో చదివించటమనేది ఉండకూడదు. ఇలా ఒక గంట పాటు కూర్చుని క్లాసు పుస్తకాలు చదవటమనే అలవాటు భవిష్యత్తులో పిల్లలకు గొప్ప మేలు చేస్తుంది.

మరో వారం పదిరోజుల్లో రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ బడి గంటలు మోగబోతున్నాయి. దానర్థం మనం పిల్లల్ని 'మళ్లీ బడికి' సిద్ధం చెయ్యటానికి ఈ వారంపది రోజులనూ అద్భుతంగా ఉపయోగించుకోవచ్చనే!

బడి తర్వాతే ఏదైనా

బంధువుల ఇళ్లకు, పెళ్లిపేరంటాల వంటి వాటికి వెళ్లటంతో వేసవి సరదాసరదగా గడిచిపోతుంది. అది అవసరం కూడా. కానీ ఒకసారి స్కూలు తెరిస్తే మాత్రం పూర్తి శ్రద్ధ స్కూలు మీదే ఉండాలన్న దృక్పథాన్ని అలవరచటం అవసరం. అందుకే సాధ్యమైనంత వరకూ స్కూలు మొదలైన పెండ్లిపేరంటాల వంటివాటికి తీసుకువెళ్లకూడదు. ఇలాచేస్తే మిగతా అన్నింటికంటే స్కూలే తనకు ముఖ్యమన్న మంచి ఆలోచన పిల్లల మనసుల్లో చిన్నతనం నుంచే నాటుకుంటుంది.

బడి తెరిచేప్పుడు

● **తొలిరోజు చిత్రం:** బడి తెరిచిన మొదటి రోజు చక్కగా తయారై స్కూలుకు వెళుతున్నప్పుడు పిల్లలను ఒక ఫోటో తీసి ఉత్సాహపరచొచ్చు. పిల్లలు పెద్దైన తర్వాత.. దాన్ని ఫలానా క్లాసుకు వెళ్లేటప్పుడు ఇలా ఉన్నానని మురిపెంగా చెప్పుకొంటూ.. ఎంతో ఇష్టంగా పదిలపరుచుకుంటారు కూడా!

● **ఆరంభ సమస్యలు:** స్కూలు మొదలైన తొలి వారాల్లో పిల్లలకు జలుబు, జ్వరాల వంటి చిన్నచిన్న ఆరోగ్య సమస్యలు రావొచ్చు. ముఖ్యంగా చిన్న పిల్లల్లో ఇవి ఒకరి నుంచి మరొకరికి తేలికగా అంటుతుంటాయి. కాబట్టి ఈ సమయంలో పిల్లలు తగినంత నిద్రపోయేలా చూడటం, వేడివేడి ఆహారం పెట్టటం వంటి చర్యలతో ఈ సమస్యలను కొంత నివారించొచ్చు.

● **భలే డబ్బా:** కాలంతో పరుగులు పెడుతూ హడావుడిగా బ్రెడ్డుజాము, ఉప్మా, నిమ్మ పులిహోరలతో సరిపెట్టకుండా.. ఎదిగే పిల్లలకు లంచ్ బాక్సుల్లో చక్కటి పోషకాహారాన్ని, వాళ్లు ఇష్టంగా తినేలా కట్టివ్వటం అవసరం. చాలామంది టైము లేక, ఓపిక లేక.. పిల్లలు తొందరగా తినరనీ, పొద్దున్నే తినటానికి ఇష్టపడరనీ.. ఇలా రకరకాలుగా ఆహారం విషయంలో ఉదాసీనంగా కాలం గడిపేస్తుంటారు. ఇది సరికాదు. లంచ్ బాక్సుల్లోకి పప్పుకూరాగారెట్టు, బఠాణీలు, బీన్స్‌తో చేసిన కిచిడీ వంటి రంగురంగుల పదార్థాలు పెట్టటం, ఒక పండు కూడా అలవాటు చెయ్యటం మంచిది. పిల్లలకు అవసరమైన పోషకాహారం గురించి బోలెడంత సమాచారం అందుబాటులో ఉంది. తల్లిదండ్రులు వీటి మీద ప్రత్యేక దృష్టిపెట్టటం మంచిది.

● **ముందు రాత్రే సిద్ధం:** రాత్రి పడుకోబోయే ముందే రేపటికి కావాల్సినవేమిటన్నది ఆలోచించి, అవన్నీ ఒక దగ్గర పెట్టుకోవటం, సర్దుకోవటం నేర్పించాలి. రేపు వేసుకోవాల్సిన బట్టలు, తీసుకువెళ్లాల్సిన పుస్తకాలు.. ఇలా అన్నీ రాత్రే చూసుకోవాలి. ఒక పద్ధతి ప్రకారం హోంవర్కు చేసుకుని, కొంత సేపు చదువుకుని, కచ్చితంగా సమయానికి పడుకునేలా చూడటం వల్ల ఒక పద్ధతి అలవడుతుంది. దీనికోసం పిల్లలకు ఒక అలారం కొనిబెడితే మరింత ఉత్సాహంగా దాని ప్రకారం పనులు చేసుకుంటుంటారు.

● **ఆ నొప్పికి అర్థం వేరు:** అప్పటి వరకూ హాయిగా తిని తిరుగుతున్న పిల్లలే కొన్నిసార్లు బడి మొదలయ్యే ముందు ఉన్నట్టుండి దిగాలుగా తయారై, కడుపునొప్పి వంటి ఫిర్యాదులు మొదలెడతారు. దానర్థం బడి గురించి పిల్లల మనసుల్లో ఏదో ఆందోళన పేరుకుందనే! ఇటువంటి సందర్భాల్లో పిల్లలతో ఆనునయంగా మాట్లాడి.. వారి ఆందోళనకు మూలాలేమిటో కనుక్కోవాలి. బడిలో ఎవరైనా ఏమన్నా అంటున్నారా? ఇబ్బంది పెడుతున్నారా? వంటి వివరాలన్నీ కనుక్కొని అధిగమించేందుకు అవసరమైతే టీచర్ సహాయం తీసుకోవాలి. ఒకవేళ పిల్లలు స్కూల్లో ఒంటరితనానికి లోనవుతుంటే ఒకసారి స్కూలుకు వెళ్లి మిగతా పిల్లలతో మాట్లాడి కొద్దిగా స్నేహపూర్వక వాతావరణం కల్పించాలి.

● **బడి తర్వాత:** స్కూలు నుంచి ఇంటికి రాగానే పిల్లలు ఏం చెయ్యాలన్న ప్రణాళిక సిద్ధం చెయ్యటం అవసరం. వయసును బట్టి వాళ్లు పొరుగింటికి వెళ్లి ఆడుకోవాలా? లేక డ్రాయింగ్, సంగీతం, విదేశీ భాష.. ఇలా ఏదైనా క్లాసుకు వెళ్లాలా? హోంవర్కు ఎప్పుడు చేసుకోవాలి.. ఇవన్నీ ముందే ఒక టైంటేబుల్ వెయ్యాలి.

● **తేడాగా అనిపిస్తే:** ఒకవేళ కొత్త క్లాసులు, పాఠాల గురించి పిల్లలు ఏ కాస్త అయినా ఒత్తిడికి గురవుతున్నట్లు అనుమానం వస్తే.. బడి తెరిచిన మొదటి 1-2 వారాల్లోనే తల్లిదండ్రులు స్కూలుకు వెళ్లి, పిల్లలకున్న అనుమానాలు, ఆందోళనల గురించి మాట్లాడితే మంచిది. దీనివల్ల టీచర్ల నుంచి భరోసా అందుతుంది.

- ఈనాడు ప్రత్యేక విభాగం

మమ్మల్ని తిరిగి విధుల్లోకి తీసుకోండి

ఏపీ వయోజన విద్య ఒప్పంద ఉద్యోగుల సంఘం డిమాండ్

ఈనాడు డిజిటల్, అమరావతి: సాక్షర భారత్(వయోజన విద్య)లో మండల, గ్రామ స్థాయిలో సమన్వయకర్తలుగా వ్యవహరించిన వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఏపీ వయోజన విద్య ఒప్పంద ఉద్యోగుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.సిద్ధారెడ్డి, కె.సుబ్బారావు డిమాండ్ చేశారు. విధుల్లోకి తీసుకున్న అనంతరం శాశ్వత ప్రాతిపదికన ఒప్పంద ఉద్యోగులుగా పరిగణించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. సోమవారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి జగన్‌ను కలిసేందుకు వచ్చిన సంఘం ప్రతినిధులు విలేకరులతో మాట్లాడారు. తమను తక్షణమే విధుల్లోకి తీసుకోవడం ద్వారా వేలాది కుటుంబాలను ఆదుకున్నట్లవుతుందని సీఎంకు విన్నవించుకున్నారు. సమన్వయకర్తలుగా కొనసాగించలేని పక్షంలో విద్య, పంచాయతీరాజ్ శాఖలలో లేదా గ్రామ సచివాలయాల్లో ఉద్యోగులుగానైనా అవకాశం కల్పించాలని కోరారు.

తెలంగాణ ఉద్యోగులను వెనక్కి రప్పించాలి

ఈనాడు, హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్‌లో జగన్ నేతృత్వంలో ఏర్పాటైన సర్కారు.. తెలంగాణతో సఖ్యతను కలిగి ఉన్నందున.. అక్కడకు కమలనాథన్ కమిటీ ద్వారా పంపిన తెలంగాణ స్థానికత గల ఉద్యోగులను వెంటనే వెనక్కి తీసుకురావాలని తెలంగాణ సర్కారుకు టీఎన్జీవోల సంఘం విజ్ఞప్తి చేసింది. ఏపీలో నూతన పించను విధానం రద్దుకు జగన్ ఇప్పటికే హామీ ఇవ్వగా.. మరికొన్ని రాష్ట్రాలూ అందుకు సుముఖంగా ఉన్నాయని, తెలంగాణలోనూ దాన్ని రద్దు చేస్తూ తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని కోరింది. ఉద్యోగుల సమస్యలను జూన్‌లో పరిష్కరిస్తామంటూ ప్రభుత్వం ప్రకటించినందున నెలాఖరులోగా వాటన్నింటిని కొలిక్కి తేవాలని పేర్కొంది.

ఎన్నికల సంస్కరణల కోసం పోరాడతా

- **మాటకు కట్టుబడే రాజకీయాల నుంచి తప్పుకొన్నా**
- **మాజీ ఎంపీ జేసీ దివాకర్‌రెడ్డి**

అనంతపురం, న్యూస్‌టుడే: ఎన్నికల్లో పోటీ చేయనని ఏడాదిగా చెబుతూనే ఉన్నానని, ఆ మాటకు కట్టుబడి రాజకీయాల నుంచి తప్పుకొన్నానని అనంతపురం మాజీ ఎంపీ జేసీ దివాకర్‌రెడ్డి పేర్కొన్నారు. సామాజిక సేవ చేయడానికి కార్యాచరణ సిద్ధం చేసుకుంటున్నానని వెల్లడించారు. అనంతపురంలో సోమవారం ఆయన నివాసంలో మాట్లాడుతూ.. ఎన్నికల విధానంలో మార్పు తెచ్చేలా ఎన్నికల సంఘం మీద ఒత్తిడి పెంచుతామన్నారు. ఇందుకోసం రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల సహకారం తీసుకుంటామని చెప్పారు. జస్టిస్ చలమేశ్వర్, మరికొందరు పెద్దలను స్వయంగా కలిసి ఎన్నికల విధానంలో మార్పు తేవాలని కోరతామన్నారు. 'ఓటరు మహాశయులు డబ్బు అడుగుతున్నారు. ఆఖరికి పోస్టల్ బ్యాలెట్‌కు కూడా రూ.1,000, రూ.1,500 డిమాండ్ చేస్తున్నారు. మంచి, చెడు, అనుభవం కంటే డబ్బు మీద ఎక్కువ దృష్టి సారిస్తున్నారు. డబ్బులిచ్చినా చివరికి వారికి నచ్చినవాళ్లకే ఓటేస్తున్నారు. ఎన్నికల విధానంలో మార్పు తేవాలి. రాబోయే రోజుల్లో ప్రచారమంతా టీవీలు, పత్రికల ద్వారానే జరుగుతుందే తప్ప ఓటరును నేరుగా కలిసే రోజులు ఉండవు. 50 ఏళ్లుగా నా వెన్నంటి ఉన్న వర్గం ఈ ఎన్నికల్లో నా కోసం పని చేస్తే.. వాళ్ల ఇళ్లలో ఆడవాళ్లు అటు వైపు (వైకాపా) ఓటేశారంట. అదేదో ఉప్పెన వచ్చింది. ఆ ఉప్పెనలో అందరూ.. మాలా ఎదురొడ్డిన వారు కూడా తేలిపోయారు. గతంలో కార్పొరేటర్‌గా పోటీ చేయాలనుకున్నా. ఇప్పుడు పోటీ చేయను. తాడిపత్రిలో గత ఐదేళ్లలో ఎలాంటి ఘటనలు జరగలేదు. అంతకు ముందు మంచీ చెడు జరిగి ఉండొచ్చు. ఇప్పుడు ప్రతీకారంతో చేస్తే ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుంది. ప్రతీకార చర్యలకు పాల్పడితే ప్రతిఘటించే వారు ప్రతిఘటిస్తారు.

జగన్‌పై అప్పుడూ ఇప్పుడూ ప్రేమే

జగన్ మీద అప్పుడూ ఇప్పుడూ ప్రేమే ఉంది. నా పక్కన చంద్రబాబు ఉన్నా.. మావాడు జగన్ అన్నాను. ఇప్పుడూ అదే అంటాను. ఇది నా వ్యక్తిగతం. అందులో కొత్తేమీ లేదు. నేను యూ టర్న్ తీసుకోలేదు. నాకు వైఎస్ స్నేహితుడు. (జగన్‌ను) వాడు అనడాన్ని కొందరు తప్పుబడతారు. కానీ నేను సమర్థించుకుంటా. నాకుడి చాలా చిన్నవాడు. నాకున్న సంబంధాన్ని బట్టి.. తెలిసిన దాన్ని బట్టే అంటున్నానే గానీ పొగరుతో కాదు. ప్రత్యేక హోదా జగన్ చేతిలో ఉందనుకోవడం లేదు. మోదీ సహకరిస్తేనే ప్రత్యేక హోదా వస్తుంది" అని జేసీ చెప్పారు.

కడప సినిమా థియేటర్ల యాజమాన్యాలకు ఊరట

- **మూసివేత ఉత్తర్వులను సస్పెండ్ చేసిన హైకోర్టు ధర్మాసనం**

ఈనాడు, అమరావతి: లక్ష్మీస్ ఎన్టీఆర్ సినిమా ప్రదర్శన వివాదంలో కడప జిల్లాలోని మూడు సినిమా థియేటర్ల యాజమాన్యాలకు హైకోర్టులో ఊరట లభించింది. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి సినిమాను ప్రదర్శించారన్న కారణంతో సినిమా హాళ్లను మూసివేస్తూ(సీలు) సంయుక్త కలెక్టర్ జారీచేసిన ఉత్తర్వులను హైకోర్టు సస్పెండ్ చేసింది. హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సి.ప్రవీణ్‌కుమార్, జస్టిస్ ఎం.సత్యనారాయణమూర్తితో కూడిన ధర్మాసనం సోమవారం ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులిచ్చింది. ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించి సినిమాను ప్రదర్శించారని పేర్కొంటూ గత నెల్లో కడప జిల్లా సంయుక్త కలెక్టర్ థియేటర్ల మూసివేతకు ఉత్తర్వులిచ్చారు. వాటిని సవాలు చేస్తూ కడప జిల్లాలోని మూడు సినిమా హాళ్ల యజమానులు హైకోర్టును ఆశ్రయించారు. పిటిషనర్ తరఫు న్యాయవాది కె.దుర్గాప్రసాద్ వాదనలు వినిపిస్తూ.. సంజాయిషీ ఇచ్చుకునేందుకు తగిన సమయం ఇవ్వకుండానే మూసివేతకు ఆదేశాలు జారీచేశారన్నారు. ఆ వివరాల్ని పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం.. సంయుక్త కలెక్టర్ జారీచేసిన ఉత్తర్వులను సస్పెండ్ చేసింది.

సింహపురి వైద్యులకు బెయిల్ నిరాకరణ!

నెల్లూరు (వైద్యం), న్యూస్‌టుడే: అక్రమ అవయవ దానం కేసులో ముద్దాయిలుగా ఉన్న నెల్లూరు సింహపురి ఆసుపత్రి వైద్యులకు కోర్టులో చుక్కెదురైంది. ముందస్తు బెయిల్ కోసం వీరు చేసిన ప్రయత్నాలు ఫలించలేదని తెలిసింది. వీరి బెయిల్ పిటిషన్‌ను ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కోర్టు సోమవారం నిరాకరించినట్టు సమాచారం. దీంతో కేసు ఎదుర్కొంటున్న ఐదుగురు వైద్యులను అరెస్టు చేసే అవకాశాలు ఉన్నాయన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. మరోవైపు ఈ అంశంపై విచారణ కమిటీ సభ్యులను ఈ నెల 11న విజయవాడ రావాలని భారతీయ వైద్య మండలి ఆదేశించిన విషయం విదితమే.

తెలుగును రాష్ట్ర పాలనా భాషగా అమలుచేయాలి

యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ డిమాండ్

ఈనాడు డిజిటల్, అమరావతి: తెలుగును రాష్ట్ర పాలనా భాషగా అమలుచేయాలని కేంద్రీయ హిందీ సాహిత్య సమితి సభ్యుడు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ డిమాండ్ చేశారు. ఒకటో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకూ తెలుగుని తప్పనిసరిగా బోధించేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేయాలని కోరారు. సోమవారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని యార్లగడ్డ కలిశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. గత కొన్నేళ్లుగా రాష్ట్రంలో తెలుగు భాషని నిర్వీర్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజధాని అమరావతి శంకుస్థాపన సందర్భంగా నాడు ఏర్పాటు చేసిన శిలాఫలకంలో కూడా ఆంగ్ల అక్షరాలు ఉండడం బాధించిందని ఆయన చెప్పారు. తెలుగు భాష పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌ను కోరినట్లు తెలిపారు. తన విజ్ఞప్తుల పట్ల సీఎం సానుకూలంగా స్పందించారని ఆయన వెల్లడించారు.

వైరస్ వ్యాప్తి నిరోధక చర్యలు రాష్ట్రంలో సంతృప్తికరం

ఈనాడు, అమరావతి: విపత్తుల సమయంలోనూ, వాతావరణ మార్పులవల్లనూ వచ్చే వైరస్‌లను అదుపు చేయటానికి తీసుకోవాల్సిన చర్యలపై కేంద్రం రాష్ట్రాల వారీగా వైద్య బృందాలకు అవగాహన కల్పిస్తోంది. దిల్లీలో ఎంపిక చేసిన వైద్యబృందాలకు శిక్షణ అందిస్తోంది. ఈ శిక్షణలో భాగంగా.. గుజరాత్, రాజస్థాన్, మహారాష్ట్ర, జమ్మూ-కశ్మీర్ రాష్ట్రాల్లో క్రిమియాన్ కాంగో వైరస్, రాజస్థాన్‌లో కనిపించిన జికా వైరస్, కేరళలోని వెస్ట్‌నైల్ వైరస్, గబ్బిలాల నుంచి వచ్చిన వైరస్‌లపైన అవగాహన కలిగించారు. ఒడిశాలో తుపాన్ సమయంలో అధికారులు తీసుకున్న చర్యలను అక్కడి వైద్యులు వివరించారు. పర్యావరణం, రసాయనాలవల్ల కూడా వైరస్‌ల వ్యాప్తి తీవ్రస్థాయిలో జరుగుతోందని వైద్యులు ఆందోళన వ్యక్తంచేశారు. వలసల వల్ల కూడా వైరస్ వ్యాప్తి ఎక్కువగా ఉంటోందని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాలతో పోల్చినప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో వైరస్‌ల వ్యాప్తి నిరోధక చర్యలు సంతృప్తికరంగానే ఉన్నాయని వైద్యులు పేర్కొన్నారు. రాష్ట్ర వైద్యులు నీరద, సుధాకుమారి, నీలిమ, ప్రశాంతి, పద్మావతి, మురళీమోహన్ తదితరులు శిక్షణలో పాల్గొన్నారు.

సెన్సెక్స్	నిఫ్టీ	డోజోన్స్	నాస్‌డాక్	రూపాయి (ఒక అమెరికా డాలరుకు)	ముడి చమురు (బ్రెంట్ ధర డాలర్లలో)
▲ 553	▲ 166	▼ 11	▼ 114	▲ 44 పైసలు	▼ 61.27
40268	12089	24804	7340	69.26	

అమెరికా కాలమానం ప్రకారం సోమవారం మధ్యాహ్నం 1.00కు (భారత కాలమానం ప్రకారం రాత్రి 11:30 గంటలకు).

ఘనం (+)

నిఫ్టీ	3న	మార్పు%
HERO MOTOCORP	2840.25	5.97
BAJAJ AUTO	3034.60	3.72
ASIAN PAINTS	1459.25	3.69
INDUSIND BANK	1662.65	3.57
INDIABULLS HSG FIN	810.85	3.09
COAL INDIA	260.90	2.92
HINDUSTAN UNILEVER	1839.70	2.86

గ్రహణం (-)

నిఫ్టీ	3న	మార్పు%
GAIL	357.45	-0.98
TECH MAHINDRA	757.60	-0.36
ICICI BANK	422.90	-0.19
NTPC	133.10	-0.11
BHARTI INFRATEL	268.75	-0.09

విదేశీ మారకపు రేట్లు

(థామస్ కుక్) (రూ.లలో)

కరెన్సీ	కొనుగోలు	అమ్మకం			
అమెరికా డాలరు	63.20	73.28	బ్రూనైన్ దీనార్	170.78	195.71
పౌండ్ స్టెర్లింగ్	79.94	92.74	కువైట్ దీనార్	188.66	234.93
యూరో	70.68	81.97	ఒమన్ రియాల్	166.96	191.75
జపనీస్ యెన్/100	58.41	67.75	సౌదీ రియాల్	16.76	19.92
ఆస్ట్రేలియా డాలరు	43.94	50.85	యూఏఈ దిర్హమ్	17.16	20.11
సింగపూర్ డాలరు	46.11	54.62	మలేషియా రింగిట్	14.81	18.20
థాయ్ బాత్/100	200.57	239.89	వైసీడ్ యువాన్	7.12	11.56

కొత్త శిఖరాలపై సగర్వంగా..

40,000.. 12,000

పైన ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీలు

రూ.1.76 లక్షల కోట్లు పెరిగిన సంపద

• ఆర్‌బీఐ రేట్ల కోతపై ఆశలు • తాజా జీవనకాల గరిష్ఠాలకు సూచీలు

మోదీ ప్రభుత్వం సంస్కరణలపై ఆశలు.. ఆర్‌బీఐ కీలక రేట్ల కోత వేస్తుందన్న అంచనాలు.. అంతర్జాతీయ చమురు ధరలు దిగిరావడం.. రూపాయి బలపడటం.. దేశీయ, విదేశీ సంస్థాగత మదుపర్ల కొనుగోళ్లు.. ఇలా అన్నీ కలిసిరావడంతో జీడీపీ భయాలు పక్కకుపోయాయి. లాభాల వానలో మార్కెట్ తడిసి ముద్దయ్యింది. సెన్సెక్స్ రికార్డులను తిరగరాయగా, నిఫ్టీ తిరిగి 12000 మైలురాయిని అందుకుంది.

ఓ వైపు జీడీపీ అయిదేళ్ల కనిష్ఠానికి చేరింది. మే వాహన విక్రయాలు మిశ్రమంగా నమోదయ్యాయి. అయినా మన మార్కెట్ దూకుడు మాత్రం ఎక్కడా తగ్గడం లేదు. పాత రికార్డులు బద్దలవుతున్నాయి. కొత్త మైలురాళ్ల దిశగా సూచీలు పరుగులు తీస్తున్నాయి. సెన్సెక్స్, నిఫ్టీ తాజా జీవన కాల గరిష్ఠాలకు చేరాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి 44 పైసలు బలపడి 69.26 వద్ద ముగిసింది. బీఎస్ఈలో మదుపర్ల సంపదగా పరిగణించే నమోదిత సంస్థల మొత్తం మార్కెట్ విలువ రూ. 1.76 లక్షల కోట్లు పెరిగి రూ.156.14 లక్షల కోట్లకు చేరింది. ఆసియా మార్కెట్లు మిశ్రమంగా ముగియగా, ఐరోపా సూచీలు అదే దోరణిలో ట్రేడయ్యాయి.

సెన్సెక్స్ ఉదయం 39,806.86 పాయింట్ల వద్ద దూకుడుగా ప్రారంభమైంది. రోజంతా కొనుగోళ్ల స్థిరంగా కొనసాగడంతో.. ఇంట్రాడేలో 40,308.90 పాయింట్ల వద్ద జీవనకాల గరిష్ఠాన్ని తాకింది. చివరకు 553.42 పాయింట్ల లాభంతో 40,267.62 పాయింట్ల వద్ద ముగిసింది. ఇక నిఫ్టీ సైతం ఇంట్రాడేలో 12,103.05 పాయింట్ల వద్ద జీవనకాల గరిష్ఠానికి చేరింది. చివరకు 165.75 పాయింట్లు పెరిగి 12,088.55 పాయింట్ల దగ్గర స్థిరపడింది. సెన్సెక్స్, నిఫ్టీ రెండింటికీ ముగింపువరంగా ఇవే జీవనకాల గరిష్ఠ స్థాయిలు కావడం గమనార్హం.

- మే వాహన విక్రయాల్లో 13.5 శాతం వృద్ధి నమోదు చేయడంతో హీరో మోటోకార్ప్ షేరు దుమ్మురేపింది. ఇంట్రాడేలో 7.18 శాతం దూసుకెళ్లిన షేరు.. రూ. 2,873.95 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరకు 6.01 శాతం లాభంతో రూ.2,842.50 వద్ద ముగిసింది.
- జెట్ ఎయిర్‌వేస్ నుంచి 2000 మందిని నియమించడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించడంతో స్పైస్‌జెట్ షేరు రాణించింది. ఇంట్రాడేలో 7.50 శాతం పెరిగిన షేరు రూ.156.90 వద్ద 52 వారాల గరిష్ఠాన్ని తాకింది. చివరకు 4.18 శాతం లాభంతో రూ.152.05 దగ్గర స్థిరపడింది.

సెన్సెక్స్ 30 షేర్లలో 27 లాభాలతో ముగిశాయి. బజాజ్ ఆటో 3.92%, ఇండస్‌ఇండ్ బ్యాంక్ 3.70%, ఏషియన్ పెయింట్స్ 3.65%, హిందుస్థాన్ యునిలీవర్ 2.90%, కోల్ ఇండియా 2.84%, మారుతీ సుజుకీ 2.46%, రిలయన్స్ ఇండస్ట్రీస్ 2.15%, హెచ్‌డీఎఫ్‌సీ 2.07%, వేదాంతా 2.05%, టీసీఎస్ 1.98%, పవర్‌గ్రిడ్ 1.77% చొప్పున రాణించిన వాటిలో ఉన్నాయి. ఐసీఐసీఐ బ్యాంక్, ఎన్‌టీపీసీ, ఐటీసీ స్వల్పంగా నష్టపోయాయి. బీఎస్ఈలో 1170 షేర్లు లాభాల్లోనూ, 1445 షేర్లు నష్టాలతోనూ ముగిశాయి. 154 షేర్లలో ఎటువంటి మార్పు లేదు.

విక్రయాలు తగ్గినా ముందుకే

టాటా మోటార్స్, మారుతీ షేర్లకు లాభాలు

విశేషాలు ఒకటి తలిస్తే ఇంకోటి జరిగింది. వాహన కంపెనీల షేర్ల విషయంలో వారి అంచనాలు సోమవారం నాటి ట్రేడింగ్‌లో తలకిందులయ్యాయి. మే నెలలో వాహన విక్రయాలు భారీగా తగ్గడంతో మారుతీ సుజుకీ, టాటా మోటార్స్ షేర్లు ప్రారంభంలోనే భారీగా పడతాయని అంతా ఊహించారు. అయితే ట్రేడింగ్ మొదలైన సమయంలో స్వల్పంగా తగ్గిన షేర్లు తర్వాత కోలుకొని లాభాలకే రావడం కొసమెరుపు.

మారుతీ సుజుకీ వాహన విక్రయాలు గత ఏడేళ్లలోనే తొలిసారిగా గత నెలలో 22 శాతం క్షీణించాయి. టాటా మోటార్స్ వాహన విక్రయాలు కూడా 26 శాతం తగ్గాయి. అయితే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) కీలక రేట్లలో కోత విధించొచ్చన్న అంచనాల నడుమ మార్కెట్లలో ర్యాలీ వచ్చింది. దీంతో ఈ షేర్లు కూడా నష్టాల నుంచి లాభాల పట్టాయి. ఇది ఒక కోణం అయితే, మరోవైపు ఈ కంపెనీల షేర్లు ఇప్పటికే పడిపోయి ఉండటం, షార్ట్ కవరింగ్ రావడంతో పెరిగాయని తెలుస్తోంది.

విక్రయాలు తగ్గాయి: మారుతీ దేశీయ విక్రయాలు 23%, ఎగుమతులు 2 శాతం మేర తగ్గాయి. అన్ని విభాగాల్లోనూ క్షీణత కనిపించింది. టాటా మోటార్స్ దేశీయ ప్రయాణికుల వాహన విక్రయాలు 38 శాతం క్షీణించాయి.

ఎందుకిలా?: వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి వాహన తయారీ కంపెనీలు అందుకోవల్సిన నియంత్రణ మార్పులు, అధిక పైనాన్సింగ్ ఖర్చులు, ఇన్వెంటరీ సర్దుబాట్లు వెరసి మే నెలలో వాహన విక్రయాలు తగ్గాయి. ఈ రంగంపై విశ్లేషకులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తుండడం గమనార్హం. కొందరేమో రాబోయే కాలంలో వాహన రంగం మరిన్ని కష్టాల్ని మోయాల్సి వస్తుందంటున్నారు. మరికొందరేమో కష్టాల కాలం ముగిసిందని, ఇప్పుడు పుడే కంపెనీలు కోలుకొనే దిశగా ముందడుగు వేసే అవకాశం ఉందని విశ్లేషిస్తున్నారు.

రెండో అర్థభాగం నుంచి..: 2019-20 ఆర్థిక సంవత్సరం రెండో అర్థభాగం నుంచి వాహన కంపెనీలు పుంజుకొనే అవకాశం కనిపిస్తోంది. మూడో త్రైమాసికంలో పండుగల సీజన్ ఉంటుంది కాబట్టి వాహన విక్రయాలు బాగా పెరుగుతాయని, దీంతో లాభాదాయాలు కూడా గణనీయంగా పుంజుకుంటాయని తెలుస్తోంది.

మార్కెట్‌కు ముందే తెలుసు..: మే నెలలో వాహన విక్రయాలు తగ్గుతాయనే విషయం మార్కెట్‌కు ముందే తెలుసు కాబట్టి పెద్దగా స్పందించలేదనే వాదన కూడా వినిపిస్తోంది. అందుకే విక్రయాలు భారీగా క్షీణించినా షేర్లపై ఆ ప్రభావం పెద్దగా కనిపించలేదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అందుకే మారుతీ సుజుకీ 2 శాతం, టాటా మోటార్స్ 1 శాతం మేర లాభపడ్డాయి. అయితే సోమవారం మార్కెట్ పెరిగిన దాంతో పోలిస్తే ఇవి అంతగా పెరగకపోవడానికి కారణం విక్రయాలు క్షీణించడమే అని తెలుస్తోంది. ఆర్‌బీఐ కీలక రేట్లను 25 బేసిస్ పాయింట్లు తగ్గిస్తే ఈ కంపెనీలకు కలిసొస్తుంది కాబట్టి, వీటి కొనుగోలుకు మదుపర్లు ఆసక్తి చూపించే అవకాశం కనిపిస్తోంది. అలాగే ద్రవ్య లభ్యత సమస్యలు తీర్చడానికి కూడా ప్రభుత్వం చర్యలు తీసుకొనే అవకాశం కనిపిస్తోంది.

షేర్ల పతనం ఇలా..

- మారుతీ సుజుకీ షేరు ఈ ఏడాది ప్రారంభం నుంచి చూస్తే, సుమారు 8 శాతం, గత ఏడాది ఇదే సమయంతో పోలిస్తే 20 శాతం మేర పడిపోయింది.
- టాటా మోటార్స్ షేరు విషయానికొస్తే ఈ ఏడాది ప్రారంభం నుంచి గమనిస్తే పెద్దగా మార్పు లేదుగానీ, ఏడాది క్రితం ఇదే సమయంతో పోలిస్తే మాత్రం సుమారు 38 శాతం క్షీణించింది.

వచ్చే ఏడాదికి పోకర్ణ కొత్త యూనిట్ సిద్ధం

ఈనాడు, హైదరాబాద్: గ్రానైట్, ఇంజినీర్డ్ స్టోన్ విభాగాల్లో కార్యకలాపాలు సాగిస్తున్న పోకర్ణ లిమిటెడ్ హైదరాబాద్ శివార్లలో కొత్తగా నిర్మిస్తున్న యూనిట్ వచ్చే ఏడాది నాటికి సిద్ధం కానుంది. హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయానికి దాదాపు 25 కిలోమీటర్ల దూరంలో 39 ఎకరాల విస్తీర్ణంలో కొత్తగా నిర్మిస్తున్న 'ఇంజినీర్డ్ స్టోన్' ప్లాంటుపై రూ.330 కోట్లు పెట్టుబడిగా పెడుతోంది. ఇందులో రూ.250 కోట్లను రుణంగా సమకూర్చుకుంటోంది. ఈ యూనిట్ నిర్మాణానికి చట్టపరంగా అవసరమైన అన్ని అనుమతులు లభించినట్లు, నిర్మాణం ప్రారంభమైనట్లు పోకర్ణ వెల్లడించింది. ఈ నిర్మాణం వచ్చే ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికం నాటికి పూర్తవుతుందని తెలియజేసింది. 'బ్రెటన్ స్టోన్ టెక్నాలజీ'తో దీన్ని నిర్మిస్తున్నారు.

పోకర్ణకు ఇప్పటికే విశాఖపట్నం సమీపంలో ఇంజినీర్డ్ స్టోన్ తయారీ కర్మాగారం ఉంది. అక్కడ ఉత్పత్తి సామర్థ్యాన్ని పూర్తిగా వినియోగిస్తున్నారు. పోకర్ణ తొలుత గ్రానైట్ ప్రాసెసింగ్ సంస్థగా మొదలైంది. కానీ గత కొంతకాలంగా అంతర్జాతీయంగా గ్రానైట్‌కు బదులు ఇంజినీర్డ్ స్టోన్ వినియోగం పెరిగింది. తేలికగా ఉండటం, కోరుకున్న రంగు, డిజైన్లలో లభించటంతో గ్రానైట్‌కు బదులు ఇంజినీర్డ్ స్టోన్‌కు ఆదరణ లభిస్తోంది. దీంతో ఈ స్టోన్ తయారీ సామర్థ్యాన్ని పెంచుకోవాలని నిర్ణయించి ఆమీరకు హైదరాబాద్ సమీపంలో కొత్త యూనిట్ నిర్మాణాన్ని పోకర్ణ ప్రారంభించింది.

గ్రానైట్‌తో పోలిస్తే ఇంజినీర్డ్ స్టోన్ విభాగంలోనే అధిక ఆదాయాలు, లాభాలు ఉన్నట్లు పోకర్ణ వార్షిక ఫలితాలను విశ్లేషిస్తే స్పష్టమవుతుంది. కన్సాలిడేటెడ్ ఖాతాల ప్రకారం 2018-19 ఆర్థిక సంవత్సరానికి ఈ కంపెనీ రూ.462.22 కోట్ల ఆదాయాన్ని, రూ.80.68 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. అంతకు ముందు ఆర్థిక సంవత్సరంలో ఆదాయం రూ.337.47 కోట్లు కాగా, నికర లాభం రూ.42.24 కోట్లు మాత్రమే. దీంతో పోలిస్తే 2018-19లో ఆదాయం 37 శాతం, నికర లాభం 91 శాతం పెరిగింది. నికర మిగులు 17.46 శాతం నమోదైంది. అంతకు ముందు ఆర్థిక సంవత్సరంలో నికర మిగులు 12.53 శాతం ఉంది. గ్రానైట్ విభాగం ఆదాయాల్లో వృద్ధి 6 శాతం మాత్రమే కాగా, ఇంజినీర్డ్ స్టోన్ విభాగంలో 75 శాతం వృద్ధి కనిపించింది. లాభాలు కూడా ఇంజినీర్డ్ స్టోన్ విభాగంలోనే అధికంగా ఉన్నాయి. స్థూల లాభం గ్రానైట్ విభాగంలో 15 శాతం పెరిగింది. అదే ఇంజినీర్డ్ స్టోన్ విభాగానికి వచ్చే సరికి లాభాల్లో 91 శాతం పెరుగుదల ఉండటం ఆసక్తికరమైన అంశం.

లులు గ్రూప్ ఛైర్మన్‌కు యూఏఈ 'గోల్డ్‌కార్డ్'

- శాశ్వత నివాస హోదా పొందిన తొలి విదేశీయుడీయనే

దుబాయ్: అబుదాబిలో నివాసముంటున్న భారత రిటైల్ దిగ్గజం ఎమ్.ఎ. యూసఫ్ అలీ అరుదైన గౌరవం దక్కించుకున్నారు. యూఏఈ నుంచి తొలి 'గోల్డ్ కార్డ్' పొందారు. శాశ్వత నివాస హోదాను ఇది సూచిస్తుంది. దీనిని పొందిన తొలి విదేశీయుడీయనే కావడం గమనార్హం. వ్యాపారవేత్తలకు, నైపుణ్యం ఉన్న వ్యక్తులకిచ్చే 5-10 ఏళ్ల దీర్ఘకాల వీసా తరహాలో కాకుండా.. శాశ్వతంగా యూఏఈలో నివాసం ఉండడానికి ఈ గోల్డ్ కార్డ్ వీలు కల్పిస్తుంది. ఫోర్బ్స్ మ్యాగజైన్ ప్రకారం.. లులు గ్రూప్ ఛైర్మన్ అయిన యూసఫ్ అలీ యూఏఈలోనే అగ్రగామి విదేశీ కుబేరుడు. పద్మశ్రీ పురస్కారం కూడా పొందిన ఈయన కేరళకు చెందిన వారు.

దుబాయ్ ప్రధాని షేక్ మహమ్మద్ బిన్ రషీద్ అల్ ముక్తూమ్ గత నెలలో తీసుకొచ్చిన పథకం ప్రకారం.. దేశంలో 27 బిలియన్ డాలర్ల కంటే ఎక్కువ పెట్టుబడులు పెట్టిన వ్యక్తికి గోల్డ్‌కార్డ్ లభిస్తుంది. మొత్తం 6800 పెట్టుబడుదారుల్లో తొలిసారిగా యూసఫ్ అలీ ఆ గౌరవాన్ని దక్కించుకున్నట్లు ఖలీజ్ టైమ్స్ వెల్లడించింది. 'నా జీవితంలో ఇది అత్యంత గర్వించదగ్గ, భావోద్వేగమైన క్షణమిది. కీలక పెట్టుబడుదారుకు అవకాశం కల్పించిన ఈ శాశ్వత నివాస పథకం వల్ల యూఏఈ ప్రతిష్ఠ మరింతగా పెరుగుతుంది. పెట్టుబడులు, వ్యాపారాలకు కీలక కేంద్రంగా మారి కొత్త పెట్టుబడుదారుల్ని ఆకర్షించడానికీ ఈ పథకం ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా యూసఫ్ అలీ పేర్కొన్నారు.

నకిలీలను అరికట్టే అస్లీస్టాంప్

ఈనాడు, హైదరాబాద్: నకిలీ సర్టిఫికెట్లు, వాణిజ్య లేబుళ్లు, వివిధ రకాల పత్రాల పోర్జరీని నివారించి, అవి ఒరిజినవా, కావా నిర్ధారించేందుకు 'అస్లీస్టాంప్' పేరుతో ఒక డి-యాప్‌ను హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న జోరియం బ్లాక్‌చైన్ ల్యాబ్స్ ఆవిష్కరించింది. కృత్రిమ మేధ, బ్లాక్ చైన్ సాంకేతికత ఆధారంగా ఈ యాప్ పనిచేస్తుంది. యూనివర్సిటీ సర్టిఫికేట్లు, వాణిజ్య, ప్రభుత్వ పత్రాలు, న్యాయ బప్పందాలు, ఇమ్మిగ్రేషన్ పత్రాలు, షేర్ సర్టిఫికెట్లవంటి వాటికి నకిలీలను సృష్టించడం ఈ మధ్యకాలంలో తరచూ ఎదురవుతున్న సమస్య. దీనికి అస్లీస్టాంప్ పరిష్కారం చూపనుందని జోరియం బ్లాక్‌చైన్ ల్యాబ్స్ సహ వ్యవస్థాపకుడు రామకృష్ణ తెలిపారు. ఆయా పత్రాల్లో ఉన్న సమాచారం ఆధారంగా బ్లాక్ చైన్, కృత్రిమ మేధ ఆధారంగా అభివృద్ధి చేసిన క్రిప్టోగ్రాఫిక్ ఆధారిత క్యూర్ కోడ్‌ను అస్లీస్టాంప్ డి-యాప్ రూపొందిస్తుందని పేర్కొన్నారు.

మార్కెట్ కబుర్లు

- అమెరికా విపణిలో జనరిక్ జెనటేన్ క్యాప్సూల్స్‌ను మళ్లీ ప్రవేశపెట్టినట్లు ఔషధ సంస్థ **డాక్టర్ రెడ్డీస్** ప్రకటించింది. 10 ఎంజీ, 20 ఎంజీ, 30 ఎంజీ, 40 ఎంజీ మోతాదుల్లో ఇది లభించనుంది. హాఫ్‌మన్ లారోషే అక్యూటేన్ క్యాప్సూల్స్‌కు ఇది జనరిక్ వెర్షన్.
- 50ఎంఎం చాప్ కాట్రిడ్జ్‌లను సరఫరా చేసేందుకు రక్షణ శాఖ నుంచి **ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్స్** రూ.100.08 కోట్ల విలువైన ఆర్డరు దక్కించనుంది.
- వేగంగా వృద్ధి చెందుతున్న మహారత్న సంస్థగా డీఎస్ ఐజీ అవార్డ్ 2018ను **భెల్** అందుకుంది.
- అమెరికాలోని సెయింట్ లూయిస్ తయారీ కేంద్రాన్ని తనిఖీ చేసిన అనంతరం ఔషధ నియంత్రణ సంస్థ యూఎస్ఎఫ్‌డీఏ 11 అభ్యంతరాలు తెలిపినట్లు **కేడిలా హెల్త్‌కేర్** వెల్లడించింది.
- జపాన్‌కు చెందిన హిటాచీ అనుబంధ సంస్థ **హిటాచీ లిఫ్ట్** ఇండియాకు భారీ ఆర్డరు లభించింది. హైదరాబాద్‌లోని ఫోనిక్స్ గ్రూపు నగరంలో నిర్మిస్తోన్న ఫోనిక్స్ స్పేస్ 285, ఫోనిక్స్ ఆక్సిలా కోసం 106 ఎస్కలేటర్లు, ఎలివేటర్లను సరఫరా చేసేందుకు హిటాచీకి ఈ ఆర్డరు లభించినట్లు సంస్థ వెల్లడించింది.
- కంపెనీలో 1.92 కోట్ల షేర్లను రూ.1244 కోట్లకు కెనడా సంస్థాగత పెట్టుబడి సంస్థ సీడీపీక్యూకు **మహీంద్రా అండ్ మహీంద్రా** బెనిఫిట్ ట్రస్ట్ విక్రయించింది.

కియా మిడ్ ఎస్‌యూవీ పేరు 'సెల్టస్'

ఈనాడు, అమరావతి: కియా మోటార్స్ ఆధ్వర్యంలో మధ్య శ్రేణి కోసం భారత్ మార్కెట్లో ప్రత్యేకంగా విడుదల చేసే స్పోర్ట్స్ యుటిలిటీ వెహికల్ (మిడ్ ఎస్‌యూవీ) పేరును 'సెల్టస్'గా ఖరారు చేశారు. గ్రీకు పురాణ పురుషుడు హెర్క్యులస్ కుమారుడైన సెల్టస్ పేరును ఎంపిక చేశామని సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో కియా మోటార్స్ భారత మార్కెటింగ్, అమ్మకాల విభాగాల అధిపతి మనోహర్‌భట్ పేర్కొన్నారు. అనంతపురంలోని ప్లాంట్‌లో తయారవుతున్న మిడ్ ఎస్‌యూవీ నమూనా, అంతర్గత డిజైన్లు ఇప్పటికే విడుదల చేసిన కియా మోటార్స్ ఇప్పుడు కారు పేరుని వెల్లడించింది.

3న ఫారంగేటు అమ్మకం ధరలు (నెక్)

(వంద రూపాయలలో)

కోడి గుడ్లు				
	హైదరాబాద్	323	వరంగల్	326
	చిల్లరగా (ఒక గుడ్డు)	3.85	విశాఖపట్నం	325
	బెంగళూరు	350	చెన్నై	375
	4వ తేదీకి...		చిత్తూరు	368
	విజయవాడ/గోదావరి	315	నమక్కల్	375

ఎన్ఎస్ఈ

సోమవారం ముగింపు, క్రితం ముగింపు, ట్రేడింగ్ పరిమాణం (వరుసగా)

నిఫ్టీ 50

ADANI PORT & 424.75 (416.40) 3852273
ASIAN PAINTS 1459.25 (1407.30) 2867897
AXIS BANK LT 812.65 (808.30) 6427567
BAJAJ AUTO L 3034.60 (2925.90) 1302391
BAJAJ FINANC 3511.05 (3467.10) 1241133
BAJAJ FINSER 8348.10 (8187.95) 170966
BHARTI AIRTE 352.75 (348.80) 5118048
BHARTI INFRA 268.75 (269.00) 2587599
BPCL 417.10 (409.35) 7021983
BRITANNIA 2970.20 (2921.95) 535064
CIPLA 568.25 (558.85) 1284381
COAL INDIA L 260.90 (253.50) 6895062
DR. REDDYS 2724.10 (2678.35) 558848
EICHER MOTOR 19948.15 (19947.75) 157756
GAIL 357.45 (361.00) 5344436
GRASIM IND 895.05 (886.10) 1327630
HCL TECH 1115.20 (1092.55) 1700197
HDFC 2230.45 (2182.65) 3673925
HDFC BANK 2457.10 (2425.35) 2120215
HERO MOTOCOR 2840.25 (2680.25) 1911409
HINDALCO IND 199.40 (197.00) 5305570
HINDUSTAN UN 1839.70 (1788.50) 1415582
ICICI BANK 422.90 (423.70) 17125380
INDIABULLS H 810.85 (786.55) 8016349
INDIAN OIL 169.70 (165.55) 18448513
INDUSINDBANK 1662.65 (1605.35) 3064055
INFOSYS LTD 744.65 (737.75) 7744761
ITC 278.55 (278.55) 19569620
JSW STEEL LT 274.55 (271.70) 6265379
KOTAK MAHIND 1531.25 (1522.15) 1235302
LARSEN & TOU 1559.40 (1557.55) 2617068
M&M 653.40 (647.05) 4170532
MARUTI SUZIK 7022.90 (6869.85) 1157809
NTPC LTD 133.10 (133.25) 7302092
ONGC 172.15 (171.95) 17756361
POWER GRID C 193.05 (189.30) 6810170
RELIANCE IND 1360.20 (1330.15) 8483610
SBI 355.45 (352.50) 18380919
SUN PHARMA 416.80 (409.85) 4611475
TATA CONSULT 2242.30 (2196.55) 3682419
TATA MOTORS 174.50 (172.60) 21288078
TATA STEEL L 497.65 (488.30) 8505392
TECH MAHINDR 757.60 (760.35) 2826290
TITAN IND 1266.25 (1235.75) 1627758
ULTRATECH 4762.30 (4760.10) 641635
UPL LIMITED 1007.10 (998.95) 1116588
VEDANTA LIM 164.20 (160.55) 6115391
WIPRO 291.30 (286.40) 5853338
YES BANK LTD 149.45 (147.80) 40272408
ZEE ENTERTAI 359.55 (357.45) 7788331

నిఫ్టీ నెక్స్ 50

ABB 1593.35 (1569.30) 89242
ACC 1725.20 (1686.00) 676566
AMBUJA CEMEN 237.15 (230.60) 2560455
ASHOK LEYLAN 91.85 (88.85) 34358814
AUROBIND PHA 656.85 (672.40) 5404361
AVENUE SUPER 1340.30 (1323.10) 408526
BAJAJ HOLDIN 3505.30 (3496.40) 47101
BANDHAN BANK 599.75 (591.70) 426586
BANK OFBAROD 131.55 (133.25) 25926630
BHEL 71.55 (70.20) 11879171
BIOCON LTD 553.40 (541.90) 2047703
BOSCH LTD 17404.85 (17722.85) 15636
CADILA HEALT 252.85 (248.00) 2657220
COLGATE PALM 1168.80 (1152.35) 688242
CONTAINER 530.90 (530.05) 757760
DABUR INDIA 408.80 (395.95) 3171471
DIVIS LAB 1616.25 (1592.30) 765932
DLF LIMITED 196.15 (191.20) 7573474
GENERAL INS 229.90 (225.40) 92769
GODREJ CONSU 706.85 (688.05) 2458486
HAVELLS INDI 769.95 (747.95) 1983755
HDFC AMC LIM 1784.25 (1772.30) 118569
HDFC STAND L 444.00 (441.65) 3134716
HINDUSTAN ZI 248.55 (245.80) 577466
HPCL 324.75 (324.25) 9679696
ICICI LOMBAR 1220.50 (1176.50) 587792
ICICI PRU LI 398.20 (387.75) 4198808
IDEA CELLULR 14.00 (13.95) 55031122
INTERGLOBE A 1691.35 (1676.30) 1763512
L&TFIN HOLD 136.20 (134.05) 5707273
LUPIN 745.25 (745.55) 987180
MARICO LIMIT 377.45 (371.95) 2949392
MCDOWELL 557.60 (554.05) 2090788
MOTHERSON 113.75 (115.35) 17204591
MRF 56002.45 (55265.10) 6624
NHPC LTD 24.85 (25.05) 2397697
NMDC LTD 103.80 (101.30) 5188972
ORACLE FIN S 3435.95 (3418.25) 23746
P&G HYG&HEAL 10969.60 (10983.00) 4048
PAGE INDUSTR 21102.00 (19757.30) 110285
PETRONET LNG 245.50 (247.05) 2200920
PIDILITE IND 1295.70 (1289.65) 595015
PIRAMAL ENTE 2223.30 (2222.95) 375321
SAIL 51.25 (50.15) 21129480
SBI LIFE INS 695.60 (694.25) 167500
SHREE CEMENT 21877.65 (21618.75) 17878
SHRIRAM TRAN 1169.55 (1164.30) 1906513
SIEMENS 1280.05 (1271.80) 443021
THE NEW INDI 163.25 (163.45) 64495
UNITED BREWE 1333.50 (1344.60) 248099

బీఎస్ఈలో రాష్ట్ర కంపెనీలు

AISHWARYA TE 2.22 (2.12) 150
ALPHAGEO 478.30 (476.95) 183
AMAR RAJA BA 637.30 (634.25) 8554
ANDHRA BANK 24.70 (25.45) 37077
ANDHRA CEMEN 4.55 (4.70) 25199
ANDHRA PAPER 422.25 (424.50) 7481
ANDHRA PETRO 56.15 (57.75) 47447
ANDHRA SUGAR 379.65 (388) 3239
ANJANI PORTL 188.15 (180.10) 1071
ASTRA MICROW 87.60 (87.95) 4817
AUROBINDO PH 657.25 (672.75) 280720
AVANTEL SOFT 271.45 (274.40) 822
AVANTI FEEDS 365.55 (371.85) 31030
AVON ORG 2.56 (2.69) 100
BALAJI AMIN 396.25 (404.60) 13525
BARTRONICS 5.89 (5.90) 4585
BHAGIRA CHEM 514.90 (506.95) 5372
BHAGYA NAG 27.60 (27.45) 753
BN RATHI SEC 20 (21.50) 1038
BRILLIANT SE 1.33 (1.36) 12676
CAMBRIDGE TE 43 (42.25) 2020
CIL SECURI 14.55 (13.98) 1106
CONT COFFEE 255.85 (257.55) 1539
COROMAN FERT 437.05 (436.10) 4089
CUBEX TUB 12.47 (12.56) 530
CYBERMATE 2.26 (2.15) 57541
CYIENT LIMIT 557.90 (559.70) 2568
DECCAN CEMEN 424.60 (419.05) 499
DIVI'S LAB 1611.10 (1590.45) 36108
DIVYA GRANIT 80 (80) 52
DR REDDY 2718.90 (2677.70) 28954
FOUR SOFT 33.15 (33.95) 455
GATI CORPN 75.95 (77.95) 95809
GAYATRI PROJ 184.10 (184.15) 3716
GMR INFRASTR 15.45 (15.60) 1513907
GOLDEN CARPE 4.37 (4.60) 10
GOLDST INFRA 210 (209.95) 6576
GOLDSTONE EN 12.21 (12.50) 1601
GRANULES (I) 109.80 (110.50) 28865
GSS AMERICA 139.50 (123.90) 141313
GVK POWER 6.85 (7.04) 491058
HBL NIFE POW 24.55 (25.35) 14972
HERITAGE FOO 391.15 (413.40) 9753
HIL LTD 1806.10 (1820.80) 510
HIND FLUROCA 14.10 (14.83) 3637
IDL INDUSTRS 278.45 (280.25) 397
ILFS ENGINEE 6.46 (6.16) 32635
INNAREDY COM 1.13 (1.18) 1000
IVRCL INFRAS 0.67 (0.64) 7002
JEEVAN SCIEN 30.50 (28.50) 1320
KAKATIYA CEM 204.55 (203.20) 3933
KALLAM SPG 15.20 (15.45) 5000
KAVERI SEED 539.05 (547.80) 20966
KCP LTD 90.65 (91.55) 1947
KERNEX MICRO 25.60 (25.50) 2156
KNR CONSTRUC 288.15 (280) 19748
KREBS BIO 90 (90) 338
LANCO INDUS 181.85 (185.30) 2334
LAURUS LABS 360.55 (359.75) 650
LOKESH MACH 46.60 (47.80) 93
MADHUCON PRO 8.93 (9.39) 12251
MEDINOVA DIA 15.27 (14.55) 100
MEGA SOFT 7.31 (6.65) 21945
MIC ELECTRON 1 (1.01) 18980
MOLD-TEK TEC 56.55 (56) 2781
MOLDTK PLA 253.60 (249.20) 1790
MSR INDIA LT 9.35 (9.60) 2836
NAGARJUAGRICH 29.85 (28.85) 2938
NATCO PHARMA 532.95 (528.85) 5325
NAVA BH VENT 94.70 (94.80) 31706
NCC 99.20 (97.85) 3104982
NCL IND 152.35 (152.35) 4117
NEHA INTER 2.41 (2.67) 35083
NETTLINX 36.80 (36.40) 50127
NEULAND LAB 603.50 (596.05) 535
NILE 274.90 (273.50) 3901
NORTHGATE TE 0.42 (0.43)

శ్రేయా చేతికి డెక్కన్ క్రానికల్

- 8 వేల కోట్ల అప్పు.. 408 కోట్లతో సరి
- రుణదాతల కమిటీ అంగీకారం
- ఎన్‌సీఎల్‌టీ ఆమోదం
- సీబీఐ కేసులు ఎత్తివేయడానికి నిరాకరణ

ఈనాడు - హైదరాబాద్

రుణభారంతో దివాలా బాట పట్టిన డెక్కన్ క్రానికల్ హోల్డింగ్ లిమిటెడ్ (డీసీహెచ్‌ఎల్) యాజమాన్యం చేతులు మారింది. శ్రేయా మల్టీఫేజ్ ఆసెట్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్-బిజన్ ఇండియా ఫండ్ రుణ ప్రణాళిక సమర్పించి డీసీహెచ్‌ఎల్‌ను దక్కించుకుంది. శ్రేయా సమర్పించిన రుణ పరిష్కార ప్రణాళికను సోమవారం జాతీయ కంపెనీ లా ట్రైబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ) హైదరాబాద్ బెంచ్ జ్యుడిషియల్ సభ్యులు రాటకొండ మురళి ఆమోదిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. డీసీహెచ్‌ఎల్ రుణ బకాయిలను చెల్లించడంలో విఫలం కావడంతో దివాలా పరిష్కార ప్రక్రియ ప్రారంభించాలంటూ కెనరా బ్యాంకు ఎన్‌సీఎల్‌టీని ఆశ్రయించింది. ఇరుపక్షాల వాదనలను విన్న ఎన్‌సీఎల్‌టీ దివాలా పరిష్కార ప్రక్రియ(కార్పొరేట్ ఇన్‌సాల్వెన్సీ రెజల్యూషన్ ప్రాసెస్-సీఐఆర్‌పీ)కు అనుమతిస్తూ 2017 జులై 19న ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ప్రక్రియ 90 రోజుల్లో పూర్తి చేయాల్సి ఉండగా అప్పిలేట్ ట్రైబ్యునల్ ఉత్తర్వులతోపాటు పలు దరఖాస్తుల నేపథ్యంలో గడువు ఈ ఏడాది ఫిబ్రవరి 15తో ముగిసింది. దివాలా పరిష్కార ప్రణాళికకు అనుమతిస్తూ ఎన్‌సీఎల్‌టీ ఉత్తర్వులు ఇచ్చిన నేపథ్యంలో రుణ పరిష్కార నిపుణుడు (ఆర్‌పీ) ప్రకటన జారీ చేశారు. డీసీహెచ్‌ఎల్‌ను దక్కించుకోవడానికి 11 మంది ఆసక్తి చూపుతూ దరఖాస్తు దాఖలు చేశారు. అయితే ఇందులో ఆర్మ్ ఇన్‌ఫ్రా అండ్ యుటిలిటీస్ ప్రైవేట్ లిమిటెడ్, శ్రేయా అసెట్ ఇన్వెస్ట్‌మెంట్‌లు మాత్రమే మిగిలాయి. వీటిలో ఆర్మ్ ఇన్‌ఫ్రా రుణ పరిష్కార ప్రణాళికను రుణదాతల కమిటీ తమ 15వ సమావేశంలో తిరస్కరించడంతో దాన్ని పక్కన పెట్టారు. అనంతరం శ్రేయా సమర్పించిన రుణ పరిష్కార ప్రణాళికపై చర్చించిన కమిటీ కొన్ని సవరణలు సూచించింది. వీటిని పరిగణనలోకి తీసుకున్న శ్రేయా గత ఏడాది డిసెంబరు 11న రుణ పరిష్కార ప్రణాళికను సమర్పించింది. ఈ రుణ పరిష్కార ప్రణాళికను 81.39 శాతంతో రుణదాతల కమిటీ ఆమోదించింది. హ్యూమర్ కార్పొరేషన్ రీసోర్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ అభ్యంతరాలు లేవనెత్తినప్పటికీ ట్రైబ్యునల్ తిరస్కరించింది. దీంతోపాటు బెనెట్ కోల్‌మెన్ అండ్ కంపెనీ లిమిటెడ్ ప్రయత్నాలు ఫలించలేదు.

37 సంస్థలు...8 వేల కోట్ల అప్పు

డీసీహెచ్‌ఎల్ సుమారు 37 సంస్థలకు రూ.8,180.65 కోట్ల బకాయి పడింది. ఇది కాకుండా నిర్వహణ కింద రూ.154.36 కోట్లు బకాయిలున్నాయి. ఇందులో ఆంధ్రాబ్యాంకు, కెనరా బ్యాంకు, ఐసీఐసీఐ, ఐడీబీఐ, ఎస్‌బీఐ, హెచ్‌డీఎఫ్‌సీ, ఐఎఫ్‌సీఐ, ఐఓబీ, ఎల్‌ఐఅండ్‌టీ, ఎల్‌ఐసీ, శ్రేయా ఇన్‌ఫ్రా, ఐఎఫ్‌సీఐ తదితర 37 బ్యాంకులు, ఆర్థిక సంస్థలు రుణాలను మంజూరు చేశాయి. ఇందులో అత్యధికంగా యుబీ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ రూ.1193.20 కోట్లు (14.59 శాతం), ఐసీఐసీఐ రూ.954.26 కోట్లు (11.66 శాతం), కెనరా బ్యాంకు రూ.827.13 కోట్లు (10.11 శాతం)తో ముందున్నాయి.

రుణ ప్రణాళిక ఇదే

రుణ పరిష్కార ప్రణాళికలో భాగంగా శ్రేయ్ రూ.408.06 కోట్లతో ప్రణాళికను సమర్పించింది. ఇందులో రుణాలను మంజూరు చేసిన బ్యాంకులకు రూ.350 కోట్లు, నిర్వహణ నిమిత్తం తీసుకున్న రుణానికి రూ.6 కోట్లు, కార్మికులు, ఆర్‌పీలకు మిగిలిన మొత్తాన్ని కేటాయించింది. ఈ రుణ ప్రణాళికను రుణదాతల కమిటీ 81.39 శాతంతో ఆమోదించడంతో దీనికి ఎన్‌సీఎల్‌టీ కూడా అనుమతించింది. అయితే ఫ్యూచర్ కార్పొరేషన్ లిమిటెడ్ మొదట రుణ పరిష్కార ప్రణాళికను ఆమోదిస్తూ ఓటింగ్‌లో పాల్గొని తరువాత అభ్యంతరాలు లేవనెత్తడంతో ట్రైబ్యునల్ తిరస్కరించింది.

కేసులను ఎత్తివేయలేం

డీసీహెచ్‌ఎల్‌పై ఉన్న సీబీఐ, ఎస్‌ఎఫ్‌ఐఓ కేసులను తొలగించలేమని ట్రైబ్యునల్ స్పష్టం చేసింది. దీనికి చట్టం అనుమతించదని తేల్చి చెప్పింది. సీఐఆర్‌పీకి ముందు మోసపూరిత చర్యలకు పాల్పడిన డీసీహెచ్‌ఎల్‌పై చట్టప్రకారం దర్యాప్తు కొనసాగుతుందని తెలిపింది. అయితే డీసీహెచ్‌ఎల్‌పై ఉన్న ఇతర సూట్‌లు, ఆర్బిట్రేషన్(మధ్యవర్తిత్వ) వివాదాలను ఉపసంహరించుకోవాలన్న శ్రేయా అభ్యర్థనను అనుమతించింది. అదేవిధంగా ఆస్తుల బదలాయింపునకు సంబంధించి స్టాంప్ డ్యూటీని మినహాయించాలన్న శ్రేయ్ అభ్యర్థనపై స్పందిస్తూ సంబంధిత శాఖలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. సీఐఆర్‌పీకి ముందు ఉన్న ఆదాయపు పన్ను శాఖ బకాయిలతో శ్రేయాకి సంబంధంలేదని తెలిపింది. ఇతర పన్నుల మినహాయింపులపై ఏవైనా అభ్యంతరాలుంటే సంబంధిత అధికారులను ఆశ్రయించవచ్చింది. ఆస్తుల క్రయ విక్రయాలపై ఇప్పటివరకు ఉన్న నిషేధం సోమవారం నుంచి తొలగిస్తున్నట్లు తెలిపింది. డెక్కన్ క్రానికల్ హోల్డింగ్ లిమిటెడ్ బ్రాండ్ మార్కు, బ్రాండ్ పేరులను పొందడానికిగాను నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకుని అనుమతి పొందాక వాటిని పొందవచ్చని సూచించింది. చట్టప్రకారం ఏవైనా అనుమతులు అవసరమైతే రుణ పరిష్కార ప్రణాళిక ఆమోదించిన ఏడాదిలోగా పొందాలని సూచిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

ఈనాడు బిజినెస్

డిజిటల్ లావాదేవీలపై ఛార్జీలు వద్దు!

- ఎల్లవేళలా ఆర్‌టీజీఎస్, నెఫ్ట్ సేవలు
- నీలేకని కమిటీ సిఫారసులు

దిల్లీ: డిజిటల్ చెల్లింపుల ప్రోత్సాహానికి నందన్ నీలేకని నేతృత్వంలోని కమిటీ పలు సిఫారసులు చేసింది. ఛార్జీలను ఎత్తివేయడం, ఎల్లవేళలా ఆర్‌టీజీఎస్, నెఫ్ట్ సదుపాయం అందుబాటులో ఉండేలా చూడటం, పాయింట్ ఆఫ్ సేల్ (పీఓఎస్) యంత్రాల దిగుమతులపై సుంకాల తొలగింపు లాంటివి ఇందులో కొన్ని. ఈ సిఫారసులతో కూడిన నివేదికను గత నెలలో ఆర్‌బీఐ గవర్నరు శక్తికాంత దాస్‌కు కమిటీ అందజేసింది. ఆ నివేదికను ఆర్‌బీఐ విడుదల చేసింది. ఈ నివేదిక ప్రకారం.. ప్రభుత్వ ఏజెన్సీలకు వినియోగదారులు చేసే చెల్లింపులపై కన్వీనెన్స్ ఛార్జీలు ఉండకూడదని కూడా కమిటీ సూచించింది. ఆన్‌లైన్ ద్వారా పిర్యాదుల పరిష్కారానికి వ్యవస్థల ఏర్పాటుకు సిఫారసు చేసింది. 'డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలను పర్యవేక్షించేందుకు తగిన వ్యవస్థలను ప్రభుత్వం, ఆర్‌బీఐ ఏర్పాటు చేయాలి. నెలవారీగా డిజిటల్ సంస్థలన్నింటికీ పిన్‌కోడ్ సహా ఇతరాత్ర సమాచారాన్ని అందుబాటులో ఉంచాలి. అప్పుడే తగువిధంగా అవసరమైన సర్దుబాట్లను అవి చేసుకుంటాయ'ని నివేదిక పేర్కొంది. గత ఐదేళ్లలో ప్రధాన్ మంత్రి జన్‌ధన్‌యోజన కింద భారత్‌లో కొత్తగా చాలా మంది బ్యాంకింగ్ సేవల పరిధిలోకి వచ్చారని తెలిపింది. ప్రత్యక్ష నగదు బదిలీ, ప్రభుత్వ చెల్లింపుల డిజిటలీకరణ ద్వారా బ్యాంకు ఖాతాల్లోకి డిజిటల్ రూపేణా పెద్ద మొత్తంలో నగదు జమ నమోదైందని వెల్లడించింది. 100 కోట్ల డెబిట్ కార్డులు, 5 కోట్ల క్రెడిట్ కార్డులను బ్యాంకులు జారీ చేశాయని తెలిపింది. మరోవైపు డిజిటల్ చెల్లింపులకు మౌలిక వసతుల పరంగా పురోగతి ఇప్పటికీ అంతంతమాత్రంగానే ఉందని నివేదిక గుర్తించింది. కార్డుల ద్వారా లావాదేవీలకు ప్రస్తుతం దాదాపు 35 లక్షల పీఓఎస్ యంత్రాలు, 2 లక్షల ఏటీఎంలు మాత్రమే అందుబాటులో ఉన్నాయని తెలిపింది. కార్డు చెల్లింపులపై ఇంటర్‌ఛేంజ్ రుసుములను 15 బేసిస్ పాయింట్లు తగ్గించాలని కూడా పేర్కొంది. నిర్ణీత సంఖ్యలో డిజిటల్ చెల్లింపుల లావాదేవీలపై ఎటువంటి రుసుములు విధించకూడదని తెలిపింది. 'శాఖలు, ఏటీఎంలు, నెట్ బ్యాంకింగ్ ద్వారా లావాదేవీలను ఉచిత రుసుముతో అందజేస్తున్నాయి. వినియోగదారుల సేవల కిందనే ఈ సేవలను చూస్తున్నాయి. డిజిటల్ లావాదేవీల విషయంలోనూ ఈ తరహా విధానాన్ని అనుసరించాల'ని నివేదిక పేర్కొంది. ఆర్‌టీజీఎస్, నెఫ్ట్ సేవలను రోజు మొత్తంలో అందుబాటులో ఉండేలా చూడాలని కూడా తెలిపింది. పీఓఎస్ యంత్రాల దిగుమతులపై ప్రస్తుతం 18 శాతం సుంకం విధిస్తున్నారు. అయితే దేశంలో పూర్తి స్థాయిలో మౌలిక వసతులు అందుబాటులో వచ్చే వరకు అంటే కనీసం మూడేళ్ల పాటు పీఓఎస్ దిగుమతులపై సుంకం మినహాయింపును ఇవ్వాలని పేర్కొంది. రూపే, భీమ్ యూపీఐ లాంటి భారత చెల్లింపు వ్యవస్థలను అంతర్జాతీయంగా కూడా అందుబాటులోకి తెచ్చే ప్రణాళికను ప్రతిపాదించింది. తక్కువ విలువ లావాదేవీలపై (రూ.2000 లోపు) మర్చంట్ డిస్కౌంట్ రేట్ రిఫండ్ స్కీమ్‌ను మరో రెండేళ్ల పాటు పొడిగించాలని నివేదిక పేర్కొంది. డిజిటల్ చెల్లింపుల ప్రోత్సాహానికి, డిజిటలీకరణ ద్వారా బ్యాంకింగ్ సేవల విస్తరణకు సిఫారసులు చేసే నిమిత్తం జనవరిలో ఐదుగురు సభ్యులతో ఆర్‌బీఐ ఈ కమిటీని ఏర్పాటు చేసింది.

రూ.71,500 కోట్లు మోసపోయాం

ఆర్‌బీఐకి తెలిపిన బ్యాంకులు

2017-18తో పోలిస్తే ఈ సారి రెట్టింపు

డబ్బులు ఉన్న చోట.. మోసమూ ఉంటుంది. బ్యాంకులకు బురిడీ కొట్టించే వాళ్లు ఎపుడూ ఉంటూనే ఉంటారు. అది చిన్న మోసం కావొచ్చు.. లేదంటే నీరవ్ మోదీ తరహాలో పెద్ద మోసం కావొచ్చు. ఏదేమైనా చివరకు నష్టపోయేది బ్యాంకులు.. వాటిలో డబ్బులు ఉంచుకునే సామాన్యులే.

6800 కేసులు

గత ఆర్థిక సంవత్సరంలో బ్యాంకు మోసాలకు సంబంధించి మొత్తం 6800 కేసులు నమోదయ్యాయి. వీటిలో దాదాపు రూ.71,500 కోట్ల మేర పోగొట్టుకున్నట్లు బ్యాంకులు ఆర్‌బీఐకిచ్చిన నివేదికలో స్పష్టం చేశాయి. వాణిజ్య బ్యాంకులు, ఎంపిక చేసిన ఆర్థిక సంస్థల్లో ఈ మోసాలు జరిగాయి.

73 శాతం ఎక్కువ

2017-18లో బ్యాంకు మోసాలపై 5,961 కేసులు నమోదయ్యాయి. మొత్తం మీద ఇందులోని మోసాల విలువ రూ.41,167.03 కోట్లుగా ఉంది. వీటితో పోలిస్తే 2018-19లోని మోసాల విలువ 73 శాతం ఎక్కువ. ఈ విషయాలన్నీ సమాచార హక్కు చట్టం(ఆర్‌టీఐ) కింద దాఖలు చేసుకోగా బయటకు వెల్లడయ్యాయి.

11 ఏళ్లలో..

గడచిన 11 ఆర్థిక సంవత్సరాల్లో మొత్తం బ్యాంకు మోసాలకు సంబంధించి 53,334 కేసులు నమోదు కావడం గమనార్హం. ఈ కేసుల్లోని మొత్తం రూ.2.05 లక్షల కోట్లుగా ఉంది. వీటిలో అత్యధికంగా నష్టపోయింది మాత్రం గతేడాదే. కేసుల సంఖ్యా ఎక్కువే. తొలిసారిగా రూ.10,000 కోట్లకు పైగా కేసులు నమోదైంది 2013-14లో కాగా.. కేసుల సంఖ్య తొలిసారిగా 5000ను అధిగమించింది 2016-17లో.(పట్టిక చూడండి)

ఇవీ కేసులు

బ్యాంకులు ఆయా వ్యక్తులు లేదా సంస్థలపై నమోదు చేయాల్సిన క్రిమినల్ పిర్యాదుల వివరాలను ఆర్‌బీఐ వెల్లడించింది. అయితే ఇప్పటికే చర్యలు తీసుకున్న, తీసుకుంటున్న గణాంకాలను మాత్రం వెల్లడించలేదు. నీరవ్ మోదీ, విజయ్ మాల్యా వంటి వారు దేశాలను వదిలి వెళ్లిన నేపథ్యంలో తాజా గణాంకాలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.

భవిష్యత్‌లో జరగకుండా..

అగ్రగామి 100 కేసులు/మోసాలపై కేంద్ర నిఘా కమిషన్(సీవీసీ) విశ్లేషిస్తోంది. మోసం జరిగిన తీరు, మోసం చేసిన మొత్తం, రుణంలో రకం, మోసానికి తోడ్పడిన లోపాలు వంటి వాటిని విశ్లేషించి.. భవిష్యత్‌లో ఇటువంటివి పునరావృతం కాకుండా చేయాలన్నది దీని వెనక ఉన్న ఉద్దేశం. మొత్తం 13 రంగాల్లో ఈ మోసాలు జరిగినట్లు తెలుస్తోంది. రత్నాభరణాలు, తయారీ-పరిశ్రమ, వ్యవసాయం, మీడియా, విమానయానం, సేవలు-ప్రాజెక్టులు, చెక్కులు, ట్రేడింగ్, ఐటీ, ఎగుమతి వ్యాపారం, స్థిర డిపాజిట్లు, డిమాండ్ రుణాలు, లెటర్ ఆఫ్ కంఫర్ట్ వంటివి ఇందులో ఉన్నాయి.

ఏడాది	కేసుల సంఖ్య	అందులోని మొత్తం (రూ.కోట్లలో)
2008-09	4372	1860.09
2009-10	4669	1998.94
2010-11	4534	3815.76
2011-12	4093	4501.15
2012-13	4235	8590.86
2013-14	4306	10,170.81
2014-15	4639	19,455.07
2015-16	4693	18,698.82
2016-17	5076	23,933.85

ఇప్పటికే వీటిపై దర్యాప్తు

ఐడీబీఐ కేసులో జరిగిన రూ.600 కోట్ల రుణం మోసానికి సంబంధించి సీబీఐ 2018లో ఇద్దరు ప్రభుత్వ రంగ బ్యాంకులు, ఐడీబీఐ బ్యాంక్ మాజీ సీఎండీ, ఎయిర్‌సెల్ మాజీ ప్రమోటరు సి. శివశంకరన్, ఆయన కుమారుడు, కంపెనీలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. 2010-2014 మధ్య ఐడీబీఐలో పనిచేసిన 15 మంది సీనియర్ అధికారులపై దర్యాప్తు చేస్తోంది. సీబీసీ నుంచి వచ్చిన పిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేసింది.

పనిగంటలు అనువుగా ఉంటేనే..

- 60% యువత మాట ఇదే
- అపుడే వృత్తిగత, వ్యక్తిగత జీవితం బాగుంటుంది: ప్లైన్

ముంబయి: కొత్త తరం సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న నేపథ్యంలో పనిగంటలు అనువుగా ఉండాలని 60 శాతం మంది మిలీనియల్స్ కోరుకుంటున్నారట. వృత్తిగత, వ్యక్తిగత జీవితాలను సమర్థంగా సమతౌల్యం చేసుకోవడం కోసం ఆ మేరకు వారు భావిస్తున్నారు. మరో 13.88 శాతం మంది కూడా ట్రాఫిక్‌ను తప్పించుకోవడం కోసం అదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. 6.37 శాతం మంది మాత్రం ఇంటికి, కార్యాలయానికి తిరిగేందుకయ్యే ఖర్చులను తగ్గించుకోవడానికి 'ఇంటి నుంచే పని'ని కోరుకుంటున్నారని జాబ్ పోర్టల్ ప్లైన్.కామ్ నిర్వహించిన 'ఫ్యూచర్ ఆఫ్ ఫ్లెక్సిబుల్ వర్కింగ్' సర్వే తెలిపింది. 1981-1996 సంవత్సరాల్లో పుట్టిన వారిని మిలీనియల్స్‌గా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. సర్వేలో ముఖ్యాంశాలు

- ప్రతీ రోజు తమకు అనువుగా ఉండే పనిగంటలను తమ సంస్థలు అమలు చేస్తే బాగుంటుందని 39 శాతానికి పైగా మంది ఉద్యోగులు అభిప్రాయపడ్డారు.
- ప్రతీ రోజూ 'ఇంటి నుంచి పని'కి సానుకూలంగా ఉద్యోగులు ఉన్నా.. కేవలం 6.36 శాతం మంది మాత్రమే ఆ భావనలో ఉన్నారు.
- నెలకు ఒకట్రెండు సార్లు ఇంటి నుంచి పనిచేయడానికి సంసిద్ధంగా ఉన్నట్లు 30.98 శాతం మంది పేర్కొన్నారు.
- తమ ప్రాధాన్యాలలో అనువుగా ఉండే పనిగంటలను ఒకటిగా తమ రెజ్యుమెలలో ఉద్యోగార్హులు చేరుస్తున్నారు.
- అయితే ఇలా ఇంటి నుంచి చేసే పని వల్ల కొన్ని సవాళ్లు కూడా ఎదురయ్యే అవకాశం ఉందని సర్వే చెబుతోంది. ఉద్యోగి కనిపించకుండా ఆతను చేసే పనికి సరైన ప్రశంసలు దక్కని పక్షంలో ఉద్యోగుల నైతిక దెబ్బతినే అవకాశం ఉంది. అదే సమయంలో కార్యాలయ పనిగంటలు ముగిసినా.. పనిచేయడం ఆపలేని స్థాయికి కూడా చేరే అవకాశం లేకపోలేదు. మెయిల్స్ చెకింగ్, పోస్టు, ఇతరత్రా పనులకు తమ వ్యక్తిగత సమయాన్ని కేటాయించాల్సి రావొచ్చు.
- కార్యాలయానికి దూరంగా ఉండి పనిచేయడం వల్ల సమన్వయం కూడా ఉండకపోవచ్చని 17.56 శాతం మంది పేర్కొన్నారు. డేటా కనెక్షన్, బలహీన ఫోన్ సిగ్నల్స్ వల్ల సమాచారంలో లోపం కనిపించే అవకాశం ఉందని అభిప్రాయపడుతున్నారు.

ఆంధ్రా బ్యాంకులో పసిడి బాండ్లు

ఈనాడు, హైదరాబాద్: ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో తొలి విడత సార్వభౌమ పసిడి బాండ్లు అందుబాటులోకి వచ్చాయి. ఇవి జూన్ 7 వరకూ అందుబాటులో ఉంటాయి. సార్వభౌమ పసిడి బాండ్ల పథకం (ఎస్‌జీబీసీ) 2019-20, సిరీస్ -1 బాండ్లు ఒక్కొక్కటి రూ.3,196కు లభించనున్నాయి. వీటిని దేశ వ్యాప్తంగా తమ శాఖల్లో అందుబాటులోకి తెచ్చినట్లు ఆంధ్రాబ్యాంకు సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది. డిజిటల్ విధానంలో వీటిని కొనుగోలు చేసేవారికి రూ.50 రాయితీని ఇస్తున్నట్లు బ్యాంకు వెల్లడించింది. ఇలా డిజిటల్ విధానంలో దరఖాస్తు చేసుకునే వారికి ఒక్కో బాండు (ఒక గ్రాము ధరతో సమానం) రూ.3,146గా ఉంటుందని తెలిపింది. ఆంధ్రా బ్యాంకు ఇంటర్నెట్ బ్యాంకు వినియోగదారులందరూ వీటిని దరఖాస్తు చేసుకోవచ్చని సూచించింది.

కనీసం 1 గ్రాము నుంచి ఒక ఆర్థిక సంవత్సరంలో 4 కిలోల వరకూ (వ్యక్తులు, హెచ్‌యూఎఫ్‌లు) దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ బాండ్ల వ్యవధి 8 ఏళ్లు. ఐదేళ్ల తర్వాత పెట్టుబడిని వెనక్కి తీసుకోవచ్చు. పెట్టుబడిపై 2.50శాతం వార్షిక వడ్డీ లభిస్తుంది. ఆరు నెలలకోసారి వడ్డీ చెల్లిస్తారు. అన్ని వాణిజ్య బ్యాంకులు, స్టాక్ హోల్డింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, ఎంపిక చేసిన పోస్టాఫీసులు, ఎన్‌ఎస్‌ఈ, బీఎస్‌ఈ నుంచి గుర్తింపు పొందిన బ్రోకర్ల దగ్గర ఇవి అందుబాటులో ఉంటాయి.

ప్రాంతీయ విపణిలోకి సుజుకీ జిక్సర్ ఎస్ఎఫ్ బైకులు

ఈనాడు, హైదరాబాద్: ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పది లక్షల ద్విచక్ర వాహనాలను విక్రయించాలని సుజుకి మోటార్‌సైకిల్ ఇండియా లక్ష్యంగా విధించుకుంది. 2018-19లో 7.5లక్షల వాహనాలను విక్రయించగా... ఇందులో 6.5లక్షల వరకూ దేశీయ మార్కెట్లో అమ్ముడయ్యాయి. వాహన విక్రయాలు పెరిగితే ప్రస్తుతం ఉన్న ప్లాంటును విస్తరించేందుకు వ్యూహాత్మకంగా అంచనాలు సిద్ధం చేస్తున్నట్లు సుజుకి మోటార్‌సైకిల్ ఇండియా హెడ్ కోయ్‌చిరో హిరావో తెలిపారు. ప్రస్తుతం ఉన్న సానుకూలతలు ఇలాగే కొనసాగితే.. తాము 23 శాతం వరకూ వృద్ధి రేటును సాధిస్తామని పేర్కొన్నారు. సోమవారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో సుజుకి నుంచి కొత్తగా వచ్చిన జిక్సర్ ఎస్ఎఫ్ 250 సీసీ, 155 సీసీ ప్రీమియం మోటార్ బైకులను ఆయన తెలుగు రాష్ట్రాల్లోకి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ఆర్థిక సంవత్సరంలో 6 లక్షలకు పైగా స్కూటర్లను విక్రయించినట్లు తెలిపారు. మొత్తం స్కూటర్ల మార్కెట్ 60 లక్షల వరకూ ఉండగా.. తాము అందులో 10 శాతం వాటా సాధించినట్లు తెలిపారు. స్కూటర్ల అమ్మకాల్లో వృద్ధి సాధిస్తూనే.. బైకుల విక్రయాలు పెంచేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ఇందులో భాగంగా ఈ ఏడాదిలో మరిన్ని మోడళ్లను విడుదల చేయబోతున్నట్లు చెప్పారు. విద్యుత్ స్కూటర్ల ఉత్పత్తినీ ఆలోచిస్తున్నట్లు వెల్లడించారు. సంస్థ సేల్స్, మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ దేవాశిశ్ హండా మాట్లాడుతూ.. నగదు కొరత సమస్య, దీర్ఘకాలిక బీమా ప్రీమియం వల్ల ధరలు పెరగడం, వడ్డీ రేట్లు ఎక్కువగా ఉండటం తదితర కారణాల వల్ల గత ఆరు నెలలుగా ద్విచక్ర వాహనాల అమ్మకాలు స్తబ్దుగా ఉన్నాయన్నారు. కొత్త ప్రభుత్వం ద్విచక్ర వాహనాల విక్రయాలు పెరిగేందుకు ఏదైనా సానుకూల చర్యలు తీసుకుంటుందా అని పరిశ్రమ వేచి చూస్తోందని అన్నారు. రుతుపవనాలు అనుకూలంగా ఉంటే.. పండగల నాటికి అమ్మకాలు పెరిగే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రీమియం వాహన ప్రియులను ఆకట్టుకునేలా పలు ఆకర్షణలు కొత్త బైకులో ఉన్నాయని తెలిపారు. జిక్సర్ ఎస్ఎఫ్ 250 సీసీ ధర రూ.1,70,655 (ఎక్స్-షోరూం, హైదరాబాద్) ఉండగా, జిక్సర్ 155 సీసీ ధర రూ.1,09,870 అని తెలిపారు.

జిక్సర్ ఎస్ఎఫ్ బైకులతో కోయ్‌చిరో హరావో, దేవాశిశ్ హండా

5జీ వేలం ఈ ఏడాదే

- వచ్చే 100 రోజుల్లో ప్రయోగాత్మక సేవల ప్రారంభం
- టెలికాం మంత్రి రవిశంకర్ ప్రసాద్

దిల్లీ: ఈ ఏడాదిలో 5జీ, ఇతర ఫ్రీక్వెన్సీలకు మెగా స్పెక్ట్రమ్ వేలం నిర్వహించనున్నట్లు టెలికాం మంత్రి రవిశంకర్ ప్రసాద్ వెల్లడించారు. వచ్చే 100 రోజుల్లో 5జీ ప్రయోగాత్మక సేవలను ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. సంక్షోభంలో కూరుకుపోయిన ప్రభుత్వ రంగ టెలికాం సంస్థలు భారత్ సంచార్ నిగమ్ (బీఎస్ఎన్ఎల్), మహానగర్ టెలిఫోన్ నిగమ్ (ఎంటీఎన్ఎల్) కోలుకోవడానికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు చెప్పారు. పోటీతత్వ వైఖరి అలవర్చుకోవడం ద్వారా ఈ రెండు కంపెనీలు తమ వంతు కృషి చేయాలని సూచించారు. చైనా సంస్థ హువావేను రాబోయే 5జీ ప్రయోగాలకు అనుమతించడంపై మాట్లాడుతూ 'ఇది క్లిష్టమైన అంశమని, భద్రతాపరమైన అంశాలతో పాటు అన్నింటిపై దృష్టి పెడతామ'ని అన్నారు. కేంద్రం వద్ద సరిపడినంత స్పెక్ట్రమ్ అందుబాటులో ఉందని, ఈ ఏడాది వేలం నిర్వహిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. దాదాపు 8,644 మెగా హెర్ట్జ్ టెలికాం స్పెక్ట్రమ్ వేలానికి టెలికాం నియంత్రణ సంస్థ ట్రాయ్ సిఫారసు చేసింది. దీనికి కనీస ధరగా రూ.4.9 లక్షల కోట్లను నిర్ణయించింది. అయితే ఇప్పటికే ఆర్థికంగా ఒత్తిడిలో ఉన్న టెలికాం సంస్థలు అధిక ధరలను వ్యతిరేకిస్తున్నాయి. 'స్పెక్ట్రమ్‌పై ట్రాయ్ సిఫారసు అందింది. స్టాండింగ్ కమిటీ, ఫైనాన్స్ కమిటీలు దీన్ని పర్యవేక్షిస్తున్నాయి. ఒకసారి తుది నిర్ణయం తీసుకుంటే కేబినెట్ ఆమోదానికి వెళ్తాం' అని రవిశంకర్ ప్రసాద్ తెలిపారు.

కేంద్ర టెలికాం మంత్రిగా సోమవారం బాధ్యతలు స్వీకరిస్తున్న రవిశంకర్ ప్రసాద్

సామాజిక మాధ్యమాలకు హెచ్చరిక

సామాజిక మాధ్యమాలను రవిశంకర్ ప్రసాద్ హెచ్చరించారు. ఉగ్రవాదం, మతోన్మాదం వంటి శక్తుల నుంచి సామాజిక మాధ్యమాలను దుర్వినియోగం కాకుండా కాపాడాలని ఆదేశించారు. డేటా సంరక్షణ బిల్లుకు అధిక ప్రాధాన్యం ఇస్తామని, అయితే వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో చర్చకు వచ్చేది లేనిది చెప్పలేమని అన్నారు. ఆధార్ సేవా కేంద్రాలను త్వరలో 10 నగరాల్లో ప్రారంభించనున్నట్లు తెలిపారు. సామాజిక మాధ్యమాలు ఉగ్రవాదం, అతివాదాలకు వేదిక కాకూడదని అన్నారు. సామాజిక మాధ్యమాలు, ఆన్‌లైన్ కంపెనీల నిబంధనలను కఠినతరం చేయడానికి ఐటీ శాఖ గతేడాది కార్యాచరణ ప్రారంభించిన విషయం తెలిసిందే.

సియాచిన్‌లో రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు స్వాగతం పలుకుతున్న సైనికాధికారులు

సియాచిన్‌లో రాజ్‌నాథ్

సైన్యం అవసరాలన్నీ తీరుస్తాం ● వీరజవాన్ల తల్లిదండ్రులకు ధన్యవాద లేఖలు రాస్తాం: రక్షణ మంత్రి

శ్రీనగర్: కేంద్ర రక్షణమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రాజ్‌నాథ్‌సింగ్ సోమవారం ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన యుద్ధక్షేత్రం సియాచిన్ గ్లేసియర్‌ను సందర్శించారు. తేనీరు తాగుతూ సైనికులతో ముచ్చటించిన ఆయన ప్రాదాన్యతాక్రమంలో వారి అవసరాలన్నీ తీరుస్తామని నొక్కిచెప్పారు. ఆయన వెంట ఆర్మీ చీఫ్ జనరల్ బిపిన్‌రావత్, ఉత్తర కమాండ్ జనరల్ ఆఫీసర్ కమాండింగ్ ఇన్ చీఫ్ రణ్‌బీర్‌సింగ్ ఉన్నారు. సముద్రమట్టం నుంచి 12వేల అడుగులకుపైగా ఎత్తైన ప్రదేశంలో ప్రాణాలకు తెగించి దేశరక్షణకు అహరహం శ్రమిస్తున్న సైనికులకు రాజ్‌నాథ్‌సింగ్ సెల్యూట్ చేశారు. దేశ సేవకు తమ పుత్రులను ఆనుమతించిన సైనికుల తల్లిదండ్రులకు స్వయంగా తానే కృతజ్ఞతలు తెలుపుతూ లేఖలు రాస్తానన్నారు. సియాచిన్ గ్లేసియర్‌ను రక్షించే క్రమంలో 1100 మందికి పైగా సైనికులు అమరులయ్యారని తెలుసుకుని స్మారకచిహ్నం వద్ద నివాళులర్పించారు. సియాచిన్‌లో భద్రతాదళాల సన్నద్ధతపై ఉన్నత స్థాయి కమాండర్లతో సమీక్షించారు. అనంతరం రాజ్‌నాథ్‌సింగ్ శ్రీనగర్ కేంద్రంగా గల బాదామిబాగ్ కంటోన్మెంట్‌లో గల చినార్ కోర్‌కు చేరుకున్నారు. కశ్మీరులోయలోని పరిస్థితులపై మంత్రి సమీక్షించారు.

డోభాల్‌కు కేబినెట్ హోదా

- **జాతీయ భద్రతా సలహాదారుగా పునర్నియామకం**

ఢిల్లీ: జాతీయ భద్రతా సలహాదారు(ఎన్ఎస్ఏ)గా అజిత్ డోభాల్ (74) రెండోసారి నియమితులయ్యారు. ఈసారి ఆయన హోదాను కేబినెట్ మంత్రి స్థాయికి పెంచినట్లు అధికారిక ఉత్తర్వులు తెలిపాయి. మోదీ సర్కారు రెండోసారి అధికారం చేపట్టిన తర్వాత ఇదే తొలి కీలక నియామకం. 2019, మే 31 నుంచి ఐదేళ్లపాటు పదవీకాలంలో ఉంటారు. వరసగా రెండుసార్లు ఈ పదవిని దక్కించుకున్న తొలి ఎన్ఎస్ఏగా అజిత్ పేరొందారు.

డోభాల్ ప్రస్థానమిదీ..

అజిత్ 1968 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి. 2005లో నిఘా విభాగం అధిపతిగా పదవీ విరమణ పొందారు. 1988లో మిజోరంలో ఉగ్రనిరోధక ఆపరేషన్లు చేపట్టి, మిజో తీవ్రవాద నాయకుడు లాల్‌డెంగాను చర్చలదాకా తీసుకొచ్చినందుకు సైనికులకు ఇచ్చే కీర్తిచక్ర పురస్కారాన్ని పొందిన తొలి పోలీసు అధికారిగా పేరొందారు. మిజో తీవ్రవాద సంస్థ అధిపత్యాన్ని దెబ్బతీసేందుకు మయన్మార్, చైనాల్లోకి ఆయన ప్రవేశించినట్లు చెబుతారు. పోలీసు అధికారిగా కొన్నేళ్లే యూనిఫాం ధరించి విధులు నిర్వర్తించిన అజిత్ 33 ఏళ్లపాటు నిఘా విభాగంలో పనిచేశారు. ఈశాన్యం, జమ్మూకశ్మీర్, పంజాబ్‌లలో సేవలు అందించారు. బ్రిటన్‌లో సైతం పనిచేశారు. ఇంటెలిజెన్స్ కార్యకలాపాల్లో అత్యంత నిష్ణుడిగా నిఘా వర్గాల్లో పేరుంది. 1999లో ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానాన్ని హైజాక్ చేసిన సందర్భంగా భారత్ తరఫున సంప్రదింపుల్లో పాల్గొన్నారు. పదవీ విరమణ అనంతరం దిల్లీకి చెందిన స్వచ్ఛంద సంస్థ వివేకానంద ఇంటర్నేషనల్ ఫౌండేషన్ కార్యకలాపాలు పర్యవేక్షించారు. మోదీ ప్రభుత్వం తొలి విడత అధికారంలోకి వచ్చాక 2014, మే 30న ఎన్ఎస్ఏగా నియమితులయ్యారు. ఆ తర్వాత సెప్టెంబర్‌లో మంత్రుల స్థాయి చర్చల కోసం చైనా పట్టుబట్టడంతో కేంద్ర సహాయ మంత్రి హోదాను కల్పించారు. తన తొలి విడత పదవీ కాలంలో పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో మెరుపు దాడులు చేపట్టడంలో అజిత్ కీలకంగా వ్యవహరించినట్లు చెబుతారు. పుల్వామా ఉగ్రదాడి అనంతరం పాక్‌లోని బాలాకోట్‌పై వైమానిక దాడులు సహా జాతీయ భద్రత రంగంలో ఆయన సేవలు ప్రశంసలు అందుకున్నాయి.

రేషన్ కార్డుపై కిలో పంచదార

అదనంగా బియ్యం, గోధుమలు కూడా

ఢిల్లీ: ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా రాయితీ ధరపై కిలో చొప్పున పంచదార సరఫరా చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తోంది. దీనివల్ల అదనంగా 16.3 కోట్ల కుటుంబాలకు లబ్ధి కలగనుంది. ప్రభుత్వానికి అదనంగా రూ. 4,727 కోట్ల భారం పడనుంది. ప్రస్తుతం అంత్యోదయ అన్న యోజన కార్డుదారులకు మాత్రమే కిలో రూ.13.50కు చొప్పున పంచదార పంపిణీ చేస్తుండగా, దీన్ని ఇతర వర్గాలవారికి కూడా వర్తింపజేయాలని నిర్ణయించింది. వర్షాకాలం ముందు నిల్వలను భారీ చేయాలన్న ఉద్దేశంతో రేషన్‌కార్డులపై ఒకటి రెండు కేజీలు అదనంగా బియ్యం/గోధుమలు సరఫరా చేయనుంది. ప్రస్తుతం ఒక రికి నెలకు 5 కిలోల మంతున 80 కోట్ల మందికి సబ్సిడీ ధరలకే ఆహార ధాన్యాలు అందిస్తోంది. గోధుమలు కిలో రూ.2, బియ్యం కిలో రూ.3కు ఇస్తోంది. భారత ఆహార సంస్థ వద్ద సరకు అధికంగా ఉండడంతో తగిన సౌకర్యాలు లేక వాటిని అరుబయట నిల్వ చేయాల్సి వస్తోంది. అందువల్ల వర్షాకాలం ముందే వాటిని భారీ చేయాలన్న ఉద్దేశంతో కార్డుపై అదనంగా ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది.

పొత్తులపై ఆధారపడకండి

బీఎస్పీ శ్రేణులకు మాయావతి పిలుపు

లఖ్‌నవూ: ఉత్తర్‌ప్రదేశ్‌లో బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ)- సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ)ల మధ్య కుదిరిన పొత్తుకు ఇక్కట్లు ఎదురయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఓట్ల కోసం కూటమిపై ఆధారపడవద్దని, సొంతంగానే పార్టీని బలోపేతం చేసుకోవాలని బీఎస్పీ అధ్యక్షురాలు మాయావతి కార్యకర్తలకు సూచించారు. ఆదివారం ఇక్కడ జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ త్వరలో 11 అసెంబ్లీ స్థానాలకు జరగనున్న ఉప ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేయనున్నట్లు ప్రకటించారు. ఉప ఎన్నికల్లో పోటీ చేయకూడదన్నది బీఎస్పీ విధానం కాగా, దాన్ని పక్కన పెట్టి ఒంటరిపోరుకు సిద్ధమవుతున్నారు. ఇటీవలి లోక్‌సభ ఎన్నికల్లో బీఎస్పీ ఓట్లు ఎస్పీకి పడ్డా, ఆ పార్టీ ఓట్లు తమకు రాలేదని, యాదవుల మద్దతు లభించలేదని ఆమె అభిప్రాయపడ్డట్టు ఆ సమావేశంలో పాల్గొన్న విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. యాదవుల ఓట్లను కాంగ్రెస్‌తో పాటు, ఎస్పీ అధ్యక్షుడు అఖిలేశ్ బాబాయి శివపాల్ యాదవ్ చీల్చుకున్నారని ఆమె అంచనాకు వచ్చారు. సొంత బలం, సంప్రదాయ వర్గాల మద్దతుతోనే పది లోక్‌సభ స్థానాలను గెలుచుకున్నందున ఏ పార్టీతో పొత్తూ అవసరంలేదని స్పష్టం చేశారు. అయితే ఎస్పీతో పొత్తు ఉండబోదని ఆమె సూటిగా చెప్పలేదు. అఖిలేశ్‌పైనగానీ, ఎస్పీపైనగానీ ఎలాంటి విమర్శలూ చేయలేదు.

బీఎస్పీతో కలిసికట్టుగా పోరాడతాం: అఖిలేశ్

జంగఢ్: ఉప ఎన్నికల్లో ఒంటరి పోరుకు సిద్ధమవ్వాలంటూ బీఎస్పీ శ్రేణులకు మాయావతి పిలుపునిచ్చిన కొన్ని గంటల వ్యవధిలోనే ఎస్పీ అధినేత అఖిలేశ్ యాదవ్ ఆసక్తికరంగా స్పందించారు. సామాజిక న్యాయం కోసం బీఎస్పీతో కలిసికట్టుగా తమ పార్టీ పోరాడుతుందని సోమవారమిక్కడ జరిగిన ఓ బహిరంగ సభలో స్పష్టం చేశారు.

కేరళలో నిఫా కలకలం!

కోచి: కేరళలో నిఫా వైరస్ వ్యాప్తిపై కలకలం కొనసాగుతోంది. 23 ఏళ్ల ఓ కళాశాల విద్యార్థికి వైరస్ సోకినట్లు అనుమానిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం సోమవారం తెలిపింది. అయితే, పుణెలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ నుంచి నివేదిక అందిన తర్వాతే దానిపై స్పష్టత వస్తుందని పేర్కొంది. ప్రస్తుతం బాధిత విద్యార్థికి స్థానిక ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నట్లు ఆరోగ్యశాఖ మంత్రి కె.కె.శైలజ చెప్పారు. నిపా వ్యాప్తిచెందితే సమర్థంగా ఎదుర్కొనేందుకుగాను ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కోచిలోని కాలామసెరీ వైద్య కళాశాల ఆస్పత్రిలో ప్రత్యేక వార్డులు ఏర్పాటు చేశామని వెల్లడించారు.

'మీటూ' తరహాలో 'కూటూ'

ఎత్తు జోళ్ల నిబంధనపై జపాన్‌లో ఉద్యోగినుల పోరు

టోక్యో: ఉద్యోగ వేటయినా... పనిచేసే చోటయినా... మహిళలు తప్పనిసరిగా ఎత్తు జోళ్లనే ధరించి రావాలని యాజమాన్యాలు కోరుతుండటాన్ని నిరసిస్తూ, జపాన్‌లో ప్రారంభమైన 'కూటూ' ఉద్యమం తీవ్రరూపం దాల్చుతోంది! పాదరక్షలను ధరించే విషయంలో స్త్రీ, పురుషుల మధ్య వ్యత్యాసం చూపడం వివక్ష పూరితమంటూ సోమవారం కొందరు మహిళలు ప్రభుత్వాన్ని ఆశ్రయించారు. ఎత్తు జోళ్లు వేసుకుని రావాలని యాజమాన్యాలు ఉద్యోగినులను ఒత్తిడి చేయకుండా ప్రత్యేక చట్టం తీసుకురావాలన్నది వారి ప్రధాన డిమాండ్! ఈ మేరకు కార్మికశాఖలో పిటిషన్ కూడా దాఖలు చేశారు. పని ప్రదేశాల్లో ఉద్యోగినులపై లైంగిక వేధింపులను నిరసిస్తూ సాగిన 'మీటూ' ఉద్యమం మాదిరే... ఇప్పుడు 'కూటూ' కూడా సామాజిక మాధ్యాలను కుదిపేస్తోంది. "జపనీస్‌లో కుట్సు అంటే షూ. కుట్సూ అంటే నొప్పి. ఈ రెండు పదాల నుంచి పుట్టిందే కూటూ. ఎత్తు జోళ్ల వల్ల కలిగే మానసిక, శారీరక బాధలను వ్యక్తం చేసేందుకే ఈ ప్రచారాన్ని ప్రారంభించా" అని ఉద్యమ ఆద్యురాలైన నటి, రచయిత యుమీ ఇషికావా చెప్పారు. ఆన్‌లైన్‌లో ఈ ప్రచారాన్ని ప్రారంభించిన కొద్దిసేపటికే 19 వేల మంది మద్దతు పలకడం విశేషం!

ఈవీఎంలు వద్దే వద్దు

- **ఇకపై బ్యాలెట్ పేపర్లే వాడాలి**
- **ప్రతిపక్షాలన్నీ కలిసి రావాలి**
- **పశ్చిమ బెంగాల్ సీఎం మమత**

కోల్‌కతా: ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో ఉపయోగించిన ఈవీఎంలపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సందేహాలు వ్యక్తం చేశారు. ఇకపై ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్లే వాడేలా ప్రతిపక్షాలన్నీ కలసిరావాలని అభ్యర్థించారు. ఇటీవల ఈవీఎంలను ప్రోగ్రామింగ్ చేశారా, లేదా? అనేది తెలుసుకోవడానికి నిజనిర్ధారణ కమిటీ వేయాలని డిమాండు చేశారు. తద్వారా ఎన్నికల ఫలితాలు ఇలా రావడానికి కచ్చితమైన కారణాలు తెలుస్తాయన్నారు. అమెరికాలో ఈవీఎంలను నిషేధించారని ఆమె గుర్తు చేశారు. పార్లమెంటు ఎన్నికల్లో టీఎంసీ వైపల్యంపై పార్టీ ఎమ్మెల్యేలు, రాష్ట్ర మంత్రులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఆమె విలేకరులతో మాట్లాడారు. "ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటే యంత్రాలు వాడకూడదు. బ్యాలెట్ పేపర్ల వ్యవస్థను తిరిగి ప్రవేశపెట్టాలని డిమాండు చేస్తున్నాం. మేం ఉద్యమాన్ని ప్రారంభించబోతున్నాం. దానికి బెంగాల్ నుంచే శ్రీకారం చుట్టనున్నాం" అని మమత పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలను ప్రజల తీర్పుగా అంగీకరించబోనన్నారు. "మాక్ పోలింగ్ నిర్వహించకుండానే చాలా ఈవీఎంలను మార్చేశారు. మార్చేసిన ఈవీఎంలను ప్రోగ్రామింగ్ చేయలేదని ఎవరికి తెలుసు? ఎన్నికల సందర్భంగా కొన్ని లక్షల ఈవీఎంలు కనిపించకుండాపోయాయి. ఎన్నికల్లో గెలవడానికి భాజపా అంగబలం, అర్థబలం, మీడియా, ప్రభుత్వం, సంస్థలను వాడింది" అని మమత ఆరోపించారు. వామపక్షాల కారణంగానే బెంగాల్‌లోని 42 లోక్‌సభ సీట్లలో 18 భాజపా గెలుచుకోగలిగిందన్నారు. కానీ టీఎంసీ మాత్రం నాలుగుశాతం ఓట్లు పెంచుకోగలిగిందని మమత గుర్తు చేశారు. గత ఏడాది పంచాయతీ ఎన్నికల తరువాత వామపక్షాల ఓట్లు ఇతర పార్టీలకు మళ్లుతున్నాయని విశ్లేషించారు.

కోల్‌కతాలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో మేయర్ ఫిరాద్ హకీం దంపతులతో మమత

తలాక్ నిషేధ బిల్లును మళ్లీ తెస్తాం

కేంద్ర న్యాయమంత్రి రవిశంకర్ ప్రసాద్ వెల్లడి

ఢిల్లీ: ముమ్మారు తలాక్‌ను నిషేధించే బిల్లును ప్రభుత్వం పార్లమెంటుకు మళ్లీ తీసుకొస్తుందని కేంద్ర న్యాయశాఖ మంత్రి రవిశంకర్ ప్రసాద్ సోమవారం తెలిపారు. ఈ బిల్లు అంశం భాజపా ఎన్నికల ప్రణాళికలోనే ఉందని, తప్పకుండా తీసుకొస్తామని ఓ ప్రశ్నకు సమాధానంగా కేంద్రమంత్రి బదులిచ్చారు. లోక్‌సభలో ఆమోదం పొంది, రాజ్యసభలో ఆమోదిస్తుతంగా ఉండటంతో సదరు బిల్లు కాలపరిమితి 16వ లోక్‌సభ రద్దుతో ముగిసిపోయింది. ఉమ్మడి న్యాయస్మృతి అంశంపై ప్రభుత్వం రాజకీయ సంప్రదింపులు జరుపుతుందన్నారు.

20 నుంచి రాజ్యసభ సమావేశాలు

ఢిల్లీ: రాజ్యసభ సమావేశాలు ఈనెల 20 నుంచి జులై 26 వరకు జరుగుతాయని ఎగువసభ సచివాలయం సోమవారం తెలిపింది. కాగా సార్వత్రిక ఎన్నికల అనంతరం లోక్‌సభ తొలి సమావేశాలు ఈనెల 17న ప్రారంభమవుతున్నాయి. కొత్తగా ఎన్నికైన ఎంపీలు తొలి రెండు రోజుల పాటు ప్రమాణ స్వీకారం చేస్తారు. స్పీకర్ ఎన్నిక 19న జరుగుతుంది. ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఈనెల 20వ తేదీ ఉదయం 11 గంటలకు సెంట్రల్ హాల్‌లో ప్రసంగిస్తారు. ఈసారి పార్లమెంట్ సమావేశాల్లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెడతారు.

చోక్సీ పరారీలో ఉన్న ఆర్థిక నేరగాడే

బాంబే హైకోర్టుకు తెలిపిన ఈడీ

ముంబయి: బ్యాంకు కుంభకోణంతో సంబంధం ఉన్న వజ్రాల వ్యాపారి మెహుల్ చోక్సీ పరారీలో ఉన్న ఆర్థిక నేరగాడు, గ్రేజ్జరవుతున్న నిందితుడని ఈడీ తెలిసింది. ఈ మేరకు సోమవారం బాంబే హైకోర్టులో ప్రమాణ పత్రాన్ని సమర్పించింది. తనపై పరారీలో ఉన్న ఆర్థిక నేరగాడు అంటూ వేసిన ముద్రను తొలగించాలని, తాను ఆర్థిక నేరగాడిని అంటూ సాక్ష్యం ఇచ్చిన వారిని ప్రశ్నించడానికి అవకాశం కల్పించాలంటూ చోక్సీ రెండు వ్యాజ్యాలను దాఖలు చేశారు. వీటిని కొట్టివేయాలంటూ జస్టిస్ ఐ.ఎ.మహంతి ఆధ్వర్యంలోని ధర్మాసనం ముందు ఈడీ వాదనలు వినిపించింది. ప్రత్యేక న్యాయస్థానం బెయిల్‌కు వీల్లేని వారెంట్లు జారీ చేసినా, కావాలనే ఆయన విచారణకు హాజరు కావడం లేదని తెలిపింది.

'నేను భారతదేశ ప్రధాని.. నా భర్త అమెరికా అధ్యక్షుడు'

బాలీవుడ్ నటి ప్రియాంకచోప్రా ఆకాంక్ష

లండన్: సినీరంగంలో విజయవంతంగా రాణిస్తూనే, ఆరోగ్యం, విద్య, మహిళల హక్కులపై ప్రచారంలో ముందుంటున్న ప్రముఖ బాలీవుడ్ నటి ప్రియాంకచోప్రా భవిష్యత్తులో తాను రాజకీయాల్లోకి వచ్చే అవకాశాలున్నాయని చెప్పారు. తాను భారతదేశ ప్రధాని కావాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆమె చెప్పారు. తన భర్త నిక్ జోనస్‌ను అమెరికా అధ్యక్షుడిగా చూడాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. "రాజకీయాలకు సంబంధించిన విషయాలు నాకు ఇష్టం ఉండదు. కానీ మేమిద్దరం మార్పు తేవాలనుకుంటున్నాం. ఏదీ అసాధ్యం కాదు" అని 'ద సండే టైమ్స్'తో చోప్రా వ్యాఖ్యానించారు. తన భర్త గొప్ప నాయకుడు కాగలరని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు.

శ్రీలంకలో 9 మంది ముస్లిం మంత్రుల రాజీనామా

కొలంబో: శ్రీలంకలో ముస్లిం వర్గానికి చెందిన 9 మంది మంత్రులు, ఇద్దరు ప్రొవిన్షియల్ గవర్నర్లు సోమవారం రాజీనామా చేశారు. ముగ్గురు ముస్లిం నేతలకు ఉగ్రవాదులతో సంబంధాలున్నాయంటూ ఆరోపణలొచ్చిన నేపథ్యంలో.. వారిపై దర్యాప్తులో ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకుగాను తాము పదవి నుంచి తప్పుకుంటున్నట్లు తెలిపారు. దేశ జనాభాలో 9%గా ఉన్న తమ వర్గం ప్రజలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం విఫలమయిందని విమర్శించారు. శ్రీలంక పార్లమెంటులో మొత్తం 225 మంది సభ్యులున్నారు. వారిలో 19 మంది ముస్లిం ప్రజాప్రతినిధులుకాగా, అందులో 9 మందికి మంత్రి పదవులు దక్కాయి. శ్రీలంకలో ఈ ఏడాది ఏప్రిల్ 21న ఈస్టర్ రోజున చోటుచేసుకున్న పేలుళ్లలో 258 మంది దుర్మరణం పాలయ్యారు. నేషనల్ తౌహీత్ జమాత్(ఎన్‌టీజే) సంస్థ ఈ పేలుళ్లకు పాల్పడిందని అనుమానాలున్నాయి.

బాప్‌రే.. ఎన్నికలింత ఖరీదా!

- **రూ.60వేల కోట్ల వ్యయం**
- **ఒక్కో లోక్‌సభ స్థానానికి రూ.100 కోట్లపైనే..**
- **ఇటీవలి సార్వత్రిక సమరంపై సీఎంఎస్ నివేదిక**

ఢిల్లీ: ఇటీవల ముగిసిన సార్వత్రిక ఎన్నికలు దేశంలో ఇంతకు ముందు జరిగిన ఎన్నికల కన్నా అత్యంత ఖరీదైనవని, రాజకీయ పార్టీల ఖర్చు, ప్రచారం తీరు తెన్నులు ప్రజాస్వామ్య శ్రేయోభిలాషులను నిర్ఘాంతపరిచాయని సెంటర్ ఫర్ మీడియా స్టడీస్ సంస్థ(సీఎంఎస్) పేర్కొంది. ఈ ఎన్నికల్లో ఓటర్లపై వెచ్చించిన మొత్తమే రూ.60వేల కోట్లకు పైగా ఉంటుందని తెలిపింది. ఒక్కో లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో అభ్యర్థుల సగటు వ్యయం సుమారు రూ. 100 కోట్లుగా ఉంది, ఇక రకరకాల ప్రచార వ్యూహాలు, బెట్టింగులు, ఇతరత్రా వ్యయాలన్నిటినీ కలుపుకుంటే ఈ మొత్తం అనూహ్యంగా ఉంటుందని వెల్లడించింది. సోమవారం దిల్లీలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో సీఎంఎస్ తన అధ్యయన నివేదికను విడుదల చేసింది. ఈ సందర్భంగా నిర్వహించిన చర్చా కార్యక్రమంలో మాజీ ప్రధాన ఎన్నికల కమిషనర్ ఎస్.వై.ఖురేషీ కూడా పాల్గొన్నారు. "ఎన్నికల్లో విచ్చలవిడి ధన ప్రవాహం మమ్మల్ని భయకంపితుల్ని చేసింది. దేశంలో ప్రజాస్వామ్య పునాదుల్ని చెక్కుచెదరకుండా కాపాడుకోవాలంటే తక్షణమే సరైన చర్యలు తీసుకోకతప్పదనిపిస్తోంది" అని సీఎంఎస్ డైరక్టర్ ఎన్.భాస్కరరావు చెప్పారు. నివేదిక విడుదల కార్యక్రమానికి వివిధ రాజకీయ పక్షాలను ఆహ్వానించినా ఏ ఒక్క పార్టీ తమ ప్రతినిధులను పంపించలేదని ఆయన వెల్లడించారు. పలు కారణాల రీత్యా 2019 ఎన్నికలు అనేక ప్రత్యేకతలను సంతరించుకున్నాయని చెప్పారు. పారదర్శకత, గోప్యత పేరుతో ఎన్నికల వ్యయాలకు కార్పొరేట్ నిధులు ప్రధాన వనరుగా మారాయన్నారు. బయోపిక్‌ల పేరుతో చిత్రాల విడుదల, వాటి ప్రసారాలు, పార్టీల ప్రచారానికి డీటీహెచ్ ఛానళ్లను నిరంతరంగా వినియోగించుకోవటం తదితరాలన్నీ ఎన్నికల వ్యయంలో భాగంకాకుండా ఎలా ఉంటాయని భాస్కరరావు ప్రశ్నించారు. నియోజకవర్గాల వారీగా, రాష్ట్రాల్లో, దేశంలో గెలుపు ఓటములపై కాసే బెట్టింగ్‌లు రూ.కోట్లలో ఉంటున్నాయని, ఈ మొత్తాలను ఓటర్లపై పెట్టే ఖర్చుగా చూడలేమన్నారు. అయితే, ఎన్నికల ప్రచారాలు జరిగే సమయంలోనే కాసే పందేలు ఓటర్లను ప్రభావితం చేయటానికి దోహదపడతాయని చెప్పారు.



కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించేందుకు దిల్లీలోని నిర్మాణ్‌భవన్‌కు సోమవారం సైకిల్‌పై వస్తున్న హర్షవర్ధన్

భగభగమంటున్న భారత్!

ప్రపంచంలో 10 అత్యంత ఉష్ణ నగరాలు మనవే

ఢిల్లీ: ఉత్తర భారత దేశంలో తీవ్ర స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. సోమవారం ప్రపంచంలోనే అత్యంత ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదైన నగరాలు, పట్టణాల్లో 10 భారత్‌లోనే ఉన్నాయి. ఆ తర్వాతి ఐదు నగరాలు పాకిస్థాన్‌లో ఉన్నాయి. వీటిలో అత్యధికంగా 50.3 డిగ్రీల సెల్సియస్ గరిష్ఠ ఉష్ణోగ్రతతో రాజస్థాన్‌లోని చురు పట్టణం మొదటి స్థానంలో ఉంది. ఆ తర్వాత గంగానగర్ (48.8 డిగ్రీలు), బికానేర్ (48.4 డిగ్రీలు), పాలోడి (48.2), జైసల్మేర్ (47.8), నౌగాంగ్ (47.7), నారనాల్ (47.6) కోట (47.5), పిలాని (47.5), బార్మేర్ (47.2 డిగ్రీలు) ఉన్నాయి. వీటిలో 8 నగరాలు, పట్టణాలు రాజస్థాన్‌లోనే ఉన్నాయి. ఈ రాష్ట్రంలో ఉదయం 9 గంటల నుంచే వేసవి తాపం మొదలవుతోంది. రాజస్థాన్‌తోపాటు మధ్యప్రదేశ్‌లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 30 డిగ్రీలను మించి నమోదవుతున్నాయి.

అలాంటి వారికి మరణ శిక్ష సబబే..

- **అత్యాచారం కేసులో బొంబాయి హైకోర్టు స్పష్టీకరణ**

ముంబయి: 'నిర్భయ' అత్యాచార కేసు తర్వాత 2012లో తెచ్చిన ఒక నిబంధనకు సంబంధించిన రాజ్యాంగ చెల్లుబాటును సమర్థిస్తూ బొంబాయి హైకోర్టు తీర్పు చెప్పింది. అత్యాచార కేసుల్లో పదేపదే దోషులుగా తేలినవారికి జీవిత ఖైదు లేదా మరణ శిక్ష విధించడం సబబేనని పేర్కొంది. సంచలనం సృష్టించిన శక్తి మిల్స్ సామూహిక అత్యాచార కేసులో ముగ్గురు దోషులు దాఖలు చేసిన పిటిషన్లను కొట్టివేస్తూ జస్టిస్ బి.దర్మాధికారి, జస్టిస్ రేవతి మోహితే డెరేలతో కూడిన ధర్మాసనం ఈ తీర్పు చెప్పింది.

నిర్భయ అత్యాచార ఘటన తర్వాత జస్టిస్ జె.ఎస్. వర్మ కమిటీ సిఫార్సుల ఆధారంగా భారత శిక్షా స్మృతి (ఐపీసీ)లో మార్పులు జరిగాయి. దీనికింద 376(ఇ) అనే సెక్షన్‌ను కొత్తగా తెచ్చారు. పదేపదే అత్యాచార నేరాలకు పాల్పడేవారికి జీవిత ఖైదు లేదా మరణ శిక్ష విధించాలన్నది దీని సారాంశం. ఈ సెక్షన్ కింద మొట్టమొదటిసారిగా శక్తి మిల్స్ అత్యాచార ఘటనలో దోషి నిర్ధారణ జరిగింది. 2013 ఆగస్టు 22న విజయ్ జాదవ్, కాశీం బెంగాలీ, సలీం అన్సారీ, సిరాజ్ ఖాన్‌లు ఫొటో జర్నలిస్టుగా పనిచేస్తున్న 22 ఏళ్ల యువతిని ముంబయిలోని నిర్జనంగా ఉన్న శక్తి మిల్స్ ప్రాంగణంలోకి తీసుకెళ్లి సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. దీనికి కొన్ని నెలల ముందు వీరు అదే ప్రాంగణంలో 18 ఏళ్ల యువతిపై అత్యాచారం చేశారు. దీంతో పదేపదే అత్యాచారానికి పాల్పడ్డారంటూ ఐపీసీలోని 376(ఇ) సెక్షన్ కింద జాదవ్, బెంగాలీ, అన్సారీలకు మరణశిక్ష విధిస్తూ ట్రయల్ కోర్టు తీర్పు చెప్పింది. సిరాజ్ ఖాన్‌కు జీవిత ఖైదు విధించింది. మరో నిందితుడిగా ఉన్న ఓ మైనర్‌ను సంరక్షణ కేంద్రానికి పంపింది. ఈ నేపథ్యంలో మరణశిక్షను ఎదుర్కొంటున్న ముగ్గురు దోషులు 376(ఇ) సెక్షన్ చెల్లుబాటును ప్రశ్నిస్తూ హైకోర్టును ఆశ్రయించారు. రాజ్యాంగం ప్రకారం అత్యంత అరుదైన కేసుల్లోనే మరణశిక్ష విధించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఒకటి కన్నా ఎక్కువసార్లు అత్యాచారం చేయడాన్ని కూడా ఈ కోవలకే చేరుస్తున్నట్లు ఈ సెక్షన్ పేర్కొందని, దాన్ని సమీక్షించాలని కోరారు. అయితే సదరు సెక్షన్ రాజ్యాంగ విరుద్ధమేమీ కాదని హైకోర్టు తన తీర్పులో పేర్కొంది. "అత్యాచార బాధితులు ఎదుర్కొనే వేదన జీవితకాలం ఉంటుంది. ఒక రకంగా చెప్పాలంటే హత్య కన్నా అత్యాచారమే దారుణమైన నేరం" అని వ్యాఖ్యానించింది.

శిమ్లా వేసవి ఉత్సవాలు-2019లో భాగంగా తొలిరోజైన సోమవారం నాడు.. బాలికా సంరక్షణపై అవగాహన కల్పించేందుకు రిడ్జేలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సంప్రదాయ 'నాటి' నృత్యం చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

దిల్లీ మెట్రో, బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం

సీఎం కేజ్రీవాల్ ప్రకటన ● రూ. 700 కోట్ల రాయితీ భరించనున్న ప్రభుత్వం

ఈనాడు, దిల్లీ

దేశ రాజధాని దిల్లీలో మహిళలు ఇక మెట్రో రైళ్లు, బస్సుల్లో ఉచితంగా ప్రయాణాలు చేయవచ్చు. రెండు మూడు నెలల్లోనే ఈ సౌకర్యాన్ని అందుబాటులోకి తేనున్నట్లు ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సోమవారం వెల్లడించారు. ఇందుకు అయ్యే ఖర్చును దిల్లీ ప్రభుత్వమే భరిస్తుందని విలేకరులకు తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 6 నెలలకు దాదాపు రూ. 700 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేసినట్లు వివరించారు. ఏడాదికి ఇది రెట్టింపు అవుతుందన్నారు. వచ్చే ఏడాదిలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కేజ్రీవాల్ ఈ ప్రకటన చేశారు. తాజా లోక్‌సభ ఎన్నికల్లో ఎదురైన పరాజయం నుంచి తేరుకున్న ఆయన ముందస్తుగా నష్టనివారణ చర్యలకు ఉపక్రమించారు. మెట్రో రైళ్లతో పాటు, దిల్లీ రాష్ట్ర రవాణా సంస్థ బస్సులు, క్లస్టర్ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం అమలు చేయనున్నట్లు కేజ్రీ

చినుకు పలకరింపు

■ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వానలు ■ కంబదూరులో 89 మి.మీ. వర్షం
■ గుంటూరు, ప్రకాశం, రాయలసీమ జిల్లాల్లో ఈదురుగాలులు

ఈనాడు - అమరావతి

రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వాతావరణం చల్లబడింది. మండే ఎండలనుంచి కాస్త ఉపశమనం లభించింది. సోమవారం ఉదయానికి అనంతపురం జిల్లా కంబదూరులో గరిష్ఠంగా 89 మి.మీ. వర్షపాతం నమోదైంది. రాత్రి ఎనిమిదింటి వరకు తెనాలిలో 65 మి.మీ. వర్షం కురిసింది. ఉపరితల ఆవర్తన ప్రభావంతో సోమవారం పలు ప్రాంతాల్లో ఒక మోస్తరు వానలు కురిశాయి. ఉదయం పదింటి సమయంలో విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు పిడుగులు గర్జించాయి. సాయంత్రానికి గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో పలుచోట్ల ఈదురుగాలుల హోరు మొదలైంది. గుంటూరు జిల్లా ఈపూరు మండలంలో భారీ ఎత్తున గాలులు వీచాయి. విద్యుత్తు స్తంభాలు ఒరిగిపోవడంతోపాటు ఇళ్ల పైకప్పులు కూడా ఎగిరిపడ్డాయి. కొన్ని చోట్ల ధాన్యం తడిసింది. చేబ్రోలు మండలంలోనూ గాలుల ధాటికి చెట్లు విరిగి రహదారిపై పడ్డాయి. దీంతో గుంటూరు-బాపట్ల-చీరాల రహదారిపై రాకపోకలకు అంతరాయం కలిగింది. పలుచోట్ల విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలిగింది. రెండు గంటలకుపైగా భారీ వర్షం కురవడంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఉత్తరాంధ్రలోని పలు మండలాల్లో ఉద్యాన పంటలకు నష్టం వాటిల్లింది.

పొన్నూరు మండలంలో గుంటూరు-బాపట్ల-చీరాల రహదారిపై కూలిన వృక్షం

సోమవారం ఉదయం 8.30 గంటల నుంచి రాత్రి 8 గంటల దాకా వర్షపాతం వివరాలివి

ప్రాంతం	నమోదైన వర్షపాతం (మి.మీ)
తెనాలి (గుంటూరు జిల్లా)	65
విశాఖపట్నం	60
పెదచెర్లోపల్లి (ప్రకాశం జిల్లా)	60
రాయవరం (తూర్పుగోదావరి జిల్లా)	52.5
జియ్యమ్మవలస (విజయనగరం జిల్లా)	52.25

సీమవ్యాప్తంగా ఈదురుగాలులు

రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు కురిశాయి. విశాఖపట్నం, విజయనగరం, కర్నూలు, కడప, చిత్తూరు, తూర్పుగోదావరి జిల్లాలలోని పలు మండలాల్లో జల్లులు పడ్డాయి. సీమవ్యాప్తంగా పలుచోట్ల పెద్దఎత్తున ఈదురుగాలులు వీచాయి. 50 కి.మీ. పైగా వేగంతో గాలులు వీయడంతో కర్నూలు జిల్లాలో భారీ వృక్షాలు వేళ్లతో సహా నేలకూలాయి. విద్యుత్తు సరఫరాకు అంతరాయమేర్పడింది.

50 మి.మీ.కుపైగా వర్షపాతం నమోదైన మండలాలు: అనంతపురం జిల్లా కొత్తచెర్వు 78.5, పుట్టపర్తి 62.25, బుక్కపట్నం 60.5, చలకూరు 58.5, పెనుగొండ 57.25, రామగిరి 56.75, మడ్డులచెరువు 56.5, గంగవరం 56, ముత్తాల 54.5, తిమ్మాపురం 52.5, విజయనగరం జిల్లా జియ్యమ్మవలస 50.25 మి.మీ.

ఖరీఫ్ సాగుకు అనుకూలం

రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు ఖరీఫ్ సాగుకు అనుకూలిస్తాయనే సంతోషం రైతాంగంలో వ్యక్తమవుతోంది. మరో రెండు మూడు వర్షాలు కురిస్తే విత్తనం వేసేందుకు అనువైన పరిస్థితులుంటాయని అభిప్రాయపడుతున్నారు. ఈ వర్షాలకు తొలకరి వానలు కూడా తోడైతే వేరుశనగ, పత్తి, పప్పుధాన్యాల పంటలు వేసుకోవచ్చని పేర్కొంటున్నారు.

విశాఖ నగర సమీపంలోని పద్మనాభం గ్రామంలో కనువిందు చేసిన మెరుపు

అనంతలో ముగ్గురి మృతి

అనంతపురం జిల్లాలో వందల ఎకరాల్లో టమోటా పంటకు నష్టం వాటిల్లింది. 15 రోజుల క్రితం నాటిన టమోటా పైరు నీట మునిగింది. పలు చోట్ల చెరువులు, కుంటలు, చెక్‌డ్యామ్‌ల్లో నీరు చేరింది. ఇళ్ల పైకప్పులు ఎగిరిపోయాయి. విద్యుత్తు స్తంభాలు నేలకూలాయి, ట్రాన్స్‌ఫార్మర్లు ధ్వంసమయ్యాయి. పలు ప్రాంతాల్లో 24గంటల పాటు విద్యుత్తు అంతరాయం ఏర్పడింది. కుంటలో చేరిన నీట మునిగి అమడగూరులో ఇద్దరు చిన్నారులు మృతి చెందారు. కంబదూరు మండలంలో వర్షంధాటికి గుంతలో పడి ఒకరు చనిపోయారు.

దక్షిణ కోస్తాలో రేపటి నుంచి వడగాలులు

ఈనాడు, విశాఖపట్నం: ఉత్తరాంధ్ర, ఒడిశా తీరాలను ఆనుకుని ఉన్న బంగాళాఖాతం మీదుగా సముద్రమట్టానికి 3.6 కి.మీ.నుంచి 4.5 కి.మీ. ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. ఇది కోస్తా, రాయలసీమ జిల్లాలపై ప్రభావం చూపుతోందని వాతావరణశాఖ అధికారులు చెబుతున్నారు. మంగళవారం రాయలసీమలో ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా 2 నుంచి 4 డిగ్రీలు అదనంగా నమోదవుతాయని చెప్పారు. దక్షిణ కోస్తా జిల్లాల్లో బుధవారంనుంచి వరుసగా మూడు రోజులపాటు వడగాలులు వీస్తాయని తెలిపారు. బుధ, గురువారాల్లో కోస్తా జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో వర్షాలు కురుస్తాయని, పిడుగులు కూడా పడొచ్చని అంచనా వేస్తున్నారు. ఈదురుగాలులు వీస్తాయని తెలిపారు.

★ విశాఖ నగరం, చుట్టుపక్కల ప్రాంతాల్లో సోమవారం మధ్యాహ్నం ఈదురుగాలులతో వర్షం కురిసింది. కొన్నిచోట్ల నాలుగు సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది.

జన ఔషధాల పరిధిలోకి క్యాన్సర్ మందులు

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే: అన్ని రకాల క్యాన్సర్లకు ఉపయోగించే ఔషధాలను ఇకపై జన ఔషధాల పరిధిలోకి తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి డి.వి.సదానందగౌడ ప్రకటించారు. కర్ణాటక రాష్ట్రం బెంగళూరులో సోమవారం ఓ సమావేశంలో మాట్లాడారు. క్యాన్సర్‌కు చికిత్స ఇకపై భారం కాబోదని ఆయన భరోసానిచ్చారు. కేంద్ర ప్రభుత్వం దక్షిణాది రాష్ట్రాలపై హిందీని బలవంతంగా రుద్దుతోందంటూ ముఖ్యమంత్రి కుమారస్వామి ఆరోపించడాన్ని తప్పుపట్టారు.

ప్రభుత్వ చీఫ్ విప్‌ల నియామకాల రద్దు

● విప్‌లవి కూడా.. ● మే 25 నుంచి వర్తింపు

ఈనాడు, అమరావతి: తెదేపా ప్రభుత్వ హయాంలో శాసనసభ, మండలిలో జరిగిన ప్రభుత్వ చీఫ్ విప్‌లు, విప్‌ల నియామకాలు రద్దయినట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎల్వీ సుబ్రహ్మణ్యం సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. మే 25 నుంచే ఇది వర్తిస్తుందని తెలిపారు. తెదేపా ప్రభుత్వ హయాంలో శాసనసభలో ప్రభుత్వ చీఫ్ విప్‌గా పల్లె రమునాథరెడ్డి, ప్రభుత్వ విప్‌లుగా చింతమనేని ప్రభాకర్, కూన రవికుమార్, బి.యామినిబాల, పీజీవీఆర్ నాయుడు, అత్తార్ చాంద్‌బాషా పనిచేశారు. శాసనమండలిలో ప్రభుత్వ చీఫ్ విప్‌గా పయ్యావుల కేశవ్, విప్‌లుగా దొక్కా మాణిక్యవరప్రసాద్, బుద్ధా వెంకన్న వ్యవహరించారు. వారి నియామకాలు రద్దయ్యాయని ఉత్తర్వుల్లో తెలిపారు.

మెప్మాలో అధికారాల బదలాయింపు

ఈనాడు, అమరావతి: పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా)లో అధికారాలు బదలాయిస్తూ సోమవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. ఇప్పటికే అమల్లో ఉన్న విధానం(పాలసీ)లో ఈ మేరకు సవరణలు చేశారు. జిల్లా, పుర పాలక సంస్థల పరిధిలో సేవలు అందిస్తున్న కమ్యూనిటీ ఆర్గనైజర్లు (సీవో), డేటా ఎంట్రీ ఆపరేటర్లు, అటెండర్లు, ఇతరత్రా సిబ్బందికి సంబంధించిన పదోన్నతులు, బదిలీలు, సస్పెన్షన్లపై ఇక నుంచి జిల్లా ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ యూనిట్ (డీపీఎంయూ) స్థాయిలో నిర్ణయం తీసుకోనున్నారు.

వివేకా హత్య కేసు నిందితుల రిమాండ్ పొడిగింపు

పులివెందుల, న్యూస్‌టుడే: మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో సాక్ష్యాలను తారుమారు చేశారన్న అభియోగంపై ముగ్గురు నిందితులను స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో సోమవారం హాజరుపరిచారు. నిందితులు వివేకా అనుచరుడు ఎర్రగంగిరెడ్డి, వ్యక్తిగత కార్యదర్శి కృష్ణారెడ్డి, వంట మనిషి లక్ష్మి తనయుడు ప్రకాష్‌లను ఏప్రిల్ 22న ప్రొద్దుటూరు న్యాయస్థానంలో హాజరుపరచగా.. మే 6 వరకు రిమాండ్ విధించారు. ఆ వ్యవధి ముగియడంతో మళ్లీ మే 20 వరకు, తర్వాత మరోసారి జూన్ 3వ తేదీ వరకు రిమాండ్ పొడిగించారు. తాజాగా జూన్ 17 వరకు రిమాండ్ పొడిగిస్తూ న్యాయమూర్తి ఆదేశాలిచ్చారు. నిందితులను పులివెందులలోని సబ్‌జైలుకు తరలించారు.

ఉద్యోగ అవకాశాలు

JOB OPENINGS VIJAYAWADA & VIZAG

Looking for an efficient workforce for our showrooms

FLOOR MANAGER 6 yrs+
SALES EXECUTIVE 2 yrs+
CRO / RECEPTIONIST 0 -2 yrs

SALES MARKETING EXECUTIVE (With valid license & Two wheeler)

Jewellery experience preferred ! Freshers can also apply. Age limit: Below 35 yrs

Date : 07-06-2019 | Time : 10:00 AM - 5:00 PM

Please carry a copy of your updated resume, academics certificates, experience letter & a passport size photo

Venue: NAC Jewellers, M G Road, Vijayawada, Andhra Pradesh- 520 010.

NAC JEWELLERS 96660 66286
Email: career@nacjewellers.com

ఉద్యోగ అవకాశములు

విశాఖపట్నం మరియు హైదరాబాద్‌కు సమీపంలో ఉన్న మా బల్క్‌డ్రగ్ పరిశ్రమ ప్రొడక్షన్ విభాగంలో పనిచేయుటకు ఈక్రింది అర్హతలు మరియు శారీరక దారుఢ్యం కలిగి ఉన్న అభ్యర్థులు కావలెను.

Posts	Qualification	Age	Salary
Trainee Helpers, Drivers & Plumbers	S.S.C Pass of Fail ITI Fitter & Elect. (Pass)	19-28 Yrs	Rs.11000

గమనిక: ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాతో ఒరిజినల్ సర్టిఫికెట్స్ మరియు హెవీ డ్రైవింగ్ లైసెన్స్ జీరాక్స్ కాపీలను తీసుకొని ఈక్రింది ప్రదేశాలలో జరుగు ఇంటర్వ్యూకు హాజరుకాగలరు. ఎంపిక కాబడిన అభ్యర్థులు పగలు లేదా రాత్రి షిఫ్టులలో పనిచేయవలసి ఉంటుంది.

10-06-2019	శ్రీలక్ష్మీ శ్రీనివాస లాడ్జి బస్టాండ్ దగ్గర జగ్గయ్యపేట	కృష్ణా జిల్లా
11-06-2019	అతిథి ఇన్, బస్టాండ్ ఎదురుగా గుడివాడ	
12-06-2019	R.K. ప్యారడైజ్ హోటల్, బస్టాండ్ ఎదురుగా, మచిలీపట్నం	
13-06-2019	హోటల్ ఐలాపురం, గాంధీనగర్, విజయవాడ	
14-06-2019	గౌతమ్ గ్రాండ్ హోటల్, రైల్వే స్టేషన్ దగ్గర, తెనాలి	గుంటూరు జిల్లా
15-06-2019	కోమల రెసిడెన్సి, SSN కాలేజి ఎదురుగా, నరసరావుపేట	
16-06-2019	హోటల్ సింధూరి, బ్రాడిపేట, గుంటూరు	
17-06-2019	సప్తగిరి లాడ్జి, కాలేజి రోడ్, మార్కాపురం	ప్రకాశం జిల్లా
18-06-2019	నారాయణ ప్యాలెస్, బస్టాండ్ దగ్గర, ఒంగోలు	
19-06-2019	సాయికృష్ణ రెసిడెన్సీ, రైల్వేస్టేషన్ ఎదురుగా, చీరాల	

Interview Time: 9 am - 4 pm

సదుపాయములు: 1. బ్యాచిలర్స్‌కు ఉచిత వసతి. 2. ఉచిత యూనిఫాం. 3. ప్రావిడెంట్ ఫండ్ 4. ESI 5. వార్షిక బోనస్ 6. భోజన ఖర్చులో రాయితీ.

Contact: 93469 98345

పిడుగుపాటుకు కర్ణాటకలో ఐదుగురి బలి

కలబురగి (కర్ణాటక), న్యూస్‌టుడే: కర్ణాటక రాష్ట్రం కలబురగి జిల్లాలో వేర్వేరు ప్రాంతాల్లో సోమవారం సాయంత్రం పిడుగు పడి ఐదుగురు దుర్మరణం పాలయ్యారు. చిత్తాపూరు తాలూకా ముడబోల్ తాండాలో గాము (32), సురేష్ (30), యువరాజ్ (24) అనే వ్యక్తులు పొలంలో ఉండగా పిడుగు పడడంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సితార (35) అనే మహిళ గాయాలతో బయటపడింది. దీనిపై ముడబోల్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. కలబురగి ఎంపీ ఉమేష్ జాదవ్ ఘటనాస్థలికి వెళ్లి మృతదేహాలను పరిశీలించారు. మృతుల కుటుంబాలను పరామర్శించారు. అళంద పట్టణంలో పిడుగుపాటుకు మరో ఇద్దరు బలయ్యారు. వీరి వివరాలు తెలియరాలేదు.

ఘటనాస్థలిలో మృతదేహాలను పరిశీలిస్తున్న కలబురగి ఎంపీ ఉమేష్ జాదవ్

లండన్ మేయర్‌పై ట్రంప్ మండిపాటు

● గరంగరంగా బ్రిటన్ పర్యటన షురూ

లండన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బ్రిటన్ పర్యటన మాటల తూటాలతో ప్రారంభమైంది. తనపై విమర్శలు గుప్పించిన లండన్ మేయర్ సాదిక్ ఖాన్‌ను నీచుడిగా, కనికరంలేని పరాజితుడిగా ట్రంప్ పేర్కొన్నారు. మేయర్ బాధ్యతల నిర్వహణలో ఖాన్ ఘోరంగా విఫలమయ్యారని ఆరోపించారు. తనపై కాకుండా లండన్‌లో హింసను నివారించడంపై దృష్టిపెట్టాలని ఆయనకు హితవు పలికారు. బ్రిటన్‌లో కాలుపెట్టడానికి కొద్ది నిమిషాల ముందే ట్విటర్‌లో ట్రంప్ సోమవారం ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికా అధ్యక్షుడి విమర్శలపై ఖాన్ అధికార ప్రతినిధి స్పందించారు. ట్రంప్ దేశాధ్యక్షుడి స్థాయిలో మాట్లాడలేదన్నారు. ట్రంప్‌ను నియంతగా పేర్కొంటూ సాదిక్ ఖాన్ ఇటీవల మండిపడ్డ సంగతి గమనార్హం. మరోవైపు, శ్వేతసౌధంలో ఆర్థిక సలహాదారుల మండలి వైర్మన్‌గా విధులు నిర్వర్తిస్తున్న ప్రముఖ ఆర్థిక నిపుణుడు కెవిన్ హాసెట్ త్వరలో పదవి నుంచి తప్పుకోబోతున్నట్లు ట్రంప్ వెల్లడించారు.

ఆలయానికి వెళ్తుంటే అత్యాచారం

అయిదుగురిపై కేసు.. నలుగురి అరెస్టు

జైపుర్: వివాహిత(30)పై అయిదుగురు వ్యక్తులు సామూహిక అత్యాచారం చేసి, ఆ వీడియోలను సామాజిక మాధ్యమాలలో పెట్టడంతో పోలీసులు వారిని అరెస్టు చేశారు. ఈ ఘోరం రాజస్థాన్‌లోని పాలి జిల్లాలో చోటుచేసుకుంది. మే 26న స్నేహితురాలితో కలిసి ఆలయానికి వెళ్తుండగా నిందితులు ఆటకాయించి తనపై అత్యాచారం చేశారని బాధితురాలు పోలీసులకు ఫిర్యాదుచేశారు. వెంటనే దర్యాప్తు చేసిన పోలీసులు.. జితేంద్ర భట్ (20), గోవింద్ భట్ (20), దినేశ్ భట్ (24), మహేంద్ర భట్ (22)లను అరెస్టుచేశారు. మరో నిందితుడు సంజయ్ భట్ పరారీలో ఉన్నాడు. మొత్తం అయిదుగురిపై సామూహిక అత్యాచారం, అక్రమ నిర్బంధం తదితర నేరాల కింద కేసులు నమోదు చేసినట్లు పారిశ్రామిక ప్రాంత పోలీసు స్టేషన్ ఇన్‌ఛార్జి కిశోర్ సింగ్ బాటి తెలిపారు.

వాతావరణ మార్పులతో సవాళ్లు

● పరిష్కారానికి శాస్త్రవేత్తలు పరిశోధనలు పెంచాలి

● ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు వెల్లడి

ఈనాడు, తిరుపతి: వాతావరణంలో వస్తున్న మార్పులు ప్రపంచానికి పెను సవాలుగా మారాయని, భూతాపాన్ని తగ్గించేందుకు ఉన్న మార్గాలను శాస్త్రవేత్తలు అన్వేషించాలని ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు. చిత్తూరు జిల్లా పాకాల మండలంలోని గాదంకి వద్ద ఉన్న జాతీయ వాతావరణ పరిశోధన ప్రయోగశాలలో (ఎన్‌ఏఆర్‌ఎల్) సోమవారం శాస్త్రవేత్తలు, యువ పరిశోధకులను ఉద్దేశించి వెంకయ్యనాయుడు ప్రసంగించారు. ప్రస్తుతం తాను విజ్ఞాన యాత్ర చేస్తున్నానని, ఇందులో భాగంగా యువకులు, శాస్త్రవేత్తలు, రైతులు, వివిధ రంగాలకు చెందిన నిపుణులను కలుస్తూ. . వారి నుంచి విజ్ఞానాన్ని ఆర్జిస్తున్నానని అన్నారు. 'వాతావరణ మార్పులు వల్ల మనుషులే కాదు, మొక్కలు, జంతువులపైనా తీవ్ర ప్రభావం పడుతోంది. నీటి కొరత, నదులు ఎండిపోవడం, కాలుష్యం పెరగడం, క్షామం వంటి ప్రతికూల పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయి. వ్యవసాయ రంగం ఒడిదొడుకులను ఎదుర్కొంటోంది. ఇది దేశ ఆర్థిక వ్యవస్థపైనా ప్రభావం చూపుతోంది. ఈ సమస్యలకు మూలాలు వెతికి.. పరిష్కార మార్గాలను శాస్త్రవేత్తలు అన్వేషించాలి' అని వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు. వాతావరణ సమాచారాన్ని అందించడంలో మరింత కచ్చితత్వం రావాలని సూచించారు.

చిత్తూరు జిల్లా గాదంకి సమీపంలోని ఎన్‌ఏఆర్‌ఎల్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు. వేదికపై ఎన్‌ఏఆర్‌ఎల్ సంచాలకులు ఎ.కె.పాత్రా, ఇన్‌ఛార్జి సంచాలకులు టి.వి.సి.శర్మ

వాతావరణ మార్పుల అధ్యయనానికి ఏర్పాటైన వక్కరాజ్యసమితి ప్రేమ్ వర్క్ కన్వెన్షన్‌లో భారత్ చురుకైన పాత్ర పోషిస్తోందన్నారు. ప్రస్తుతం ఇస్రో స్వదేశీ రాకెట్ల ప్రయోగాలకు ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు పొందిందని, ఇస్రో ప్రయోగశాలైన ఎన్‌ఏఆర్‌ఎల్‌లో వాతావరణ అధ్యయన విధానం బాగుందని కితాబిచ్చారు.

అన్ని భాషలూ నేర్చుకోవాలి: జాతీయ విద్యావిధానం మార్పులపై ఉపరాష్ట్రపతి స్పందిస్తూ.. "ఒక భాష నేర్చుకోవాలంటూ.. వద్దంటూ అనేక చర్చలు సాగుతున్నాయి. ఎన్ని భాషలు ఉంటే అన్నీ నేర్చుకోవాలి. అందులో తప్పేమీ లేదు. హిందీని బలవంతంగా రుద్దడం ఎంత తప్పో.. గుడ్డిగా వ్యతిరేకించడమూ అంతే తప్పు. ఏ భాష నేర్చుకోవాలి అనేది ప్రజలకు వదిలేయాలి. యోగా సైతం మన శరీరానికి అవసరం. మోదీ కోసమో.. ఇంకెవరి కోసమో కాదు' అంటూ వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో ఎన్‌ఏఆర్‌ఎల్ సంచాలకులు ఎ.కె.పాత్రా, ఇన్‌ఛార్జి సంచాలకులు టి.వి.సి.శర్మ తదితరులు పాల్గొన్నారు.

నేడు శ్రీవారి దర్శనం: ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు మంగళవారం ఉదయం వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకుని రాత్రి తిరుమలలోనే బస చేయనున్నారు. బుధవారం ఉదయం రేణిగుంట నుంచి బయల్దేరి హైదరాబాద్ వెళ్లనున్నారు.

జులై 7న సిపెట్ జేఈఈ

● దరఖాస్తు గడువు ఈ నెల 30

● డిప్లొమా, పీజీ డిప్లొమాలో కోర్సులు

అనోనగర్ (విజయవాడ), న్యూస్‌టుడే: సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాస్టిక్స్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (సిపెట్)లో డిప్లొమా, పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు జులై 7న దేశవ్యాప్తంగా సిపెట్ జేఈఈ ఆన్‌లైన్ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు విజయవాడ సిపెట్ సంచాలకులు, అదిపతి వి.కిరణ్‌కుమార్ తెలిపారు. విద్యార్థులు ఈ నెల 30లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. సిపెట్ వెబ్‌సైట్‌లో మోడల్ పేపర్లు, ఆన్‌లైన్ మాక్‌టెస్టులు ఉంటాయని, విద్యార్థులు సాధన చేసుకోవచ్చని వివరించారు. విజయవాడ శివారు కానూరు అటోనగర్‌లోని సిపెట్ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో ఈ వివరాలు వెల్లడించారు.

విజయవాడ సిపెట్‌లో కోర్సులు.. సీట్లు

- పదో తరగతి విద్యార్హతతో మూడేళ్ల డిప్లొమా ఇన్ ప్లాస్టిక్స్ మౌల్డ్ టెక్నాలజీ (డీపీఎంటీ).. సీట్లు 120
- డిప్లొమా ఇన్ ప్లాస్టిక్ టెక్నాలజీ (డీపీటీ).. సీట్లు 120
- కెమిస్ట్రీ ఒక సబ్జెక్టుగా బీఎస్సీ పూర్తి చేసిన వారికి పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ ప్లాస్టిక్స్ ప్రాసెసింగ్ అండ్ టెస్టింగ్ (పీజీడీ-పీపీటీ) కోర్సు.. సీట్లు 60
- రాష్ట్రంలోని సీట్లలో 70 శాతం లోకల్, 30 శాతం నాన్ లోకల్

పరీక్ష కేంద్రాలు: విశాఖపట్నం, రాజమహేంద్రవరం, విజయవాడ, ఒంగోలు, అనంతపురం, తిరుపతి

పరీక్ష రుసుము: ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.300, ఇతర అభ్యర్థులు రూ.750 నెట్ బ్యాంకింగ్ ద్వారా పరీక్ష ఫీజు చెల్లించాలి.

ఆగస్టు 1 నుంచి తరగతులు

పరీక్ష ముగిసిన వారం రోజుల్లో ఫలితాలు వెల్లడిస్తామని, ఆగస్టు 1 నుంచి తరగతులు ప్రారంభమవుతాయని కిరణ్‌కుమార్ తెలిపారు. అర్హులైన విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ సదుపాయం ఉందన్నారు. గతేడాది 110 మంది విద్యార్థులు ఈ కోర్సుల్లో ఉత్తీర్ణత సాధించారని, 90 శాతం మందికి ఉద్యోగాలు వచ్చాయని, 10 శాతం మంది ఉన్నత విద్యకు వెళ్లారని వెల్లడించారు. పదో తరగతి, ఐటీఐ పాస్/పెయిల్ అయిన అభ్యర్థులకు షార్ట్ టర్మ్ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్లాస్టిక్ అనుబంధ పరిశ్రమల్లో 50 వేల ఉద్యోగాలు ఉన్నాయని, ఈ రంగంలో 20 శాతం వృద్ధి ఉందని వివరించారు.

తాత్కాలిక అన్న క్యాంటీన్ల మూసివేత

● రూ.45 కోట్లకు చేరిన బకాయిలు

● ఆహార సరఫరా నిలిపివేస్తున్న నిర్వాహకులు

ఈనాడు, అమరావతి: సార్వత్రిక ఎన్నికల ముందు రాష్ట్రంలోని వివిధ మండల కేంద్రాల్లో ప్రారంభించిన తాత్కాలిక అన్న క్యాంటీన్ల మూతపడుతున్నాయి. నిర్వహణ సంస్థకు రూ.45 కోట్ల వరకు బకాయిలు పేరుకుపోవడంతో వీటికి ఆహార సరఫరాను నిలిపివేస్తున్నారు. పేదలకు రూ.5కే ఆహారాన్ని అందించేందుకు అన్న క్యాంటీన్ పేరుతో 204 కేంద్రాలు ఏర్పాటు చేయాలని గత ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించుకుంది. ఇందులో 184 క్యాంటీన్లను పట్టణ ప్రాంతాల్లో ప్రారంభించారు. మిగతా వాటి పనులు వివిధ దశల్లో ఉన్నాయి. ఎమ్మెల్యేల నుంచి పెద్దఎత్తున వినతులు రావడంతో ఎన్నికల ముందు 50 చోట్ల మండల కేంద్రాల్లో క్యాంటీన్లను ప్రభుత్వం ప్రారంభించింది. భవనాలు అందుబాటులో లేక తాత్కాలిక షెడ్లలో వీటిని ఏర్పాటు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా క్యాంటీన్లకు ఆహారం సరఫరా చేస్తున్న అక్షయపాత్రకు ప్రభుత్వం నుంచి రూ. కోట్లలో బకాయిలు రావాల్సి ఉంది. బిల్లులు చెల్లించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని నిర్వాహకులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అయినా ఫలితం లేకపోవడంతో తాత్కాలిక క్యాంటీన్లకు ఆహార సరఫరాను నిలిపివేస్తున్నారు. దీంతో అవి ఒక్కొక్కటిగా మూతపడుతున్నాయి. శాశ్వత భవనాల్లో నిర్వహిస్తున్న క్యాంటీన్లకు మాత్రం ఎలాంటి ఇబ్బందీ లేదని అధికార వర్గాలు తెలిపాయి.

నవ్యాంధ్రలో భాజపాకు ఆదరణ

పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ

గుంటూరు సిటీ, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్‌లో భాజపాకు ఆదరణ పెరుగుతుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ ఆశాభావం వ్యక్తం చేశారు. గుంటూరు లాలీపురం రోడ్డులోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో సోమవారం తెదేపా, జనసేనలకు చెందిన పలువురు కార్యకర్తలకు పార్టీ కండువా కప్పి తమ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గతంలో ఏపీలో తెదేపాతో పొత్తు పెట్టుకున్నందునే రాష్ట్ర ప్రజలు తమను తిరస్కరించారన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం సూతన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు తమ పూర్తి మద్దతు ఉంటుందని లక్ష్మీనారాయణ వెల్లడించారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా భాజపాను బలోపేతం చేస్తూ.. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజల విశ్వసనీయతను కూడగట్టి అధికారం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం ఏపీ ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గుడిసె దేవానంద్, ఎస్సీ, ఎస్టీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు వేముల మోజెస్ శ్యాంప్రకాష్, రాజుపాలెం, గురజాల, మాచర్ల మండలాలకు చెందిన తెదేపా, జనసేన కార్యకర్తలకు పార్టీ కండువా కప్పి భాజపాలోకి ఆహ్వానించారు.

జులై 7న మాదిగల ఆత్మగౌరవ జాతర

● మంద కృష్ణమాదిగ వెల్లడి

గాంధీనగర్ (విజయవాడ) న్యూస్‌టుడే: మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎమ్మార్పీఎస్) ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా జులై 7న ప్రకాశం జిల్లా ఈదుమూడిలో మాదిగల ఆత్మగౌరవ జాతరను నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ తెలిపారు. సోమవారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ. ఎస్సీ వర్గీకరణ విషయంలో దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి బాటలో ఆయన తనయుడు సీఎం జగన్ కూడా నడవాలని ఆకాంక్షించారు. గిరిజనులకు కూడా ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మాదిగల ఆత్మగౌరవ జాతర కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ ఈ నెల 5 నుంచి జులై 5వ తేదీ వరకు రెండు తెలుగు రాష్ట్రాల్లోని గ్రామాల్లో పాదయాత్రలు నిర్వహించనున్నట్లు చెప్పారు. జాతరకు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి జి.కిషన్‌రెడ్డితో పాటు అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు హాజరవుతారని తెలిపారు.

A for Appointments
ప్రత్యేక ధరలే 'ఈనాడు'లో ఉద్యోగ ప్రకటనలు
ఈనాడు
పటమట

ఛాంపియన్

"బ్యాటింగ్‌లో ఎంత సాధించినా, ఎన్ని ప్రశంసలందుకున్నా.. కెప్టెన్‌గా నాకంత మంచి పేరు లేదని తెలుసు. ఎంతసేపూ మా పెద్దన్న ధోనీతో పోల్చి చూస్తారు. ఐపీఎల్ పుణ్యమా అని నాయకత్వ సామర్థ్యంపై సందేహాలు ఇంకా పెరిగాయి. కాబట్టి ప్రపంచ కప్‌లో కెప్టెన్‌గా నేనేంటో చూపించాలి. టోర్నీలో ధోని సాయం తీసుకున్నప్పటికీ.. నాయకుడిగా నిరూపించుకుంటా. పోయిన ప్రపంచకప్‌లో బ్యాట్స్‌మన్‌గా అంచనాల్ని నిలబెట్టుకోలేకపోయా. ఈసారి బ్యాట్స్‌మన్‌గా, కెప్టెన్‌గా నా స్థాయి ఏంటో అందరికీ తెలిసేలా చేస్తా"

– కోహ్లి

"నా ఆట ఒకప్పటి స్థాయిలో లేకపోయినా తక్కువగా ఏమీ ఆడట్లేదే. నా బ్యాటింగ్‌పై సందేహాలు రేకెత్తితే సమాధానం చెబుతూనే ఉన్నా! నాలుగేళ్ల ముందే టెస్టుల నుంచి తప్పుకున్నా. వన్డేల్లో కొనసాగుతున్నానంటే అది జట్టు కోసమే. బ్యాట్స్‌మన్‌గా, కీపర్‌గానే కాక అనుభవజ్ఞుడిగా జట్టుకు నా అవసరమేంటో తెలుసు కాబట్టే ఇంకా ఆడుతున్నా. ఇప్పటికే కెప్టెన్‌గా ఓ కప్పు సాధించిపెట్టా. ఇప్పుడు ఇంకో కప్పు విజయంలో భాగస్వామినైతే అంత కంటే ఏం కావాలి?"

– ధోని

మా మనసు మీకు తెలుసా!

మరొక్క రోజులో ప్రపంచకప్ పోరాటాన్ని మొదలుపెట్టబోతోంది టీమ్‌ఇండియా. జట్టులో ఇప్పటికే ప్రపంచకప్ ఆడిన ఆటగాళ్లున్నారు. కొత్త ముఖాలూ ఉన్నాయి. అందరికీ ఈ మెగా టోర్నీ ప్రతిష్ఠాత్మకమే. మరి ఈ టోర్నీలో తాము పోషించాల్సిన పాత్రపై ఆ ఆటగాళ్లు ఏమనుకుంటూ ఉంటారు? ఈ టోర్నీలో వాళ్ల లక్ష్యాలేంటి? ప్రపంచకప్‌లోకి అడుగు పెట్టబోతూ వాళ్ల మనోగతం ఏంటి? ఆ ముచ్చట్లు వాళ్లే పంచుకుంటే ఎలా ఉంటుందో చూద్దామా!

"ఎన్నో మెరుపు ఇన్నింగ్స్‌లు ఆడా. అయినా నన్ను 'ఫ్లాట్ పిచ్ పులి' అని ఎద్దేవా చేస్తుంటారు. ఫాస్ట్ పిచ్‌లపై కొంత ఇబ్బంది పడతా గానీ అన్ని సార్లు కాదు. ఇంగ్లాండ్ గడ్డపై ఛాంపియన్స్ ట్రోఫీలో నా మెరుపులు గుర్తున్నాయా? ఆ స్ఫూర్తితోనే ఈసారి చెలరేగిపోదామనుకుంటున్నా. ఒకసారి లయ అందుకుంటే నన్నాపడం కష్టమని అందరికీ తెలుసు"

– రోహిత్

"గత ప్రపంచకప్‌కు ముందు అందరూ నన్ను విమర్శించారు. కానీ ఆ టోర్నీలో ఎలా చెలరేగానో గుర్తుండే ఉంటుంది. వన్డేల్లో నా సత్తా ఏంటో ప్రపంచానికి తెలియజేసిన గడ్డ ఇంగ్లాండే. ఇక్కడే ఛాంపియన్స్ ట్రోఫీలో చెలరేగి ఆడా. కాబట్టి నన్ను తక్కువ అంచనా వేయొద్దు"

–ధవన్

"అందరూ బుమ్రా అంటున్నారు. ఓసారి గత ఏడాది కాలంలో నా రికార్డు చూసుకోండి. అన్ని దేశాల్లోనూ ఆదరగొట్టాను. పోయినేడాది నా భార్యతో గొడవ వల్ల తీవ్ర మానసిక వేదన అనుభవించా. కష్టపడ్డాను. మళ్లీ నిలబడ్డాను. ప్రపంచకప్‌లో నాదైన ముద్ర వేస్తా"

– షమి

"ఒత్తిడిలో ఆడటం, మ్యాచ్‌లు ముగించడం నాకిష్టమైన పనే. కానీ నా ఫిట్‌నెస్సే నాకు పెద్ద సవాల్. మొన్న ఐపీఎల్‌లో అనవసరంగా కింద పడి ఋణం దెబ్బ తీసుకున్నా. ప్రస్తుతం పూర్తిగా కోలుకున్నా. ఎప్పుడెప్పుడు బరిలో దిగదామా అని ఎదురుచూస్తున్నా. ఫిట్‌గా ఉంటే ప్రత్యర్థి జట్టుకు నేనేంటో చూపిస్తా"

–కేదార్ జాదవ్

అస్థిర పాకిస్థాన్‌ను అంచనా వేయడం దుస్సాహస మేనని మరోసారి రుజువైంది. ఎంతలో ఎంత మార్పు? వెస్టిండీస్‌పై చెత్త బ్యాటింగ్‌తో 105కే కుప్పకూలి ఘోరంగా ప్రపంచకప్‌ని ఆరంభించి, విమర్శలతో ఉక్కిరిబిక్కిరి అయిన పాక్.. సోమవారం ఊహించని ప్రదర్శనతో అందరినీ ఆశ్చర్యంలో ముంచెత్తింది. బ్యాటుతో పరుగుల వరద పారించి, బంతితో రాణించి టోర్నీ ఫేవరెట్‌కే షాకిచ్చింది. ఇద్దరు బ్యాట్స్‌మన్ శతకాలు చేసినా.. ప్రపంచ నంబర్‌వన్ ఇంగ్లాండ్ ఊహించని విధంగా పరాజయంపాలైంది.

"ఆస్ట్రేలియా వాళ్లు కూడా నేనే ప్రపంచ అత్యుత్తమ ఫాస్ట్ బౌలర్ అంటుంటే వినడానికి బాగుంది. నేనేమీ ఈ ప్రశంసలకు పొంగిపోను. ఒకసారి విఫలమైతే పొగిడిన నోళ్లే తిడతాయి. నేనాడేది ప్రశంసల కోసం కాదు. ఇప్పటిదాకా ఎంత సాధించినా ప్రపంచకప్‌లో సత్తా చాటి జట్టును గెలిపిస్తే ఆ కిక్కే వేరు"

– బుమ్రా

"కలిసొచ్చిన రోజు బంతితో మాయ చేయగలను. బ్యాటుతోనూ మెరుపులు మెరిపించగలను. ఏడాది పాటు వన్డే జట్టులోకి తీసుకోకపోయేసరికి ప్రపంచకప్‌లో ఆడననే అనుకున్నా. ఊహించని విధంగా అవకాశం దక్కింది. ఈ అవకాశాన్ని వదులుకోను. తుది జట్టులో ఎంపిక చేస్తే నా తడాఖా చూపిస్తా"

– జడేజా

ఫేవరెట్‌కు పంచ్

ఇంగ్లాండ్‌కు షాకిచ్చిన పాకిస్థాన్

- మెరిసిన హఫీజ్, ఆమిర్, వాహబ్
- రూట్, బట్లర్ శతకాలు వృథా

నాటింగ్‌హమ్

ఘోరపరాజయంతో టోర్నీని ఆరంభించిన పాకిస్థాన్ అద్భుతంగా పుంజుకుంది. సోమవారం జరిగిన మ్యాచ్‌లో 14 పరుగుల తేడాతో ఆతిథ్య ఇంగ్లాండ్‌ను ఓడించింది. హఫీజ్ (84; 62 బంతుల్లో 8×4, 2×6), బాబర్ ఆజామ్ (63; 66 బంతుల్లో 4×4, 1×6), సర్ఫరాజ్ (55; 44 బంతుల్లో 5×4) మెరవడంతో మొదట పాకిస్థాన్ 8 వికెట్లకు 348 పరుగులు చేసింది. చేదనలో రూట్ (107; 104 బంతుల్లో 10×4, 1×6), బట్లర్ (103; 76 బంతుల్లో 9×4, 2×6) సెంచరీలు కొట్టినా.. ఇంగ్లాండ్ 9 వికెట్లకు 334 పరుగులే చేయగలిగింది. బంతితోనూ రాణించిన హఫీజ్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' లభించింది.

రూట్, బట్లర్ నిలిచినా..: చేదనలో షాదాబ్ ఖాన్ మూడో ఓవర్లోనే జేసన్ రాయ్ (8)ను వికెట్ ముందు దొరకబుచ్చుకుని పాకిస్థాన్‌కు శుభారంభాన్నిచ్చాడు. బెయిర్‌స్టో (32), రూట్ నిలబడడంతో ఇంగ్లాండ్ 8.5 ఓవర్లలో 60/1తో నిలిచింది. కానీ బౌలర్లు విజృంభించడంతో పాక్ చకచకా మూడు వికెట్లు పడగొట్టి మ్యాచ్‌పై పట్టుబిగించింది. బెయిర్‌స్టోను వాహబ్ రియాజ్, మోర్గాన్ (9)ను హఫీజ్, స్టోక్స్ (13)ను మాలిక్ ఔట్ చేయడంతో ఇంగ్లాండ్ 118/4తో కష్టాల్లో చిక్కుకుంది. ఆ దశలో రూట్, బట్లర్ చక్కని బ్యాటింగ్‌తో గోడ కట్టేశారు. సింగిల్స్, డబుల్స్ తీసుకుంటూ.. వీలైనప్పుడు బౌండరీలు కొడుతూ ఇంగ్లాండ్‌ను పోటీలోకి తెచ్చారు. 38 ఓవర్లలో ఇంగ్లాండ్ స్కోరు 246/4. సాధించాల్సిన రన్‌రేట్ కాస్త ఎక్కువే ఉన్నా.. అప్పటికి నిలదొక్కుకున్న బ్యాట్స్‌మెన్ క్రీజులో ఉండడంతో ఇంగ్లాండే గెలుపు రేసులో నిలిచింది. కానీ పాకిస్థాన్ మళ్లీ పుంజుకుంది. చక్కని బౌలింగ్‌తో కీలక సమయంలో, కీలక వికెట్లు పడగొట్టి మ్యాచ్‌ను తనవైపు తిప్పుకుంది. కట్టుదిట్టమైన బౌలింగ్‌తో సాధించాల్సిన రన్‌రేట్‌తో పాటు బ్యాట్స్‌మెన్‌పై ఒత్తిడిని పెంచుతూ పోయి ప్రపంచకప్‌లో తొలి విజయాన్ని అందుకుంది. వాహబ్ 3 వికెట్లు పడగొట్టగా.. షాదాబ్, ఆమిర్ చెరో రెండు వికెట్లు తీసుకున్నారు.

అదే మలుపు?: 248/4. 38.4 ఓవర్లలో ఇంగ్లాండ్ స్కోరిది. 9 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద రూట్ క్యాచ్ వదిలేసినందుకు పాకిస్థాన్ చింతిస్తున్న సమయమది. రూట్ అప్పటికే శతక్కొట్టేశాడు. జోరుమీదున్న బట్లర్ కూడా శతకం దిశగా సాగుతున్నాడు. మ్యాచ్‌పై ఇంగ్లాండ్ పట్టుబిగించింది. పరిస్థితి పాకిస్థాన్ చేజారుతున్నట్టనిపించింది. కానీ పాక్ పోరాడింది. రూటును ఔట్ చేయడం ద్వారా పాక్ ఆశలకు షాదాబ్ ఖాన్ ఊపిరిలూదాడు. మ్యాచ్‌లో అదే కీలక మలుపు. అయితే రూట్ నిష్క్రమించినా.. బట్లర్ ఉండడంతో మ్యాచ్ రసవత్తరంగానే సాగింది. ఆమిర్ వేసిన ఇన్నింగ్స్ 45వ ఓవర్లో ఫోర్‌తో బట్లర్ శతకం పూర్తి చేసుకున్నాడు. తర్వాతి బంతికే ఆమిర్ అతణ్ని ఔట్ చేయడంతో పాకిస్థాన్‌కు గెలుపుపై ఢీమా పెరిగింది. చివరి నాలుగు ఓవర్లలో ఇంగ్లాండ్ 53 పరుగులు చేయాల్సివున్నా.. పాక్‌కు ప్రమాదం పూర్తిగా తొలగిపోలేదు. ఎందుకంటే వోక్స్, మొయిన్ అలీ క్రీజులోనే ఉన్నారు. ఆమిర్ ఓవర్లో 15 పరుగులు రావడంతో చివరి మూడు ఓవర్లలో 38 పరుగులు చేయాల్సిన పరిస్థితి. వాహబ్ బౌలింగ్‌లో ఓ సిక్స్ బాదిన వోక్స్.. ఇంగ్లాండ్ ఆశలను కొనసాగించాడు. కానీ అద్భుతంగా బౌలింగ్ చేసిన వాహబ్.. వరుస బంతుల్లో అలీ, వోక్స్‌లను ఔట్ చేసి పాక్ విజయాన్ని దాదాపు ఖరారు చేశాడు. చివరి రెండు ఓవర్లలో ఇంగ్లాండ్ 29 పరుగులు చేయాల్సివుండగా.. 49వ ఓవర్లో ఆమిర్ 4 పరుగులే ఇచ్చి ఆర్చర్‌ను ఔట్ చేయడంతో పాక్ విజయం లాంఛనమే అయింది.

హఫీజ్ ధనాధన్: టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన పాకిస్థాన్‌కు ఓపెనర్లు ఇమామ్‌ల్ హక్ (44), ఫకర్ జమాన్ (36) మంచి ఆరంభాన్నిచ్చారు. తొలి వికెట్‌కు 14 ఓవర్లలో 84 పరుగులు జోడించారు. ఎట్టకేలకు జమాన్‌ను ఔట్ చేయడం ద్వారా ఈ భాగస్వామ్యాన్ని మొయిన్ అలీ విడదీశాడు. ఇన్నింగ్స్ 21వ ఓవర్లో మరో ఓపెనర్ ఇమామ్‌ల్ హక్‌నూ అలీ వెనక్కి పంపాడు. అప్పటికి స్కోరు 111. కానీ పాక్.. ఇంగ్లాండ్‌కు ఏమాత్రం ఒత్తిడి పెంచే అవకాశం ఇవ్వలేదు. ముఖ్యంగా హఫీజ్ అదరగొట్టాడు. చక్కని షాట్లతో అలరించిన అతడు.. బాబర్ ఆజామ్‌తో మూడో వికెట్‌కు 88, కెప్టెన్ సర్ఫరాజ్ అహ్మద్‌తో నాలుగో వికెట్‌కు 80 పరుగులు జోడించి నిష్క్రమించాడు. ఆ తర్వాత ఆసిఫ్ అలీ (14)తో కలిసి సర్ఫరాజ్.. జట్టు స్కోరును 300 దాటించాడు.

రియాజ్ 3/82

ఆమిర్ 2/67

ఆఖర్లో వచ్చిన వాళ్లే..

బలమైన ఇంగ్లాండ్‌పై పాకిస్థాన్ విజయంలో సేనల్లు వాహబ్ రియాజ్ (3/82), మహ్మద్ ఆమిర్ (2/67)లదే ముఖ్యపాత్ర. కీలక సమయాల్లో వికెట్లు తీసి ప్రపంచకప్‌లో పాక్‌కు తొలి విజయాన్ని అందించిన ఈ పేస్ ద్వయం.. నిజానికి ముందుగా ప్రకటించిన పాక్ ప్రపంచకప్ జట్టులోనే లేదు. గాయం కారణంగా వాహబ్ రియాజ్.. హామీలో లేక ఆమిర్‌ను పాక్ బోర్డు పక్కనపెట్టేసింది. చివరి నిమిషంలో రియాజ్, ఆమిర్‌లను జట్టులోకి చేర్చింది. వెస్టిండీస్‌తో తొలి మ్యాచ్‌లో పాక్ ఓడినా.. మూడు వికెట్లు తీసిన ఆమిర్ పునరాగమనాన్ని ఘనంగా చాటాడు. విండీస్‌తో మ్యాచ్‌లో ఫర్వాలేదనిపించిన వాహబ్.. ఇంగ్లాండ్‌పై అవసరమైన సమయంలో తన వైవిధ్యమైన బంతులతో వికెట్లు అందించి పాక్‌ను విజయపథంలో నడిపించాడు.

పాకిస్థాన్ ఇన్నింగ్స్: ఇమామ్‌ల్ హక్ (సి) వోక్స్ (బి) మొయిన్ అలీ 44; ఫకర్ జమాన్ (స్టంప్) బట్లర్ (బి) మొయిన్ అలీ 36; బాబర్ ఆజామ్ (సి) వోక్స్ (బి) మొయిన్ అలీ 63; హఫీజ్ (సి) వోక్స్ (బి) వుడ్ 84; సర్ఫరాజ్ అహ్మద్ (సి) అండ్ (బి) వోక్స్ 55; ఆసిఫ్ అలీ (సి) బెయిర్‌స్టో (బి) వుడ్ 14; సోయబ్ మాలిక్ (సి) మోర్గాన్ (బి) వోక్స్ 8; వాహబ్ రియాజ్ (సి) రూట్ (బి) వోక్స్ 4; హసన్ అలీ నాటౌట్ 10; షాదాబ్ ఖాన్ నాటౌట్ 10; ఎక్స్‌ట్రాలు 20 మొత్తం: (50 ఓవర్లలో 8 వికెట్లకు) 348; **వికెట్ల పతనం:** 1-82, 2-111, 3-199, 4-279, 5-311, 6-319, 7-325, 8-337; **బౌలింగ్:** వోక్స్ 8-1-71-3, ఆర్చర్ 10-0-79-0, మొయిన్ అలీ 10-0-50-3, మార్క్‌వుడ్ 10-0-53-2; స్టోక్స్ 7-0-43-0, రషీద్ 5-0-43-0

ఇంగ్లాండ్ ఇన్నింగ్స్: జాసన్ రాయ్ ఎల్బీ (బి) షాదాబ్‌ఖాన్ 8; బెయిర్‌స్టో (సి) సర్ఫరాజ్ (బి) రియాజ్ 32; రూట్ (సి) హఫీజ్ (బి) షాదాబ్ 107; మోర్గాన్ (బి) హఫీజ్ 9; స్టోక్స్ (సి) సర్ఫరాజ్ (బి) మాలిక్ 13; బట్లర్ (సి) రియాజ్ (బి) ఆమిర్ 103; మొయిన్ అలీ (సి) జమాన్ (బి) రియాజ్ 19; వోక్స్ (సి) సర్ఫరాజ్ (బి) రియాజ్ 21; ఆర్చర్ (సి) రియాజ్ (బి) ఆమిర్ 1; రషీద్ నాటౌట్ 3; వుడ్ నాటౌట్ 10; ఎక్స్‌ట్రాలు 8; **మొత్తం:** (50 ఓవర్లలో 9 వికెట్లకు) **334; వికెట్ల పతనం:** 1-12, 2-60, 3-86, 4-118, 5-248, 6-288, 7-320, 8-320, 9-322; **బౌలింగ్:** షాదాబ్‌ఖాన్ 10-0-63-2; ఆమిర్ 10-0-67-2, రియాజ్ 10-0-82-3, హసన్ అలీ 10-0-66-0, హఫీజ్ 7-0-43-1; మాలిక్ 3-0-10-1

"జనవరిలో టీవీ షో గొడవ నాకు చాలా నష్టం చేసిందనుకున్నా. నిజానికి దాని వల్ల మంచే జరిగిందనిపిస్తోంది. లేదంటే నాలో ఇంత కసి పుట్టేదా? బ్యాటుతో, బంతితో ఇలా రెచ్చిపోయేవాడినా? ఐపీఎల్‌లో చూశారుగా నా మెరుపులు. ప్రపంచకప్‌లో అలాగే రెచ్చిపోతా"

–హార్దిక్ పాండ్య

"ప్రపంచకప్‌కు నా ఎంపికపై చాలామందికి అభ్యంతరాలున్నాయని తెలుసు. ప్రపంచకప్ జట్టులోకి ఎవరినీ ఊరికే ఎంపిక చేయరు. ఇంగ్లాండ్ పరిస్థితులకు నాలాంటి ఆల్‌రౌండర్ ఉపయోగపడతారని కోహ్లి నమ్మాడు. అవకాశమిస్తే.. అన్ని విమర్శలకు బదులిస్తా"

–విజయ్ శంకర్

"ఇప్పుడు ప్రపంచ క్రికెట్లో మా లెగ్ స్పిన్నర్లదే రాజ్యం. ఇంగ్లాండ్ పిచ్‌లపై మాత్రం కష్టమే అనిపిస్తోంది. ఏ జట్టులో చూసినా విధ్వంసకారులే. వాళ్లను అడ్డుకోవడానికి నా ప్రణాళికలతో నేనున్నా"

–చాహల్

"నాలుగో స్థానంలో టాప్, మిడిలార్డర్‌కు మధ్య వారధిగా నిలిచే బాధ్యత అప్పగించారు. ఇప్పటికే ప్రాక్టీస్ మ్యాచ్‌లో నం.4లో ఆడి సెంచరీ కొట్టా. పాండ్యతో కలిసి పాల్గొన్న టీవీ షో వివాదం నన్ను వేదనకు గురి చేసింది. ఆ గొడవ నన్ను మార్చింది. ప్రపంచకప్‌లో నా ప్రతిభకు న్యాయం చేసేలా ఆడతా"

– కేఎల్ రాహుల్

"ప్రపంచ క్రికెట్లో ఉన్న అతి కొద్దిమంది చైనామన్ బౌలర్లలో నేనొకడిని. ఈ వైవిధ్యమే నాకు విజయాలు తెచ్చిపెట్టింది. బౌలింగ్ మెరుగుపర్చుకుని కొత్త అస్త్రాలతో వచ్చా. ప్రపంచకప్‌లో తుది జట్టుకు ఎంపికైతే అవేంటో చూపిస్తా"

– కుల్‌దీప్ యాదవ్

"ప్రపంచకప్ జట్టులో చోటు దక్కిందంటే నాకే నమ్మశక్యంగా లేదు. నా సామర్థ్యానికి నేనెప్పుడూ న్యాయం చేయలేదని అంటుంటారు. నిజమే నేమో. సరిగ్గా ఆడితే వికెట్ కీపర్‌గా కాకున్నా బ్యాట్స్‌మన్‌గానే తుదిజట్టులో ఉండేవాడిని"

–దినేష్ కార్తీక్

– ఈనాడు క్రీడావిభాగం

Eenadu epaper

చాంపియన్స్

సంచలనం సాధ్యమేనా!

● నేడు శ్రీలంక × అఫ్గానిస్థాన్ ● మధ్యాహ్నం 3 నుంచి స్టార్ స్పోర్ట్స్‌లో..

3 శ్రీలంక, అఫ్గాన్ ఆడిన వన్డేలు. రెండింట్లో శ్రీలంక.. ఒకదాంట్లో అఫ్గాన్ పైచేయి సాధించాయి

1 ప్రపంచ కప్‌లో ఇప్పటి వరకు శ్రీలంక, అఫ్గాన్ ఒకేఒక్క మ్యాచ్‌లో తలపడ్డాయి. 2015లో జరిగిన ఆ మ్యాచ్‌లో అఫ్గాన్‌పై శ్రీలంకదే విజయం. అఫ్గాన్‌కు అదే తొలి ప్రపంచ కప్

కార్డిఫ్

తొలి మ్యాచ్‌లో న్యూజిలాండ్ చేతిలో అన్ని రంగాల్లో చిత్తుగా ఓడిన శ్రీలంక రెండో పోరుకు సిద్ధమైంది. సంచలనాల జట్టు అఫ్గానిస్థాన్‌తో శ్రీలంక పోరు మంగళవారమే. కివీస్ చేతిలో 136 పరుగులకే ఆలౌటైన శ్రీలంక పసికూన కంటే హీనంగా విఫలమైంది. ఇక తొలి మ్యాచ్‌లో ఆస్ట్రేలియా చేతిలో ఓడినా అఫ్గాన్ ఆట ఆకట్టుకుంది. ప్రాక్టీస్ మ్యాచ్‌లో పాకిస్థాన్‌కు షాకిచ్చిన అఫ్గాన్.. ప్రపంచకప్‌లో మరో సంచలనం సృష్టించినా ఆశ్చర్యపోనవసరం లేదు. తొలి మ్యాచ్‌లో ఓడిన ఈ రెండింటిలో ఖాతా తెరిచే జట్టు ఏదో..!

వేదిక: కార్డిఫ్

కీలక ఆటగాళ్లు

మలింగ, తిసార పెరీర, కుశాల్ మెండిస్, ధనంజయ డిసిల్వా (శ్రీలంక)

రషీద్‌ఖాన్, రహమత్ షా, గుల్బదిన్ నైబ్, అస్గర్ అఫ్గాన్, అఫ్తాబ్ ఆలం (అఫ్గానిస్థాన్)

భారత్‌పై కొత్త ఎత్తుగడతో దిగుతాం

లండన్: భారత్‌తో ప్రపంచకప్ కీలక సమరంలో దక్షిణాఫ్రికా కొత్త ఎత్తుగడతో బరిలో దిగుతుందని ఆ జట్టు కెప్టెన్ డుప్లెసిస్ అన్నాడు. టోర్నీ తొలి మ్యాచ్‌లో ఇంగ్లాండ్ చేతిలో చిత్తుగా ఓడిన సఫారీ జట్టు.. రెండో మ్యాచ్‌లో 21 పరుగుల తేడాతో బంగ్లా చేతిలో కంగుతింది. "ప్రపంచకప్‌లో రెండు ఓటముల తర్వాత దక్షిణాఫ్రికా కోలుకునేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. తర్వాత మేం బలమైన భారత్‌తో ఆడబోతున్నాం. పేస్ బౌలర్లతో ఎదురుదాడి చేయాలనే తొలి ప్రణాళిక విఫలమైంది. అందులోనూ స్టెయిన్ ఫిట్‌గా లేడు.. ఎంగిడి గాయపడ్డాడు. రహస్య ఆయుధంగా దించాలనుకున్న పేసర్ అనిరిచ్ నోర్జె కూడా ఫిట్‌నెస్ సాధించలేడు. భారత్‌పై కొత్త ప్రణాళికతో బరిలో దిగాల్సి ఉంది" అని డుప్లెసిస్ అన్నాడు.

ఎంగిడి ఔట్: వరుస పరాజయాలతో డీలాపడ్డ దక్షిణాఫ్రికాకు మరో షాక్. ఆ జట్టు పేసర్ లుంగి ఎంగిడి గాయం కారణంగా టీమ్‌ఇండియాతో మ్యాచ్‌కు దూరం కానున్నాడు. బంగ్లాదేశ్‌తో మ్యాచ్‌లో ఎడమ తొడ కండరాలు పట్టేయడంతో అతను కేవలం నాలుగు ఓవర్లు మాత్రమే బౌలింగ్ వేసి మధ్యలోనే తప్పుకున్న సంగతి తెలిసిందే.

ఎవ్వరో.. ఎవ్వరో?

సౌథాంప్టన్

కుల్‌దీప్, చాహల్‌లను తీసుకోవాలా? లేదా మూడో పేసర్‌తో బరిలో దిగాలా? కేదార్ జాదవ్, విజయ్ శంకర్‌లో ఎవరిని పక్కన పెట్టాలి? దక్షిణాఫ్రికాతో మ్యాచ్‌కు ముందు టీమ్‌ఇండియా తేల్చుకోవాల్సిన అంశాలివే. ఇంగ్లాండ్‌లో మారుతున్న వాతావరణ పరిస్థితులు భారత తుదిజట్టు ఎంపికపై ప్రభావం చూపిస్తున్నాయి. టీమ్‌ఇండియా తొలి మ్యాచ్ ఆడబోయే సౌథాంప్టన్‌లో పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలం. స్పిన్నర్లను ఎదుర్కొనేందుకు సఫారీ బ్యాట్స్‌మెన్ ఇబ్బందిపడతారు కాబట్టి.. ఇద్దరు మణికట్టు స్పిన్నర్లు కుల్‌దీప్, చాహల్‌లను జట్టులోకి తీసుకోవాలనే ఆలోచన ఉంది. అయితే సోమవారం ఇక్కడ వర్షం పడింది. బుధవారం మ్యాచ్ రోజు ఆకాశం మబ్బులు పట్టి ఉండే అవకాశం ఉండటంతో భారత జట్టు ముగ్గురు పేసర్ల వైపు మొగ్గు చూపొచ్చు. అలాంటి పరిస్థితిలో కుల్‌దీప్, చాహల్‌లో ఒకరిని పక్కన పెట్టాలి. నిరుడు దక్షిణాఫ్రికాలో టీమ్‌ఇండియా పర్యటించినప్పుడు ఆ జట్టు ఆటగాళ్లు కుల్‌దీప్, చాహల్ బౌలింగ్‌లో తడబడ్డారు. ఆ సిరీస్‌లో 6 మ్యాచ్‌ల్లో కుల్‌దీప్ 17 వికెట్లు, చాహల్ 16 వికెట్లు పడగొట్టారు. దాంతో కోహ్లి వీళ్లిద్దరినీ జట్టులోకి తీసుకోవాలని అనుకుంటున్నాడు. మరోవైపు ఆల్‌రౌండర్లు కేదార్ జాదవ్, విజయ్ శంకర్‌లో ఎవరిని తుదిజట్టులోకి తీసుకుంటారో చూడాలి. స్పిన్‌తో రాణించడంతో పాటు ఏ స్థానంలోనైనా బ్యాటింగ్ చేసే సామర్థ్యం ఉండడంతో శంకర్‌తో పోలిస్తే జాదవ్‌కే అవకాశాలు ఎక్కువ.

బుమ్రాకు డోప్ పరీక్ష

భారత పేస్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా డోప్ పరీక్షకు హాజరయ్యాడు. ప్రపంచకప్ ఆడుతున్న ఆటగాళ్లకు నిర్వహిస్తున్న డోప్ పరీక్షల్లో భాగంగా సోమవారం బుమ్రాకు ప్రపంచ డోపింగ్ నిరోధక సంస్థ (వాడా) ఈ పరీక్ష నిర్వహించింది. అతని నుంచి మూత్రం శాంపిల్‌ను సేకరించింది. ఈ పరీక్షలు ఫలానా వాళ్లకు మాత్రమే నిర్వహించాలని ఏ నిబంధన లేదు.. వాడా తనకు నచ్చిన ఏ ఆటగాడినైనా పరీక్షించొచ్చు.

జకో @ 10

● పదోసారి ఫ్రెంచ్ ఓపెన్ క్వార్టర్స్‌లో ప్రవేశం

● నిషికోరి, బార్టీ, కీస్, హాలెప్ ముందంజ

పారిస్

మళ్లీ కెరీర్ స్లామ్ సాధించాలన్న పట్టుదలతో ఉన్న సెర్బియా స్టార్ ఆ దిశగా మరో అడుగు ముందుకేశాడు. రొలాండ్ గారోస్‌లో అతను అలవోకగా క్వార్టర్‌ఫైనల్లో అడుగు పెట్టాడు. సోమవారం జరిగిన పురుషుల సింగిల్స్ ప్రిక్వార్టర్స్‌లో జకోవిచ్ 6-3, 6-2, 6-2తో లియొనార్డ్ స్ట్రాఫ్ (జర్మనీ)ని చిత్తుగా ఓడించాడు. టాప్‌సీడ్ జోరు ముందు స్ట్రాఫ్ నిలువలేకపోయాడు. గంటా 33 నిమిషాల్లో ముగిసిన ఈ సమరంలో ఆరు ఏస్‌లు కొట్టిన నొవాక్.. ఐదుసార్లు ప్రత్యర్థి సర్వీస్ బ్రేక్ చేశాడు. వరుసగా పదోసారి ఫ్రెంచ్ ఓపెన్లో క్వార్టర్‌ఫైనల్ చేరిన జకో.. ఈ ఘనత సాధించిన తొలి ఆటగాడిగా నిలిచాడు. మరో ప్రిక్వార్టర్స్‌లో ఏడోసీడ్ నిషికోరి (జపాన్) అతికష్టం మీద గెలిచాడు. దాదాపు నాలుగు గంటలు జరిగిన ఈ మ్యాచ్‌లో నిషికోరి 6-2, 6-7 (8-10), 6-2, 6-7 (8-10), 7-5తో బెన్వెట్ పెయిర్ (ఇటలీ)పై చెమటోడ్చి గెలిచాడు. ఈ మ్యాచ్‌లు మూడు ఏస్‌లే కొట్టిన జపాన్ స్టార్.. 10సార్లు ప్రత్యర్థి సర్వీస్ బ్రేక్ చేశాడు. జ్వెరెవ్ (జర్మనీ), డొమినిక్ థీమ్ (కెనడా) కూడా క్వార్టర్స్ చేరారు. జ్వెరెవ్ 3-6, 6-2, 6-2, 7-6 (7-5)తో పాగ్నినిని (ఇటలీ)పై గెలవగా, థీమ్ 6-4, 6-4, 6-2తో మోన్‌ఫిల్స్ (ఫ్రాన్స్)ను ఓడించాడు.

జకోవిచ్

ఫ్రెంచ్ ఓపెన్లో నొవాక్ జకోవిచ్ జోరు కొనసాగుతుంది. ఈ ప్రపంచ నంబర్‌వన్ రికార్డు స్థాయిలో వరుసగా పదోసారి ఫ్రెంచ్ ఓపెన్ క్వార్టర్‌ఫైనల్లో ప్రవేశించాడు. జపాన్ స్టార్ నిషికోరి కూడా తుది ఎనిమిది జాబితాలో చోటు సంపాదించగా.. మహిళల సింగిల్స్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ హాలెప్, అమెరికా భామ మాడిసన్ కీస్, ఆస్ట్రేలియా అమ్మాయి యాష్లె బార్టీ ముందంజ వేశారు.

బార్టీ, కీస్ ముందుకు

హాలెప్

మహిళల సింగిల్స్‌లో అమెరికా అమ్మాయి మాడిసన్ కీస్, ఆస్ట్రేలియా భామ యాష్లె బార్టీ క్వార్టర్స్‌లో ప్రవేశించారు. ప్రిక్వార్టర్స్‌లో పద్నాలుగో సీడ్ కీస్ 6-2, 6-4తో జెయింట్ కిల్లర్ కేథరినా సినియాకోవా (చెక్ రిపబ్లిక్) పోరాటానికి తెరదించింది. ఎనిమిదో సీడ్ బార్టీ 6-3, 3-6, 6-0తో సోఫియా కెనిన్ (అమెరికా)ను ఓడించింది. తొలి సెట్ గెలిచి.. రెండో సెట్ చేజార్చుకున్న బార్టీ.. మూడో సెట్లో ఒక్క గేమ్ కూడా కెనిన్‌కు ఇవ్వకుండా సెట్‌తో పాటు మ్యాచ్ గెలుచుకోవడం విశేషం. టైటిల్ ఫేవరెట్ సిమోనా హాలెప్ (రొమేనియా) 6-1, 6-0తో స్విటెక్ (పోలెండ్)ను చిత్తు చేసింది.

దక్షిణాఫ్రికాకు కష్టాలు తప్పవు

జాన్సెన్ కలిస్

బంగ్లాదేశ్ చేతిలో దక్షిణాఫ్రికా ఓటమిని వెనకేసుకురావడానికి అదేం స్వల్ప తప్పిదం కాదు. ఆ పరాజయం రాడార్‌లో కనిపించే చిన్న కాంతి కణం కాదు.. రోడ్డుపై పద్ద పెద్ద గుంతలాంటిది. ఇకపై డుప్లెసిస్ సేనకు కఠినమైన పరిస్థితులు ఎదురుకానున్నాయి. మ్యాచ్‌లో బంగ్లా అద్భుతంగా ఆడింది. ఆరంభంలో దూకుడుగా ఆడిన సౌమ్య సర్కార్ పాస్టబౌలర్ల లయను దెబ్బతీశాడు. "నిప్పులో నిప్పులాగే పోరాడాలి" అని మ్యాచ్‌కు ముందు మొర్తజా చెప్పినట్లుగానే బంగ్లా ప్రదర్శన సాగింది. ఆ జట్టు బ్యాట్స్‌మెన్‌ను అడ్డుకునేందుకు సఫారీ బౌలర్లు ప్రత్యామ్నాయ ప్రణాళికలు రచించకపోవడం విచారకరం. భారత్‌తో మ్యాచ్ వరకైనా దక్షిణాఫ్రికా ఆటగాళ్లు తమ తప్పులను సరిదిద్దుకోవాలి. ఒకవేళ ఆ మ్యాచ్‌లోనూ దక్షిణాఫ్రికా ఓడితే.. సెమీస్‌లో చోటు కోసం ఆ తర్వాత వరుసగా ఆరు మ్యాచ్‌ల్లో గెలవాల్సి ఉంటుంది.

THE ULTIMATE INVERTER BATTERY
EXIDE INVATUBULAR

హైదరాబాద్‌లో టీ20.. వైజాగ్‌లో టెస్టు, వన్డే

ముంబయి: ప్రపంచకప్ తర్వాత భారత క్రికెట్ జట్టు సిరీస్‌లతో తలమునకలు కానుంది. ఈ టోర్నీ అయ్యాక టీమ్‌ఇండియా ఆడబోయే సిరీస్‌ల వివరాలను బీసీసీఐ సోమవారం విడుదల చేసింది. దక్షిణాఫ్రికాతో ఫ్రీడమ్ ట్రోఫీలో భాగంగా తొలి టెస్టు (అక్టోబర్ 2-6)కు విశాఖపట్నం ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ సిరీస్‌లో భారత్ మూడు టీ20లు, మూడు టెస్టులు ఆడుతుంది. ఆ తర్వాత నవంబర్‌లో జరిగే బంగ్లాదేశ్ సిరీస్‌లో భారత్.. మూడు టీ20లు, రెండు టెస్టుల్లో తలపడుతుంది. ఆపై వెస్టిండీస్‌తో సిరీస్‌లో టీమ్‌ఇండియా మూడు టీ20 మ్యాచ్‌లు, మూడు వన్డేలు ఆడుతుంది. వీటిలో డిసెంబర్ 11న మూడో టీ20 హైదరాబాద్‌లో జరగనుంది. ఇదే సిరీస్‌లో డిసెంబర్ 18న రెండో వన్డేకు వైజాగ్ ఆతిథ్యం ఇవ్వనుంది.

ఒలింపిక్ సంఘానికి వారి ఎన్నిక చెల్లదు

ఏపీవోఏ ప్రధాన కార్యదర్శి కేపీ రావు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: రాష్ట్ర ఒలింపిక్ సంఘం (రిజిష్టర్ నంబరు: 569/2016) చైర్మన్‌గా వైకాపా ఎంపీ విజయసాయిరెడ్డి, అధ్యక్షుడిగా ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ ఎన్నిక చెల్లదని రాష్ట్ర ఒలింపిక్ సంఘం (రిజిష్టర్ నంబరు:15/1961) ప్రధాన కార్యదర్శి కేపీ రావు అన్నారు. విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడారు. భారత ఒలింపిక్ సంఘం నియమనిబంధనల ప్రకారం రాష్ట్ర ఒలింపిక్ సంఘంలో చైర్మన్ పదవి లేదని, అదే విధంగా అధ్యక్షుడిగా ప్రకటించిన ధర్మాన కృష్ణదాస్‌కు రాష్ట్రంలోని ఏ క్రీడా సంఘం నుంచి ప్రాతినిధ్యం లేదని చెప్పారు. రాష్ట్ర ఒలింపిక్ సంఘం (569/2016) ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్న ఆర్‌కే పురుషోత్తం గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వంలోని ప్రజాప్రతినిధులకు వాస్తవాలు చెప్పకుండా తప్పుదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. ఆయనపైనే తమ పోరాటమని, ప్రభుత్వంపై కాదని వివరించారు. నిబంధనల ప్రకారం ఆయన పదవిలో కొనసాగడానికి వీల్లేదని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని ఏపీవోఏ భవన్ ఎవరి కట్టాలో లేదని, రాష్ట్ర విభజన చట్టం ప్రకారం పదేళ్ల వరకు రెండు రాష్ట్రాలకు చెందినదేనని స్పష్టం చేశారు. సమావేశంలో రాష్ట్ర చదరంగ సంఘం అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, ఏపీవోఏ సభ్యులు ఆర్‌డీ ప్రసాద్, ఎస్‌జే ప్రవీణ్, కృష్ణా జిల్లా ఒలింపిక్ సంఘం కార్యదర్శి బి.శివరామ్ తదితరులు పాల్గొన్నారు.

రేపు నీట్ ఫలితాలు

ఈనాడు, హైదరాబాద్: ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల్లో 2019-20 వైద్యవిద్య సంవత్సరానికి ప్రవేశాల కోసం గత నెల 5న నిర్వహించిన జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష (నీట్) ఫలితాలు బుధవారం విడుదల చేయనున్నారు. ఒడిశాలో తుపాను, కర్ణాటకలో రైలు ఆలస్యం కారణంగా అక్కడి అభ్యర్థుల కోసం గత నెల 20న మరో మారు పరీక్ష నిర్వహించారు. దీంతో ఫలితాల విడుదల ఆలస్యమయ్యే అవకాశాలున్నాయనే సందేహాలు నెలకొన్నా.. ముందు పేర్కొన్నట్లుగానే ఈనెల 5నే నీట్ ఫలితాలు వెల్లడి కానున్నట్లు వైద్యవర్గాలు తెలిపాయి. అఖిల భారత స్థాయిలో ఫలితాల వెల్లడి అనంతరం అర్హులైన అభ్యర్థుల జాబితాను రాష్ట్రాలకు పంపిస్తారు. జాతీయ ర్యాంకుల ప్రాతిపదికన అర్హులైన అభ్యర్థులకు 'అఖిల భారత ఉమ్మడి కోటా'లో ప్రవేశాలు కల్పిస్తారు. నీట్ ర్యాంకుల ఆధారంగానే రాష్ట్రాల వారీగా ప్రతిభావంతుల జాబితాను రూపొందించి, కాళోజీ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో సీట్లను భర్తీ చేస్తారు. అభ్యర్థులు అఖిల భారత ఉమ్మడి కోటాకు, రాష్ట్ర స్థాయి ప్రవేశాలకూ దరఖాస్తు చేసుకోవచ్చు. తెలంగాణ నుంచి 15 శాతం సీట్లను అఖిల భారత ఉమ్మడి కోటాకు కేటాయిస్తారు. రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్యకళాశాలల్లో 1500 ఎంబీబీఎస్ సీట్లుండగా..వీటిల్లో 225 సీట్లను అఖిల భారత ఉమ్మడి కోటాకు కేటాయించాల్సి ఉంటుంది. అఖిల భారత ఉమ్మడి కోటా ప్రవేశాల ప్రక్రియ ఈనెల రెండో వారాంతంలో ప్రారంభమయ్యే అవకాశాలున్నట్లు వైద్యవర్గాలు తెలిపాయి. ఈ ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైన కనీసం 10 రోజుల తర్వాత రాష్ట్రంలో ప్రవేశాలను నిర్వహించే అవకాశాలున్నట్లు పేర్కొన్నాయి.

బోధన రుసుములు పెంపు?

● తుదిదశకు చేరిన ఏఎఫ్ఆర్సీ కసరత్తు

● త్వరలో ప్రభుత్వానికి సిఫార్సులు

ఈనాడు - అమరావతి

వృత్తి విద్యా కళాశాలల బోధన రుసుముల నిర్ణయంపై ప్రవేశాలు, రుసుముల నియంత్రణ కమిటీ (ఏఎఫ్ఆర్సీ) కసరత్తు తుదిదశకు చేరింది. దాదాపుగా అన్ని కళాశాలల్లో రుసుములు పెరిగే అవకాశాలున్నాయి. బీఈడీ కళాశాలలు మినహా మిగతా అన్ని కళాశాలల ఆదాయ, వ్యయ నివేదికలు, వాటిపై యాజమాన్యాల అభిప్రాయాల సేకరణ పూర్తయింది. త్వరలో ఏఎఫ్ఆర్సీ తన నివేదికను ప్రభుత్వానికి పంపనుంది. ఈ రుసుములను మూడేళ్లకోసారి ఏఎఫ్ఆర్సీ సవరిస్తూ ఉంటుంది. గతంలో పెంచిన గడువు 2018-19తో ముగిసింది. ఈ విద్యా సంవత్సరానికి కొత్తగా బోధన రుసుములు అమల్లోకి రానున్నాయి.

కోర్సు	బోధన రుసుముకు అర్హులు (2018-19)	ప్రస్తుతం చెల్లింపు (రూ.ల్లో)
బీఫార్మసీ, ఇంజినీరింగ్	9,508	57,000
బీఈడీ	2,286	15,000
ఎంబీఏ, ఎంసీఏ	25,102	28,000
ఫార్మసీ, ఇంజినీరింగ్	20,353	35,000
రెండో ఏడాది		
ఎంటెక్ (ఇంజినీరింగ్)	51,375	35,000
ఎంటెక్ (ఫీఫార్మసీ)	6,435	31,000
న్యాయవిద్య	2,251	16,500
వ్యాయామవిద్య	1,614	13,500

- ఎం.ఫార్మసీకి సెమిస్టర్‌కు రూ.55 వేలు చొప్పున రూ.1.10 లక్షలు
- ఫార్మా-డీకి రూ.68,000

కన్వీనర్ కోటాలో రుసుముల పరిస్థితి

రాష్ట్రంలో కన్వీనర్ కోటాలో సీట్లు పొందుతున్న వారిలో సుమారు 89 శాతం మంది బోధన రుసుముల చెల్లింపు పరిధిలో ఉంటున్నారు. ఎంటెక్‌లో 10వేల లోపు ర్యాంకుల వారికి పూర్తిగా బోధన రుసుములు చెల్లిస్తున్నారు. ఆపై ర్యాంకర్లకు రూ.35 వేలు ప్రభుత్వం చెల్లిస్తుండగా మిగిలినది విద్యార్థులు కట్టుకుంటున్నారు. అయితే ఎస్సీ, ఎస్టీలకు ప్రభుత్వమే పూర్తిగా చెల్లిస్తోంది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఈ బోధన రుసుములను రూ.45 వేలకు పెంచింది. ఈ పెంపు వచ్చే విద్యా సంవత్సరం నుంచి అమల్లోకి తీసుకురానున్నట్లు ప్రకటించింది. ఇంజినీరింగ్‌లో బోధన రుసుములు రూ.35 వేల నుంచి రూ.1,09,440వరకు ఉన్నాయి.

ఎన్నికల హామీ మేరకు..

బోధన రుసుములను పూర్తిస్థాయిలో చెల్లిస్తామని వైకాపా ఎన్నికల వేళ హామీ ఇచ్చింది. దీంతోపాటు వసతి, భోజనం కోసం అదనంగా ఏటా రూ.20 వేలు చెల్లించనున్నట్లు పేర్కొంది. వైకాపా అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో ఏఎఫ్ఆర్సీ సిఫార్సులు కీలకంగా మారాయి. దీంతో రుసుముల పెంపుపై ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సమీక్షించిన తర్వాతే అధికారికంగా నిర్ణయం వెలువడనుంది.

శారదాపీఠాధిపతి స్వరూపానందేంద్ర పీఠంలో కింద కూర్చున్న కలెక్టర్ కె.భాస్కర్, సీపీ మహేశ్‌చంద్రలడ్డా, డీసీపీలు రవీంద్రనాథ్‌బాబు, నయీం అస్మి

శారదాపీఠానికి నేడు సీఎం జగన్

పెందుర్తి, న్యూస్‌టుడే, ఈనాడు- అమరావతి: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఈనెల 4వ తేదీ మంగళవారం విశాఖకు రానున్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక తొలిసారి విశాఖ పర్యటనకు వస్తున్న ఆయన పెందుర్తిలోని శారదాపీఠాన్ని సందర్శించనున్నారు. ప్రత్యేక విమానంలో ఉదయం పదింటికి విశాఖ విమానాశ్రయానికి సీఎం చేరుకుంటారు. రోడ్డు మార్గంలో పెందుర్తిలోని చినముషిడివాడ వద్ద ఉన్న శారదాపీఠానికి వెళతారు. తొలుత పీఠం అధిదేవత శారదా స్వరూప రాజశ్యామల అమ్మవారి పూజల్లో పాల్గొంటారని పీఠం ప్రతినిధులు తెలిపారు. అనంతరం పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి ఆశీస్సులు తీసుకుంటారు. ఈ సందర్భంగా స్వామితో ఆంతరంగికంగా కాసేపు చర్చించే అవకాశం ఉంది. 2017లో పాదయాత్ర ప్రారంభానికి ముందు కూడా ఈ ఆశ్రమానికి వెళ్లి స్వామి ఆశీస్సులను జగన్ పొందారు. ముఖ్యమంత్రి అయ్యాక ఇప్పుడు మళ్లీ వెళుతున్నారు. ఈ నెల 8న మంత్రివర్గాన్ని విస్తరించనున్న నేపథ్యంలో మంత్రుల పేర్ల విషయమై స్వరూపానందేంద్రను కలిసినప్పుడు చర్చించే అవకాశం ఉందని పార్టీ వర్గాలు తెలిపాయి. తొలిసారి విశాఖకు వస్తున్న సీఎంకు స్వాగతం పలికేందుకు పార్టీ శ్రేణులు సిద్ధమవుతున్నాయి. వైకాపా ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి సోమవారం సాయంత్రం శారదాపీఠాన్ని సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

స్వామి చెంత ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు

ముఖ్యమంత్రి జగన్ శారదాపీఠానికి వస్తున్నందున కలెక్టర్ కె.భాస్కర్, సీపీ మహేశ్‌చంద్రలడ్డా, డీసీపీలు రవీంద్రనాథ్‌బాబు, నయీం అస్మి తొలిసారి ఆశ్రమానికి వెళ్లి ఏర్పాట్లను పర్యవేక్షించారు. స్వామి ఆశీర్వాదాన్ని పొందారు.

తమిళుల మనోభావాలతో ఆడుకోకండి

● కేంద్రానికి డీఎంకే అధ్యక్షుడి హెచ్చరిక

● ఘనంగా కరుణ జయంతి వేడుకలు

ఈనాడు డిజిటల్, చెన్నై: తమిళ ప్రజల మనోభావాలతో ఆడుకోవద్దని ఎన్డీయే ప్రభుత్వాన్ని డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్ హెచ్చరించారు. మాజీ ముఖ్యమంత్రి కరుణానిధి జయంతి సందర్భంగా నగరంలోని పార్టీ ప్రధాన కార్యాలయం అన్నా అరివాలయంలో ఎంపీలు, ముఖ్య నేతలు, జిల్లా కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కరుణ విగ్రహానికి నివాళి అర్పించారు. స్టాలిన్‌తోపాటు టీఆర్ బాలు, దురైమురుగన్ తదితర సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆరు తీర్మానాలను ఆమోదించారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న ద్విభాషా విద్యా విధానాన్ని తొలగిస్తే డీఎంకే కచ్చితంగా ఆందోళన చేపడుతుందనే కీలక తీర్మానం కూడా అందులో ఉంది. సమావేశం అనంతరం స్టాలిన్ ట్విటర్‌లో స్పందిస్తూ.. "కరుణానిధి జయంతి వేడుకల్లో ఉండగా నూతన జాతీయ విద్యావిధాన ముసాయిదాలో హిందీ తప్పనిసరి అనే విషయాన్ని తొలగిస్తామని కేంద్రం నుంచి వచ్చిన సంకేతం కరుణ జీవించే ఉన్నారని గుర్తు చేసింది" అని పేర్కొన్నారు. కేంద్ర తాజా నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని చెప్పారు. కరుణానిధి జయంతి వేడుకలను రాష్ట్రావ్యాప్తంగా పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. తొలి జయంతితో పాటు ఇటీవల సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ ఘన విజయం వంటి పరిణామాల నేపథ్యంలో రెట్టించిన ఉత్సాహంతో కార్యకర్తలు వేడుకల్లో పాల్గొన్నారు. స్టాలిన్, ఇతర సీనియర్ నేతలు, డీఎంకేతో పొత్తు పెట్టుకున్న మిత్రపక్షాల నేతలు, కరుణానిధి కుటుంబ సభ్యులు మెరీనా తీరంలోని కరుణ సమాధి వద్ద నివాళులర్పించారు. సాయంత్రం చెన్నైలోని వైఎంసీఏ మైదానంలో కూటమి పార్టీల బహిరంగ సభ జరిగింది.

చెన్నై మెరీనా తీరంలోని కరుణానిధి సమాధి వద్ద నివాళులర్పిస్తున్న డీఎంకే అధ్యక్షుడు స్టాలిన్

కరుణకు రాహుల్ నివాళి...

కరుణ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ ట్విటర్‌లో నివాళులర్పించారు. కరుణానిధి తమిళ ప్రజల నిజమైన నాయకుడని, వారి గుండెల్లో ఆయన చిరస్థాయిగా నిలిచి ఉంటారని పేర్కొన్నారు.

నియామకాల్లో నార్మలైజేషన్ అమలు చేయాలి

● డీఎస్సీ-2018 అభ్యర్థుల డిమాండ్

ఈనాడు డిజిటల్, అమరావతి: డీఎస్సీ నియామకాల్లో నార్మలైజేషన్ విధానాన్ని అమలుజేసి తమకు న్యాయం చేయాలని డీఎస్సీ-2018 ఎస్జీటీ అభ్యర్థులు డిమాండ్ చేశారు. డీఎస్సీని 16 సెషన్లలో నిర్వహించడం వల్ల తాము తీవ్రంగా నష్టపోయామని, కొన్ని ప్రశ్నపత్రాలు సులభంగా, మరికొన్ని కఠినంగా వచ్చాయని వారు చెప్పారు. ప్రశ్నపత్రం సులభంగా ఉన్న పరీక్ష రాసిన అభ్యర్థులు మాత్రమే కామన్ మెరిట్ జాబితాలో ముందంజలో ఉన్నారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు జేస్తున్న విధానం తరహాలో నార్మలైజేషన్ విధానాన్ని అనుసరించి మెరిట్ జాబితాను ప్రకటించి అభ్యర్థులందరికీ న్యాయం చేయాలని కోరారు. డీఎస్సీ-2018 అభ్యర్థులు పలువురు సోమవారం గుంటూరు జిల్లా తాడేపల్లిలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని కలిసేందుకు వచ్చారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. గతంలో ఎన్నడూలేని విధంగా డీఎస్సీ మెరిట్ జాబితాలో అభ్యర్థుల పుట్టిన తేదీ వంటి వివరాలను పేర్కొనకుండానే విడుదల చేశారని, ఫలితంగా సమాన మార్కులు వచ్చిన అభ్యర్థుల్లో ఎవరు తొలుత ఉద్యోగానికి అర్హులో తేల్చుకోలేక తీవ్ర గందరగోళానికి గురవుతున్నామని తెలిపారు.

మధ్యాహ్నభోజన ఏజెన్సీలకు పెంచిన వేతనాలు విడుదల

ఈనాడు, అమరావతి: పాఠశాలల మధ్యాహ్న భోజన పథకం వంటమనుషులు, సహాయకులకు పెంచిన గౌరవవేతనాలకు నిధులు మంజూరు చేస్తూ పాఠశాల విద్యాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆదిత్యనాథ్‌దాస్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం రూ.వెయ్యి ఉన్న గౌరవవేతనాన్ని రూ.3 వేలకు పెంచారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మూడు నెలలకుగాను పెంపు వ్యత్యాసం రూ.2 వేలకు సంబంధించి రూ.52.97 కోట్లు అదనపు నిధులు మంజూరు చేశారు.

పదిరోజుల్లో శాశ్వతంగా ఏసీ త్రీటైర్ కోచ్‌లు

ఈనాడు డిజిటల్, హైదరాబాద్: పది ఎక్స్‌ప్రెస్ రైళ్లలో శాశ్వతంగా ఏసీ త్రీ టైర్ కోచ్‌లతో నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. రైలు నెం:12733/12734 తిరుపతి- లింగంపల్లి నారాయణాద్రి, రైలు నెం: 12710/12709 సికింద్రాబాద్-గూడూరు సింహపురి, రైలు నెం: 12797/12798 కాచిగూడ-చిత్తూరు వెంకటాద్రి, రైలు నెం:12737/12738 కాకినాడ పోర్ట్-లింగంపల్లి గౌతమీ ఎక్స్‌ప్రెస్ రైళ్లలో అక్టోబరు 1వ తేదీ నుంచి, రైలు నెం:17058/17507 సికింద్రాబాద్- ముంబయి సీఎస్ఎంటీ దేవగిరి ఎక్స్‌ప్రెస్‌లో అక్టోబరు 3వ తేదీ నుంచి ఏసీ కోచ్‌లను ప్రయాణికులకు అందుబాటులో ఉంచుతామని ద.మ.రై ఒక ప్

ప్రకృతి సేద్యంతోనే సమాజ సంక్షేమం

- సంకరజాతి వంగడాలతో ప్రయోజనం లేదు
- సేవ్ సంస్థ అధ్యక్షుడు విజయరామ్

మచిలీపట్నం, న్యూస్‌టుడే: హరిత విప్లవంతో తలెత్తిన అవాంఛనీయ పరిణామాల నుంచి సమాజాన్ని ప్రకృతి సేద్యం ద్వారానే కాపాడగలమని సేవ్ సంస్థ అధ్యక్షుడు మేకపోతుల విజయరామ్ అన్నారు. కృష్ణా జిల్లా గూడూరు మండలం పినగూడూరులంకలో మూడు రోజుల పాటు నిర్వహించిన ప్రకృతి వ్యవసాయ సదస్సు, దేశీయ వరి రకాల భోజన పండగ సోమవారం ముగిసింది. సదస్సులో విజయరామ్ మాట్లాడుతూ ప్రకృతి ప్రసాదించిన దేశీయ విత్తనాల ద్వారానే ఆరోగ్యం, సమాజ సంక్షేమం సాధ్యపడుతుందన్నారు. గో పోషణ అత్యంత కీలకం అన్న విషయాన్ని విస్మరిస్తే మూల్యం చెల్లించక తప్పదంటూ హెచ్చరించారు. సాగునీటి యాజమాన్యంలో రైతులు పూర్తిగా అవగాహనా లోపంతో వ్యవహరిస్తున్నారని, కేవలం పది శాతం నీటితో ప్రకృతి సాగు చేపట్టవచ్చని పలువురు రైతులు రుజువు చేస్తున్నారని విజయరామ్ చెప్పారు. పాలేకర్ విధానంలో సేద్యం, దేశీయ విత్తనాల ఉత్పత్తి పట్ల ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరికీ తమ సంస్థ పరంగా అవసరమైన సహాయ, సహకారాలు అందిస్తామని విజయరామ్ చెప్పారు. దేశీయ వరి విత్తనాలైన నారాయణకామిని, కాలాభట్, నవార తదితరాలను అభివృద్ధి చేసే నిమిత్తం ఆసక్తి ఉన్న రైతులకు పంపిణీ చేశారు.

సదస్సుకు హాజరైన వారికి దేశీయ విత్తనాలు అందజేస్తున్న విజయరామ్

విశాఖలో విమానాల రాకపోకలకు అంతరాయం

ఎన్ఎడీ కూడలి న్యూస్‌టుడే: నగరంలో సోమవారం మధ్యాహ్నం బలమైన గాలులతో కూడిన వర్షం కురవడంతో విమానాల రాకపోకలకు అంతరాయం కలిగింది. దిల్లీ నుంచి 11-30 గంటలకు విశాఖ చేరుకొని 12-00 గంటలకు తిరిగి వెళ్లాల్సిన ఎయిర్ ఇండియా విమానం విశాఖలో ల్యాండ్ కాకుండానే వెనుదిరిగింది. ఈ విమానం 11-30 గంటలకు విశాఖ చేరుకున్నప్పుడు బలమైన గాలులు వీస్తుండటంతో పది నిమిషాలు గాల్లో చక్కర్లు కొట్టింది. అయినా గాలులు వీస్తుండడంతో విమానాన్ని విజయవాడ మళ్లించారు. మధ్యాహ్నం 2-30 గంటల సమయంలో ఈ విమానం విజయవాడ నుంచి విశాఖ చేరుకొని 3 గంటల సమయంలో బయల్దేరి దిల్లీ వెళ్లింది. అదేవిధంగా పోర్టుబ్లెయిర్ నుంచి మధ్యాహ్నం 12 గంటలకు రావాల్సిన ఎయిర్ ఇండియా విమానం వాతావరణం సరిగా లేకపోవడంతో సాయంత్రం 5 గంటల సమయంలో విశాఖ విమానాశ్రయానికి చేరుకొని 5-30 గంటలకు బయల్దేరి దిల్లీ వెళ్లింది. విమానాలు ఆలస్యంగా నడవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు.

All Tata Motors Cars are available on CSD. Special offers on Government Employees, Corporates, Doctors & Teachers.

*Terms and Conditions Apply. All offers are at the discretion of TATA Motors Limited. Insurance offers are the discretion of TATA Motors Insurance and are subject to change without any prior notice. Finance offers mentioned above are solely at the discretion of the Finance Company.

JASPER AUTOMOBILES PVT LTD: Vijayawada: 7303762986



Disclaimer: • Images used are for illustration purposes only. • Accessories shown in the pictures are not a part of the standard product and may vary from variant to variant. • Fuel efficiency as certified by Testing Agency under rule 115 of CMVR, 1989. • Finance at sole discretion of the finance company. • Paytm Benefits as per Paytm offer(s). • Offers are from Suzuki Motorcycle Authorized dealer(s). • This Scheme is on selected and Limited Stock and valid upto 30th June 2019. • Offer available on selected models.

Ride safe. Wear a helmet.

For further information call Suzuki Motorcycle India Private Limited (toll-free): 1800 - 121 - 7996 (09:00AM To 06:00PM) or write to us at: customer.queries@suzukimotorcycle.in, Visit website: www.suzukimotorcycle.co.in for *T&C and more.

Rajamundry: Kantipudi Engineering Co. Pvt. Ltd., Ph: 0883-2474849, 8688335577, **Kakinada, Kantipudi Suzuki,** Ph: 7997722449, **Vijaywada: Vijayawada MG Road: Padmaja Commercial Corporation,** Ph: 0866-2474060, 9666662985, **Vijayawada - Ring Road: Vijayawada, Padmaja Commercial Corporation,** Ph: 7799652444 , **Vijayawada: Ashok Nagar: Padmaja Suzuki,** Ph: 7660978694, **Gudivada: Padmaja Suzuki** Ph: 08674-244449, 9951134999, **Guntur: Guntur, Saripudi Automotives Pvt. Ltd.,** Ph: 0863-2264355, 7732022888, 9581330994, **Narsaraopet: Saripudi Suzuki,** Ph: 9550398964/08647-225555, **Guntur Pattabhipuram: Saripudi Suzuki,** Ph: 7799156421/9581330992/08632264355, **Chilakaluripeta: Saripudi Suzuki,** Ph: 9390830309, 08647-259972, **Sattenapalli: Saripudi Suzuki,** Ph: 08641 - 234199, 9160991053 **Ongole: Saripudi Automobiles Pvt. Ltd.,** Ph: 08592-282119, 9666177479, **Tadepalligudem: Eluru, Sri Lakshmi Krishna Motors Pvt. Ltd.,** Ph: 08812-222344, 9397699998, **Bhimavaram: Sri Lakshmi Krishna Motors,** Ph: 08816-225448, 9393794848, **Tanuku: Sri Lakshmi Krishna Motors,** Ph: 08819-222848, 9393494846, **Tirupati: Garuda Bikes Pvt. Ltd.,** Ph: 0877-2237700, 9866999313, **Cuddapah: Cuddapah, Khwaja Automotive Pvt. Ltd.,** Ph: 7674884111, 7674887111, **Chittoor: S&S Suzuki,** Ph: 08572-246233, 9000940008, **Cuddapah: Proddatur, Khwaja Automotive,** Ph: 7674885111, **Anantapur: Anantpur: Amruth Automotives Pvt. Ltd.,** Ph: 9154121351, **Vishakapatnam: Gajuwaka: Padmaja Commercial Corporation-** 0891-2757833, 9885794646, **Sripuram, Padmaja Commercial Corporation,** Ph: 8886617081, **Vizianagaram: Venugopala Motors Pvt. Ltd.,** Ph: 9618944299, **Vishakhapatnam: Murlinagar: Padmaja Suzuki,** Ph: 8886617022, **Vishakhapatnam: MVP Colony, Padmaja Suzuki,** Ph: 8886608686, **Nellore: Abhinav Motors Pvt Ltd.,** Ph: 9100089855, **Kurnool: Radha Manasa Bikes Pvt Ltd.** Ph: 7660904772, 9866864491.

Editor: Ramoji Rao, Printed and Published by him on behalf of Ushodaya Publications; a division of Ushodaya Enterprises Private Limited and Printed at EENADU Press, Gudavalli Village & Panchayat, Vijayawada Rural Mandal, Krishna District, A.P and EENADU Press, Patamatalanka, Vijayawada AND Published at EENADU Press, Patamatalanka, Vijayawada-520 010. Phones: 2494900 (4 Lines), Fax-2470000. Regd. No. VJ/013/2018-20 RNI No. 32238/78. Air surcharge extra. Mumbai, Kolkata, Goa. Re.1-00, Portblair Rs.10-00

Eenadu epaper

విద్యారోగ్య వృద్ధిరస్తు!

సెలవుల కాలం ముగుస్తోంది. చదువుల కాలం పిలుస్తోంది. ఆటపాటలను పక్కనపెట్టి.. పుస్తకాలు, నోటుబుక్కులతో కుస్తీ పట్టే సమయం ఆసన్నమవుతోంది. పరీక్షలు, మార్కులతో అమీతుమీ తేల్చుకోవాల్సిన తరుణం రానే వస్తోంది. చిన్న తరగతులు దాటుకొని పెద్ద తరగతులకు చేరుకోవటం, కాలేజీల గడప తొక్కటమంటే ఎవరికైనా హుషారుగానే ఉంటుంది. అయితే ఇంటికి దూరంగా గంటలకొద్దీ గడపటం.. లేదూ హాస్టళ్లలో, అద్దెగదుల్లో విడిగా ఉండాల్సి రావటం వంటివి కొన్ని చిక్కులనూ మోసుకొస్తాయి. విద్యార్థుల్లో కనబడే తిండి సమస్యలు, నిద్ర సమస్యలు, మానసిక సమస్యలు, చర్మ సమస్యలు ఇలాంటివే. వీటిని కట్టడి చేసుకోవటంలోనే ఉంది అసలైన విజయ రహస్యం. ఇందుకు తల్లిదండ్రులతో పాటు పిల్లలూ కొన్ని జాగ్రత్తలు పాటించటం తప్పనిసరి. అప్పుడే చదువులు 'ఆరోగ్యంగా' దినదినాభివృద్ధి చెందుతాయి.

హద్దు మీరితే అనర్థమే!

పెద్ద తరగతుల్లో, కాలేజీల్లో చేరుతున్నామనగానే ఎక్కడలేని స్వేచ్ఛ లభించినట్టు అనిపిస్తుంది. అమ్మానాన్నలతో కలిసి ఉంటున్నా ఇంటికి వచ్చేంతవరకూ పెద్దవాళ్ల అదుపు ఉండదు. ఇక ఇంటికి దూరంగా హాస్టల్‌లో ఉంటే తల్లిదండ్రుల అదుపు అసలే ఉండదు. ఈ ఊహతోనే మనసు గాల్లో తేలుతుంది. అయితే ఇలాంటి ఆనందాల వెనక కొన్ని ముప్పులు లేకపోలేదు. కొత్త వ్యక్తులతో అంతగా కలవలేకపోవటం, బయటి తిండి పడకపోవటం, జంక్‌ఫుడ్ ఎక్కువగా తినటం వంటివన్నీ ఆరోగ్యంపై విపరీత ప్రభావం చూపుతాయి. రకరకాల సమస్యలకు దారితీస్తాయి. కొత్త రుచుల ఆస్వాదన కోసం ఉవ్విళ్లూరటం దురలవాట్లకూ దారితీయొచ్చు. ముఖ్యంగా ఇతర పట్టణాల్లో హాస్టళ్లలో లేదా అద్దెఇంట్లో ఉండేవారికి ఇలాంటి సమస్యల ముప్పు మరింత ఎక్కువ. కాబట్టి ముందు నుంచే తగు జాగ్రత్తలు తీసుకోవటం మంచిది. పిల్లలు హద్దు మీరకుండా చూడటం తల్లిదండ్రుల బాధ్యతని.. హద్దు మీరకుండా ఉండటం పిల్లల కర్తవ్యమని ఇద్దరూ గుర్తించాలి.

డా॥ ఎం.వి. రావు
కన్సల్టెంట్ ఫిజిషియన్
యశోదా ఆసుపత్రి
సోమాజిగూడ
హైదరాబాద్

కంటి నిండా నిద్ర పోవాలి

పెద్ద తరగతి పిల్లలు, కాలేజీ విద్యార్థుల్లో చాలామంది చేసే పొరపాటు రాత్రిపూట ఎక్కువసేపు మెలకువగా ఉండటం. అందరికన్నా ఎక్కువ మార్కులు తెచ్చుకోవాలనుకొని రాత్రంతా చదివేవారు కొందరైతే.. తెల్లారితే పరీక్షలనగా పుస్తకాలన్నీ ముందేసుకొని కుస్తీ పట్టేవారు ఇంకొందరు. టీ, కాఫీలు తాగుతూ నిద్రను ఆపుకోవటానికి ప్రయత్నిస్తుంటారు. ఇలా నిద్రపోకుండా, గంటలకొద్దీ నిర్విరామంగా చదివితే బుర్రకెక్కుతుందని అనుకోవటం పొరపాటు. తగినంత నిద్ర పోకపోతే ఏకాగ్రత దెబ్బతింటుంది. తెల్లారాక చురుకుదనం తగ్గుతుంది. అలసట, వగటి నిద్ర ముంచుకొస్తాయి. మానసిక ఒత్తిడి పెరుగుతుంది. కాబట్టి రాత్రిపూట కంటి నిండా నిద్ర పోవటం మంచిది. కనీసం 8-9 గంటల సేపు నిద్రపోవాలి. నిద్రలోనే మన మెదడు జ్ఞాపకాలను స్థిరపరచుకుంటుంది. సరిగా నిద్రపోకపోతే ఈ ప్రక్రియ దెబ్బతింటుంది. చదివినవి గుర్తుండవు. కాబట్టి రోజూ వేళకు పడుకోవటం, వేళకు లేవటం అలవాటు చేసుకోవాలి. లేకపోతే నిద్ర తీరుతెన్నులు మారిపోయి ఆరోగ్యం మీద విపరీత ప్రభావం చూపుతాయి. ముప్పుండు ఊబకాయం, మధుమేహం వంటి తీవ్ర సమస్యలకూ దారితీస్తాయి.

సమతులాహారం తీసుకోవాలి

పెద్ద తరగతుల పిల్లల్లో తిండి సమస్యలూ తరచుగా కనబడుతుంటాయి. ఇంట్లోనో, హాస్టల్‌లోనో తగినంత తినకపోవటం ఒకటైతే.. బయట పోషక విలువలు లేని జంక్‌ఫుడ్ ఎక్కువగా తినటం మరోటి. అమ్మాయిల్లో కొందరు ఎక్కడ లావు అవుతామేమోనని సరిగా తినరైనా తినరు. ఇవన్నీ పోషణలోపానికి దారితీసేవే. శారీరకంగా, మానసికంగా ఎదిగే వయసులో తగినన్ని పోషకాలు లభించేలా చూసుకోవటం అత్యవసరం. కాబట్టి పిండి పదార్థాలు, మాంసకృత్తులు, విటమిన్లు, ఖనిజాలతో కూడిన సమతులాహారం తీసుకోవాలి. ముఖ్యంగా విటమిన్ బి12 లోపం తలెత్తకుండా చూసుకోవాలి. విటమిన్ బి12 లోపిస్తే మతిమరుపు తలెత్తుతుంది. మెదడు సామర్థ్యం తగ్గుతుంది. దీంతో చదివింది సరిగా గుర్తుండదు. ఎదిగే వయసులో క్యాల్షియం, విటమిన్ డి కూడా చాలా అవసరం. సూర్యరశ్మి సమక్షంలోనే మన చర్మం విటమిన్ డిని తయారుచేసుకుంటుంది. ప్రస్తుతం చాలామంది ఉంటే తరగతి గదిలో, లేకపోతే హాస్టళ్లలోనే ఉండిపోతున్నారు. దీంతో ఒంటికి ఎండ తగలటమే గగనమైపోతోంది. ఫలితం- విటమిన్ డి లోపం. కాబట్టి రోజూ ఆరుబయట ఆడుకోవటం, ఒంటికి ఎండ తగిలేలా చూసుకోవటం మంచిది. అవసరమైతే విటమిన్ డి మాత్రలు కూడా వేసుకోవాల్సి ఉంటుంది.

6 నెలలకోసారి నులి పురుగుల మందు

హాస్టళ్లలో, పాఠశాలల్లో ఎంత శుభ్రంగా ఉన్నా కూడా ఒకరి నుంచి మరొకరికి నులి పురుగులు వ్యాపించే ప్రమాదం లేకపోలేదు. చిన్న తరగతుల విద్యార్థులకు వీటి ముప్పు మరింత ఎక్కువ. సాధారణంగా మల పదార్థంతో కలుషితమైన మట్టి ద్వారా వీటి గుడ్లు నోట్లోంచి.. అక్కడ్నుంచి పేగుల్లోకి చేరుకొని నులి పురుగులు పుట్టుకొస్తాయి. అయితే వీటి బారినపడ్డవారి మల పదార్థంతోనూ ఇవి ఒకరి నుంచి మరొకరికి వ్యాపించొచ్చు. కొన్ని హాస్టళ్లలో ఎవరి కంచాలు వారే కడుక్కోవాల్సి ఉంటుంది. నులి పురుగుల ఇన్‌ఫెక్షన్ గలవారు మల విసర్జన అనంతరం చేతులు సరిగా శుభ్రం చేసుకోకుండా కంచాలు, గ్లాసులు పట్టుకోవటం.. ఆహారం, నీరు కలుషితం కావటం.. నులి పురుగుల గుడ్లు ఇతరులకు వ్యాపించటం.. ఇలా ఇడొక విష వలయంలా తయారవుతుంది. వీటి బారినపడ్డవారికి ఆకలి తగ్గిపోవచ్చు. తిన్నది సరిగా ఒంట పట్టకపోవచ్చు. నీళ్ల విరేచనాలు, బంక విరేచనాలూ పట్టుకోవచ్చు. ఫలితంగా పోషణలోపం, బలహీనత తలెత్తొచ్చు. చదువుల మీద ధ్యాస తగ్గిపోయే ప్రమాదమూ ఉంది. ఒకవేళ నులి పురుగులతో పేగులో అడ్డంకులు ఏర్పడటం, మలద్వారం కింబికి జారటం వంటి తలెత్తితే శస్త్రచికిత్స చేయాల్సిన పరిస్థితికీ దారితీస్తుంది. కాబట్టి ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఆల్బెండజోల్ మందు ఇవ్వాల్సి ఉంటుంది. దీన్ని అందరికీ ఒకేసారి ఇస్తే నులి పురుగులు వ్యాపించకుండా చూసుకోవచ్చు.

ఒత్తిడి దరిజేరనీయొద్దు

కొత్త ప్రాంతాలకు వెళ్లటం, కొత్త వ్యక్తులతో పరిచయం చాలామందికి ఉత్సాహంగానే ఉంటుంది. అయితే కొందరు వీటికి త్వరగా సర్దుకోలేక సతమతమైపోతుంటారు. అప్పటివరకు తల్లిదండ్రుల నీడలో పెరిగినవారు ఇంటికి దూరంగా ఉండాల్సి రావటం, తోటివారితో పోల్చుకోవటం, పక్కవాళ్ల మాదిరిగా లేకపోవటం, వాళ్లలా మార్కులు తెచ్చుకోకపోవటం వంటివన్నీ తీవ్ర మానసిక ఒత్తిడికి గురిచేస్తుంటాయి. ఇది ఆందోళన, కుంగుబాటు వంటి తీవ్ర సమస్యలకూ దారితీస్తుంది. సమస్య క్రమేణా మించితే ఆత్మహత్యలకూ ఒడిగట్టే ప్రమాదం లేకపోలేదు. కాబట్టి ఒత్తిడి దరిజేరకుండా చూసుకోవటం మంచిది. ఇతరులతో పోల్చుకోవటం, తోటివారిని కించ పరచటం, గొడవలు పడటం, గ్రూపులు కట్టటం తగదు. నలుగురితో ఉంటున్నప్పుడు ఇచ్చిపుచ్చుకునే ధోరణి అవసరం. అందరితో కలసిమెలసి ఉండేందుకే ప్రయత్నించాలి. ఒకవేళ ఒత్తిడిని తట్టుకోలేకపోతున్నట్టు గమనిస్తే వీలైనంత త్వరగా మానసిక వైద్యుల సహాయం తీసుకోవాలి. కౌన్సెలింగ్‌తో చాలావరకు సమస్య పరిష్కారమవుతుంది. అవసరమైతే మందులు కూడా వేసుకోవాల్సి ఉంటుంది.

ఏడాదికోసారి ఫ్లూ టీకా

జలుబు, వైరల్ జ్వరాల వంటివి అంతటా కనబడేవే. అయితే విద్యార్థులకు వీటి ముప్పు ఎక్కువ. తీవ్రత కూడా ఎక్కువే. బడుల్లో, హాస్టళ్లలో ఒకేచోట ఎక్కువమంది ఉంటారు కాబట్టి ఒకరి నుంచి మరొకరికి త్వరగా వ్యాపించే అవకాశం ఎక్కువ. పిల్లల్లో రోగనిరోధక శక్తి తక్కువగా ఉండటమూ దీనికి ఆజ్యం పోస్తుంది. ఇక కాలేజీ విద్యార్థుల్లోనైతే సరిగా తినకపోవటం, నిద్రపోకపోవటం, వ్యాయామం చేయకపోవటం వల్ల రోగనిరోధకశక్తి మందగిస్తుంది. దీంతో ఇన్‌ఫెక్షన్ల ముప్పు పెరుగుతుంది. ప్లైగా బస్సులు, ఆటోలు, రైళ్ల వంటి వాటిల్లో రోజూ ప్రయాణం చేయాల్సి రావటంతోనూ ఇన్‌ఫెక్షన్ల ముప్పు ఎక్కువవుతుంది. ఇంట్లోనైతే పెద్దవాళ్లు ఉంటారు. భోజనం చేయటానికి ముందు చేతులు శుభ్రంగా కడుక్కోవాలని చెబుతుంటారు. అదే ఇంటికి దూరంగా ఉంటున్నప్పుడు చెప్పేవాళ్లు లేకపోవటమో.. 'ఆ.. ఏమవుతుందిలే' అని నిర్లక్ష్యం చేయటమో.. కారణమేదైనా చేతులు శుభ్రత మీద అంతగా దృష్టి పెట్టరు. ఇదీ ఇన్‌ఫెక్షన్ల ముప్పు పెరిగేలా చేస్తుంది. కాబట్టి పిల్లలకు ముందు నుంచే చేతుల శుభ్రత ప్రాముఖ్యత గురించి వివరించి చెప్పాలి. అలాగే ఏడాదికోసారి ఫ్లూ టీకా ఇప్పించటం మంచిది. దీన్ని చలికాలం ఆరంభం కావటానికి ముందే ఇప్పించాలి.

వేడి వేడి ఆహారమే తినాలి

అద్దెగదుల్లో ఉండేవారిలో కొందరు మిగిలిపోయిన అన్నం, కూరలను పారేయకుండా మర్నాడు తినేస్తుంటారు. ఇది మంచిది కాదు. కలుషిత ఆహారం మూలంగా వాంతులు, విరేచనాలు, టైఫాయిడ్ వంటి సమస్యలు తలెత్తే అవకాశముంది. కాబట్టి వేడిగా ఉండే ఆహారమే తినాలి. పరిశుభ్రమైన నీటినే తాగాలి. బయటి తిండి తినేవారికిది ముఖ్యం. వాంతులు, విరేచనాలు అవుతున్నప్పుడు వెంటనే మందులు వేసుకోవాలి. అలాగే ఓఆర్‌ఎస్ పొడిని కలిపిన నీటిని తాగాలి. ఓఆర్‌ఎస్ పొడి అందుబాటులో లేకపోతే చిటికెడు ఉప్పు, చారెడు పంచదారను నీటిలో కలిపి తరచుగా తాగాలి. బయటి తిండి ఎక్కువగా తినాల్సి వచ్చేవాళ్లు టైఫాయిడ్ టీకా తీసుకోవటం మంచిది.

వ్యసనాలకు దూరంగా ఉండాలి

అప్పటివరకూ లేని స్వేచ్ఛ లభించటం, కొత్త రుచులను ఆస్వాదించాలనే ఉత్సుకత యువతను నిలువనీయదు. ఈ క్రమంలో చాలామంది పొగ, మద్యం వంటి అలవాట్లు చేసుకుంటుంటారు. మొదట్లో కాస్త రుచి చూడటంతో మొదలై చివరికి దాన్ని వదల్లేని స్థితికి చేరుకుంటారు. కొందరు మాదకద్రవ్యాల వ్యసనానికీ లోనవుతుంటారు. ఇవన్నీ ఆరోగ్యం మీద విపరీత ప్రభావం చూపుతాయి. తిండి సరిగా తినక, నిద్ర పట్టక సతమతమైపోతుంటారు. మద్యం మత్తులో గొడవలకూ దిగుతుంటారు. అందువల్ల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఒక కంట కనిపెట్టటం మంచిది. మద్యం, పొగ అలవాట్లు ఒక పట్టాన వదిలేవి కావు. ఆ తర్వాత కూడా కొనసాగుతూ వస్తుంటాయి. వీటితో అధిక రక్తపోటు, మధుమేహం, గుండెజబ్బుల ముప్పులు పెరుగుతాయన్నది తెలిసిందే. కాబట్టి ఇలాంటి దురలవాట్లు చేసుకుంటున్నట్టు గుర్తిస్తే వెంటనే జాగ్రత్త పడాలి.

● ప్రస్తుతం స్మార్ట్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, ట్యాబెట్ల వంటి డిజిటల్ పరికరాల వాడకమూ వ్యసనంగా మారిపోతోంది. ఆధునిక కాలంలో అంతర్జాలం అవసరమేనన్నది కాదనలేని వాస్తవం. అయితే దీనికీ పరిమితులు ఉంటాయని గుర్తించాలి. కొందరు వీడియో గేమ్‌ల దగ్గర్నుంచి.. సామాజిక మాధ్యమాల్లో షికార్ల వరకూ ఎంతసేపూ డిజిటల్ పరికరాలతోనే గడపటం చూస్తున్నాం. అర్ధరాత్రి దాటినా వీటితోనే మమేకమై పోతుంటారు కూడా. ఫేస్‌బుక్‌లోనో, వాట్సాప్‌లోనో ఏదో ఫొటో పెడతారు. లైక్ రాలేదేం? వేరేవాళ్లకు ఎక్కువగా లైక్‌లు వస్తున్నాయేం? అని బెంగ పడిపోతుంటారు. ఇలాంటి విపరీత ప్రవర్తన ఆందోళనకు, ఒత్తిడికి దారితీస్తుంది. క్రమంగా చదువులూ దెబ్బతింటాయి. కాబట్టి డిజిటల్ పరికరాల వాడకం మితిమీరకుండా చూసుకోవాలి.

జననాంగ శుభ్రత ముఖ్యం

మనదేశంలో పిల్లలకు జననాంగ శుభ్రత గురించి చెప్పటాన్ని పెద్దవాళ్లు నామోషీగా భావిస్తుంటారు. అదేదో చెప్పకూడని విషయమని అనుకుంటుంటారు. ఇలాంటి భావన తప్పు. యుక్తవయసు దాటిన తర్వాత జననాంగ శుభ్రత గురించి పిల్లలకు చెప్పటం చాలా ముఖ్యం. మగ పిల్లలు స్నానం చేసేటప్పుడు అంగం ముందు చర్మాన్ని వెనక్కి లాగి శుభ్రం చేసుకోవటం మంచిది. లేకపోతే అక్కడ చీము చేరి మూత్ర ఇన్‌ఫెక్షన్లు తలెత్తొచ్చు. అమ్మాయిలకు నెలసరి సమయంలో నాప్‌కిన్స్ సరిగా వాడుకునే పద్ధతులను విధిగా నేర్పించాలి. దీంతో ఇంటికి దూరంగా ఉన్నా ఇబ్బందులు పడకుండా చూసుకోవచ్చు.

చర్మ సమస్యలతో జాగ్రత్త!

స్కూళ్లకు, కాలేజీలకు వెళ్లే పిల్లల్లో చర్మ సమస్యలు.. ముఖ్యంగా గజ్జి, తామర తరచుగా కనబడుతుంటాయి. దీనికి ప్రధాన కారణం వ్యక్తిగత పరిశుభ్రత లోపించటం. ప్రస్తుతం హాస్టళ్లలో ఉండటం.. లేదంటే నలుగురైదుగురు కలిసి అద్దెగదుల్లో ఉండటం ఎక్కువైంది. తెలిసో తెలియకో చాలామంది ఒకరి వస్తువులు (సబ్బుల వంటివి) మరొకరు వాడుకుంటుంటారు. ఒకరి దుస్తులు మరొకరు వేసుకుంటుంటారు. దీంతో ఎవరికైనా గజ్జి, తామర వంటి సమస్యలుంటే ఇతరులకూ వ్యాపిస్తాయి. అమ్మాయిల్లో పేల సమస్య కూడా ఎక్కువే. కాబట్టి జాగ్రత్తగా ఉండటం అవసరం.

డా॥ పుట్టా శ్రీనివాస్
చర్మ నిపుణులు
డైరెక్టర్
ప్రభుత్వ వైద్య కళాశాల
మహబూబ్‌నగర్

గజ్జి

దీని బారినపడ్డవారిలో చేతి వేళ్ల మధ్య, గజ్జల్లో, తొడల్లో, జననాంగ భాగాల్లో సన్నటి కురుపులు బయలుదేరతాయి. ఇది దురదతో తీవ్రంగా వేధిస్తుంది. రాత్రిపూట దురద మరింత ఎక్కువగా ఉండటం దీని ప్రత్యేకత. గజ్జితో బాధపడేవారికి పర్‌మెత్రిన్ లోషన్ బాగా ఉపయోగపడుతుంది. దీన్ని ఒళ్లంతా రాసుకోవాలి. శరీరంలో ఒక్క చోట గజ్జి ఉన్నా కూడా మెడ నుంచి కాళ్ల వరకు అంతటా రాసుకోవాలి. దీన్ని 12 గంటల సేపు అలాగే ఉంచుకొని.. తర్వాత శుభ్రంగా స్నానం చేయాలి. అలాగే ఆరోజు వేసుకున్న దుస్తులన్నింటినీ గంట సేపు వేడి నీటిలో నానబెట్టి ఉతుక్కోవాలి. పర్‌మెత్రిన్ పూత మందు ఒంటికి రాసుకున్నా పైకేమీ కనబడదు, వాసన కూడా రాదు. కాబట్టి బయటి వాళ్లకు తెలిసే అవకాశమేమీ లేదు. కొందరికి దురద తగ్గటానికి యాంటీహిస్టమిన్ మందులు అవసరపడొచ్చు. ఒకవేళ కురుపులు చీము పట్టి ఇన్‌ఫెక్షన్ తలెత్తితే యాంటీబయోటిక్స్ కూడా వాడాల్సి ఉంటుంది.

నివారణ

● ఎవరి సబ్బులు వారే వాడుకోవాలి. ఇతరుల దుస్తులను ధరించొద్దు.

● గజ్జి ఉన్నవారి చేతులు తాకకుండా చూసుకోవాలి.

పేలు

హాస్టళ్లలో ఉండే అమ్మాయిల తలలో పేలు పడటం తరచుగా చూసేదే. ఇవి దువ్వెనలు, తువ్వాళ్ల ద్వారా ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుంటాయి. పేలకు పర్‌మత్రిన్ లోషన్ బాగా ఉపయోగపడుతుంది. దీన్ని తల పొడిగా ఉన్నప్పుడే రాసుకోవాలి. వెంట్రుకల కుదుళ్ల వరకూ అంటుకునేలా మందు రాసుకొని.. తలకు గుడ్డ చుట్టుకోవాలి. గంటసేపు అలాగే ఉంచి.. తర్వాత మామూలు షాంపూతో తలస్నానం చేయాలి. వెంట్రుకలు తడిగా ఉన్నప్పుడే పేల దువ్వెనతో తల దువ్వుకోవాలి. ఇది చాలా కీలకం. దీంతో పేల గుడ్లు పడిపోతాయి. లేకపోతే గుడ్లు అలాగే ఉండి మళ్లీ మళ్లీ పేలు వచ్చే అవకాశముంది. ఇలా పదిహేను రోజులకు ఒకసారి చొప్పున రెండు సార్లు మందు రాసుకుంటే సరిపోతుంది. కొందరికి పేలతో తలలో పుండ్లు పడొచ్చు. అలాంటివాళ్లు యాంటీబయోటిక్ మందులు వాడాల్సి ఉంటుంది.

నివారణ

● ఇతరుల దుస్తులను.. ముఖ్యంగా వేరేవాళ్ల జీన్స్ దుస్తులను ధరించొద్దు.

● ఫుల్ బనియన్లు, ఫుల్ డ్రాయర్లు వాడుకోవాలి. వీటిని ఇతరుల లోదుస్తులతో కలిపి ఉంచొద్దు, కలిపి ఉతకొద్దు.

తామర

దీనికి మూలం ఫంగస్ ఇన్‌ఫెక్షన్. ఇది గజ్జల్లో, తొడల మీద రెండు వైపులా అర్ధచంద్రాకారంలో విస్తరించి తామరకు మాదిరిగా కనబడుతుంటుంది. ఒకరి దుస్తులు ఒకరు వాడుకోవటం, దుస్తులు కలిపి ఉతకటం, కలిపి ఆరేయటం ద్వారా ఇది వ్యాపిస్తుంది. ఫంగస్ బీజకణాలు దుస్తుల్లో చాలాకాలం అలాగే ఉండిపోతాయి. దుస్తులను వేడి నీటితో ఉతికితేనే ఇవి చనిపోతాయి. మనం చాలావరకు దుస్తులను చన్నీళ్లతోనే ఉతుకుతుంటాం. అందువల్ల తామరతో బాధపడేవారు వేసుకునే దుస్తులను మరొకరు వేసుకుంటే ఇతరులకూ వ్యాపిస్తుంది. దీని బారినపడ్డవారికి క్లోట్రిమజాల్, మైకోనజాల్, కీటోకొనజాల్ పూతమందులతో మంచి ఉపశమనం లభిస్తుంది. వీటిని తామర ఉన్నచోట రోజుకు రెండు సార్లు చొప్పున మూడు నెలల పాటు రాసుకోవాలి. చాలామంది ఒకట్రెండు రోజులు వాడి చర్మం నున్నగా అవగానే మానేస్తుంటారు. ఇది తప్పు. కంటికి కనబడనంత మాత్రాన తామర పూర్తిగా తగ్గినట్టు కాదు. ఫంగస్ క్రిములు చర్మం పొలుసుల్లో చాలాకాలం జీవించి ఉంటాయి. కనీసం మూడు నెలలు పూత మందులు వాడితేనే సమస్య పూర్తిగా నయమవుతుంది. కొందరికి గోళ్లకు, వెంట్రుకలకు కూడా తామర వ్యాపిస్తుంటుంది. అలాంటప్పుడు గ్రీజోఫల్విన్, టెర్బినఫిన్, ఐట్రకోనజోల్ వంటి మాత్రలూ వేసుకోవాల్సి ఉంటుంది.

సమస్య - సలహా

టైప్1 మధుమేహం.. జాగ్రత్తలేంటి?

సమస్య: టైప్1 మధుమేహం గలవారు (17 ఏళ్ల వాళ్లు) ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేయండి.

– ఎం. వసుధ (ఈమెయిల్ ద్వారా)

సలహా: క్లోమగ్రంథి ఇన్సులిన్ హార్మోన్‌ను తయారుచేయకపోవటం వల్ల తలెత్తే టైప్ 1 మధుమేహం చాలావరకు చిన్న వయసులోనే దాడిచేస్తుంది. పెద్దవారిలో రావటం అరుదు. పదేళ్లలోపే మధుమేహం దాడి చేసినట్టయితే అది టైప్1 మధుమేహమే. అందులో సందేహమేమీ లేదు. 10-35 ఏళ్ల వయసువారిలో దాదాపు సగం మందికి టైప్ 1 మధుమేహం వచ్చే అవకాశముంది. ఇలాంటి మధుమేహానికి ఇన్సులిన్ తీసుకోవటం తప్పించి మరో మార్గం లేదు. అయితే మధుమేహంతో బాధపడే పిల్లలకు.. ముఖ్యంగా పదేళ్లలోపు పిల్లలకు ఎలాంటి ఆహార నియమాలు పెట్టకూడదనే సంగతిని గుర్తించాలి. మధుమేహం లేని పిల్లలకు ఇచ్చేటువంటి ఆహారమే వీరికీ ఇవ్వాలి. ఎదిగే వయసులో తగినంత పోషకాహారం ఇవ్వటం తప్పనిసరి. లేకపోతే పోషణలోపం తలెత్తి ఎదుగుదల దెబ్బతినే ప్రమాదముంది. అయితే ఆహారం తీసుకునే సమయం, తినే పరిమాణాన్ని బట్టి రక్తంలో గ్లూకోజు స్థాయిలు మారిపోతుంటాయి కాబట్టి వాటికి అనుగుణంగా ఇన్సులిన్ మోతాదులను ఎప్పటికప్పుడు మార్చుకోవాల్సి ఉంటుంది. ఇక పదేళ్లు దాటిన తర్వాత కౌమార దశకు వచ్చేవరకు బరువు పెరగకుండా చూసుకోవటం ముఖ్యం. ఎత్తు, వయసుకు అనుగుణంగా ఆహారం తీసుకుంటూ బరువు ఎక్కువగా పెరగకుండా చూసుకోవాలి. బరువు ఎక్కువైతే అధిక రక్తపోటు, కిడ్నీ వడపోత సామర్థ్యం పడిపోవటం వంటి సమస్యలు త్వరగా ముంచుకొచ్చే ప్రమాదముంది. ఆహారంలో పిండి పదార్థాలు, మాంసకృత్తులు, కొవ్వు పదార్థాలు ఆయా నిష్పత్తుల్లో ఉండేలా కూడా చూసుకోవాలి. ఆహారం తీసుకునే సమయం, పరిమాణం, రక్తంలో గ్లూకోజులను బట్టి ఇన్సులిన్ మోతాదులు మార్చుకోవాల్సి ఉంటుంది. కౌమారదశలో (13-17 ఏళ్లు) హార్మోన్ల హెచ్చుతగ్గులు చాలా ఎక్కువగా ఉంటాయి. ఇది మగ పిల్లల్లో కన్నా ఆడ పిల్లల్లో ఎక్కువ. వీరిలో ఇన్సులిన్‌కు వ్యతిరేకంగా పనిచేసే హార్మోన్లు ఎక్కువగా విడుదల అవుతుంటాయి. అందువల్ల ఇన్సులిన్ మోతాదులను పెంచాల్సిన అవసరముంటుంది. టైప్ 1 మధుమేహం గల పిల్లల్లో (18 ఏళ్లలోపు) కొన్ని సమయాల్లో- జ్వరం, వాంతులు, విరేచనాల వంటి వాటితో నీటిశాతం తగ్గిపోయే పరిస్థితుల్లో రక్తంలో అసిటోన్ వంటి ఆమ్ల పదార్థాలు ఎక్కువ అవుతాయి. ఇది ప్రమాదకర పరిస్థితి. ఇలాంటి వారిని వెంటనే ఆసుపత్రిలో చేర్చి చికిత్స చేయాల్సి వస్తుంది. కాబట్టి జాగ్రత్తగా ఉండాలి. టైప్ 1 మధుమేహంలో వ్యాయామం మూలంగా రక్తంలో గ్లూకోజు స్థాయిలు నియంత్రణలోకి రాకపోవచ్చు గానీ ఇతరత్రా జబ్బుల ముప్పు తగ్గటానికి తోడ్పడుతుంది. అందువల్ల వ్యాయామం చేయటం కూడా మంచిది.

– డా॥ పి.వి.రావు
మధుమేహ పరిశోధకులు

మీ ఆరోగ్య సమస్యలను సంచేహాలను పంపాల్సిన చిరునామా

సమస్య-సలహా, సుఖీభవ
ఈనాడు ప్రధాన కార్యాలయం,
రామోజీ ఫిలింసిటీ, హైదరాబాద్ - 501 512
email: sukhi@eenadu.in

బరువు తక్కువుంటేనేం..?

ఎంతసేపూ కదలకుండా కూచుంటే బరువు తక్కువున్నా కూడా ఉపయోగం లేదు. ఎందుకంటే ఇలాంటి జీవనశైలి గలవారికి అధికబరువు గలవారితో సమానంగా గుండెజబ్బు ముప్పు ముంచుకొస్తోంది మరి. ముందుకు పొదుచుకువచ్చే పొట్ట, కాస్త వేగంగా లేదా ఎత్తుకు నడుస్తున్నప్పుడు త్వరగా ఆయాసం రావటం వంటివన్నీ కదలకుండా ఎక్కువసేపు కూచుంటున్నామనటానికి సూచనలే. బరువు మామూలుగానే ఉన్నప్పటికీ ఇలాంటి లక్షణాలుంటే మాత్రం జాగ్రత్త పడక తప్పదని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. అధికబరువు గలవారి మాదిరిగానే వీరికి కూడా గుండెజబ్బు ముప్పు సుమారు 30% పెరుగుతోందని వివరిస్తున్నారు.

వ్యాయామ 'జ్ఞాపకం'!

చిన్నదైనా చాలు. వ్యాయామం ఎంతో మేలు చేస్తుంది. శరీరానికే కాదు, మెదడుకు కూడా. నడవటం, వ్యాయామ సైకిల్ తొక్కటం వంటి ఒక మాదిరి వ్యాయామాలతోనూ జ్ఞాపకశక్తి ఎంతగానో మెరుగుపడుతున్నట్టు తాజా ప్రయోగ పరీక్షలు చెబుతున్నాయి. ముఖ్యంగా మతిమరుపుతో సతమతమవుతున్న వృద్ధులకైతే మరెంతో మేలు చేస్తుందటం గమనార్హం. ఇలాంటి వ్యాయామాలను ఆరు నెలల పాటు చేసినా మెదడు వయసు సుమారు 9 సంవత్సరాలు తగ్గినంత సమానంగా ఫలితం చూపుతుందటం విశేషం. దీంతో ఏకాగ్రత, ప్రవర్తన అదుపు, పనులు సక్రమంగా చేసుకోవటం వంటివి గణనీయంగా మెరుగుపడుతున్నట్టు పరిశోధకులు గుర్తించారు. ఇక వ్యాయామాలకు పండ్లు, కూరగాయలు తినటం కూడా తోడైతే ప్రభావం మరింత పుంజుకుంటోంది కూడా!



ఈనాడు సినిమా

విజయ్ దేవరకొండ

ముగ్గురిని ముగ్గులోకి దింపాడు

విజయ్ దేవరకొండ కథానాయకుడిగా క్రియేటివ్ కమర్షియల్స్ సంస్థ ఓ చిత్రాన్ని నిర్మిస్తోంది. క్రాంతి మాధవ్ దర్శకుడు. కె.ఎ.వల్లభ నిర్మాత. రాశీఖన్నా, ఐశ్వర్యా రాజేష్, ఇజాబెల్లేదె కథానాయికలు. చిత్రబృందం ప్రస్తుతం ఫ్రాన్స్‌లో ఉంది. అక్కడ ప్రధాన తారాగణంపై కీలక సన్నివేశాలు తెరకెక్కిస్తున్నారు. "ఇదో ముక్కోణపు ప్రేమ కథ. ముగ్గురు అమ్మాయిలకీ, ఓ అబ్బాయికీ మధ్య జరిగే సరదా సంఘటనలతో నడుస్తుంది. యువతరానికే కాదు.. కుటుంబ ప్రేక్షకులకూ తప్పకుండా నచ్చుతుంది. గోపీ సుందర్ స్వరపరచిన పాటలు ప్రధాన ఆకర్షణ" అని చిత్రబృందం తెలిపింది.
ఛాయాగ్రహణం: జేకే, సమర్పణ: కె.ఎస్.రామారావు.

బాలీవుడ్‌కి 'బేబీ'

సమంత

సమంత ప్రధాన పాత్ర పోషించిన చిత్రం 'ఓ బేబీ'. నందినిరెడ్డి దర్శకురాలు. సురేష్ ప్రొడక్షన్స్, పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ, గురు ఫిలిమ్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మించాయి. నాగ శౌర్య, లక్ష్మి, రాజేంద్ర ప్రసాద్, రావు రమేష్ ప్రధాన పాత్రధారులు. చిత్రీకరణ పూర్తయింది. జులైలో విడుదల కానుంది. 'ఓ బేబీ'ని ఇప్పుడు బాలీవుడ్‌లోకి తీసుకెళ్లేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఓ అగ్ర నిర్మాణ సంస్థ 'ఓ బేబీ'ని బాలీవుడ్‌లో పునఃనిర్మించనుంది. సమంత పాత్రలో ఓ అగ్ర కథానాయిక కనిపిస్తారు. దర్శకుడు, ఇతర నటీనటుల వివరాల్ని త్వరలో ప్రకటిస్తారు.

జోడీ కడుతున్నారా?

నితిన్

కీర్తి సురేష్

నితిన్ బిజీ అవుతున్నాడు. ఒకేసారి రెండు కథల్ని పట్టాలెక్కించబోతున్నాడు. అందులో 'భీష్మ' ఒకటి. వెంకీ కుడుముల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో రష్మిక కథానాయికగా నటిస్తోంది. మరోవైపు వెంకీ అట్లూరి కథకూ ఓకే చెప్పాడు నితిన్. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ ఈ చిత్రాన్ని తెరకెక్కించనుంది. నాయికగా కీర్తి సురేష్ పేరు పరిశీలనలో ఉంది. నితిన్ - కీర్తి జోడీ కట్టడం ఇదే తొలి సారి అవుతుంది. 'భీష్మ' చిత్రాన్ని ఈ ఏడాది డిసెంబరులో విడుదల చేస్తారని సమాచారం. ఆ తరవాతే... నితిన్ - వెంకీ అట్లూరి చిత్రం పట్టాలెక్కుతుంది. త్వరలోనే పూర్తి వివరాలు తెలుస్తాయి.

ఎవరు?

అడవి శేష్ రెజీనా

అడవి శేష్ కథానాయకుడిగా పీవీపీ సినిమా పతాకంపై ఓ చిత్రం తెరకెక్కుతోంది. రెజీనా కథానాయిక. వెంకట్ రామ్‌జీ దర్శకుడిగా పరిచయమవుతున్నారు. పెరల్ వి. పొట్లూరి, పరమ్ వి.పొట్లూరి, కెవిన్ అన్నె నిర్మాతలు. సనీన్ చంద్ర ముఖ్యభూమిక పోషిస్తున్నారు. విజయవంతమైన 'క్షణం' తర్వాత అడవి శేష్ - పీవీపీ కలయికలో వస్తున్న ఈ చిత్రానికి 'ఎవరు' అనే పేరును ఖరారు చేశారు. ఈద్ సందర్భంగా సోమవారం టైటిల్‌తో కూడిన ప్రచార చిత్రాన్ని విడుదల చేశారు. "థ్రిల్లర్ కథాంశంతో కూడిన చిత్రమిది. అడవి శేష్ కథానాయకుడిగా ఇదే సంస్థలో తెరకెక్కిన 'క్షణం' ప్రేక్షకుల్ని మెప్పించడంతో పాటు విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఆసక్తిని రేకెత్తించే మరో కథతో 'ఎవరు' చిత్రం ముస్తాబవుతోంది. ఆగస్టు 23న ప్రేక్షకుల ముందుకు వస్తుంది" అని సినీ వర్గాలు వెల్లడించాయి. ఇందులోని మలుపుల్ని దాచి పెట్టేందుకు రహస్యంగా చిత్రీకరించామని అడవి శేష్ ట్వీట్ చేశారు. ఈ చిత్రానికి ఛాయాగ్రహణం: వంశీ పచ్చివులుసు, సంగీతం: శ్రీచరణ్ పాకాల, సంభాషణలు: అబ్బూరి రవి.

ప్రజాస్వామ్యం అంగట్లో సరుకు కాదు

- ఆర్.నారాయణమూర్తి

బి.గోపాల్, వినాయక్, అనిల్ రావిపూడి, పూరి జగన్నాథ్, నారాయణమూర్తి, శేఖర్ కమ్ముల, పరుచూరి గోపాలకృష్ణ, కాశీ విశ్వనాథ్, గద్దర్

"ప్రపంచంలోని అత్యంత పెద్దదైన ప్రజాస్వామ్య దేశం మనది. అలాంటి దేశంలో కేవలం పది శాతం మంది చేతిలోనే అధికారం ఉంది. బడుగు బలహీన వర్గాల ప్రజలు అన్యాయమైపోతున్నార"న్నారు ఆర్.నారాయణమూర్తి. ఆయన నటిస్తూ, దర్శకత్వం వహించిన చిత్రం 'మార్కెట్లో ప్రజాస్వామ్యం'. త్వరలో విడుదల కానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఈ చిత్రాన్ని సినీ ప్రముఖుల కోసం ప్రత్యేకంగా ప్రదర్శించారు. పూరి జగన్నాథ్, వి.వి.వినాయక్, పరుచూరి గోపాలకృష్ణ, శేఖర్ కమ్ముల, బి.గోపాల్, కాశీ విశ్వనాథ్, అనిల్ రావిపూడి తదితరులు ఈ చిత్రాన్ని వీక్షించారు. పూరి మాట్లాడుతూ "చిన్నప్పటి నుంచీ మూర్తిగారి సినిమాలు చూస్తూ పెరిగాను. ఇన్నేళ్లయినా ఆయన తన పంథాని మార్చుకోకపోవడం గొప్ప విషయం" అన్నారు. "డబ్బు కోసం ఏనాడూ సినిమా తీయని వ్యక్తి నారాయణమూర్తి. ప్రజా సమస్యలే ఆయన కథలయ్యాయ"న్నారు వినాయక్. "ఇన్నేళ్లుగా సందేశాత్మక చిత్రాలు చేయడం గొప్ప విషయం" అన్నారు శేఖర్ కమ్ముల. "రాజ్యాధికారం కోసం అంబేద్కర్, జ్యోతిబా పూలే వేసిన బాటలో దేశం పయనించాలి. ప్రజాస్వామ్యం అంగట్లో సరుకు కాదు. ఓటుని అమ్ముకోకూడదు" అన్నారు నారాయణమూర్తి. గద్దర్, దవళ సత్యం, ఎల్‌బీ శ్రీరాం తదితరులు పాల్గొన్నారు.

ఇంత త్వరగా దర్శకత్వం చేస్తాననుకోలేదు

నిజార్ షఫీ

దర్శకులుగా మారిన ఛాయాగ్రాహకులు చాలామందే. నిజార్ షఫీ ఆ జాబితాలో చేరారు. 'బలే బలే మగాడివోయ్', 'నేను లోకల్', 'మహానుభావుడు', 'శైలజారెడ్డి అల్లుడు' తదితర చిత్రాలతో ఛాయాగ్రాహకుడిగా పేరు తెచ్చుకున్నారాయన. 'గీత'తో దర్శకుడిగా మారుతున్నారు. హవీష్ కథానాయకుడిగా, రమేష్ వర్మ నిర్మించిన ఈ చిత్రం బుధవారం విడుదలవుతోంది. ఈ సందర్భంగా నిజార్ షఫీ సోమవారం విలేకర్లతో ముచ్చటించారు.

● "దర్శకత్వం చేయాలనే ఆలోచన ఎప్పట్నుంచో ఉంది. కానీ ఇంత త్వరగా దర్శకుడిగా మారతాను అనుకోలేదు. ఒక రోజు హవీష్ 'మంచి లైన్ విన్నా. దర్శకత్వం చేస్తారా?' అని అడిగారు. రమేష్ వర్మ చెప్పిన ఆ లైన్ నచ్చి కథగా మార్చాం. ఛాయాగ్రాహకుడిగానూ ప్రతిభ చూపించేందుకు ఆస్కారమున్న కథ ఇది. రాత్రి వేళల్లో సాగే సన్నివేశాలు ప్రధానాకర్షణ. దర్శకుడిగా, ఛాయాగ్రాహకుడిగా ఆస్వాదిస్తూ ఈ సినిమాని చేశా".

● "రొమాంటిక్ నేపథ్యంతో కూడిన థ్రిల్లర్ చిత్రమిది. పోలీసు అధికారిగా నటించిన రెహమాన్ దగ్గరికి ఓ కేసు వస్తుంది. అందులో ఏడుగురు వ్యక్తులు కీలకం. ఆ ఏడుగురు ఎవరు? ఆ కేసు ఎలాంటి మలుపులు తిరిగిందన్నది తెరపైనే చూడాలి. కథలో భాగంగానే ముడ్డు సన్నివేశాలుంటాయి".

● "ఛాయాగ్రహణం, దర్శకత్వం.. రెండు బాధ్యతలూ చేపట్టడం కష్టం అనిపించలేదు. ఛాయాగ్రాహకుడిగా కొన్ని కొత్త సినిమాలు ఒప్పుకొన్నా. దర్శకుడిగానూ రెండు కథాలోచనలున్నాయి. ఒకటి ప్రేమకథ, మరొకటి థ్రిల్లర్".

బతికిస్తే మళ్లీ వస్తాయ్

విశ్వక్‌సేన్

"మంచి సినిమాని ప్రేక్షకులు ఆదరిస్తారు. ఆ విషయాన్ని 'ఫలక్‌నుమా దాస్' నిరూపించిందన్నారు విశ్వక్‌సేన్. తనే కథానాయకుడిగా నటించి తెరకెక్కించిన చిత్రమిది. ఇటీవలే విడుదలైంది. సోమవారం విలేకర్ల సమావేశంలో విశ్వక్‌సేన్ మాట్లాడుతూ "కొంతమంది పని గట్టుకుని ఈ సినిమా బాలేదంటూ ప్రచారం చేస్తున్నారు. పోస్టర్లు చించేశారు. ఆ బాధతో ఓ వీడియోను పోస్ట్ చేశా. అందులో ఎవరినీ ఉద్దేశించకుండా నెగెటివ్ ప్రచారం చేసినవారి సంగతి హైదరాబాద్ వచ్చాక చూస్తానని అన్నాను. ఆ బాధని కూడా తప్పుడు అర్థంతో చూస్తున్నారు. బాధలో మాట జారాను. క్షమాపణలు చెబుతున్నాను. నా సినిమాతోనే నాకు పేరు రావాలి. నా సినిమా లబ్ధి కోసం ఒకరిపై తేలిక మాటలు మాట్లాడేవాణ్ని కాను. సినిమాని కొత్తగా తీయాలి. పరిశ్రమలో పది కాలాలు ఉండాలి. ఇవే నా ఆలోచనలు. ఇలాంటి సినిమాల్ని ప్రేక్షకులు బతికిస్తే మళ్లీ వస్తుంటాయ్. భయపెడితే ఆగిపోతాయ్" అన్నారు.

హాలీవుడ్ సందడికి బాక్సాఫీసు సిద్ధం

బాలీవుడ్ చిత్రాలకు దీటుగా హాలీవుడ్ సినిమాలు భారతీయ ప్రేక్షకులను అలరిస్తున్నాయి. ఈ ఏడాది వచ్చిన 'అవెంజర్స్: ఎండ్‌గేమ్', 'అలాద్దీన్' లాంటి చిత్రాలకు ఇక్కడ దక్కిన ఆదరణే అందుకు నిదర్శనం. అందుకే హాలీవుడ్ సంస్థలు తమ చిత్రాలను భారత్‌లో పెద్ద ఎత్తున విడుదల చేయడంపై ప్రత్యేక దృష్టిపెట్టాయి. దీంతో ఈ ఏడాది ఆఖరు వరకూ హాలీవుడ్ చిత్రాలు వరుస కట్టనున్నాయి. వాటిలో కొన్ని చిత్రాలు విడుదలకు ముందే ఆసక్తి రేకెత్తిస్తూ ప్రేక్షకులను ఊరిస్తున్నాయి. వాటి విశేషాలివీ.

'లయన్ కింగ్'

'మెన్ ఇన్ బ్లాక్: ఇంటర్నేషనల్'

'ఎక్స్‌మెన్: డార్క్ ఫీనిక్స్'

'ఒన్స్ అపాన్ ఏ టైమ్ ఇన్ హాలీవుడ్'

'టాయ్ స్టోరీ 4'



'జోకర్'

'స్టార్‌వార్స్: ది రైజ్ ఆఫ్ స్కైవాకర్'

'స్పైడర్ మ్యాన్: ఫార్ ఫ్రమ్ హోమ్'

సూపర్ హీరో చిత్రాల అభిమానులకు 'ఎక్స్‌మెన్' సిరీస్ గురించి పరిచయం చేయాల్సిన అవసరం లేదు. ఈ సిరీస్‌లో మూడేళ్ల కిందట వచ్చిన 'అపోకలిప్స్' మంచి విజయాన్నందుకుంది. తాజాగా ఆ చిత్రానికి సీక్వెల్‌గా 'డార్క్ ఫీనిక్స్' తెరకెక్కింది. జెన్నిఫర్ లారెన్స్, సోఫీ టర్నర్, మైఖేల్ ఫాస్‌బెండర్, జేమ్స్ మెక్ అవాయ్ లాంటి ప్రముఖ నటులు ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రం ఈ నెల 7న ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఇదే నెల 14న 'మెన్ ఇన్ బ్లాక్: ఇంటర్నేషనల్' విడుదలవుతోంది. 2012లో వచ్చిన 'మెన్ ఇన్ బ్లాక్ 3' తర్వాత ఆ సిరీస్‌లో వస్తున్న చిత్రమిది. ఈ సైన్స్ ఫిక్షన్ యాక్షన్ సినిమాపై మంచి అంచనాలే ఉన్నాయి. ఈ చిత్రం వచ్చిన వారం తర్వాత 'టాయ్‌స్టోరీ 4' సందడి చేయనుంది. యానిమేషన్ ప్రపంచంలో సంచలనం సృష్టించింది 'టాయ్‌స్టోరీ' సిరీస్. 2010లో 'టాయ్‌స్టోరీ 3' వచ్చింది. మళ్లీ తొమ్మిదేళ్ల తర్వాత మరోసారి యానిమేషన్ బొమ్మలు కథ చెప్పడానికి సిద్ధమయ్యాయి.

ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది అభిమానులను సంపాదించుకున్న స్పైడర్ మ్యాన్ మరోసారి తన విన్యాసాలతో మైమరపించడానికి వచ్చేస్తున్నాడు. జులై 2న 'స్పైడర్‌మ్యాన్: ఫార్ ఫ్రమ్ హోమ్' రాబోతోంది. రెండేళ్ల క్రితం వచ్చిన 'స్పైడర్‌మ్యాన్: హోమ్‌కమింగ్'కు సీక్వెల్ ఇది. ఇదే నెల 19న 'లయన్ కింగ్' విడుదల కాబోతోంది. ఇదే పేరుతో పాతికేళ్ల క్రితం వచ్చిన యానిమేషన్ చిత్రానికి ఇది రీమేక్. అయితే ఈ కొత్త చిత్రాన్ని ఫొటో రియలిస్టిక్ కంప్యూటర్ యానిమేషన్ అనే అత్యాధునిక సాంకేతికతతో తెరకెక్కించారు.

కళ్లు చెదిరే ఖరీదైన కార్లతో, ఒళ్లు గగుర్పొడిచే ఛేజింగ్ సన్నివేశాలతో యువ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి 'ఫాస్ట్ అండ్ ఫ్యూరియస్' చిత్రాలు. తాజాగా ఆ సిరీస్‌లో 'హాబ్స్ అండ్ షా' తెరకెక్కింది. ఆగస్టు 2న విడుదలవుతున్న ఈ చిత్రం మరోసారి యువతను ఉర్రూతలూపడానికి సిద్ధమవుతోంది. ఈ ఏడాది అందరి దృష్టిని ఆకర్షిస్తున్న మల్టీస్టారర్ చిత్రం 'ఒన్స్ అపాన్ ఏ టైమ్ ఇన్ హాలీవుడ్'. అగ్ర కథానాయకులు బ్రాడ్ పిట్, లియొనార్డో డికాప్రియో కలసి నటించిన చిత్రమిది. ప్రముఖ దర్శకుడు క్వెంటిన్ టొరంటినో తెరకెక్కించారు. ఆగస్టు 14న విడుదలవుతోంది.

రెండేళ్ల క్రితం వచ్చిన సూపర్ నేచురల్ హారర్ చిత్రం 'ఇట్' ప్రేక్షకులను భయపెట్టడంలో విజయం సాధించింది. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక వసూళ్లు అందుకున్న హారర్ చిత్రంగా నిలిచి సత్తా చాటింది. ఇప్పుడు దానికి సీక్వెల్‌గా 'ఇట్: చాప్టర్ 2' తెరకెక్కింది. సెప్టెంబరు 6న ఈ చిత్రం మరింత ఎక్కువగా భయపెట్టడానికి రాబోతోంది. హీరో పాత్రలకు దీటుగా అత్యంత ఆదరణ దక్కించుకున్న విలన్ పాత్ర అంటే జోకర్ పేరే చెబుతారు. ఇప్పుడు ఆ విలన్ పాత్రను హీరోగా మార్చి 'జోకర్' పేరుతో ఓ చిత్రం తెరకెక్కింది. అక్టోబరు 4న రాబోతున్న ఆ చిత్రంపై ఆసక్తి నెలకొంది. టెర్మినేటర్ సిరీస్ నుంచి వస్తున్న 'డార్క్‌ఫేట్' అక్టోబరు 31న విడుదలవుతోంది. 2013లో వచ్చిన 'ఫ్రోజెన్' యానిమేషన్ చిత్రం ప్రేక్షకులను మెప్పించింది. దానికి సీక్వెల్‌గా 'ఫ్రోజెన్ 2' తెరకెక్కింది. నవంబరు 22న విడుదలవుతోంది. ఈ ఏడాదిని 'స్టార్‌వార్స్' మనంగా ముగించనుంది. ఈ సిరీస్‌లో తెరకెక్కిన 'ది రైజ్ ఆఫ్ స్కైవాకర్' డిసెంబరు 20న విడుదల కానుంది. ఈ ఏడాది హాలీవుడ్ చిత్రాలతో బాక్సాఫీస్ సందడిగా మారనుంది.

వసుంధర

చర్మానికి కవచం వేద్దాం

చర్మం తాజాగా ఉండాలంటే.. అదేపనిగా పూతలు వేసుకోవడం కాదు... కొన్ని జాగ్రత్తలు కూడా తీసుకోవాలి. అవేంటో చూసేద్దామా...

ఏ కాలంలోనైనా నీళ్లు ఎక్కువగా తాగాలి. బయటకు వెళ్లేటప్పుడు నీళ్ల సీసా తప్పకుండా వెంట తీసుకువెళ్లాలి. మధ్య మధ్యలో నీళ్లు తాగుతుండాలి. ఇలా చేయడం వల్ల చర్మం తాజాగా ఉంటుంది. అంతర్గతంగా వ్యర్థపదార్థాలు బయటకు వెళ్లిపోవడానికి నీళ్లు తాగడం చాలా అవసరం.

- చర్మానికి అప్పుడప్పుడు మాయిశ్చరైజర్ రాసుకుంటూ ఉండాలి. ఎక్కువగా జిడ్డు లేకుండా చూసుకోవాలి. ఇది చర్మంలో తేమ నిల్వ ఉండేలా చూస్తుంది.
- నాణ్యమైన టోనర్‌ను ఎంచుకోవాలి. ఇది చర్మాన్ని జిడ్డులేకుండా శుభ్రపరుస్తుంది. చర్మరంధ్రాలు మరీ తెరచుకోకుండా చేస్తుంది. టీ-జోన్ ప్రాంతం(నుదురు, ముక్కుబాగాల్లో) జిడ్డు ఎక్కువగా పేరుకుపోతుంది. కాబట్టి అక్కడ కూడా టోనర్ వాడితే జిడ్డు సమస్య అదుపులో ఉంటుంది.
- ఈ కాలంలో చర్మ సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. ఎందుకంటే అధిక వేడి, ఉక్క వల్ల చెమట, దుమ్మూధూళితో చర్మం మురికిగా మారి నల్లబడుతుంది. మృతకణాలు పేరుకుంటాయి. అందుకే వారానికోసారి మృతకణాల్ని తొలగించుకోవాలి.
- వేసవిలో మేకప్ తక్కువగా వేసుకోవాలి. ఎక్కువ మేకప్ వేసుకోవడం వల్ల చెమట, దుమ్ముధూళితో చర్మరంధ్రాలు మూసుకుపోతాయి. వీలైనంతవరకూ అలంకరణ మితంగా ఉంటేనే మంచిది.

కాలేజీలో క్యాట్‌వాక్!

కాలేజీలు తెరవనున్నారు... ఈ విద్యా సంవత్సరంలోనూ సరి కొత్త ఫ్యాషన్‌లు అమ్మాయిల్ని ఆకట్టుకోనున్నాయి. వాటిని తమ శరీరతత్వానికి తగ్గట్లు స్టైలింగ్ చేసుకోగలగడమే ఇప్పుడు అమ్మాయిల ముందున్న సవాల్. కాలేజీలో ఫ్యాషన్ ఐకాన్‌గా నిలవాలంటే... కుర్తీల నుంచి కాఫ్తాన్‌ల వరకూ ఎలా ఎంచుకోవచ్చో చెప్పే సూచనలివి.!

ఇప్పటివరకూ సంప్రదాయంగా వాడిన స్ట్రెయిట్ హెమ్‌లైన్ కుర్తీలకు ఇక టాటా చెప్దాం... ఎందుకంటే ఎసిమెట్రికల్ డిజైన్‌లలో కుర్తీలను ఎంచుకోవడమే ఇప్పటి ఫ్యాషన్. ఈ డిజైను అన్ని రకాల శరీరాకృతుల వారికీ నప్పుతుంది. ఎత్తు తక్కువగా ఉన్నవారికి చక్కని ఎంపిక. స్నేహితులతో కలిసి బయటికి వెళ్లినప్పుడు, చిన్న చిన్న వేడుకలకి ఇవి స్టైలిష్ లుక్‌ని తెచ్చిపెడతాయి. వీటికి జతగా జీన్స్, పలాజోలు నప్పుతాయి. వీటిమీదకు స్నీకర్స్, స్ట్రాప్ హీల్స్‌ని వేసుకోవచ్చు. ఫ్లెయిన్ స్ట్రెయిట్ కుర్తీ వేసుకున్నప్పుడు ఎసిమెట్రికల్ లాంగ్ జాకెట్‌ని ప్రయత్నించినా మీ లుక్ మారిపోతుంది. ఈ తరహా దుస్తులు వేసుకున్నప్పుడు చెవులకు వేలాడే లోలాకులు బాగుంటాయి. పామ్‌పామ్ ఇయర్‌రింగ్స్ సరైన మ్యాచింగ్.

- ఫ్లోరల్ దోతీ టాప్ కాలేజీలకు సౌకర్యంగా వేసుకోవచ్చు. పెప్లమ్ టాప్‌లకు దోతీ చక్కటి మ్యాచింగ్. ఆధునికతకు సంప్రదాయాన్ని మేళవించిన నయా శైలి ఇది. ప్రెషర్స్ పార్టీలకూ దీన్ని ప్రయత్నించవచ్చు. జార్జెట్, షిఫాన్, సిల్క్ వంటి వస్త్రాలతో దోతీ ప్యాంట్లు కుట్టించుకోవచ్చు. ఈ దుస్తుల మీదకు కాస్త పెద్దగా ఉండే స్టోల్స్ లేదా చిన్నచిన్న హ్యాంగింగ్స్ పెట్టుకోవచ్చు. పీప్ టోస్, శాండిల్స్ నప్పుతాయి.
- లాంగ్ స్ట్రెయిట్ కుర్తీలకు జతగా కాప్ లెంగ్త్ ప్యాంట్లు బాగుంటాయి. అంచుల్లో ఫ్రిల్స్, ప్యాటర్న్‌లు చేయించుకోవచ్చు. పైన జాకెట్ వేసుకుంటే ట్రెండీ లుక్‌తో కనికట్టు చేయొచ్చు. జతగా స్కార్ఫ్‌ని భిన్నంగా చుట్టుకుంటే చాలు. చెవులకు దిద్దులూ, లెదర్ వాచ్, షోల్డర్ బ్రెండీగా కనిపించేలా చేస్తాయి.
- మిక్స్ అండ్ మ్యాచ్... ఇప్పుడిదే హాటెస్ట్ ట్రెండ్. కేవలం దుస్తులే కాదు... జ్యూయలరీ, ఇతర యాక్సెసరీలనూ దానికి భిన్నమైన రంగుల్లో మ్యాచ్ చేసుకోవచ్చన్న మాట. ఉదాహరణకు ఫ్లెయిన్ లాంగ్ మ్యాక్సీ వేసుకుంటే... అంతగా ఆకట్టుకోదు. ఇలాంటప్పుడు చూడగానే కనిపించే స్టేట్‌మెంట్ బెల్ట్, చేతికి పెద్ద బ్రాస్‌లెట్ జత చేసుకుంటే ఆ అందమే వేరు.
- బొహేమియన్ స్టైల్‌లో మ్యాక్సీలు, పలాజోలు, స్కర్ట్‌లు, ఎవరికైనా నప్పుతాయి. క్యాజువల్‌వేర్‌గా ఇది కలర్‌ఫుల్‌గా కనిపించేలా చేస్తుంది. ఫ్లెయిన్ టాప్స్ మీదకు సిల్వర్ జ్యూయలరీ ఆకట్టుకునేలా చేస్తుంది. రిప్డ్ జీన్స్- ప్రింటెడ్ కాఫ్తాన్, కాప్‌లెంగ్త్ జెగ్గింగ్, మినీ ట్యూనిక్ ఇవన్నీ క్యాజువల్ వేర్‌గా బాగుంటాయి. ఇక షార్ట్ టాప్‌లలో కోల్డ్ షోల్డర్స్, లేయర్స్ బెల్ట్‌టాప్స్, హాఫ్ స్లీవ్స్ అదరగొట్టేస్తాయి. వీటిమీదకు స్కర్టులనూ ఎంచుకోవచ్చు. లేతరంగుల టీ షర్ట్‌లపై క్విర్కీ ప్రింట్లు బాగుంటాయి. జ్యూలీలు వీటిమీదకు నప్పుతాయి.

పెద్దలు పనికి... పిల్లలు బడికి!

మురికివాడల్లోని పిల్లలను పాఠశాలలో చేర్పించాలనేది ఆమె లక్ష్యం. ఆ ప్రయత్నానికి ఎవరూ చేయూతనందించలేదు. పైగా ఇంట్లో వాళ్లే అవమానించారు. పిల్లల తల్లిదండ్రులూ బెదిరించారు. అయినా ఆమె పట్టువదల్లేదు. పిల్లలను చదివించాలనే ఉద్యమాన్ని ఆపేయలేదు. ఆమే బిహార్‌కు చెందిన సరితా రాయ్. ఎంతో మంది పిల్లలను బడిబాట పట్టిస్తూ ఎందరికో ఆదర్శంగా నిలుస్తోంది.

సరితా రాయ్ స్వస్థలం బిహార్, వైశాలీలోని హాజిపూర్. తండ్రి ఉద్యోగరీత్యా అరుణాచల్‌ప్రదేశ్‌లో పెరిగిందామె. వేసవి సెలవుల్లో హాజిపూర్‌కు వచ్చేది. కానీ ఇక్కడి మురికి వాడల్లో ఉండేవాళ్లు ఎక్కువగా ఫ్యాక్టరీలు, గ్యారేజీల్లో పని చేసేవారు. వాళ్ల పిల్లలు కూడా పనికి వెళ్లేవారు. ఎవరికీ చదువుకోవాలని ఉండేది కాదు. అప్పుడు సరితకు వద్దాలుగేళ్లు. ఓ రోజు ఓ పిల్లాడు సైకిల్ దొంగతనం చేశాడు. దీంతో అతడిని అక్కడి వారు కట్టేసి రక్తం వచ్చేలా కొట్టడం మొదలుపెట్టారు. అందులో ఆమె బంధువులు కూడా ఉన్నారు. ఆమె వద్దని వారిస్తున్నా ఎవరూ వినిపించుకోలేదు. చివరకు అతడిని కొడితే తాను ఉరేసుకుంటానని బెదిరించడంతో ఆపేశారు. తరువాత ఆ బాబుతో మాట్లాడితే పేదరికం, నిరక్షరాస్యతే ఇటువంటి పనులకు కారణమని తెలుసుకుంది. 2003లో ఆమెకు బిహార్ హైకోర్టు న్యాయవాదితో పెళ్లవడంతో స్వరాష్ట్రంలోనే స్థిరపడింది. ఆమెకూ అనేక సంస్థల్లో లీగల్ కన్సల్టెంట్‌గా ఉద్యోగం వచ్చినా వద్దనుకుని ఆ మురికివాడల్లోని పిల్లల్ని బడిబాట పట్టించాలనుకుంది.

ఎందుకొస్తున్నావ్ అని బెదిరించారు... రోజూ మురికి వాడలకు వెళ్లేది. 'మీ పిల్లలకు పుస్తకాలు కొనిస్తా, భోజనం ఏర్పాటు చేస్తా, ఇంకేమైనా అవసరాలుంటే తీరుస్తా. వాళ్లను బడికి పంపించండి' అని మొదట్లో పిల్లల తల్లిదండ్రుల్ని బతిమాలేది. వాళ్లేమో 'ఈ అమ్మాయి మళ్లీ వచ్చింది... మనల్ని సరిగ్గా బతకనివ్వడం లేదు.. పిల్లల్ని బడికి పంపిస్తే ఏం వస్తుంది... పనికి పోతే డబ్బులైనా వస్తాయి...' అని అనుకునేవారట. కొందరైతే 'నువ్వు చుట్టు పక్కల పరిసరాల్లో కనిపిస్తే చూడు...' అని బెదిరించేవారట. ఎవరు ఎన్ని అన్నా... రెండు నెలల పాటు సరిత ఆ మురికివాడల్లోనే తిరిగింది. చివరకు 'ఒక్క రోజు పంపండి' అని ఆ తల్లిదండ్రుల్ని వేడుకుంది. అలా 11 మంది పిల్లలతో చిన్న ఇన్‌స్టిట్యూట్‌లా ప్రారంభించింది. వాళ్లకు కావాల్సిన వస్తువులు కొనిచ్చింది. చదువుకోవడం వల్ల కలిగే లాభాలు వివరించింది. మంచి ఉద్యోగం వస్తే భవిష్యత్తు ఎలా ఉంటుందో చెప్పింది. వారికి ఇంగ్లిష్, చిన్న చిన్న లెక్కలు నేర్పింది. అలా పిల్లల్లో మార్పు తెచ్చింది. ఆమె స్వతహాగా న్యాయవాది కావడంతో ఆ పిల్లల తల్లిదండ్రులకు ఏమైనా సమస్యలు వస్తే తీర్చడానికి ముందుండేది. దీంతో అక్కడి వారికి ఆమెపై నమ్మకం పుదిరింది.

ఇంట్లో వాళ్లు తిట్టారు... 'మంచి ఉద్యోగం వచ్చినా చేసుకోకుండా ఎవరి కోసమో ఎందుకిలా చేస్తున్నావ్... నీ బంగారు భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నావు... నీ ప్రయత్నం వృథా' అని ఇంట్లో వాళ్లంతా సరితను తిట్టేవారు. ఆమె మాత్రం 'ఇప్పుడు మీరు నన్ను విమర్శిస్తున్నారు. కానీ ఏదో ఒక రోజు నేను విజయం సాధిస్తా' అని వారితో అనేది. పిల్లల అవసరాలు తీర్చడానికి తన స్నేహితుల సహాయం తీసుకునేది. ఆమె చేస్తున్న పని చూసి చాలా మంది ఆర్థిక సాయం చేసేందుకు ముందుకొచ్చేవారు. కానీ ఆమె మాత్రం డబ్బు కన్నా పిల్లల చదువుకు అవసరమయ్యే వస్తువులు సమకూరుస్తే సరిపోతుందని చెప్పేది. 'ఇప్పటివరకు మొత్తం 2000 మందికి పైగా చిన్నారుల్ని పాఠశాలల్లో చేర్పించా. ఇందులో 100 మందికి పైగా పిల్లలు జీవితంలో స్థిరపడ్డారు. క్రమంగా ఇంట్లోవాళ్లు కూడా నన్ను అర్థం చేసుకొని ప్రోత్సహిస్తున్నారు. ఇప్పటికీ మురికి వాడల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్నా. నన్ను వారి సమస్యలు పరిష్కరించే వ్యక్తిగా ఇప్పుడు అక్కడి ప్రజలు భావిస్తున్నారు...' అని చెబుతుంది సరిత.

పోషకాల ఖజానా ఖర్జూరం

ఖర్జూరాలను తీసుకోవడం వల్ల ఆరోగ్యపరంగా చాలా లాభాలు ఉన్నాయి. వీటిల్లో కొలెస్ట్రాల్ ఉండదు. అలాగే కొవ్వు శాతం కూడా తక్కువే. పైగా తక్షణ శక్తి లభిస్తుంది. ఇవి ఇంకెలా మేలుచేస్తాయంటే..

- ఖర్జూరాల్లో పొటాషియం, క్యాల్షియం ఎక్కువ మొత్తంలో ఉంటాయి. ఆ పోషకాలు ఎముకలకు మేలు చేస్తాయి. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. ఆసిడిటీని అదుపులో ఉంచుతాయి. వీటిల్లోని పీచు అరుగుదలకు సాయపడుతుంది. ఖర్జూరాల్ని పాలల్లో నానబెట్టి తింటే చక్కగా నిద్రపడుతుంది

- ఎండు ఖర్జూరాలను రాత్రంతా నానబెట్టి ఉదయం ఏవైనా పండ్లతోపాటు తీసుకుంటే మలబద్ధకం సమస్య దరిచేరదు. బరువు పెరగాలనుకునే వారికి ఇది చక్కటి ఆహారం. వీటిలో ఇనుము శాతం కూడా ఎక్కువే. క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల రక్తహీనత దరిచేరదు.

విటమిన్లు, ఖనిజాలు మాంసకృత్తులు ఖర్జూరాల్లో సమృద్ధిగా లభిస్తాయి. రోజూ కనీసం నాలుగైదు తీసుకోవాలి. తీసుకున్న వెంటనే తక్షణ శక్తి అందుతుంది. అలసట దూరమవుతుంది. అందుకు ఖర్జూరాల్లోని గ్లూకోజ్, సుక్రోజ్, ఫ్రక్టోజ్‌లు కారణం.

నజరానా

కొన్నాళ్లపాటు పక్కన పెట్టిన నీళ్లసీసాలను వాడాలనుకుంటున్నారా... వాటిల్లో రెండు చెంచాల బొప్పన వెనిగర్, వేడినీళ్లు పోసి కాసేపయ్యాక కడిగేయండి.

బంగారం-వెండి

3న ముగింపు-క్రితం

హైదరాబాద్	ముగింపు	క్రితం
బంగారం (24క్యా)	33,250	33,120
అర్నమెంట్	31,050	30,950
వెండి (కిలో)	37,380	37,500
విజయవాడ		
బంగారం (24క్యా)	33,310	33,210
అర్నమెంట్	30,850	30,750
వెండి (కిలో)	37,700	37,700
ప్రొద్దుటూరు		
బంగారం (24క్యా)	33,200	33,200
అర్నమెంట్	30,700	30,700
వెండి (కిలో)	37,600	37,500
రాజమహేంద్రవరం		
బంగారం (24క్యా)	33,310	33,230
అర్నమెంట్	30,950	30,810
వెండి (కిలో)	37,500	37,600
విశాఖపట్నం		
బంగారం (24క్యా)	33,100	33,000
అర్నమెంట్	30,790	30,690
వెండి (కిలో)	38,500	38,000
తమిళనాడు		
బంగారం అర్నమెంట్ (గ్రా)	3,076	3,079
వెండి (గ్రా)	39.40	39.40

నా కానుకలో... అతడికి వాటా ఉంటుందా?

డియర్ వసుంధర

జి. వరలక్ష్మి
న్యాయవాది

? నాకు పెళ్లి కుదిరింది. మా నాన్న తనకు వారసత్వంగా వచ్చిన ఆస్తిని నాకు పుట్టింటి కానుకగా ఇవ్వాలనుకుంటున్నారు. అయితే మా తాత వాళ్ల అన్న, వదిన... ఓ పిల్లాడు పుట్టాక విడిపోయారు. మా పెద్దతాత తన కొడుకుని మా తాతకి ఇచ్చి పెంచుకోమని కోరాడు. ఇదంతా 1952కి ముందు జరిగింది. తరువాత ఆయన మరో పెళ్లి చేసుకున్నాడు. నాలుగేళ్ల తరువాత మా తాతకు ఇద్దరబ్బాయిలు పుట్టారు. ఇప్పుడు మా తాత ఆస్తిలో మా నాన్న, బాబాయితో పాటు అతడికి కూడా వాటా ఉంటుందా? అతని ధ్రువపత్రాలన్నింటిలోనూ తండ్రిగా మా తాత పేరే ఉంది. - ఓసోదరి

✔ మీ ప్రశ్నకు జవాబు... మీ తాతగారు ఆ అబ్బాయిని చట్టప్రకారం దత్తత తీసుకున్నారా లేదా అనేదాని మీద ఆధారపడి ఉంటుంది. 1956 హిందూ దత్తత-భరణాల చట్టం ప్రకారం ఆ తరువాత జరిగిన దత్తత స్వీకారాలకు మాత్రమే ఇది వర్తిస్తుంది. మీ తాతగారు 1952లో ఆ అబ్బాయిని పెంచుకున్నారంటున్నారు కాబట్టి గార్డియన్స్ అండ్ వార్డ్స్ యాక్ట్ -1890 మీకు వర్తిస్తుంది. అయితే దీని ప్రకారం దత్తతను గుర్తించమని కలెక్టర్‌కి దరఖాస్తు చేసుకుని ఉండాలి. ఆ అర్జీని పరిశీలించిన కలెక్టర్ కన్నతండ్రి పేరుని తొలగించి దత్తత తీసుకున్న వ్యక్తి పేరుని జత చేస్తారు. అలా చేస్తే ఆ దత్తత చట్టప్రకారం చెల్లుతుంది. అది నిర్ధారణ అయితే అతడికీ మీ తాత ఆస్తిలో హక్కు ఉంటుంది. ఇక, అతడి స్కూల్ రికార్డ్స్, కుటుంబ ధ్రువపత్రాల్లో తండ్రిగా మీ తాత పేరు నమోదు అయితే అతడిని ఆయన తన దత్త పుత్రుడుగా ఆమోదించినట్టే. అలాగే, అతడు మీ తాత ఆస్తిలో భాగం కోసం లేదా డిక్లరేషన్ ఆఫ్ లీగల్ హైర్ సూట్ వేయాలి. అందుకు సంబంధించిన రుజువులు అతడు కోర్టుకి చూపించాలి. అప్పుడే అతడు దత్త పుత్రుడా... కాదా అన్నది తేలుతుంది. ఆ ఆధారంగా అతడు వారసుడా కాదా అన్నది కోర్టు నిర్ణయిస్తుంది. మామూలుగా అయితే దత్తపుత్రుడికి దత్తత తీసుకున్న తండ్రి ఆస్తిలో భాగం లభిస్తుంది. 1890-చట్టంలో విడిపోయిన తల్లిదండ్రులు పెంచుకోమని ఇచ్చిన పిల్లలు, వీధులో దొరికిన చిన్నారులకు సంబంధించిన వివరాలను ఎక్కడా ప్రస్తావించలేదు. కాబట్టి ఈ విషయం కోర్టులోనే తేలాల్సి ఉంటుంది. మీ నాన్న ఆస్తిని మీకు ఇవ్వాలంటే ఆయనకు దానిమీద పూర్తి హక్కు ఉండాలి. ముందు ఆస్తిని తన పేరుమీద మ్యూటేషన్ కోసం దరఖాస్తు చేసుకోమనండి. మీ నాన్న, బాబాయి ఆస్తిని పంచుకుని భాగాలు చేసుకుంటేనే అది వారి స్వార్జితం కింద పరిగణిస్తారు. అప్పుడు మీకు ఇవ్వడానికి వీలు అవుతుంది.

ఈనాడు
విజయవాడ
మంగళవారం జూన్ 4, 2019
e-mail: edc@eenadu.in

పీల్చేగాలీ, తాగే నీరూ, తినే ఆహారం... అన్నీ కలుషితమవుతున్నాయి. పారిశ్రామికీకరణతో పర్యావరణపు భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతోంది. అయితే ప్రగతిని అడ్డుకుంటే మానవాళి మనుగడ ప్రమాదంలో పడుతుంది. అభివృద్ధికి ఆటంకం లేకుండా పర్యావరణాన్ని ఎలా కాపాడుకోవాలి? ఇందు కోసం నిపుణులు అవసరం. వారే ఎన్విరాన్‌మెంటలిస్టులు. భారత్‌తోపాటు ప్రపంచవ్యాప్తంగా పర్యావరణానికి ప్రాముఖ్యం పెరిగిన నేపథ్యంలో ఎన్విరాన్‌మెంటల్ కోర్సులు చదివినవారికి ఎన్నో ఉద్యోగాలు లభిస్తున్నాయి. భవిష్యత్తులో మరిన్ని కొత్త అవకాశాలు రానున్నాయి.

కెరియర్ గైడెన్స్
ఎన్విరాన్‌మెంటల్ స్టడీస్

వాతావరణ మార్పులకు ప్రధాన కారణం పర్యావరణానికి హాని కలగడమే. దీపావళి వచ్చిందంటే చాలు, గాలిలో కాలుష్య శాతం అమాంతంగా పెరిగిపోతుంది. సిమెంట్ పరిశ్రమలు, నిర్మాణాలు, పార్మా కంపెనీలు, కార్యాలయాలు, ఆఖరికి గృహాలు సైతం పర్యావరణానికి విఘాతం కలిగిస్తున్నాయి. పచ్చదనానికి ప్రాధాన్యం ఇవ్వడం, నాణ్యతా ప్రమాణ నిబంధనలు మార్చుకోవడం, ప్రత్యామ్నాయాలపై దృష్టి సారించడం, శుద్ధిచేసే కొత్త పరికరాలను రూపొందించడం..తదితర చర్యల ద్వారా కాలుష్యస్థాయిని నియంత్రించవచ్చు. ఆ ప్రయత్నాన్ని చేసే నిపుణులే ఎన్విరాన్‌మెంటలిస్టులు. ఈ విభాగంలో ఉద్యోగాలు ఆశించేవారు అండర్ గ్రాడ్యుయేట్ స్థాయి నుంచి ప్రత్యేకంగా పర్యావరణ విద్యను చదువుకోవచ్చు. ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ తోపాటు ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీరింగ్, ఎన్విరాన్‌మెంటల్ లా, ల్యాండ్ స్కేప్ ఆర్కిటెక్ట్, అర్బన్ ప్లానింగ్.. తదితర కోర్సులు పర్యావరణానికి రక్షణగా నిలుస్తున్నాయి. వివిధ సంస్థలు వీటిని అందిస్తున్నాయి.

గ్రీన్ కోర్సులు.. క్లీన్ కొలువులు!

వివిధ విభాగాల్లో...

ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్

అమ్లవర్షాలు, వాతావరణ మార్పులు, కాలుష్యం, ఓజోన్ పొర క్షీణత... ఈ పరిణామాలన్నింటినీ పర్యావరణ ఇంజినీర్లు విశ్లేషిస్తారు. వీటి వెనుక ఉన్న కారణాలు అధ్యయనం చేసి పరిష్కారాలను మన ముందుంచుతారు. ఇవే కాకుండా పర్యావరణ సమస్య ఏది వచ్చినా దాన్ని పరిశీలించి ప్రభావాన్ని అంచనా వేస్తారు. ఆ తీవ్రత తగ్గించడానికి ఉన్న ప్రత్యామ్నాయాలపై దృష్టి సారిస్తారు.

ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ కావాలనుకున్నవారు ఇంటర్‌లో ఎంపీసీ గ్రూప్ చదివుండాలి. అనంతరం ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షల ద్వారా బీఈ / బీటెక్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీరింగ్ కోర్సులో చేరవచ్చు. జాతీయస్థాయిలో పలు సంస్థలు ఈ కోర్సు అందిస్తున్నాయి. ఇందులో చేరినవారు బయాలజీ, కెమిస్ట్రీ, సాయిల్ సైన్స్, ఇంజినీరింగ్ సూత్రాలు, అనువర్తనాలు చదువుకుంటారు. వీరు పర్యావరణానికి ఉపయోగపడే పరికరాలు సైతం తయారుచేస్తారు. ఉదాహరణకు కలుషిత లేదా మురికి నీటి నుంచి మంచినీటిని వేరుచేసే యంత్రాలు రూపొందించి పర్యావరణానికి సహాయపడడం లాంటివన్నమాట. ఎన్విరాన్‌మెంటల్ ఆడిటింగ్, ఎన్విరాన్‌మెంటల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ మొదలైన ఉద్యోగాలు పబ్లిక్, ప్రైవేటు రంగాల్లో ఉన్నాయి. ప్రాసెస్ డిజైనింగ్, కన్స్ట్రక్షన్ మేనేజ్‌మెంట్, మెటీరియల్స్ హ్యాండ్లింగ్, ఆపరేషన్స్ మెయింటెనెన్స్ ...ఇవన్నీ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీరింగ్‌కు సంబంధించి ముఖ్యమైన దశలు.

కోర్సులందించే ప్రసిద్ధ సంస్థలు: ఐఐటీ - బాంబే, మద్రాస్, రూర్కీ, ఖరగ్‌పూర్, కాన్పూర్, ధన్‌బాద్, ఐఎస్ఎం, వారణాసి (బీహెచ్‌యూ), నిట్ - సూరత్‌కల్, తిరుచురాపల్లి, నాగ్‌పూర్, వరంగల్, అలహాబాద్, దిల్లీ టెక్నలాజికల్ యూనివర్సిటీ.

హైడ్రాలజిస్ట్

నీటికొరత, నీటి కాలుష్యం, నీటి సరఫరా విభాగాలకు ఎదురవుతోన్న సమస్యలపై వీరు అధ్యయనం చేస్తారు. పర్యావరణాన్ని కాపాడి నీటి పరిమాణం, నాణ్యత రెండూ పెరిగేలా చూడడం వీరి ముఖ్య బాధ్యత. నీటి కొరతను అధిగమించడానికి వీరు పరిష్కారాలు, ప్రత్యామ్నాయాలు సూచిస్తారు. ఆంధ్రా యూనివర్సిటీతోపాటు పలు సంస్థలు ఎమ్మెస్సీ హైడ్రాలజీ కోర్సు అందిస్తున్నాయి.

ఎన్విరాన్‌మెంటల్ సైంటిస్ట్

పర్యావరణ సమస్యలపై వీరు అధ్యయనం చేస్తారు. అందుకు కారణాలు విశ్లేషించి, పలవంతమైన పరిష్కారాలు చూపుతారు. జీవ, భౌతికశాస్త్రాల్లోని పరిజ్ఞానం ఇందుకు దోహదపడుతుంది. వీరు అన్నింటికంటే ముఖ్యంగా పర్యావరణానికి, ప్రజారోగ్యానికి కారణమవుతున్న సంస్థలు, పరిస్థితులను గుర్తిస్తారు. కాలుష్య కారణాలు, కారకులను తెలుసుకోవడానికి క్షేత్ర పర్యటనలు చేస్తారు. శాంపిల్స్ సేకరించి ప్రయోగశాలలో పరిశీలిస్తారు. మానవ చర్యల కారణంగా జరుగుతోన్న నష్టాన్ని గుర్తించి, అందుకు పరిష్కారాలు చూపుతారు. ఎన్విరాన్‌మెంటల్ అప్రైజ్, నేచర్ కన్జర్వేషన్, జాతీయ పార్కులు, పర్యావరణ సంబంధిత జాతీయ సంస్థలు... తదితర చోట్ల వీరు సేవలు అందిస్తారు. ఫీల్డ్ అనలిస్ట్, లేబొరేటరీ టెక్నీషియన్, రిసెర్చ్ అసిస్టెంట్ మొదలైన ఉద్యోగాలతో కెరియర్ ప్రారంభించవచ్చు. ఈ స్థాయి తర్వాత ఉన్నతోద్యోగాలు ఇందులో లభిస్తాయి.

కోర్సులందించే ప్రఖ్యాత సంస్థలు: ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్, వైల్డ్‌లైఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా, ఇండియన్ అగ్రికల్చరల్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ. దాదాపు అన్ని యూనివర్సిటీలూ ఎమ్మెస్సీ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ కోర్సు అందిస్తున్నాయి. ఈ విభాగంలో శాస్త్రవేత్త కావాలంటే పీహెచ్‌డీ చేయాలి.

ల్యాండ్‌స్కేప్ ఆర్కిటెక్ట్, అర్బన్ ప్లానర్

ప్రజా పార్కులు, వ్యక్తిగత సముదాయాలు అన్నిచోట్లా పచ్చదనం కళకళలాడేలా వీరు చూస్తారు. బాల్కనీ స్థలాన్ని కళాత్మకంగా పచ్చదనంతో తీర్చిదిద్దుతున్నారు. ఈ పనులు చూపరులకు కనువిందుగా, పర్యావరణానికి హితంగా ఉంటున్నాయి. మంచి ల్యాండ్ స్కేప్ ఆర్కిటెక్చర్ కావాలంటే ఈ విభాగంలో డిగ్రీ అనంతరం కొన్నేళ్ల శిక్షణ తప్పనిసరి. వీరు షాపింగ్ మాల్స్, కార్యాలయాలు, పాఠశాలలు, నివాస సముదాయాలు... మొదలైనవన్నీ పచ్చదనంతో సుందరంగా తీర్చిదిద్దుతారు. ఇందు కోసమే ఆయా సంస్థలు కొంత స్థలం సైతం వెచ్చిస్తాయి. దీంతో అందానికి అందంతోపాటు పర్యావరణానికి మేలూ జరుగుతుంది.

ల్యాండ్‌స్కేప్ డిజైన్‌లో బ్యాచిలర్, మాస్టర్ డిగ్రీలను పలు సంస్థలు అందిస్తున్నాయి. అలాగే అర్బన్ ప్లానింగ్‌లో సైతం యూజీ, పీజీ కోర్సులు ఉన్నాయి. వీరికి స్థానిక సంస్థలు, పబ్లిక్, ప్రైవేటు విభాగాలు, స్థిరాస్తి, నిర్మాణ సంస్థల్లో ఎక్కువగా ఉద్యోగాలు లభిస్తాయి. ఐఐటీలు, ఎన్ఐటీలు సహా పలు ఇంజినీరింగ్ కళాశాలలు కోర్సులు అందిస్తున్నాయి.

వైల్డ్‌లైఫ్ బయాలజిస్ట్

వన్యమృగాల సంరక్షణను ఇష్టపడేవారు వైల్డ్‌లైఫ్ బయాలజీ కోర్సుల్లో చేరిపోవచ్చు. వీరు వన్యజీవులపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేస్తారు. ఆ జీవజాతుల ఉనికికి ఎదురవుతోన్న ముప్పు వసిగట్టి, రక్షణ చర్యలను సూచిస్తారు. వాటి సంఖ్య పెరిగేలా చూస్తారు. అరుదైన, అంతరించిపోతున్నవాటిపై ప్రత్యేక దృష్టి ఉంటుంది. వైల్డ్‌లైఫ్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా దేహ్రాడూన్, నేషనల్ సెంటర్ ఫర్ బయలాజికల్ సైన్సెస్ బెంగళూరు...తదితర సంస్థలు కోర్సులు అందిస్తున్నాయి.

సస్టెయినబిలిటీ మేనేజ్‌మెంట్

ఆరోగ్యకరమైన, పర్యావరణహితమైన సంస్థలను రూపొందించడం సస్టెయినబిలిటీ మేనేజర్ల ప్రధాన విధి. ప్రతి కంపెనీలోనూ వీరు సేవలు అందిస్తారు. చేపట్టబోయే నిర్మాణం, కార్యక్రమం కారణంగా పర్యావరణానికి ఏదైనా అపాయం ఉందని భావిస్తే సంస్థ దృష్టికి తీసుకెళ్తారు. ప్రత్యామ్నాయ మార్గాలను వివరిస్తారు. వృథాను సైతం అరికడతారు. కార్యాలయాల్లో తక్కువ శక్తి ఉపయోగించుకుని ఎక్కువ వెలుగులు అందించే బల్బులు పెట్టడం, రీసైక్లింగ్ ప్లాంట్, ఎక్కువ కాలం శాశ్వతంగా ఉండేలా దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందిస్తారు. ఐఐఎంలు సహా పలు సంస్థలు ఎంబీఏ సస్టెయినబిలిటీ మేనేజ్‌మెంట్ కోర్సు అందిస్తున్నాయి.

ఎన్విరాన్‌మెంటల్ పాల్యూషన్ మేనేజ్‌మెంట్



చాలా ఆరోగ్య సమస్యలకు మూల కారణం పర్యావరణ కాలుష్యం. ఈ కారణంగానే ఎక్కువమంది మనుషులతోపాటు మూగ జీవాలూ మరణిస్తున్నాయి. ఉత్పత్తి సైతం గణనీయంగా పడిపోతుంది. ఈ కాలుష్యాన్ని అరికట్టడానికి పొల్యూషన్ మేనేజర్లు అవసరం. వీరు కాలుష్య ప్రభావాన్ని తగ్గించడం, పూర్తిగా లేకుండా చూడడం, రీ సైక్లింగ్... మొదలైనవి చేస్తారు. ఇందుకోసం ఎంబీఏ పొల్యూషన్ కంట్రోల్ మేనేజ్‌మెంట్, ఎమ్మెస్సీ పొల్యూషన్ అండ్ ఎన్విరాన్‌మెంటల్ కంట్రోల్ కోర్సులను పలు సంస్థలు అందిస్తున్నాయి.

ఎన్విరాన్‌మెంటల్ లాయర్

పర్యావరణ సమస్యలకు సంబంధించి వివాదాలను పరిష్కరించడం ఎన్విరాన్‌మెంటల్ లాయర్ల ముఖ్య విధి. వివిధ పరిశ్రమలు, కార్యాలయాలు, సంస్థల్లో వీరు సేవలు అందిస్తారు. పర్యావరణ సంబంధిత కేసులను పరిష్కరిస్తారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ పరిధిలోకి వచ్చే కేసులను వాదిస్తారు. ఈ విభాగంలో సేవలు అందించడానికి ఎల్ఎల్‌బీ అనంతరం ఎల్ఎల్ఎంలో ఎన్విరాన్‌మెంటల్ లా కోర్సు చదవాల్సి ఉంటుంది.

అవకాశాలు ఎక్కడ?

పర్యావరణ కోర్సులు చదువుకున్నవారికి కాలుష్య నియంత్రణ మండలి, ఎన్జీవోలు, పర్యావరణ శాఖలు, గ్రీన్ బిజినెస్ సంస్థలు, కర్మాగారాలు, నిర్మాణ సంస్థలు, తయారీ కంపెనీల్లో ఉద్యోగాలుంటాయి. డిస్టిలరీలు, పెర్టిలైజర్ ప్లాంట్లు, మైన్స్, రిఫైనరీలు, టెక్స్‌టైల్ మిల్స్, అర్బన్ ప్లానింగ్, వాటర్ రిసోర్సెస్ అండ్ అగ్రికల్చర్, కాలేజీలు, యూనివర్సిటీలు, పర్యావరణ, ఆటవీ మంత్రిత్వ శాఖల్లో ఉద్యోగాలు లభిస్తాయి. ప్రైవేటు కంపెనీలు ఎన్విరాన్‌మెంటల్ మేనేజర్, ప్రాజెక్ట్ మేనేజర్ పోస్టుల్లో వీరికి అవకాశం కల్పిస్తున్నాయి. కొన్ని సంస్థలు పీజీలో ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ చదివినవారిని ఎన్విరాన్‌మెంటల్ కన్సల్టెంట్లుగా నియమించుకుంటున్నాయి. ఎన్విరాన్‌మెంటల్ పొటోగ్రాఫర్, ఎన్విరాన్‌మెంటల్ జర్నలిస్టు, వేస్ట్ మేనేజ్‌మెంట్ డైరెక్టర్ తదితర హోదాలతోనూ ఉద్యోగాలు ఉంటాయి.

నోటీస్ బోర్డు

ప్రభుత్వ ఉద్యోగాలు

మనూ, హైదరాబాద్

హైదరాబాద్‌లోని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ (మనూ) కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. › టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు **మొత్తం ఖాళీలు:** 99
పోస్టులు: ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్, తదితరాలు.
అర్హత: సంబంధిత సబ్జెక్టుల్లో మాస్టర్స్ డిగ్రీ, పీహెచ్‌డీ ఉత్తీర్ణతతో పాటు అనుభవం. **ఎంపిక:** షార్ట్‌లిస్టింగ్, టెస్ట్/ ఇంటర్వ్యూ, ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్. **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్.
చివరితేది: జులై 8. **వెబ్‌సైట్:** http://www.manuu.ac.in/

ఐఎల్‌బీఎస్, న్యూదిల్లీ

న్యూదిల్లీలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లివర్ అండ్ బైలియరీ సైన్సెస్ (ఐఎల్‌బీఎస్) ఒప్పంద ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. › ఫ్యాకల్టీ, నాన్ ఫ్యాకల్టీ పోస్టులు **మొత్తం ఖాళీలు:** 225
పోస్టులు: ప్రొఫెసర్, అడిషనల్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, క్యాజువాలిటీ మెడికల్ ఆఫీసర్, తదితరాలు. **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో ఇంటర్మీడియట్, బీఎస్సీ, మాస్టర్స్ డిగ్రీ, ఎంబీబీఎస్, ఎండీ/ డీఎన్‌బీ ఉత్తీర్ణతతోపాటు అనుభవం. **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరితేది:** జూన్ 30. https://www.ilbs.in/

ఎయిర్ ఫోర్స్‌లో ఎయిర్‌మెన్ పోస్టులు

ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ కింది పోస్టుల భర్తీకి అవివాహిత అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది. **పోస్టు:** ఎయిర్‌మెన్ (గ్రూప్ ఎక్స్, గ్రూప్ వై, గ్రూప్ వై మెడికల్ అసిస్టెంట్ ట్రేడ్)
అర్హత: సంబంధిత సబ్జెక్టులతో ఇంటర్మీడియట్/ 10+2 ఉత్తీర్ణత.
వయసు: 19 జులై 1999 - జులై 01, 2003 మధ్య జన్మించి ఉండాలి. **ఎంపిక విధానం:** ఆన్‌లైన్ టెస్ట్, ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్, అడాప్టబిలిటీ టెస్ట్, మెడికల్ టెస్ట్.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరితేది: జులై 15. **వెబ్‌సైట్:** http://indianairforce.nic.in/

ప్రవేశాలు

నల్సార్‌లో ఎంబీఏ ప్రోగ్రాములు

హైదరాబాద్‌లోని ది నేషనల్ అకాడమీ ఆఫ్ లీగల్ స్టడీస్ అండ్ రిసెర్చ్ (నల్సార్) యూనివర్సిటీ ఆఫ్ లా 2019-21 విద్యా సంవత్సరానికి గానూ కింది కోర్సులో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది. **కోర్సు:** ఎంబీఏ **కాలవ్యవధి:** రెండేళ్లు.
అర్హత: ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు క్యాట్/ జీఆర్‌ఈ/ జీమ్యాట్/ సీమ్యాట్ స్కోరు కలిగి ఉండాలి. ఇవి లేకపోతే నల్సార్ మేనేజ్‌మెంట్ ప్రవేశపరీక్ష (ఎన్-మెట్) రాయాల్సి ఉంటుంది. **ప్రవేశపరీక్ష తేది:** జూన్ 15 **ఎంపిక విధానం:** గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూ ఆధారంగా. **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ **చివరితేది:** జూన్ 12 **వెబ్‌సైట్:** https://www.nalsar.ac.in/

వాక్-ఇన్స్

నైపర్‌లో ప్రాజెక్ట్ స్టాఫ్

గువాహటి (అస్సాం)లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్ (నైపర్) ఒప్పంద ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి వాక్‌ఇన్ నిర్వహిస్తోంది. › ప్రాజెక్ట్ స్టాఫ్ **మొత్తం ఖాళీలు:** 09
పోస్టులు: రిసెర్చ్ అసోసియేట్, సీనియర్ రిసెర్చ్ ఫెలో, జూనియర్ రిసెర్చ్ ఫెలో, ఇంక్యుబేషన్ మేనేజర్, సైంటిఫిక్ ఆఫీసర్, ప్రాజెక్ట్ అసిస్టెంట్. **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో పీజీ, పీహెచ్‌డీ ఉత్తీర్ణతతోపాటు పరిశోధనా అనుభవం. **వాక్‌ఇన్‌తేది:** జూన్ 18. **వేదిక:** నైపర్-గువాహటి, మిర్జా క్యాంపస్. **వెబ్‌సైట్:** http://www.niperguwahati.ac.in/

మెటియోరాలజీ చదవాలంటే..!

దూరవిద్య ద్వారా డిగ్రీ (ఎకనామిక్స్, హిస్టరీ, పొలిటికల్ సైన్స్) పూర్తిచేశాను. అర్కియాలజీ లేదా మెటియోరాలజీ చదవాలనుంది. వీలవుతుందా? అందించే సంస్థలేవి? కోర్సు పూర్తయ్యాక నాకున్న ఉద్యోగావకాశాలేంటి?
- కె. ఆర్. ఆశిత్ కృష్ణ, అనంతపురం

వాతావరణం, పర్యావరణం పట్ల ఆసక్తి ఉండి, వాటిని ప్రత్యేకంగా పరిశీలించి అధ్యయనం చేయాలనుకునేవారికి మెటియోరాలజీ కోర్సు చక్కగా సరిపోతుంది. ఈ కోర్సు చేయడానికి మాత్రం మేథ్స్, ఫిజిక్స్ లేదా కెమిస్ట్రీ సబ్జెక్టులతో డిగ్రీ పూర్తి చేసుండాలి. మీరు మీ డిగ్రీని హిస్టరీ, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్‌లో చేశారు కాబట్టి, ఈ కోర్సును చేయడానికి వీలు పడదు.

ఇక అర్కియాలజీ కోర్సు విషయానికొస్తే.. దీనిలో రాణించడానికి ముఖ్యంగా చరిత్ర మీద ఆసక్తితోపాటు నాగరికతల గురించి చదవాలనే కోరిక ఉండాలి. ఇవి ఉన్నవారు అర్కియాలజీ రంగానికి సరైన వారు కాగలరు. అర్కియాలజీ చదవాలనుకునేవారికి డిగ్రీలో తప్పనిసరిగా హిస్టరీ ఒక సబ్జెక్టుగా చదివుండాలి. మీకు ఉంది కాబట్టి మీరు దీన్ని చదవడానికి అర్హులే.

ముంబయి యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ మద్రాస్, యూనివర్సిటీ ఆఫ్ అలహాబాద్ వంటి సంస్థలు ఈ కోర్సును జాతీయ స్థాయిలో అందిస్తున్నాయి. అర్కియాలజీ పూర్తిచేసినవారు ఆరియాలజిస్ట్, రిసెర్చ్ అసిస్టెంట్లు, అర్కియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియాలో ఉద్యోగాలకు నియమితమయ్యే అవకాశం ఉంది.

ఎంఎస్‌సీ బయోటెక్నాలజీతో ఏ అవకాశాలు?

బీఎస్‌సీ బయోటెక్నాలజీ మూడో సంవత్సరం చదువుతున్నాను. ఎంఎస్‌సీ చేయాలనుంది. అందించే ప్రముఖ కళాశాలలు, ఉద్యోగావకాశాల వివరాలను తెలపండి. - ఎస్. భరత్

బయాలజీకి సంబంధించిన కోర్సుల్లో బయోటెక్నాలజీది ఎప్పుడూ ప్రముఖ స్థానమే. పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం దీనికి ఒక కారణంగా చెప్పొచ్చు. బయోటెక్నాలజీ కోర్సు ఇంజినీరింగ్, జెనెటిక్స్, బయో కెమిస్ట్రీ, మైక్రోబయాలజీ లాంటి సబ్జెక్టులతో ముడిపడి ఉంటుంది. మీరు బీఎస్‌సీ బయోటెక్నాలజీ తరువాత దీనిలో ఎంఎస్‌సీ చేయాలనుకోవడం మంచి నిర్ణయం. ఎంఎస్‌సీ బయోటెక్నాలజీ పూర్తి చేసినవారికి సీనియర్ రిసెర్చ్ అసోసియేట్, రిసెర్చ్ బయోకెమిస్ట్, క్వాలిటీ కంట్రోల్ అండ్ రీజనల్ మేనేజర్ వంటి ఎన్నో ఉపాధి అవకాశాలున్నాయి. ఈ కోర్సును దిల్లీ టెక్నలాజికల్ యూనివర్సిటీ, అన్నా యూనివర్సిటీ, వెల్లోర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలు దేశంలోనే అత్యుత్తమ ప్రమాణాలతో అందిస్తున్నాయి.

- ప్రొ. జి. రాజశేఖర్ (కెరియర్ కౌన్సెలర్)
e-mail: edc@eenadu.in